



# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక






ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 176 శుక్రవారం 20 ఫిబ్రవరి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు 25 :- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్




# 'ఏఐ రంగంలో భారత్ కీలక పాత్ర'

- సమ్మిట్‌లో యూఎన్ చీఫ్, టెక్ దిగ్గజాల ప్రసంగం
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో పాల్గొన్న యూఎన్ చీఫ్ గుటెర్రెస్, టెక్ దిగ్గజాలు
- ఈ క్రమంలో ఏఐ రంగంలో భారత్ పాత్రపై ఆసక్తికర వ్యాఖ్యలు

### లడ్డూ ప్రసాదం అపచారం నుంచి

# దృష్టి మళ్లించేందుకే కొత్త డ్రామాలు

జగన్ రెడ్డి గారూ... బడ్జెట్ గురించి, విమానాల గురించి మీరు మాట్లాడడమా?

అబద్ధాలకు జగన్ బ్రాండ్ అంబాసిడర్ అని అచ్చెన్నాయుడు విమర్శ

ఆయన మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని ఎద్దేవా


అంకెల గారడీతో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది జగన్ కాదా అని ప్రశ్న

అసెంబ్లీకి రాకుండా మీడియా ముందు ఏడవడం మానుకోవాలని హితవు



**అమరావతి**

ప్రతిపక్ష నేత, వైసీపీ అధినేత జగన్ నిర్వహించిన మీడియా సమావేశంపై అధికార కూటమి నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ మాటలు 'దెయ్యాలు వేదాలు వల్లించినట్లు' ఉన్నాయని, అబద్ధాలకు ఆయనే బ్రాండ్ అంబాసిడర్ అని మంత్రి అచ్చెన్నాయుడు ఘాటుగా విమర్శించారు. బడ్జెట్, విమాన ప్రయాణాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్ తాడేపల్లి ప్యాలెస్ దాటి బయటకు రాని సంగతి, తన సొంత పనుల కోసం ప్రజాధనాన్ని విమానాలకు దుర్వినియోగం చేసిన సంగతి రాష్ట్ర ప్రజలకు తెలుసని - మిగతా3లో



# బ్లాక్ బాక్స్ కాదు గ్లాస్ బాక్స్ విధానం కావాలి

- ఏఐ వినియోగానికి మోదీ 3సూచనలు
- ఏఐ నైతిక వినియోగానికి సమగ్ర రోడ్ మ్యాప్‌ను రూపొందించాల్సిన అవసరం ఉందన్న మోదీ
- మానవ విలువలు, సరైన మార్గదర్శకత్వం లేకుండా సాంకేతికతను ఉపయోగిస్తే అది స్వీయ విధ్వంసకరంగా మారవచ్చు
- డేటా సార్వభౌమత్వాన్ని గౌరవించడం సహా పారదర్శక భద్రతా నియమాలను రూపొందించాలి

# ఒక్క ఓటు వంద లాభాలు

- 'వైఎస్సార్సీపీ నెవర్ ఎగైన్- కూటమి వన్స్ ఎగైన్'
- ఆర్థిక మంత్రి పయ్యావుల
- అధికారమనేది మాకు ఒక సాధనం మాత్రమే
- ప్రజలకు మంచి జరగాలన్నదే మా లక్ష్యమన్న మంత్రి పయ్యావుల
- 2026-27 బడ్జెట్ పై మూడు రోజుల పాటు జరిగిన చర్చకు చివరగా పయ్యావుల కేశవ్ సమాధానం



**అమరావతి**

'వైఎస్సార్సీపీ నెవ్వర్ ఎగైన్, కూటమి వన్స్ ఎగైన్' అంటూ ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ 2026-27 బడ్జెట్‌పై చర్చకు సమాధానంగా అసెంబ్లీలో ప్రసంగించారు. 'ఒక్క ఓటు - వంద లాభాలు' అంటూ కూటమి ప్రభుత్వం చేసిన పనులను తన సమాధానంలో ప్రస్తావిం చారు. రాయలసీమ పై ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న చొరవతో పరిశ్రవ- ంల్లోనే కాకుండా పొలాల్లో కూడా పెట్టుబడులు పెడుతున్నారని వివరించారు. వైఎస్సార్సీపీ నాయకులను నయా నాజీలతో పోలుస్తూ ఆ తరహాలోనే గత పాలకులు రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారని ధ్వజమెత్తారు. రాష్ట్రానికి వైఎస్సార్సీపీ హానికరం అనే ప్రమాదకర హెచ్చరిక నిరంతరం ఇస్తూనే ఉండాలని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. 2026-27 ఆర్థిక - మిగతా3లో

### పాలు లేకుండా నెయ్యి తీసే టెక్నాలజీ

# తాడేపల్లి ప్యాలెస్‌లో ఉందేమో!

- జగన్‌పై మంత్రి అనిత సెటైర్
- టీటీడీ నెయ్యి సరఫరాపై జగన్ ఆరోపణలకు మంత్రి అనిత కౌంటర్
- హెరిటేజ్‌కు, ఇందాపూర్ కంపెనీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టీకరణ
- సాక్షి పేపర్, భారతి సిమెంట్ ధరలు పెరిగిన విషయాన్ని గుర్తుచేసిన అనిత
- వైవీ సుబ్బారెడ్డి హయాంలోనే నెయ్యి కల్తీ జరిగిందని తీవ్ర ఆరోపణలు
- కల్తీని వదిలేసి హెరిటేజ్‌పై బురద జల్లడమేంటని జగన్‌పై ఫైర్



**అమరావతి**

తిరుమల తిరుపతి దేవస్థానానికి (టీటీడీ) నెయ్యి సరఫరా అంశంలో వైసీపీ అధినేత జగన్ ఇవాళ మీడియా సమావేశంలో చేసిన ఆరోపణలపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసలు సమస్య అయిన కల్తీని పక్కనపెట్టి, సంబంధం లేని హెరిటేజ్ సంస్థపై జగన్ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె, జగన్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. జగన్ ఆరోపిస్తున్నట్లుగా హెరిటేజ్‌కు, ఇందాపూర్ కంపెనీకి ఎలాంటి యాజమాన్య సంబంధం లేదని అనిత స్పష్టం చేశారు. ఇందాపూర్ అనేది బల్క్ మార్కెటింగ్ చేసే సంస్థ అని, అది చీజ్, పన్నీర్, టెట్రాప్యాక్ పాలు వంటి ఉత్పత్తులను తయారు చేసి హెరిటేజ్ వంటి కంపెనీలకు విక్రయిస్తుందని వివరించారు. హెరిటేజ్ సంస్థ నేరుగా వినియోగదారులకు మాత్రమే నెయ్యిని విక్రయిస్తుందని, ఎన్నడూ బల్క్‌గా ట్యాంకర్ల ద్వారా ఇతర కంపెనీలకు సరఫరా చేయలేదని తెలిపారు. - మిగతా3లో



# బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనే లక్ష్యం

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

ఏక సభ్య కమిషన్ గా రాజీవ్ రంజన్ మిశ్రా నియామకం

కమిషన్ నియామకంపై సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు


**అమరావతి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. దీనిలో భాగంగానే మాజీ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏక సభ్య డెడికేటెడ్ కమిషన్ నియమించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 24 శాతానికే పరిమితం చేసిందన్నారు. దీనివల్ల బీసీలు ఎన్నో పదవులు కోల్పోయారన్నారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. దీనిలో భాగంగా దీనిలో భాగంగానే మాజీ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏక సభ్య డెడికేటెడ్ కమిషన్ నియమించిందన్నారు. ఈ కమిషన్ - మిగతా3లో



# ఉచిత పథకాల వల్ల రాష్ట్రాల అభివృద్ధికి విఘాతం

- ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- ఉపాధి అవకాశాల సృష్టిపై దృష్టి పెట్టాలని సూచన



# ఏఐను చూసి కొందరు భయపడుతున్నారు

- మేం అందులోనే భారత్ భవిష్యత్తును చూస్తున్నాం
- ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ప్రధాని మోదీ కీలకోపన్యాసం
- ఏఐ సదస్సును చూసి గ్లోబల్ సౌత్ గర్విస్తోందని వెల్లడి

## ఎస్ఐఆర్‌కు సన్నాహకాలు

### వీలైనంత త్వరగా పూర్తి చేయాలి'

ఓటరు జాబితాకు సంబంధించి దేశవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) నిర్వహించనున్నట్లు ప్రకటించిన ఎన్నికల కమిషన్ ఆ దిశగా చర్యలను ముమ్మరం చేసింది. ఎస్ఐఆర్‌కు సంబంధించి సన్నాహక పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈసీ సూచించింది. ఏప్రిల్ నుంచి ఎస్ఐఆర్ మొదలయ్యే అవకాశం ఉంది. 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ పూర్తయితే దేశమంతా ఆ ప్రక్రియ సంపూర్ణమవుతుంది. ఎస్ఐఆర్ ప్రక్రియ బిహార్‌లో పూర్తి కాగా మరో 9 రాష్ట్రాల్లో కొనసాగుతోంది. అసోంలో ఎస్ఐఆర్ స్థానంలో నిర్వహించిన ఎస్ఆర్ ఈనెల 10న పూర్తయినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది.

## ఏఐను చూసి కొందరు భయపడుతున్నారు

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని చూసి కొందరు భయపడుతున్నారని, కానీ అందులో దేశ భవిష్యత్తును భారత్ చూస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. దేశ భవిష్యత్ వికాసంలో మైలురాయిలా ఏఐ నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సానుకూల, ఆశావాద దృక్పథంతో ఏఐ ఆవిష్కరణలను భారత్ స్వాగతిస్తోందన్నారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సు-2026లో భాగంగా గురువారం దిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన ముఖ్య కార్యక్రమాన్ని ఉద్దేశించి మోదీ కీలకోపన్యాసం ఇచ్చారు. ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ ప్రజాస్వామికీకరణ జరగాలని భారత్ కోరుకుంటోందని ప్రధానమంత్రి వెల్లడించారు. ప్రత్యేకించి గ్లోబల్ సౌత్ దేశాలకూ ఏఐ ఫలాలు అందాలన్నారు. అందుకే సర్వజన హితాయ, సర్వజన సుఖాయ (అందరి సంక్షేమం, అందరి సంతోషం) అనే థీమ్‌తో ఏఐ ఇంపాక్ట్ సదస్సును భారత్ నిర్వహిస్తోందని తెలిపారు. చారిత్రక ఏఐ సదస్సును భారత్ నిర్వహిస్తుండటం యావత్ గ్లోబల్ సౌత్‌కు గర్వ కారణమన్నారు. కొత్త టెక్నాలజీని తయారు చేయడంతో పాటు దాన్ని అందిపుచ్చుకోవడంలోనూ భారత్ ముందుంటుందని ఆయన తెలిపారు. ప్రపంచంలోనే అత్యధికంగా టెక్ నిపుణులు లభించే కేంద్ర బిందువుగా భారత్ ఎదిగిందన్నారు.

**'ఏఐకు సరైన దిశ లేకుంటే విధ్వంసమే'**

'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అనేది విప్లవాత్మక శక్తి. దానికి సరైన దిశ అనేది లేకుంటే, అదొక విధ్వంసంలా పరిణమిస్తుంది. ఒకవేళ సరైన దిశను ఏఐకు చూపిస్తే, అదొక ఉపయోగకర ఉపకరణంగా మారిపోతుంది. మెషీన్ సెంట్రిక్‌గా ఉన్న ఏఐ టెక్నాలజీని మానవ కేంద్రిత ఉపకరణంగా ఎలా మార్చాలి? సెన్సిటివ్ స్థితిలో ఉన్న ఏఐను బాధ్యతాయుత స్థితిలోకి ఎలా తీసుకెళ్లాలి? ఈ అంశాలపై చర్చించడం, తగిన పరిష్కారాలను కనుగొనడమే భారత్ నిర్వహిస్తున్న గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సదస్సు ప్రధాన లక్ష్యం. అందరి సంక్షేమం, అందరి సంతోషం అనే థీమ్‌తో ఈ సదస్సును మేం నిర్వహిస్తున్నాం. దీన్నిబట్టి ఏఐను భారత్ ఎలా చూస్తోందో అందరూ స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు. మేం అందరి సంక్షేమం, అందరి సంతోషం కోసమే ఏఐను వినియోగిస్తాం' అని ప్రధాని మోదీ వెల్లడించారు.

**అణుశక్తిలాగే ఏఐకీ రెండు కోణాలు : మోదీ**

'అత్యుత్తమ దేశ నిర్మాణానికి కూడా ఏఐ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. ఈవిషయంలో ఏఐ పరిశ్రమతో ప్రపంచ దేశాలు కలిసి పనిచేయాలి. ప్రస్తుతానికి ఏఐతో దేశం కోసం ఏమేం చేయగలం అనేది ఆలోచించాలి. భావితరాలకు ఎటువంటి ఏఐ టెక్నాలజీని అందించాలి అనే దానిపైనా మనం శ్రద్ధ పెట్టాలి. ప్రతి టెక్నాలజీలోనూ మంచి, చెడు అనే రెండు కోణాలు ఉంటాయి. అణుశక్తి కలిగిన అణుబాంబును వినియోగించడం వల్ల జరిగిన విధ్వంసాన్ని మనం చూశాం. ఇప్పుడు అదే అణు ఇంధనంతో మనం జీవితాలను మార్చుకుంటున్నాం. అందరి సంక్షేమానికి ఉపయోగపడే ఏఐ ఈ ప్రపంచానికి కావాలి' అని ప్రధాని మోదీ తెలిపారు.

**జీపీఎస్‌లా ఏఐను మన కంట్రోల్‌లో పెట్టుకోవాలి**

'ఏఐ టెక్నాలజీ అనేది మానవ సామర్థ్యాలను పెంచుతుంది. దీన్ని అందిపుచ్చుకునేందుకు మనం కొత్త నైపుణ్యాలను నేర్చుకోవాలి. ఇప్పటికే ఉన్న స్కిల్స్‌ను మెరుగుపర్చుకోవాలి. జీవితాంతం కొత్తకొత్త అంశాలను నేర్చుకుంటూ ముందుకుసాగాలి. తద్వారా మానవ కేంద్రిత ఏఐ సాకారం అవుతుంది. ఏఐ దృష్టిలో మనుషులు కేవలం డేటా పాయింట్స్ లాంటివారు. అందుకే ఏఐ టెక్నాలజీని ప్రపంచంలో అందరికీ అందుబాటులోకి తేవాలి. ఆకాశమే హద్దుగా వ్యాపించే అవకాశాన్ని ఏఐకు మనం ఇవ్వాలి. కాకపోతే, జీపీఎస్‌లా దాని కమాండ్‌ను మన చేతుల్లోనే పెట్టుకోవాలి. మనకు అవసరమైనప్పుడే జీపీఎస్‌ను వినియోగిస్తాం. లేదంటే వినియోగించం. డీప్ ఫేక్స్ కట్టడి, ఏఐ జనరేటెడ్ కంటెంట్‌పై మార్గదర్శకాలు వంటి విషయాల్లో వెంటనే అంతర్జాతీయ ప్రమాణాల రూపకల్పన జరగాలి. డీప్ ఫేక్స్, ఏఐ జనరేటెడ్ కంటెంట్‌తో సామాజిక అస్థిరతను క్రియేట్ చేసే ముప్పు ఉంటుంది. అందుకే ప్రజలు అసలైన కంటెంట్‌ను, ఏఐ కంటెంట్‌ను నిర్దిష్టంగా గుర్తించేలా ప్రత్యేక లేబుల్స్‌ను తప్పక వినియోగించాలి' అని ప్రధాని మోదీ చెప్పారు.

**తొలి వైర్‌లెస్ సిగ్నల్ లాంటిదే ఏఐ విప్లవం : మోదీ**

'ప్రపంచంలోనే తొలిసారిగా టెలికాం వైర్‌లెస్ సిగ్నల్స్‌ను ప్రసారం చేసిన రోజున, యావత్ ప్రపంచం ఈజీగా లైవ్‌లో కనెక్ట్ కాగలదని ఏ ఒక్కరూ ఊహించలేకపోయారు. ఏఐ టెక్నాలజీ కూడా మానవ చరిత్రలో అలాంటి పెను విప్లవమే. ప్రస్తుతం మనం చూస్తున్నది, అంచనా వేస-త్తున్నది, కేవలం ఏఐ తొలి ప్రభావాన్ని మాత్రమే. ప్రజా ప్రయోజనకర ఉపకరణంగా ఏఐను భారత్ చూస్తోంది. ఏఐ టెక్నాలజీ మెషీన్లను ఇంటెలీజెంట్లుగా మార్చేస్తోంది. దీంతోపాటు అది మానవ సామర్థ్యాలనూ చాలారెట్లు పెంచుతోంది. కానీ ఒకేఒక తేడా ఉంది. వేగం, సామర్థ్యం విషయంలో ఏఐ అందరి అంచనాలను మించిపోయింది. గతంలో సమాజంపై టెక్నాలజీ ప్రభావం కనిపించడానికి దశాబ్దాల సమయం పట్టేది. ఇప్పుడు మెషీన్ లెర్నింగ్ నుంచి లెర్నింగ్ మెషీన్స్ వరకు అంతా వేగంగా, సమగ్రంగా, స్థూలంగా జరిగిపోతోంది' అని ప్రధాని మోదీ చెప్పారు.

## ముందస్తు అనుమతి తీసుకోకుండా
# దేశం విడిచి వెళ్లను:
## సుప్రీంకోర్టుకు అనిల్ అంబానీ

ముందస్తు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లనని, రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీ సుప్రీంకోర్టు తెలియజేశారు. అనిల్ ధీరూభాయ్ అంబానీ గ్రూప్ ప్రమేయం ఉందని ఆరోపణలున్న రూ.40,000 కోట్ల బ్యాంకింగ్, కార్పొరేట్ మోసంపై ఏజెన్సీల దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. చట్టం నుంచి తప్పించుకునే ఉద్దేశం తనకు లేదని, తాను అలాంటి వ్యక్తిని కాదని అనిల్? అంబానీ పేర్కొన్నారు.

"2025 జులై నుంచి ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు జరుగుతోంది. అయితే, అప్పటినుంచి నేను దేశం విడిచి వెళ్లలేదు. ప్రస్తుతం దేశం విడిచి వెళ్లే ఉద్దేశం లేదు. ఒకవేళ భవిష్యత్తులో వెళ్లాల్సివస్తే, కోర్టు నుంచి ముందస్తు అనుమతి పొందుతాను. దర్యాప్తు బృందాలకు నేను అత్యంత నిజాయతీతో పూర్తిగా సహకరిస్తున్నాను. అలాగే కొనసాగిస్తాను." అని అనిల్ అంబానీ పేర్కొన్నారు.

**'దర్యాప్తునకు నేను పూర్తిగా సహకరిస్తా'**

అయితే, అనిల్ అంబానీ విదేశాలకు పారిపోయే అవకాశం ఉందని, ఈ కేసుల్లో సత్వర, నిష్పాక్షిక దర్యాప్తు చేపట్టాలని కోరుతూ మాజీ అధికారి ఈఏఎస్ శర్మ దాఖలు చేసిన పిల్‌కు ప్రతిస్పందనగా అనిల్ అంబానీ అఫిడవిట్ దాఖలు చేశారు. తన ప్రవర్తన పారదర్శకంగా, సహకారంగా ఉందని నిరూపించడానికి ఈ అఫిడవిట్ దాఖలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. కాగా, అనిల్ అంబానీ చివరగా 2025 ఆగస్టులో ఒకసారి ఈడీ ముందు హాజరయ్యారు. ఇదిలా ఉండగా, ఈ కేసు దర్యాప్తులో జరుగుతున్న జాప్యంపై ఈ నెల 4న న్యాయస్థానం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ కేసులో న్యాయమైన, సత్వర నిష్పాక్షికమైన దర్యాప్తు చేయాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(సీబీఐ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)లను ఆదేశించింది.

**అనిల్? అంబానీకి ఈడీ నోటీసులు**

మరోవైపు, ఫిబ్రవరి 26న అనిల్? అంబానీ విచారణకు హాజరుకావాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) తాజాగా సమన్లు ??జారీ చేసిందని గురువారం అధికారిక వర్గాలు తెలిపాయి. అనిల్ అంబానీ భార్య టీనా అంబానీ ఈడీ విచారణకు ఈ నెల 17న హాజరు కావాల్సి ఉండగా, మళ్లీ గైర్హాజరు అయ్యారు. మనీలాండరింగ్ కేసులో విచారణ నిమిత్తం ఆమెకు ఈడీ ఇప్పటివరకు రెండు సార్లు సమన్లు జారీ చేసింది. తొలి సమన్ల ప్రకారం ఈనెల 10న ఆమె ఈడీ ఎదుట హాజరు కావాల్సి ఉండగా హాజరు కాలేదు. దీంతో ఈ నెల 17న హాజరు కావాలంటూ మళ్లీ నోటీసులు పంపించారు ఈడీ అధికారులు. అయినప్పటికీ, రెండోసారి కూడా ఆమె విచారణకు హాజరు కాలేదని అధికారులు పేర్కొన్నారు. అయితే, విచారణకు హాజరుకావాలంటూ ఆమెను కూడా ఈడీ కొత్తగా తేదీని ఏమైనా ఖరారు చేసిందా అనే విషయంపై స్పష్టత లేదు.

# బ్లాక్ బాక్స్ కాదు గ్లాస్ బాక్స్ విధానం కావాలి

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌లో అనైతిక ప్రవర్తనకు అవకాశం అపరిమితంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అందుకోసమే ఏఐ వినియోగానికి సమగ్ర రోడ్ మ్యాప్‌ను రూపొందించాల్సిన అవసరం ఉందని మోదీ అభిప్రాయపడ్డారు. మానవ విలువలు, సరైన మార్గదర్శకత్వం లేకుండా సాంకేతికతను ఉపయోగిస్తే అది స్వీయ విధ్వంసకరంగా మారవచ్చని హెచ్చరించారు. అందుకే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు తప్పనిసరిగా మానవ విలువలు, స్పష్టమైన దిశ ఉండాలని చెప్పారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సు 2026లో భాగంగా నిర్వహించిన లీడర్స్ ప్లీనరీలో ప్రధాని మోదీ ప్రసంగించారు. డేటా సార్వభౌమత్వాన్ని గౌరవించడం సహా పారదర్శక భద్రతా నియమాలను రూపొందించాలని సూచించారు. "భారత్ బుద్ధుడు జన్మించిన దేశం. సరైన ఉద్దేశం ఉంటేనే సరైన నిర్ణయాలు ఉంటాయని బుద్ధుడు చెప్పారు. అందుకోసమే అందరూ కలిసి ఏఐని సరిగ్గా వినియోగించుకునేందుకు సమగ్రమైన రోడ్‌మ్యాప్‌ను రూపొందించాల్సిన అవసరం ఉంది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను అనైతిక పద్ధతిలో వాడుకునేందుకు అపరిమిత అవకాశాలు ఉన్నాయి. వీటన్నింటిని అరికట్టేలా ఏఐ కంపెనీలు చర్యలు తీసుకోవాలి. మనకు బ్లాక్ బాక్స్‌కు బదులుగా గ్లాస్ బాక్స్ విధానం అవసరం. అందులో భద్రతా నియమాలను ధ్రువీకరించవచ్చు. జవాబుదారీతనం మరింత స్పష్టంగా మారుతుంది. వ్యాపారంలో నైతిక ప్రవర్తన కూడా మెరుగపడుతుంది. మనం ౹ా×కి ఆకాశమే హద్దుగా ఎదిగే ఆకాశాన్ని ఇవ్వాలి, కానీ అదే సమయంలో మన చేతుల్లోనే పగ్గాలు ఉంచుకోవాలి. కృత్రిమ మేధస్సు అనేది ఒక పరివర్తనాత్మక శక్తి. దీనికి సరైన దిశానిర్దేశం లేకపోతే, అది ఒక పెను వినాశకారిగా మారుతుంది. అదే దానికి సరైన దిశ




దొరికితే, అద్భుతమైన పరిష్కారంగా మారుతుంది. ఏఐని యంత్ర-కేంద్రక విధానం నుంచి మానవ-కేంద్రక విధానంగా ఎలా మార్చాలి, దానిని సున్నితంగా, బాధ్యతాయుతంగా ఎలా తీర్చిదిద్దాలి అనేదే ఈ గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ప్రాథమిక లక్ష్యం."

దిల్లీలోని భారత్ మండపంలో నిర్వహిస్తున్న ఐదు రోజుల ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు 2026లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గూగుల్, ఓపెన్‌ఏఐ, ఆంత్రోపిక్ సీఈవోలు సుందర్ పిచాయ్, సామ్ ఆల్ట్‌మన్, డారియో అమోడీ సహా పలువురు ప్రపంచ టెక్ దిగ్గజాలతో మోదీ గ్రూప్ ఫోటో దిగారు. ఈ సదస్సుకు ఐరాస చీఫ్ అంటోనియో గుటెరెస్, ఫ్రాన్స్, బ్రెజిల్, శ్రీలంక అధ్యక్షులు ఎమ్మాన్యుయేల్ మేక్రాన్, లులా డాసిల్వా, అనుర కుమార దిసానాయకే సహా భూటాన్, ఫిన్లాండ్, మారిషస్, క్రొయేషియా, సీషెల్స్, సెర్బియా, ఎస్టోనియా దేశాల అధినేతలు హాజరయ్యారు.

**మానవ్ విజన్ ఉండాలని చెప్పిన ప్రధాని మోదీ**

అంతకుముందు కృత్రిమ మేధ వినియోగంలో 'మానవ్ (హ్యూచీూం) విజన్' ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈ విజన్ అర్థం, ఫ్రేమ్‌వర్క్‌ను కూడా ఆయన వివరించారు.

మోరల్ అండ్ ఎథికల్ సిస్టమ్: నైతిక విలువలు, బాధ్యతలను పరిగణనలోకి తీసుకుని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్? వ్యవస్థలకు మార్గనిర్దేశం చేయాలి.

అకౌంటబుల్: పారదర్శక నిబంధనలు రూపొందించి, జవాబుదారీతనంతో ఏఐ వ్యవస్థలు పనిచేసేలా చూడాలి.

నేషనల్ సావర్నిటీ: ఒక దేశంలో సృష్టించిన డేటా ఆ దేశానికే చెందాలి. ఆ దేశ పరిధిలోనే ఉండేలా చూడాలి.

యాక్సెసిబుల్ అండ్ ఇంక్లూజివ్: ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్? వ్యవస్థలు గుత్తాధిపత్యంతో పని చేయకుండా అన్నివర్గాల వారికీ అందుబాటులోకి రావాలి.

వేలిడ్ అండ్ లెజిటిమేట్: ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్? చట్టబద్ధంగా, విశ్వసనీయమైనదిగా పనిచేయాలి. నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలి.

**ప్రధాని మోదీ ప్రశంసలు**

ఈ క్రమంలోనే యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ సామర్థ్యాన్ని ప్రధాని మోదీ ప్రశంసించారు. అనేక గడ్డు పరిస్థితులను దాటుకుని భారత్? ఇప్పుడు సులభంగా లావాదేవీలు నిర్వహిస్తుందని గుర్తుచేశారు. డిజిటల్? అంతరాన్ని తగ్గించడంలో? యూపీఐ కీలక పాత్ర పోషించిందని చెప్పారు.

# ఉచిత పథకాల వల్ల రాష్ట్రాల అభివృద్ధికి విఘాతం

దేశంలో పెరుగుతున్న ఉచిత పథకాల సంస్కృతిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దేశ ఆర్థికాభివృద్ధిని దెబ్బతీసే విధంగా ఉచితాల పంపిణీ చేయడం సమంజసం కాదని వ్యాఖ్యనించింది. రాష్ట్రాలు ఉచితాలకంటే ఉపాధి అవకాశాల సృష్టిపై దృష్టి పెట్టాలని సూచించింది. రాష్ట్రాలు ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పనిచేయాలని ధర్మాసనం స్పష్టం చేసింది. అన్నీ ఉచితంగా పంచుకుంటూపోతే అభివృద్ధి కార్యక్రమాలకు ఒక్క పైసా మిగలదని పేర్కొంది. ఇది ఒక్క తమిళనాడు సమస్యే కాదని, అన్ని రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి ఉందని తెలిపింది. ఉచిత ఆహారం, సైకిళ్లు, విద్యుత్‌కు బదులు ఉపాధి సృష్టి కోసం కృషి చేయాలని రాష్ట్రాలకు సుప్రీంకోర్టు సూచించింది. తమిళనాడు ఎన్నికల వేళ డీఎంకే ఉచిత విద్యుత్ ప్రతిపాదనపై దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. ఎలక్ట్రిసిటీ అమెండ్‌మెంట్ రూల్స్- 2024లోని రూల్ 23ను సవాలు చేస్తూ తమిళనాడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను గురువారం భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ బాగ్చీ, జస్టిస్ విపుల్ పంచోలితో కూడిన ధర్మాసనం విచారించింది. తమిళనాడు ప్రభుత్వ తరపున సీనియర్ అడ్వకేట్ గోపాల్ సుబ్రమణియం వాదనలు వినిపించారు. బిల్లు చెల్లించలేని పేదలకు సహాయం చేయడం అర్థవంతమైన చర్య అని, కానీ, కానీ ఆర్థిక స్థోమత ఉన్నవారికీ, లేనివారికీ తేడా లేకుండా ఉచితాలు ఇవ్వడం సరైందా? అంటూ సీజేఐ ప్రశ్నించారు. ఈ మేరకు తమిళనాడు విద్యుత్? సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై వివరణ ఇవ్వాలంటూ కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. రాష్ట్రాలు



అప్పుల్లో ఉండి కూడా డబ్బు పంపిణీ చేయడంపై సీజేఐ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిధులను సాగునీరు, విద్యుత్ వంటి దీర్ఘకాలిక అభివృద్ధి పనులకు ఎందుకు కేటాయించకూడదని అడిగారు. డైరెక్ట్ క్యాష్ ట్రాన్స్‌ఫర్ (నగదు బదిలీ) విధానాలపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. 'ప్రజలు గౌరవంగా బతకడానికి మీరు ఉపాధి మార్గాలను సృష్టించాలి. ఉదయం లేచినప్పటి నుంచి ఉచిత ఆహారం, గ్యాస్, విద్యుత్ ఇస్తూ నేరుగా ఖాతాల్లోకి నగదు జమ చేస్తుంటే, ప్రజలు ఎందుకు పని చేస్తారు? ప్రతిదీ ఉచితంగా దొరుకుతున్నప్పుడు వారు ఏం పని చేస్తారు. మనం చేస్తున్నది దేశ నిర్మాణమేనా?' అని సీజేఐ ప్రశ్నించారు.

"మేము కేవలం తమిళనాడు గురించి మాత్రమే మాట్లాడటం లేదు. ఇది దేశం మొత్తానికి సంబంధించిన విషయం. మనం ఎలాంటి సంస్కృతిని ప్రోత్సహిస్తున్నాం. విద్యుత్ బిల్లులు చెల్లించగలిగే వారు, అట్టడుగు వర్గాల మధ్య వ్యత్యాసం ఏది? ఒక సంక్షేమ ప్రభుత్వంగా అట్టడుగు వర్గాలకు ఉపశమనం కలిగించాలనుకోవడం మంచిదే. కానీ, చెల్లించే స్థోమత ఉన్నవారిని, లేనివారిని మధ్య ఎటువంటి వ్యత్యాసం చూపకుండా పంపిణీ చేయడం సంతృప్తిపర్చే విధానం కాదా?. దేశవ్యాప్తంగా ఇలా జరుగుతుండటం చూస్తుంటే, మాకు కూడా కొన్నిసార్లు బాధేస్తుంది" - సీజేఐ

**లాభాపేక్ష వద్దు- స్థోమత ఉన్న వారి నుంచి వసూలు చేయండి**

దేశంలోని చాలా రాష్ట్రాలు ఇప్పటికే రెవెన్యూ లోటుతో ఉన్నాయని, అలాంటి పరిస్థితుల్లోనూ అభివృద్ధి కార్యక్రమాలను పక్కనబెట్టి ఉచితాల పంపిణీ చేయడం ఆర్థిక వ్యవస్థకు భారం అవుతుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఆదాయ మిగులు రాష్ట్రం అయినప్పటికీ, ఆ మొత్తాన్ని రోడ్లు, ఆసుపత్రులు,పాఠశాలల అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన బాధ్యత మీకు లేదా? అని తమిళనాడు ప్రభుత్వాన్ని సీజేఐ ప్రశ్నించారు. పిల్లలకు విద్య అందించడం, మెడికల్ కాలేజీల్లో సీట్లు సాధించిన పేద విద్యార్థులకు సహాయం చేయడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతని, అయితే సంపన్నులకు కూడా ఉచితాలు అందడంపై సీజేఐ ప్రశ్నలు కురిపించారు. ఇలాంటి విధానపరమైన అంశాలను రాష్ట్రాలు పునఃసమీక్షించాల్సిన సమయం ఆసన్నం కాలేదా? అని అడిగారు. సేవలు పొందే వ్యక్తి తప్పనిసరిగా చెల్లింపులు చేయాలనేది ప్రాథమిక సూత్రమని సీజేఐ పేర్కొన్నారు. రాష్ట్రాలు లాభాపేక్షతో ఉండాలని తాము చెప్పడం లేదని, కనీసం స్థోమత ఉన్న వారి నుంచి ఖర్చులనైనా వసూలు చేయాలని సూచించారు.

# 'ఏఐ రంగంలో భారత్ కీలక పాత్ర'

దిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస-స్సులో యూఎన్ చీఫ్ ఆంటోనియో గుటెరస్, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్, టాటా సన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తదితర టెక్ దిగ్గజాలు కీలక ప్రసంగం చేశారు. ఏఐ రంగంలో భారత్ పాత్ర గురించి వ్యాఖ్యానించారు. భారత్‌లో తమ సంస్థ 15 బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతోందని, అందులో భాగంగా పూర్తి స్థాయి ఏఐ హబ్‌ను ఏర్పాటు చేస్తోందని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ స్పష్టం చేశారు. అలాగే దేశంలోని ప్రతి పౌరుడికి ఏఐ టూల్స్ చేరేలా చేయడమే తమ లక్ష్యమని టీసీఎస్ ఛైర్మన్ చంద్రశేఖరన్ ప్రకటించారు.



**ఏఐ భవిష్యత్‌ను కొందరు నిర్ణయించలేరు: యూఎన్ చీఫ్**

ఈ సదస్సుకు తనను ఆహ్వానించిన భారత ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు యూఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్. ఈ క్రమంలో గ్లోబల్ సౌత్‌లో మొదటి ఏఐ సమ్మిట్‌ను నిర్వహిస్తున్న భారత్‌కు అభినందనలు తెలియజేశారు. భారత్‌లో జరిగే ఈ ఏఐ సమ్మిట్‌కు ప్రత్యేక అర్థం ఉందని చెప్పారు. ఏఐ భవిష్యత్తును కొన్ని దేశాలు లేదా కొంత మంది బిలియనీర్లు నిర్ణయించలేరని స్పష్టం చేశారు. నిజమైన ఇంపాక్ట్ అంటే జీవితాలను మెరుగుపరిచి, భూమిని రక్షించే సాంకేతికత అని అభిప్రాయపడ్డారు.

**దేశంలో మార్పుల వేగాన్ని చూసి ఆశ్చర్యపోతున్నా : సుందర్ పిచాయ్**

తాను భారత్‌ను సందర్శించిన ప్రతిసారీ దేశంలో మార్పుల వేగాన్ని చూసి ఆశ్చర్యపోతున్నానని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ స్పష్టం చేశారు. తాను విద్యార్థిగా ఉన్నప్పుడు చెన్నై నుంచి ఐఐటీ ఖరగ్‌పూర్‌కు కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో విశాఖ మీదుగా వెళ్లేవాడిని తెలిపారు. ఇప్పుడు తీరప్రాంత నగరమైన అదే విశాఖపట్నంలో గూగుల్ ఫుల్ స్టాక్ ఏఐ హబ్ ఏర్పాటు చేస్తోందని వెల్లడించారు. ఈ హబ్ గిగా వాట్ స్కేల్ కంప్యూటర్, కొత్త అంతర్జాతీయ సబ్‌సీ కేబుల్ గేట్‌వేను కలిగి ఉంటుందని అన్నారు. దీని వల్ల యువతకు ఉద్యోగాలు వస్తాయని పేర్కొన్నారు. అలాగే భారత ప్రజలకు అత్యాధునిక ఏఐ అందుబాటులోకి వస్తుందని చెప్పారు.

**ప్రతి పౌరుడికి ఏఐని అందించడమే లక్ష్యం : టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్**

ప్రజలపై ఏఐ చాలా బలమైన ప్రభావాన్ని చూపుతుందని టాటా సన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ అభిప్రాయపడ్డారు. సమాజంపై తీవ్ర ప్రభావం చూపే తదుపరి ప్రధాన మౌలిక సదుపాయం ఏఐయేనని స్పష్టం చేశారు. దేశంలోని ప్రతి పౌరుడికి ఏఐ టూల్స్ అందేలా చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్యక్రమాలకు భారత్ సాక్షిగా నిలుస్తోందన్నారు.

**'ప్రపంచంలో సగం డిజిటల్ లావాదేవీలు భారత్‌లోనే'**

అలాగే 140 కోట్ల మంది ప్రజలతో అతిపెద్ద డిజిటల్ ఐడెంటిటీ వ్యవస్థను భారత్ కలిగి ఉందని ఎన్ చంద్రశేఖరన్ స్పష్టం చేశారు. ప్రపంచంలో జరిగే వాటిలో భారత్ నుంచే సగం డిజిటల్ లావాదేవీలు ఉన్నాయని అన్నారు. భారత్‌ను ఏఐ కేంద్రంగా ప్రధాని మోదీ తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. సెమీకాన్ ఇండియా, ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా సాంకేతికత అభివృద్ధి జరుగుతోందని వెల్లడించారు. ఏఐ నైపుణ్య శిక్షణలో భారత్ పురోభివృద్ధి సాధిస్తోందని చెప్పారు.

**118 దేశాలు హాజరు**

గ్లోబల్ సౌత్‌లో మొదటిసారి జరుగుతున్న ఏఐ సమ్మిట్‌లో 118 దేశాలు పాల్గొన్నాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ప్రపంచంలో ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద ఏఐ సదస్సు ఇదేనని పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌ను విజయవంతం చేసిన దేశాధినేతలు, నాయకులు, టెక్ నిపుణులకు ధన్యవాదాలు వెల్లడించారు. సాంకేతికతను అందరికీ అందుబాటులోకి తీసుకురావడంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ దృష్టి సారించారని చెప్పారు.

**ఏఐతో అవకాశాలతో పాటు సవాళ్లూ ఉన్నాయి : ఆంత్రోపిక్ సీఈఓ**

ఏఐ రంగంలో భారత్ కీలక పాత్ర పోషించనుందని ఆంత్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ అభిప్రాయపడ్డారు. గత రెండున్నరేళ్లలో ఏఐ రంగంలో భారత్ మంచి పురోగతి సాధించిందని పేర్కొన్నారు. అందుకే ఇటీవల వారంలో బెంగళూరులో తాము ఒక కార్యాలయాన్ని ప్రారంభించామని గుర్తు చేసుకున్నారు. అలాగే ఆంత్రోపిక్ ఇండియా కార్యాలయానికి భారత్‌తో సుదీరఘ వ్యాపార అనుభవం ఉన్న ఇరినా ఘోస్‌ను ఎండీగా నియమించామని తెలిపారు. ఏఐతో అవకాశాలతో పాటు సవాళ్లూ ఉన్నాయని హెచ్చరించారు. ఆ సవాళ్లను పరిష్కరించడంలో భారత్ కీలక పాత్ర పోషించనుందని స్పష్టం చేశారు.

కాగా, దిల్లీలోని భారత మండపంలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ సైతం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కృత్రిమ మేధను ఉపయోగించుకోవడంలో దేశంలోని యువత ఆసక్తి చూపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు.

# ‘ఒక్క ఓటు-వంద లాభాలు’

-మొదటిపేజీ తరువాయి

సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై మూడు రోజుల పాటు జరిగిన చర్చకు చివరగా పయ్యావుల కేశవ్ తన సమాధానం ఇచ్చారు. ఇజ్రాయెల్ దేశస్థుల తరహాలో ప్రజలు కూడా మన రాష్ట్రం అనే భావనను పెంపొందించుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే మైనింగ్ శాఖలో 33 శాతం, ఎక్సైజ్ శాఖలో 24 శాతం ఆదాయం పెరిగిందని వివరించారు.

అధిక వడ్డీలతో తెచ్చిన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించేలా సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించారు. దాదాపు 2 వేల కోట్ల మేర వడ్డీలు తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఏడాదికి రూ.2 వేల కోట్లు ఆదా అయితే చాలా పథకాలు సమర్థవంతంగా అమలు చేయవచ్చని తెలిపారు. గత ప్రభుత్వం గనులు, ఎక్సైజ్ ఆదాయం తాడేపల్లి ప్యాలెస్?కు వెళ్లిందని వైఎస్సార్సీపీపై పయ్యావుల విమర్శించారు.

### పులివెందుల నియోజకవర్గంలోని సమస్యలు

పులివెందుల నియోజకవర్గంలోని సమస్యలను కూడా గత పాలకులు పట్టించుకోలేదని ఆర్థిక మంత్రి విమర్శించారు. సీఎం చంద్రబాబు నిర్వహిస్తున్న జిల్లాల వారీ సమీక్షల్లో భాగంగా పులివెందుల నియోజకవర్గంలోని పెండింగ్ సమస్యలు వెలుగులోకి వచ్చాయని ఆయన వివరించారు. మల్లెల గ్రామంలో వీబీూర్రాదీజఔ= (మీఘష్ట్రఫ్మిఘ జీఎశీఅమ్ఘ్రూష్ట్రబశ్రీవ చూఅనష్ట్రతీఘ్రాతీఘనవంష్ట్ర దీఘఎిఎఘతీస జశ్రీఘంంవం ఔవశ్రీ- ఘతీవ =వంఅనవత్ఝఘశ్రీ) +అతీశ్రీం ూఎష్ట్రశీశీశ్రీకు నిర్మాణం కోసం రూ.19.62 కోట్లు నిధులను పెండింగులో ఉన్నాయన్నారు.

బనానా ప్రాసెసింగ్ -- ప్యాకేజింగ్ హౌస్ నిర్మాణాన్ని గాలికి వదిలేశారని దానిని ప్రారంభించేందుకు అవసరమైన చర్యలను ప్రభుత్వం తీసుకుంటోందని తెలిపారు. పులివెందుల మున్సిపాల్టీ పరిధిలో సమగ్ర నీటిసరఫరా పథకం నిర్మాణం పూర్తి చేయలేదని విమర్శించిన ఆర్థిక మంత్రి దీని బిల్లులను కూడా



పెండింగులో పెట్టిందని వెల్లడించారు. వేంపల్లి నుంచి గండి వరకు రోడ్ విస్తరణ, కాలేటి వాగు రిజర్వాయర్ పనులు వంటివి గత ప్రభుత్వ హాయంలో ఏ మాత్రం పట్టించుకోలేదని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు.

### దిల్లీ నుంచి వచ్చి పొలాలను కొంటున్నారు

రాయలసీమ హార్టీ కల్చర్ హాబ్‌కు ప్రకటించిన ప్రత్యేక పాకేజీ వల్ల దిల్లీ నుంచి వచ్చి కళ్యాణ దుర్గం నియోజకవర్గంలోని పొలాలను కొంటున్నారని దానిమ్మలు పండిస్తున్నారని వెల్లడించారు. చంద్రబాబు చొరవతో రాయలసీమ ఉత్పత్తులకు అరకు తరహాలో అంతర్జాతీయ బ్రాండింగ్ రాబోతోందంటూ సంతోషం వ్యక్తం చేశారు. రాయలసీమ ప్రాజెక్టులకు జగన్ మోహన్ రెడ్డి చేసిన ద్రోహాన్ని పయ్యావుల కేశవ్ వివరించారు. 102 రాయలసీమ ప్రాజెక్టులను ఒక్క సంతకంతో జగన్ రద్దు చేశారని ధ్వజమెత్తారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించడం లేదని నాడు కేంద్రానికి అప్పటి ఇరిగేషన్ స్పెషల్ సీఎస్?గా ఉన్న ఆదిత్యనాథ్ దాస్ స్పష్టం చేశారంటూ ఆ డాక్యుమెంట్లను మంత్రి సభలో ప్రవేశపెట్టారు.

గోబెల్స్ తరహాలో ప్రచారం చేయడానికి సాక్షి మీడియాను అడ్డం పెట్టుకుని నయా నాజీల తరహాలో వైఎస్సార్సీపీ తయారయ్యిందని మంత్రి పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. బడ్జెట్ ప్రసంగంలో వైఎస్సార్సీపీ గురించి 16సార్లు, చంద్రబాబు గురించి 13సార్లు ప్రస్తావించారని సాక్షి రాసిందని, వాస్తవానికి చంద్రబాబు చేసిన మంచి పనుల గురించి ప్రతి పేజీలోనూ వైఎస్సార్సీపీ చేసిన ఘోరాలను ప్రతి పేరాలో ప్రస్తావించాలంటూ పయ్యావుల వ్యాఖ్యానించారు. కూటమి జరిపిన భూ కేటాయింపుల వల్ల కలిగిన లాభాలను వైఎస్సార్సీపీ, వైఎస్ హయాంలో జరిపిన భూ కేటాయింపులు కలిగిన నష్టాలను ఆయన ఏకరువు పెట్టారు.

### వైఎస్ హయాంలో ఒక్క కంపెనీ కూడా రాలేదు

చంద్రబాబు హయాంలో భూములు కేటాయిస్తే కియా, ఇజూ, అశోక్ లేలాండ్, హీరో కంపెనీ, టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ ఏఐ డేటా సెంటర్ వంటి సంస్థలు వచ్చాయని తెలిపారు. వైఎస్ హయాంలో ఇచ్చిన భూముల్లో ఒక్క కంపెనీ కూడా రాలేదని గుర్తు చేశారు. లేపాక్షి నాలెడ్జ్ హబ్, ఓ వ్యాన్ పిక్, ఓ బ్రాహ్మణి స్టీల్స్?కు భూములిచ్చినా ఒక్క ఎంఎస్ఎంఈ కూడా రాలేదని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు.

ఒక్క ఓటు - వంద లాభాలు అంటూ, అమరావతికి రూ.12 వేల కోట్లు, పోలవరానికి రూ.15 వేల కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు రూ.11 వేల కోట్లు, విశాఖకు గూగుల్ డేటా సెంటర్, విశాఖకు రైల్వే జోన్ సాధించామని కేశవ్ వివరించారు. ఒక్క ఓటు - రాయలసీమ హార్టీకల్చర్ హబ్, అమరావతికి క్వాంటం వ్యాలీ, విద్యుత్ ఛార్జీల తగ్గింపు, నేషనల్ హైవే ప్రాజెక్టులు, రైల్వే లైన్లు తీసుకువచ్చిందన్నారు.

ఒక్క ఓటుతో ఆడబిడ్డలకు భద్రత, రాయలసీమకు హంద్రీ-నీవా కాల్వల ద్వారా కృష్ణా జలాలు తీసుకువచ్చాయన్నారు. ఒక్క ఓటు--రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాలు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, టీచర్ రిక్రూట్?మెంట్, పోలీస్ కానిస్టేబుల్ల నియామకం, గుంతల్లేని రోడ్లు తీసుకువచ్చాయని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం గత 20 నెలల్లో చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆకట్టుకునేలా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రసంగం సాగింది.

# ఏపీలో వెల్త్ ఫండ్స్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. అప్పులు ఆంధ్రప్రదేశ్ అని పేరు తెచ్చుకున్న రాష్ట్రాన్ని సంపన్న ఆంధ్రప్రదేశ్‌గా మార్చడానికి ఒక భారీ ఆర్థిక ప్రయోగం మొదలైంది. అదే ఆంధ్రప్రదేశ్ వెల్త్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నట్టు 2026-27 బడ్జెట్ సమా వేశాల్లో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రతిపాదించారు.ఓ నిధి ఏర్పాటుకు అధికారికంగా పచ్చజెండా ఊపారు. ఇది కేవలం ఒక ప్రభుత్వం సంస్థ కాదని, రాబోయే తరాల భవిష్యత్‌ను బంగారు మయం చేసే ఆర్థిక యంత్రమని ప్రభుత్వం చెబుతోంది. మనం ఇంట్లో ఉన్న అదనపు డబ్బును లేదా బంగారాన్ని ఎలాగైతే బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తామో లేదా భూమిని కొని దాని మీద వచ్చే ఆదాయంతో మరిన్ని ఆస్తులు కొనే ప్రయత్నం చేస్తామో ప్రభుత్వం అలాంటి ప్రయత్నమే చేస్తుంది. ప్రభుత్వం దగ్గర ఉన్న కొన్ని ఆస్తులను కేవలం ఖాళీగా ఉంచకుండా వాటిని ఆదాయం ఇచ్చే వనరులుగా మార్చుకుంటుంది. వాటిని ఈ వెల్త్‌ఫండ్స్‌లో జమ చేస్తుంది. ప్రపంచంలో నార్వే, సింగపూర్ వంటి దేశాలు ఇలాంటి సోవర్నిటీ వెల్త్ ఫండ్ ఏర్పాటు చేసి నేడు ప్రపంచంలోనే అత్యంత ధనవంత దేశాలుగా ఎదిగాయి. భారత్ దేశంలో ఒక రాష్ట్ర స్థాయిలో ఇలాంటి ప్రయోగం జరగడం ఇదే మొదటిసారి.2024లో చంద్రబాబు అధికారంలోకి వచ్చే నాటికి ఆర్థిక పరిస్థితి చాలా దారుణంగా ఉంది. రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ వంటి ఆదాయం వచ్చే నగరం లేకపోవడంతో అప్పులు పెరిగిపోయాయి. ప్రస-్తతం ఆ అప్పులు 12 నుంచి 1 లక్ష కోట్లు వరకు ఉన్నాయి. ప్రతి సంవత్సరం ఏపీ కడుతున్న వడ్డీలే యాభై వేల కోట్లకుపైగా ఉంటోంది. కేవలం ప్రజల మీద పన్నులు వేయడం ద్వారా లేదా మళ్లీ అప్పులు చేయడం ద్వారా ఈ పరిస్థితి మార్చలేమని ప్రభుత్వం గుర్తించింది. అందుకే సంపద సృష్టి అనే మంత్రాన్ని జపిస్తోంది. ప్రభుత్వం వద్ద ఉన్న వనరులను తెలివిగా వాడుకొని ఆస్తులను అమ్మకుండానే ఆదాయం సంపాదించడం ఏకైక మా-ర్గమని వెల్త్ ఫండ్‌ను తెరపైకి తెచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు 2047 నాటికి అంటే భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు నిండే నాటికి ఏపీని అగ్ర రాష్ట్రాల జాబితాలో చూడాలని అనుకుంటున్నారు. అందుకు తగ్గట్టుగానే ఈ ఫండ్‌ను క్రియేట్ చేస్తున్నారు. దీని వల్ల ప్రతి ఆంధ్రప్రదేశ్‌లో ఉండే వ్యక్తి ఆదాయం జాతీయ సగటు కంటే మూడు రెట్లు పెరుగుతుందని చెబుతున్నారు. పేదరికాన్ని జీరోకు వస్తుందని



లెక్కలు వేస్తున్నారు. అమరావతి, పోలవరం వంటి మెగా ప్రాజెక్టులకు నిధుల కొరత కూడా ఉండబోదని వివరిస్తున్నారు. డబ్బులు లేని రాష్ట్రంలో ఈ ఫండ్‌లో డబ్బులు ఎలా పెడుతుందని అనుమానం చాలా మందికి ఉంటుంది. ఇక్కడే అసలైన ట్విస్ట్ ఉంది. ప్రభుత్వం ఈ నిధిలో నగదు కంటే ఎక్కువగా ఆస్తులను పెట్టుబడిగా పెట్టనుంది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ చేతిలో మూడు నుంచి నాలుగు లక్షల ఎకరాల భూమి ఉంది. దీని విలువ మార్కెట్‌లో పది నుంచి 15 లక్షల కోట్లు ఉంటుంది. ఈ భూములను డెవలప్ చేసి లీజుకు ఇస్తే ఆదాయం వస్తుంది. ఏపీఎస్ఆర్టీసీ, జెన్కో వంటి సంస్థల్లో ఉన్న వాటాలను తెలివిగా వాడుకోవాలని చూస్తోంది. సముద్ర తీరంలోని ఇసుక, ఆయిల్, గ్యాస్ నిక్షేపాల నుంచే ఆదాయాన్ని ఫండ్‌కు తరలిస్తారు. విదేశాల్లో ఉన్న తెలుగువారు, రాష్ట్రంలో ఉన్న వ్యాపారవేత్తలు ఇతర ఉన్నత వర్గాలు దీనికి ఫండ్ ఇచ్చేలా ప్రోత్సహిస్తారు. ఇప్పటికే దీనికి ప్రారంభ పెట్టుబడిగా 100 కోట్లు ఈ బడ్జెట్‌లో ప్రభుత్వ కేటాయించింది. నార్వే దగ్గర ఆయిల్ ద్వారా వచ్చిన డబ్బుతో ఒక ఫండ్ ఏర్పాటు చేశారు. ఈ రోజు ఆ ఫండ్ విలువ సుమారు .1.7 ట్రిలియన్‌లు అంటే 140లక్షల కోట్లు. నార్వేలో ప్రతి పౌరుడి పేరు మీద కొన్ని కోట్ల రూపాయలు సంపద ఉంది. అక్కడ ప్రజలు ఉచిత విద్య, వైద్యం ఈ ఫండ్ ద్వారానే అందుతుంది. 1974లో సింగపూర్ ప్రభుత్వం తన కంపెనీలను నిర్వహించడానికి టెమాసెక్ అనే సంస్థను పెట్టింది. చంద్రబాబు ఈ మోడల్‌ను చాలా ఇష్టపడతారు. సింగపూర్ ఎయిర్‌లైన్స్, డీబీఎస్ బ్యాంకు వంటివన్నీ ఈ ఫండ్ లాభాలతోనే నడుస్తున్నాయి. అందుకే సింగపూర్ వెళ్లినప్పుడు అక్కడి నిపుణులతో చర్చిస్తారు. ఆంధ్రప్రదేశ్ వెల్త్ ఫండ్ ఏర్పాటుతో సామాన్యుడికి ఎలాంటి ప్రయోజనం ఉంటుందనే అనుమానం చాలా మందిలో ఉంటుంది. అయితే ప్రభుత్వం తన ఆస్తుల ద్వారా ఆదాయం సంపాదిస్తే, సామాన్యుడిపై పన్నుల భారం తగ్గుతుంది. వెల్త్ ఫండ్ ద్వారా ఇండస్ట్రీయల్ పార్కులు, టెక్ పార్కులు వస్తే ఉద్యోగాలు లభిస్తాయి. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు, స్కూళ్లకు అవసరమైన నిధులను ప్రభుత్వం అప్పు చేయకుండానే ఈ ఫండ్ లాభాల నుంచి ఖర్చు చేస్తుంది. భవిష్యత్‌లో ఈ ఫండ్ చ్చే లాభాల నుంచే ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందివచ్చు. వెల్త్‌ఫండ్ అనేది ఒక సూపర్ కంపెనీలా ఉంటుంది. దీనిలో మొదటిగా ప్రభుత్వం తన భూములను, ఇతర వనరులను మ్యాపింగ్ చేస్తుంది. ఆ తర్వాత ఆ భూమిలో ఏం చేస్తే లాభమో చూస్తారు. అంటే ఒక ప్రాంతంలో పాడైపోయిన ప్రభుత్వం భవనం ఉంటే, అందులో కార్యకలాపాలు జరగపోతే దాన్ని పడగొట్టి పెద్ద షాపింగ్ మాల్‌కో, ఐటీ ఆఫీస్‌కో అద్దెకు ఇస్తారు. దీని వల్ల ప్రభుత్వం వద్దే భూమి ఉంటుంది. కానీ అద్దె మాత్రం ఈ ఫండ్‌లో జమ అవుతుంది. ఇదే అసె? మానిటైజేషన్ అంటారు. ప్రభుత్వ భూములు ప్రైవేటు వాళ్లకు దారాదత్తం చేస్తారనే అపవాదు ప్రభుత్వానికి వస్తుంది. ప్రజలకు అర్థం కాకుంటే అధికార పార్టీకి ప్రమాదం. ప్రభుత్వ భూములు అమ్మడం కాదు వాటిని అద్దెకు ఇవ్వడం ద్వారా ఆదాయం వస్తుందనే భావన వారికి చేరవేయాలి. ప్రభుత్వం మారినప్పుడల్లా ఈ ఫండ్ పాలసీలు మారకుండా ఉండేందుకు గ్లోబల్ ఎక్స్‌పర్ట్స్‌తో ఒక స్వతంత్ర బోర్డు ఏర్పాటు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

# వల్లభనేని వంశీకి షాక్

**విజయవాడ :** గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ రాజకీయ భవిష్యత్తు విషయంలో ఇప్పుడు ఆసక్తి నెలకొంది. 2019లో పార్టీ మారిన ఆయన.. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ విషయంలో అనుసరించిన వైఖరి ఇప్పుడు ఆయనకు ఇబ్బందులు తెచ్చిపెడుతుంది అనే మాట వాస్తవం. ఇక ప్రస్తుతం వైసీపీలో ఉన్న వల్లభనేని వంశీ మోహన్.. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారా లేదా అనే దానికి సంబంధించి స్పష్టత రావటం లేదు. జైలు నుంచి విడుదలైన తర్వాత, ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేసిన వంశీ, మళ్లీ వెనక్కు తగ్గినట్లుగానే కనబడుతోంది.అయితే గ్రామాల్లో ఆయనకు కొంత ఫాలోయింగ్ ఉండటంతో, వంశీ ప్రజల్లోకి వెళ్లాలని ఆ పార్టీ అధిష్టానం కూడా కోరుతున్నప్పటికీ వంశీ దూకుడు ప్రదర్శించడం లేదు. కేసులు భయం కారణంగా వంశీ వెనక్కు తగ్గుతున్నట్లుగా స్పష్టంగా అర్థం అవుతుంది. వచ్చే ఎన్నికల నాటికి గన్నవరం నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయాలి అంటే.. కచ్చితంగా వంశీ ప్రజల్లోకి రావాలని, ఆ పార్టీ కార్యకర్తలు కూడా కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను తనకు అనుకూలంగా మార్చుకోవాల్సిన అవసరం కూడా వంశీ పై ఉంది.అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే పై వచ్చే ఆరోపణల విషయంలో, కూడా వంశీ కాస్త దూకుడు ప్రదర్శించాలని ఆ పార్టీ నాయకత్వం కోరుతోంది. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థిత-ుల్లో వంశీ బయటకు రావడానికి ఇష్టపడటం లేదు. దీనితో గన్నవరం నియోజకవర్గంలో, ఇన్చార్జిను మార్చాలనే ఆలోచనలో కూడా పార్టీ అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఇప్పటికే పూర్తిస్థాయిలో కసరత్తు కూడా చేశారని, అయితే ఒకరిద్దరి నేతలు అధినేత వైఎస్ జగన్ వద్ద నియోజకవర్గ పరిస్థితిని ప్రస్తావించడంతోనే వెనక్కు తగ్గినట్లుగా తెలుస్తోంది.వంశీ అరెస్టు విషయంలో గ్రామాల్లో కొంత సాన-ుభూతి ఉంది అనే ప్రచారం కూడా ఉంది. దీనిని వంశీ వాడుకునే ప్రయత్నం కొంత చేసినప్పటికీ ఆ తర్వాత పరిస్థితులు సహకరించకపోవడంతో మళ్లీ సైలెంట్ అయిపోయారు. ఇక నియోజకవర్గంలో నాయకత్వాన్ని మారిస్తే, భవిష్యత్తులో సమస్యలు వచ్చే అవకాశం ఉందని అధిష్టానానికి ఇప్పటికే కొంతమంది చెప్పినట్లుగా వైసిపి వర్గాలు అంటున్నాయి. అందుకే వంశీ విషయంలో అధిష్టానం ఏ నిర్ణయం తీసుకోలేని పరిస్థితిలో ఉందని సమాచారం.

## పాలు లేకుండా నెయ్యి తీసే టెక్నాలజీ తాడేపల్లి ప్యాలెస్‌లో ఉందేమో!

-మొదటిపేజీ తరువాయి

“హెరిటేజ్ నుంచి ఇందాపూర్‌కు నెయ్యి వెళ్లి, అక్కడి నుంచి టీటీడీకి వస్తుందని చెప్పడానికి కనీసం బుర్ర పనిచేస్తుందా?” అని ఆమె ఎద్దేవా చేశారు. హెరిటేజ్ సంస్థ తన సిద్ధాంతాల ప్రకారం దేవాలయాలకు బల్క్‌గా సరఫరా చేయదని, ఈ విషయం చిన్నపిల్లవాడిని అడిగినా చెబుతాడని అన్నారు.

**ధరల పెరుగుదలపై చిన్న లాజిక్ మిస్సయ్యారు**

2015లో రూ.280 ఉన్న నెయ్యి ధర, 2026 నాటికి రూ.650కి ఎందుకు పెరిగిందని జగన్ ప్రశ్నించడాన్ని అనిత తప్పుబట్టారు. కాలంతో పాటు ధరలు పెరగడం సహజమని, ఈ చిన్న లాజిక్‌ను జగన్ ఎలా విస్మరించారని ఆమె ప్రశ్నించారు. “మీరు సాక్షి పేపర్ ప్రారంభించినప్పుడు దాని ధర రూ.2, ఇప్పుడు రూ.6.50. భారతీ సిమెంట్ బస్తా ధర రూ.250 నుంచి రూ.450కి పెరిగింది. 2015లో రూ.19 ఉన్న పాల ప్యాకెట్ ఇప్పుడు రూ.40కి చేరింది. పాల ధర పెరిగితే నెయ్యి ధర పెరగదా? బహుశా పాలు లేకుండానే నెయ్యి తయారుచేసే టెక్నాలజీ మీ తాడేపల్లి ప్యాలెస్‌లో ఉందేమో” అని ఆమె వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కర్ణాటకలో పాల ధరలు అధికంగా ఉండటం వల్లే నందిని డైరీ టీటీడీకి రూ.700కు నెయ్యి సరఫరా చేసిందని, ఆ విషయం గురించి జగన్ ఎందుకు మాట్లాడరని నిలదీశారు.

**అసలు దొంగ మీ బాబాయే**

అసలు సమస్య అయిన నెయ్యి కల్తీ గురించి మాట్లాడకుండా, జగన్ సంబంధం లేని హెరిటేజ్ అంశాన్ని తెరపైకి తెస్తున్నారని అనిత ఆరోపించారు. నెయ్యి కల్తీ జగన్ ప్రభుత్వ హయాంలో, ఆయన బాబాయి వైవీ సుబ్బారెడ్డి టీటీడీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడే జరిగిందని అనిత తీవ్ర ఆరోపణలు చేశారు. “నెయ్యిలో రసాయనాలు కలిశాయని సిట్, ఎన్డీబీ రిపోర్టులు స్పష్టంగా తేల్చాయి. కల్తీ జరిగిందని నిర్ధారణ అయ్యాక కూడా అప్పటి మీ ప్రభుత్వం ఆ కంపెనీ టెండర్‌ను ఎందుకు రద్దు చేయలేదు? ఎందుకు ఆ సంస్థను బ్లాక్‌లిస్టులో పెట్టలేదు?” అని ఆమె సూటిగా ప్రశ్నించారు. కల్తీ జరిగిందని చార్జ్‌షీట్‌లో ఉన్నా, మీ బాబాయి స్వ-యంగా అంగీకరించినా దాని గురించి మాట్లాడకుండా, ముక్కు ఎక్కడ ఉందంటే చుట్టూ తిప్పి చూపినట్లు హెరిటేజ్ గురించి ఎందుకు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

**టెండర్ నిబంధనలు మార్చిందెవరు?**

కేవలం తమకు నచ్చిన కంపెనీలకు లబ్ధి చేకూర్చేందుకే జగన్ ప్రభుత్వం టెండర్ నిబంధనలను నీరుగార్చిందని అనిత ఆరోపించారు. “ఒక చుక్క పాలు కూడా సేకరించని కంపెనీలు కూడా నెయ్యి సరఫరా చేసేలా నిబంధనలను మార్చారు. రూ.250 కోట్ల టర్నోవర్‌ను రూ.150 కోట్లకు తగ్గించారు. ఇవన్నీ ఎవరికోసం చేశారు? కల్తీపై చర్చకు మేము సిద్ధం. ఆధారాలు చూపించమన్నందుకే ప్రజలకు ఈ వాస్తవాలు వివరిస్తున్నాం. దమ్ముంటే కల్తీ గురించి మాట్లాడండి” అని జగన్‌కు ఆమె సవాల్ విసిరారు.

## లడ్డూ ప్రసాదం అపచారం నుంచి దృష్టి మళ్లించేందుకే కొత్త డ్రామాలు

-మొదటిపేజీ తరువాయి

గుర్తుచేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, పెట్టుబడులను ఆకర్షించడం కోసం తాము చేస్తున్న పర్యటనలను ‘జల్సాలు’గా అభివర్ణించడం ఆయన ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో గారడీ లెక్కలతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి, ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసింది జగన్ కాదా? అని ప్రశ్నించారు. ఇప్పుడు తాము పారదర్శకంగా ముందుకెళుతుంటే, తప్పుడు లెక్కలతో ప్రజలను మళ్లీ మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ‘బటన్ నొక్కడం’ పేరుతో ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో ప్రజల ముక్కు పిండి వసూలు చేసే రకం తమది కాదని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ప్రతి పైసా నేరుగా పేదవాడికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తిరుమల లడ్డూ ప్రసాదం టెండర్ల విషయంలో జరిగిన అపచారంపై సమాధానం చెప్పలేక, ప్రజల దృష్టిని మరల్చడానికే జగన్ కొత్త డ్రామాలకు తెరలేపారని విమర్శించారు. 11 సీట్లకు పరిమితమైనా ఆయనలో అహంకారం కొంచెం కూడా తగ్గలేదని, అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించే ధైర్యం లేక మీడియా ముందు సాకులు చెబుతూ ఏడవడం మానుకోవాలని హితవు పలికారు. ప్రజలు తమ తీర్పుతో ఎవరి స్థానం ఎక్కడో చూపించారని, ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని అచ్చెన్నాయుడు సూచించారు.

## బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

ఇచ్చే నివేదిక ఆధారంగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నామన్నారు. నా బీసీలు అంటూ వెనుకబడిన కులాలకు వైసీపీ ప్రభుత్వం తీవ్ర ద్రోహం చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి కోత విధించి, సమాజంలో సగభాగమైన వెనుకబడి వర్గాల వారిని రాజ్యాధికారానికి దూరం చేశారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఆది నుంచి బీసీల పక్షపాతి అని తెలిపారు. బీసీలకు జరిగిన ద్రోహాన్ని గుర్తించి, అధికారంలోకి రాగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు 34 శాతం రిజర్వేషన్లు అందజేస్తామని అప్పట్లో హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల కోసం రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏక సభ్య డెడికేటెడ్ కమిషన్ ను నియమించారన్నారు.

రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ తో బీసీలకు మేలు

ఏపీలో ఎస్సీ వర్గీకరణంపై నియమించిన ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా విజయవంతమైన పాత్ర పోషించిందని మంత్రి సవిత తెలిపారు. రాజీవ్ రంజాన్ మిశ్రా సమర్థత గుర్తించిన సీఎం చంద్రబాబునాయుడు... ఆయన నేతృత్వంలో డెడికేటెట్ కమిషన్ ఏర్పాటు చేశారన్నారు. ఈ కమిషన్ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు మేలు చేసేలా నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. రాజీవ్ రంజన్ మిశ్రా ఏక సభ్య డెడికేటెడ్ కమిషన్ నియమించినందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. డెడికేటెట్ కమిషన్ నియామకంపై బీసీ సంఘాలు సైతం హర్షం వ్యక్తంచేశాయి. సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కు, మంత్రులు లోకేశ్, సవితకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మూడు ప్రాంతాల్లో 3 ఎకనామిక్ రీజియన్స్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం భారీ ప్రణాళికను సిద్ధం చేసింది. బడ్జెట్ లో తాజాగా కీలక ప్రతిపాదనలు చేశారు. ప్రాంతాల మధ్య అసమానతలు తొలగించి, అన్ని జిల్లాల్లో సమాన వృద్ధిని సాధించడమే ఈ భారీ వ్యూహం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం.మంత్రి పయ్యావుల కేశవ్ తన బడ్జెట్ ప్రసంగంలో.. విజన్ స్వర్ణాంధ్ర 2047 అమలు కోసం ప్రాంతీయ ఆకాంక్షలను నెరవేర్చేందుకు, సమ్మిళిత అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం ప్రాంతీయ అభివృద్ధి విధానాన్ని అనుసరిస్తోందని చెప్పారు. ఇందులో భాగంగా విశాఖపట్టణం, అమరావతి, తిరుపతి రీజియన్లను రాష్ట్రానికి కీలకమైన గ్రోత్ ఇంజిన్లుగా గుర్తించిందని చెప్పారు. నీతి ఆయోగ్‌తో కలిసి విశాఖపట్టణం ఎకనమిక్ రీజియన్ (వీఈఆర్)కి ఎకనమిక్ మాస్టర్ ప్లాన్ తయారు చేశామని చెప్పారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్టణం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, పోలవరం, కాకినాడ, తూర్పు గోదావరి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలు దీని పరిధిలోకి వస్తాయని చెప్పారువిశాఖపట్టణం ఎకనమిక్ రీజియన్ పరిధిలో ఏడు గ్రోత్ ఇంజిన్లు ఉన్నాయి. వీటిలో మ్యానుఫ్యాక్చరింగ్, సర్వీసెస్, మౌలిక వసతులు, పట్టణీకరణ, వ్యవసా-యంలో 41పైా ఇంపాక్ట్ ప్రాజెక్టులు ఏర్పాటవుతాయని చెప్పారు. వాటికి అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం, ప్రైవేట్ రంగాల నుంచి సమకూర్చుకుంటామని పయ్యావుల కేశవ్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. అంతేకాదు.. మెట్రో రైల్ ప్రాజెక్టులు సహా వీఈఆర్ కి సంబంధించి సుమారు 28వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టు ప్రతిపాదనలు సమర్పిస్తున్నామని చెప్పారు.వీఈఆర్ తరహాలోనే అమరావతి ఎకనామిక్ రీజియన్‌ను ప్రభుత్వం అభివృద్ధి చేయనుంది. ఈ రీజియన్ పరిధిలోకి ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పశ్చిమగోదావరి, ప్రకాశం, పల్నాడు, బాపట్ల, మార్కాపురం జిల్లాలు రానున్నాయి. ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి దోహదం చేసే వనరులు.. గ్రోత్ ఇంజిన్లు, బలాల్ని గుర్తించేందుకు శాస్త్రీయ పద్ధతుల్లో సామాజిక, ఆర్థిక అధ్యయనం నిర్వహిస్తున్నామని బడ్జెట్ ప్రసంగంలో పయ్యావుల కేశవ్ తెలిపారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



సంపాదకీయం

# దూసుకొస్తున్న ఏఐ.. అప్రమత్తతే ముఖ్యం!

**ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేధ (ఏఐ)విప్లవం శరవేగంగా విస్తరిస్తోంది. భారత్‌ను గ్లోబల్ సౌత్‌కు సాంకేతిక కేంద్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో దేశ రాజధానిలో నిర్వహిస్తున్న 'ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026' ఈ సాంకేతికతపై ఉన్న ఆశలను, ఆందోళనలను మరోసారి తెరపైకి తెచ్చింది. ఏఐ వినియోగంలో భారత్ దూసుకుపోతున్నా, దానివల్ల తలెత్తే దుష్ఫలితాలపై అప్రమత్తంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.**

ఎఐ దుష్ఫలితాలను చర్చించడం ద్వారా యువత భవిష్యత్ గురించి ఇప్పుడు ప్రపంచం ఆలోచించాలి. ఎఐతో పెనుముప్పు తప్పదని ప్రఖ్యాత కంపెనీలు, నిపుణులు హెచ్చరిస్తున్న వేళ దీనిపై ప్రధానంగా చర్చించాలి. ఎందుకంటే నిరుద్యోగాన్ఇన ఇది పెంచి పోషించడం ఖాయమని అంటున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా-ఎ.ఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026' సందర్భంగా ప్రధానంగా దుష్ఫలితాలను చర్చించాలి. ఉద్యోగావకాశాలు పోతాయని అంటున్నప్పుడు దాని ప్రభావంతో జరిగే నష్టాన్ని చర్చించి, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ప్రాథమిక స్థాయి వ్యవస్థను పూర్తి స్థాయిలో స్వదేశీ పునాదిమీద ఏర్పాటు చేసుకోవడం భవిష్యత్తులో అన్ని విధాల మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, ఎలాంటి ముప్పు ఏర్పడబోతుందో అన్నది ప్రధానంగా ఎఐ సమ్మిట్‌లో చర్చిస్తే మంచిది. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఆ దిశలో నిపుణులతో కమిటీ వేసి చర్చించి, ఉపద్రవానికి ముందే చర్యలకు పూనుకోవాలి. ఢిల్లీ వేదికగా అట్టహాసంగా నిర్వహిస్తున్న ఎఐ సదస్సులో ఈ మేరకు ప్రకటన రావాల్సి ఉంది.

భారత్‌ను గ్లోబల్ సౌత్‌కు సాంకేతిక కేంద్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే, ఆ దిశలో తీసుకుంటున్న చర్యలేంటన్నది చర్చకు రావాలి. అంతర్జాతీయ స్థాయిలో నాయకత్వం వహించే సంగతి అలా ఉంచితే ప్రపంచ స్థాయికి సరితూగే లేదా దగ్గరగా ఉన్న పునాది స్థాయి వ్యవస్థ కూడా మన దగ్గర లేదు. ఈ రంగంలో ఇప్పటికే నాయకత్వం వహిస్తూ ప్రపంచానికి దిశా నిర్దేశర చేస్తున్న అమెరికా, చైనాలు పెద్ద ఎత్తున నైపుణ్యాలను, పరిశోధనలను విస్తృతం చేస్తుండగా, మనం ఏం చేయాలి, ఎలా చేయాలి అన్న దాని దగ్గరే ఉన్నాం. అనేకమంది మేధావులు మనచెంత ఉన్నారు. ఎఐ కి సంబంధించిన అనేక విషయాలను అంతర్జాతీయంగా గుర్తించిన నిపుణులు మనవాళ్లలో ఉన్నారు. ఫౌండేషన్ మోడల్ సంగతి అలా ఉంచితే, లార్జ్ మోడల్స్ ట్రైనింగ్‌కు అవసరమైన హైపర్ స్కేల్ డేటా సెంటర్లు కూడా అందుబాటులో లేవు. ఇవేవీ లేకుండా గ్లోబల్ లీడర్‌షిప్ గురించి, అప్పుడు వెల్లువెత్తే అవకాశాల గురించి మాట్లాడటం ఆకాశానికి నిచ్చెనలు వేయడమే అవుతుంది. సవాళ్లను గుర్తించి, అందుకు సమాధానాలను వెతుక్కునే సమయమిది. ఇంపాక్ట్ సమ్మిట్ కోసం నీతి ఆయోగ్ రూపొందించిన నివేదిక ప్రకారం ఎఐ రంగంలో మన దేశం పూర్తిస్థాయిలో సన్నద్ధం కావడానికి మరో పది నుండి ఇరవై ఏళ్లు పడుతుందని అంటున్నారు. 2047 నాటికి ఎఐ రంగంలో భారత్‌ను సూపర్ పవర్‌గా నిలపనున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. 'కేవలం ఎఐ వినియోగదారునిగా కాకుండా ఎఐ సృష్టికర్తగా, ఎఐ విప్లవంలో భాగస్వామి దశ నుండి దానిని శాసించే స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతున్నాం' అని మోడీ అన్నారు. ఎఐ సదస్సులో ఇదే విషయం చెప్పారు. కొత్త సాంకేతికతను భారత్ ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటోంది. ప్రతిభావంతులకు స్వర్గధామంగా భారత్ ఉంది. ఏఐ కేంద్రంగా ఇండియా మారుతోంది. ఏఐ అనేది ఓ పరివర్తన శక్తి. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుంది. ఏఐ అనేది యువత, భారత్‌కు కొత్త విశ్వాసం, ఆస్తిగా ఉంది. తొలినాళ్లలో ఏఐపై అనేక సందేహాలు వచ్చాయి. కానీ ఇప్పుడు ఏఐని యువత ప్రయోజనకరంగా ఉపయోగిస్తోంది. వివిధ రంగాల సమస్యలకు ఏఐ పరిష్కారం చూపుతోందని మోదీ తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో శరవేగంగా మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో అప్పటికి పరిస్థితులు ఎలా ఉంటాయో, ఏ కొత్త సాంకేతికత ఉనికిలోకి వస్తుందో తెలియదు! మరోవైపు ప్రపంచంలో ఎఐ అభివృద్ధి విస్ఫోటనం చెందుతోంది. శక్తివంతమైన నమూనాలకు శిక్షణ ఇచ్చే కంప్యూటింగ్ శరవేగంగా పెరుగుతోంది. ప్రత్యేకమైన చిప్‌ల తయారీ కోసం పెద్దఎత్తున పోటీ జరుగుతోంది, భారీ టెక్ సంస్థలు ఎఐలోకి పెద్ద మొత్తాలను కుమ్మరిస్తున్నాయి. 2024 నుండి అమెరికా, చైనాలు ఈ రంగంపై దృష్టి సారించి భారీ మొత్తంలో ఖర్చు చేస్తున్నాయి. మన దేశంలో ఈ రంగ అభివృద్ధి కోసం ఇప్పుడిప్పుడే పరిశోధనలు మొదలయ్యాయి. మరోవైపు ఎఐ వద్ధి పేరుతో వ్యక్తిగత గోప్యతకు ముప్పు తలెత్తే ప్రమాదం ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడనుంది. న్యాయవ్యవస్థలో కూడా ఎఐ వినియోగంపై జాగ్రత్త అవసరమని ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. ఆరోగ్య రంగంలోనూ ఇటువంటి ఆందోళనలే వ్యక్తమవుతున్నాయి. మీడియా, రాజకీయ రంగాల్లో డీప్‌ఫేక్‌ల భయాలు ఇప్పటికే ప్రారంభమైనాయి. పెద్ద టెక్ సంస్థల ఆధిపత్యం పెరిగితే డేటా, మౌలిక వసతులు వారి చేతుల్లోనే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బలమైన పారదర్శక చట్టాలు, డేటా రక్షణ, నైతిక నియంత్రణ, సమగ్ర శిక్షణ విధానాలను రూపొందించాల్సి ఉంది. దేశంలో ఉన్న యువశక్తిని సమర్థవంతంగా వినియోగిం చుకోవడంతో పాటు, డేటా సెంటర్లు, ఫౌండేషన్ మోడల్స్, చిప్ తయారీ వంటి అంశాలపై దృష్టి సారించాలి. ఢిల్లీ ఎఐ సదస్సులో చోటుచేసుకున్న సాంకేతిక లోపాలతో పాటు, మేడ్ ఇన్ చైనా రోబోడాగ్‌ను తమ సొంత ఆవిష్కరణగా ప్రకటించుకుని నగుబాటైన గల్గోటియాస్ యూనివర్శిటీ నిర్వాకం అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను మసకబార్చాయి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి. అన్నింటికి మించి నిరుద్యోగానికి సవాల్‌గా మారిన ఐఎని ఎలా అధిగమించాలన్న దానిపై ప్రయత్నాలు జరగాలి.



**కంచర్ల అచ్యుత రావు**
**ఎడిటర్, మనసులో మాట, తెలుగు దినపత్రిక**

# ఏఐ మనల్ని శాసించొద్దు..

**మనమే ఏఐని శాసించాలి**

- ఏఐ అంటే కేవలం టెక్నాలజీ కాదు.. అదొక పరివర్తన శక్తి!
- విధ్వంసానికి తావులేకుండా 'మానవ్ విజన్'తో ముందుకు సాగాలి
- 'ఇండియా ఏఐ సమ్మిట్'లో ప్రధాని మోడీ పిలుపు





**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సామర్థ్యం మన ఊహలకు అందనంత వేగంగా దూసుకుపోతోందని, అయితే ఈ సాంకేతికత మనిషిని శాసించే స్థాయికి చేరకూడదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. దేశ రాజధానిలో జరుగుతున్న ప్రతిష్టాత్మక 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు'లో గురువారం ఆయన ప్రసంగిస్తూ.. ఏఐ వినియోగంపై ప్రపంచానికి దిశానిర్దేశం చేశారు. ప్రపంచ జనాభాలో ఆరో వంతు ఉన్న భారత్.. కొత్త సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో అగ్రభాగాన నిలుస్తోందని ప్రధాని కొనియాడారు. దేశ యువత ఏఐ పట్ల చూపుతున్న ఆసక్తిని ప్రస్తావిస్తూ.. భారత్‌లో జరుగుతున్న ఏఐ విప్లవం భవిష్యత్తులో ఒక గొప్ప చరిత్రగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 'మేక్ ఇన్ ఇండియా' స్ఫూర్తితో భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు ప్రపంచానికి చాటుతోందని ఆయన పేర్కొన్నారు. ఏఐకి ఉన్న పరివర్తన శక్తి గురించి హెచ్చరిస్తూ.. దీనిని సద్వినియోగం చేసుకుంటే ఎన్నో సంక్లిష్ట సమస్యలకు పరిష్కారాలు దొరుకుతాయని, అదే తప్పుడు చేతుల్లోకి వెళ్తే విధ్వంసానికి దారితీస్తుందని ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. "ఏఐ భవిష్యత్తులో ఏం చేయగలదన్నది కాదు.. ఏఐని ఉపయోగించి ప్రస్తుతం మనం ఏం చేయగలమన్నదే అసలు ప్రశ్న" అని మోడీ వ్యాఖ్యానించారు. ప్రజా సంక్షేమమే ఏఐకి బెంచ్‌మార్క్ కావాలని, మానవ కేంద్రిత ఏఐ నిర్మాణం మన లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. ఏఐ వినియోగంలో 'మానవ్ విజన్' అత్యంత కీలకమని ప్రధాని కొత్త నినాదాన్ని వినిపించారు. ఇది కేవలం సాంకేతికత మాత్రమే కాదని, ఒక పటిష్టమైన ఫ్రేమ్‌వర్క్ అని ఆయన వివరించారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా ఉండటమే కాకుండా, ఎప్పటికప్పుడు పునఃసమీక్షించేలా పారదర్శకంగా ఉండాలని సూచించారు. మనుషులు, సాంకేతికత కలిసి ప్రయాణించే కొత్త శకంలో మనం ఉన్నామని, ఈ విప్లవంలో భారత్ తనదైన ముద్ర వేస్తుందని ప్రధాని మోడీ స్పష్టం చేశారు.

# ఉచిత పథకాలపై మరోమారు సుప్రీం సీరియస్

- ప్రజల సొమ్మును దుబారా చేయడంపై ఆగ్రహం
- పేదలకు విద్య తదితర కనీస అవసరాలు కల్పించాల్సిందే
- చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** దేశంలో రాజకీయ పార్టీలు అందిస్తున్న ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్రస్థాయిలో స్పందించింది. తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశ మయ్యాయి. ఉచిత పథకాల వల్ల దేశ ఆర్థికాభివృద్ధి కుంటుపడుతుందని కోర్టు హెచ్చరించింది. తమిళనాడులో ఉచిత విద్యుత్ సరఫరా, ఆర్థిక స్థితిగతులపై విచారణ చేపట్టిన కోర్టు, విద్యుత్ పంపిణీ సంస్థకు నిధులు ఎక్కడి నుండి వస్తున్నాయో వివరించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది. పేదలకు విద్య, కనీస అవసరాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని కోర్టు అంగీకరించింది. అయితే, పెద్ద పెద్ద భూస్వాములకు కూడా ఉచిత విద్యుత్ అందించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. 'సౌకర్యం కావాలనుకున్నప్పుడు డబ్బులు చెల్లించాలి కదా! పెద్ద భూస్వాములు ఉచితం అని అనవసరంగా లైట్లు, మెషీన్లు వాడుతున్నారు' అని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ముందే ఉచిత పథకాలను ప్రకటించే సంస్కృతిపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు, సామాజికవేత్తలు తమ సిద్ధాంతాలను పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందని హితవు పలికింది. ప్రభుత్వం ఇచ్చే ఉచితాల వెనుక ఉన్నది ప్రజల కష్టార్జితమైన పన్నుల సొమ్ము అని కోర్టు గుర్తు చేసింది. రాష్ట్రాలు అప్పుల్లో ఉన్నప్పటికీ ఉచిత పథకాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించింది. రాష్ట్రాలు వసూలు చేసే ఆదాయంలో కనీసం 25 శాతాన్ని రాష్ట్ర అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ఎందుకు ఉపయోగించకూడదని ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. అంతేకాదు, 'ఉచితాలు ఎన్నాళ్లు కొనసాగుతాయి?' అన్న సుప్రీంకోర్టు ప్రశ్న ఇప్పుడు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సవాలుగా మారింది. సంక్షేమం పేరుతో ఆర్థిక క్రమశిక్షణను విస్మరిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని అత్యున్నత న్యాయస్థానం పరోక్షంగా హెచ్చరించింది.

# ప్రధాని అవుతావు

**ప్రియాంక గాంధీకి బాబా దీవెనలు**

**గౌహతి, ఫిబ్రవరి 19:** కాంగ్రెస్ ఎంపీ, స్క్రీనింగ్ కమిటీ చైర్‌పర్సన్ ప్రియాంక గాంధీ గురువారం అస్సాంలో పర్యటించగా, అక్కడ ఆసక్తికర సన్నివేశంచోటు చేసుకుంది. కామాఖ్య ఆలయానికి వెళ్ళినప్పుడు ఆమెకు బాబా (సన్యాసి) ఆశీర్వాదం లభించడం అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రియాంక గురువారం ఉదయం 10 గంటల ప్రాంతంలో గౌహతిలోని లోక్‌ప్రియ గోపీనాథ్ బోర్డోలోయ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుని, అక్కడినుంచి నేరుగా ప్రార్థనలు నగరంలోని కామాఖ్య ఆలయానికి వెళ్లారు. అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అస్సాం నాగరికత, సంస్కృతిని గౌరవిస్తూ, లక్షలాది మంది ప్రజల విశ్వాసంతో ముడిపడి వున్న కామాఖ్య దేవిఅమ్మవారి ఆశీర్వాదం పొందడానికి వచ్చాననీ ప్రియాంకతెలిపారు. ఆలయంలో ప్రార్థనలు చేసిన తర్వాత సంతోషంగా అనిపించిందన్నారు. ఆలయ సందర్శన సమయంలో నాగ సాధువుతో క్లుప్తంగా సంభాషించారు. ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ తలపై చేయి వేసి "హమారా బేటీ ప్రధాన మంత్రి బనేగా (మా కూతురు ప్రధాన మంత్రి అవుతుంది)" అంటూ దీవించారు. దీంతో ఆమె చిరునవ్వుతో అక్కడ నుంచి వెళ్లిపోయారు.దీనికి సంబంధించిన వీడియో తెగ వైరల్‌అవుతోంది. అనంతరం ప్రియాంక గాంధీ ఎంపీ గౌహతిలోని రాజీవ్ భవన్ (కాంగ్రెస్ భవన్)కు బయలుదేరి వెళ్లారు.

# నైజీరియా గనిలో విషయవాయువుల లీక్

**37మందిని బలి తీసుకున్న ఘటన**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** నైజీరియాలోని ఓ గనిలో విషవాయువులు లీకయ్యాయి. ఆ విష వాయువులను పీల్చి 37 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 26 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుందని అక్కడి పోలీస్ అధికారులు వెల్లడించారు. నార్త్ సెంట్రల్ నైజీరియాలోని ఓ గనిలో ఆకస్మికంగా లెడ్ ఆక్సైడ్, సల్ఫర్, కార్బన్ మోనాక్సైడ్ గ్యాస్‌లు లీక్ అయ్యాయి. ఈ వాయువులు మానవాళికి విషపూరితమైనవి. పైగా గనిలో వెంటిలేషన్ కూడా తక్కువగా ఉండడంతో వీటి ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ఈ విష వాయువులను పీల్చి 37 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 26 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వీరిని అధికారులు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నైజీరియా సర్కారు ఈ ప్రమాద ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించింది. గనిలో విష వాయువులు లీకవుతాయనే విషయంలో అవగాహన లేకపోవడంతోనే ప్రాణనష్టం ఎక్కువగా జరిగిందని అక్కడి మంత్రి చెప్పారు. ప్రమాదానికి కారణమైన గని సక్రమమైనదా, అక్రమమైనదా అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నట్టు మంత్రి పేర్కొన్నారు.

# డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు

**అధికవడ్డీ రుణాలపై వడ్డీ తగ్గింపు.. కొత్త ఆవిష్కరణలు ఆర్థిక వ్యవస్థ వృద్ధికి తోడ్పాటు**

**ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో టెక్ దిగ్గజాల వెల్లడి**




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు సాధిస్తోందని, ఏఐ కేంద్రంగా మారుతోందని పలుదేశాల ప్రతినిధులు ప్రశంసించారు. ప్రపంచంలోనే అతిపెద్ద కృత్రిమ మేధ సదస్సుకు భారత్ వేదికైంది. దిల్లీలోని భారత మండపంలో జరుగుతోన్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్'లో 118 దేశాలు పాల్గొన్నాయి. గురువారం జరిగిన సదస్సు అధికారిక ప్రారంభ కార్యక్రమంలో పలువురు దేశాధినేతలు, టెక్ దిగ్గజాలు పాల్గొని కీలక ప్రసంగం చేశారు. కొత్త ఆవిష్కరణలు ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో నడిపిస్తాయి. ఏఐ నిర్మాణం అందరికీ చాలా ఉపయోగంగా ఉంటుంది. భారత్‌ను సందర్శించిన ప్రతిసారీ మార్పుల వేగం చూసి ఆశ్చర్యపోతున్నా. విద్యార్థిగా ఉన్నప్పుడు ఐఐటీ ఖరగ్‌పూర్‌కు విశాఖ మీదుగా వెళ్లేవాడిని. అదే విశాఖ తీరంలో ఇప్పుడు గూగుల్ ఫుల్ స్టాక్ ఏఐ హబ్ ఏర్పాటవుతోంది' అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ తెలిపారు. డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు సాధిస్తోంది. గతంలో భారత్‌లో బ్యాంకు ఖాతా తెరవాలంటే సమస్యగా ఉండేది. ప్రస్తుతం ఎలాంటి పత్రాలు లేకుండానే బ్యాంకు ఖాతా తెరవగలుగుతున్నారు. ఫోన్‌లోనే బ్యాంకు ఖాతా తెరిచే సౌలభ్యం వచ్చింది. 140 కోట్ల మంది ప్రజలకు భారత్ డిజిటల్ ఐడెంటిటీ తీసుకొచ్చింది. ఆవిష్కరణల పథంలో అందరూ కలిసి ముందుకు సాగాలి. ప్రతినెలా 20 బిలియన్ల డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయి. 500 మిలియన్ల మందికి డిజిటల్ హెల్త్ ఐడీలు ఇచ్చారని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ ప్రశంసించారు. ఏఐ కృత్రిమమైనది కాదు.. వాస్తవమైనదని టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ వ్యాఖ్యానించారు. ఏఐ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్యక్రమాలకు భారత్ సాక్షిగా నిలుస్తోంది. 140 కోట్ల మంది ప్రజలతో అతిపెద్ద డిజిటల్ ఐడెంటిటీ వ్యవస్థ కలిగిఉంది. ప్రపంచంలో జరిగే వాటిలో భారత్ నుంచే సగం డిజిటల్ లావాదేవీలు ఉన్నాయి. భారత్‌ను ఏఐ కేంద్రంగా ప్రధాని తీర్చిదిద్దుతున్నారు. సెమీకాన్ ఇండియా, ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా సాంకేతికత అభివృద్ధి జరుగుతోంది. ఏఐ నైపుణ్య శిక్షణలో భారత్ పురోభివృద్ధి సాధిస్తోందన్నారు. గత దశాబ్దకాలంగా ఏఐ వేగంగా ముందుకెళ్తోంది. అతి త్వరలోనే మనుషులు చేసే అత్యంత క్లిష్టమైన పనులను ఏఐ మోడళ్లు సులువుగా పూర్తి చేసే రోజులు రానున్నాయి. ఏఐతో అవకాశాలతో పాటు సవాళ్లూ ఉన్నాయి. ఆ సవాళ్లను పరిష్కరించడంలో భారత్ కీలక పాత్ర పోషించనుందని ఆంత్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ పేర్కొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
శుక్రవారం 20 ఫిబ్రవరి 2026


# అసెంబ్లీలో చేనేత వస్త్ర ప్రదర్శన

## - స్వయంగా వస్త్రాలు కొనుగోలు చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం :ఫిబ్రవరి 19 (మనసులో మాట)..** అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆవరణలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ప్రదర్శన, విక్రయ కేంద్రాన్ని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం ప్రారంభించారు. ఆప్కో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ స్టాళ్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి, చేనేత కార్మికులతో ముచ్చటించారు. వారి నైపుణ్యాన్ని అభినందిస్తూ, స్వయంగా పట్టుచీరలు, పట్టు పంచె మరియు షర్ట్‌ను కొనుగోలు చేసి కార్మికుల్లో ఉత్సాహాన్ని నింపారు. దేశవ్యాప్తంగా ఉన్న చేనేత సంఘాలలో మన రాష్ట్రం నుంచే అత్యధికంగా 32 నుండి 33 సంఘాలు ఉండటం గర్వకారణమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల వస్త్రాలన్నీ ఒకే వేదికపై అందుబాటులో ఉన్నాయని, ప్రజలందరికీ మన చేనేత వైభవం తెలియజేసేందుకే ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు స్పీకర్ తెలిపారు. నేతన్నలను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని, మంత్రులు, ఎమ్మెల్యేలు మరియు ఎమ్మెల్సీలుద అందరూ ఈ స్టాళ్లను సందర్శించి వస్త్రాలను కొనుగోలు చేయాలని ఆయన కోరారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు అందుబాటులో ఉండే ఈ స్టాళ్లలో నాణ్యమైన వస్త్రాలపై 40 శాతం వరకు రాయితీ ఇస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి, కార్మికులను ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, కామినేని శ్రీనివాస్, బుచ్చయ్య చౌదరి మరియు ఇతర మంత్రులు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# ఆసుపత్రి వ్యర్థాలను ప్రతిరోజూ తరలించాలి

## - వెటర్నరీ ఆసుపత్రులూ నిబంధనలను పాటించాలి - నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు - జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి





**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట): ఫిబ్రవరి 19:** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య సంస్థలు ఆసుపత్రులన్నీ బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సంబంధిత ఆసుపత్రులపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి స్పష్టం చేశారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో కాలుష్య నియంత్రణ మండలి మరియు ఆరోగ్య శాఖ అధికారులతో నిర్వహించిన జిల్లా స్థాయి ఆసుపత్రి వ్యర్థాల నిర్వహణా కమిటీ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసుపత్రి వ్యర్థాల నిర్వహణ అత్యంత కీలకమైన ప్రక్రియ అని, ప్రజారోగ్యానికి భంగం కలగకుండా వీటిని శాస్త్రీయ పద్ధతిలో నిర్ణీత సమయంలోగా తరలించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

ప్రతి ఆసుపత్రిలో రెడ్, ఎల్లో, బ్లూ, వైట్ రంగుల కోడింగ్ బ్యాగులను ఉపయోగించి ఇంజక్షన్ సూదులు, పత్తి, గ్లౌవ్స్, శరీర వ్యర్థాలను తప్పనిసరిగా వేరు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న సుమారు 496 ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు పశుసంవర్ధక ఆసుపత్రు ల నుంచి కూడా క్రమం తప్పకుండా చెత్త సేకరణ జరగాలని ఆదేశించారు. సేకరించిన వ్యర్థాలను 48 గంటల గడువులోగా తరలించాలని, ఎక్కడా బయట కనిపించకూడదని స్పష్టం చేశారు. ప్రతీరోజూ వ్యర్థాల సేకరణ, అప్‌లోడ్, తరలింపు జరగాల్సిందేనని స్పష్టం చేశారు. అంతేకాక, ప్రతి ఆసుపత్రి, క్లినిక్, ల్యాబ్ తమ వద్ద ఉత్పత్తి అయ్యే వ్యర్థాల వివరాలను 'బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యాప్'లో ప్రతిరోజూ తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డేటా ఎంట్రీ చేయని సంస్థలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిపై చర్యలు తీసుకోవాలని, వెంటనే నోటీసులు జారీ చేయాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించారు. ప్రతీ ఇంటి నుంచీ బయో మెడికల్ వ్యర్థాలను సైతం సేకరించి, సరైన పద్ధతిలో వాటిని తరలించాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. అలాగే వ్యర్థాలను బయట పడేసే ఆసుపత్రులపై నిఘా పెట్టాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి ఇఇ సరిత, డీఎంహెచ్ఓ డాక్టర్ ఎన్.జీవనరాణి, జి జి ఎ చ్ సూపరింటిండెంట్ డాక్టర్ ఎ.పద్మజ, ఇతర వైద్య శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ప్రైవేటు ఆసుపత్రులు, సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



# సబ్ జైలును సందర్శించిన జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి

**నర్సీపట్నం రూరల్, ఫిబ్రవరి 19, ( మనసులో మాట) :** విశాఖపట్నం సివిల్ జడ్జి ( సీనియర్ డివిజన్), ఉమ్మడి విశాఖ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు గురువారం నర్సీపట్నం సబ్ జైలును సందర్శించారు. సబ్ జైలును పరిశీలించి, ఖైదీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన ఖైదీలతో మాట్లాడి వారి సాధక బాధకాలు అడిగి తెలుసుకున్నారు. సబ్ జైలులో భోజనం, వసతులు ఏ విధంగా ఉన్నవి అడిగి తెలుసుకున్నారు. కేసును వాదించడానికి లాయర్ ను పెట్టుకునే స్తోమత లేని వారు మండల లీగల్ సర్వీసెస్ కమిటీకి తెలియజేస్తే ఉచితంగా లాయర్ ను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట న్యాయవాదులు నగిశెట్టి గంగబాబు, నందారపు కృష్ణ, న్యాయస్థానం సిబ్బంది ఆశ, లీగల్ సర్వీసెస్ వాలంటీర్లు, జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అల్లూరి సీతారామరాజు జిల్లాను మోడల్ జిల్లాగా తీర్చిదిద్దుతాం

## - జిల్లా ను వ్యవసాయ,పర్యటక ప్రాంతాలుగా అభివృద్ధికి సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాం
## - జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**పాడేరు ఫిబ్రవరి 19, (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లాను రాష్ట్రంలోనే ఒక మేటి మోడల్ జిల్లాగా మార్చడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆకాంక్షించారు. గురువారం ఉదయం IIM విశాఖపట్నం లో డిస్ట్రిక్ట్ ఆఫీసియల్స్ & స్టాకేహోల్డర్స్ ఫర్ కన్సల్టెషన్ వర్కుషాప్ ఆన్ ఏ ఎస్ ఆర్ డిస్ట్రిక్ట్ నీతి ఆయోగ్ ప్రాజెక్ట్, జరిగిన కార్యక్రమంలో పాల్గొని జిల్లాకు సంబంధించిన ప్రగతిని, అభివృద్ధి, మౌలిక సదుపాయాలు సంబంధించి న కార్యక్రమాలపై వివరించారు. ముఖ్యంగా వ్యవసాయం, పర్యాటక రంగాలపై ప్రత్యేక దృష్టి సాదిస్తూ జిల్లా అభివృద్ధికి స్పష్టమైన రోడ్ మ్యాప్‌తో ముందుకు వెళు న్నామని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెల్లడించిన ఏకో టూరిజం ద్వారా పర్యాటక రంగ అభివృద్ధి కి జిల్లాలోని సహజ సిద్ధమైన అందాలను ప్రపంచానికి పరిచయం చేస్తూ, అరకు, లంబసింగి వంటి ప్రాంతాలను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామని,
ఎకో టూరిజం, ప్రకృతికి హాని కలగకుండా పర్యావరణహిత పర్యాటకాన్ని ప్రోత్సహిస్తున్నామని, ఈ ప్రాంత సాంస్కృతిక, సాంప్రదాయ, వారసత్వం వంటి కార్యక్రమాలు రూపొందించి అభివృద్ధిలో స్థానిక గిరిజన సంస్కృతి, కళలు, సాంప్రదాయలను పర్యాటక రంగంలో భాగస్వామ్యం చేయడం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తాయని అన్నారు.
జిల్లాలో వ్యవసాయ రంగానికి ఊతం ఇస్తూ,
జిల్లాకు ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడంపై దృష్టి సారించామన్నారు.గిరిజన రైతులకు ఎక్కువ ఆదాయాన్ని సంపాదించే ఉత్పత్తులైన కాఫీ, పసుపు, మిరియాలు వంటి మేలైన దిగుబడులనునిచ్చే పంటలను ప్రోత్సహిస్తున్నామన్నారు. సాంకేతికతను, మార్కెటింగ్ సదుపాయాలను అందుబాటులోకి తెస్తున్నామన్నారు.
కొత్త జిల్లా అయినప్పటికీ, ప్రణాళిక బద్ధమైన రూట్ మ్యాప్ నో సిద్ధం చేసుకుని, అభివృద్ధి విషయంలో మాకు స్పష్టమైన కార్యక్రమాల రూపొందించుకొని జిల్లా భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ మరియు పర్యాటక రంగాల అభివృద్ధి కోసం ఇప్పటికే రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేసుకున్నారు. అంతర్జాతీయ ప్రసిద్ధి చెందుతున్న అరకు కాపీ,మిరియాలుతో పాటు అంతర్ పంటలకు సంబంధించి అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రజల సహకారంతో ఏఎస్ఆర్ జిల్లాను అన్ని రంగాలలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన పునరుద్ఘాటించారు.
ఆంధ్ర ఊటీ అయిన లంబసింగి వంటి ప్రాంతాల్లో అధిక ఆదాయాన్నిచ్చే కుంకుమపువ్వు వంటి ఉత్పత్తులను రైతులకు ప్రోత్సహిస్తున్నామన్నారు.

### అనకాపల్లి నెహ్రూ చౌక కూడలి లోని ట్రాఫిక్ సిగ్నల్స్ కు సమీపంలో

# బార్ అండ్ రెస్టారెంట్ అనుమతులు సరికాదు

## ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి. సుదీర్ కు అనకాపల్లి ప్రజా సంఘాల నేతలు వినతి



**అనకాపల్లి, ఫిబ్రవరి 19 (మనసు లో మాట):** అనకాపల్లి నెహ్రూ చౌక్ జంక్షన్ లో ట్రాఫిక్ సిగ్నల్స్ పాయింట్ కు సమీపంలో బార్ అండ్ రెస్టారెంట్ కు అనుమతులు మంజూరు చేయడాన్ని వ్యతిరేకిస్తూ అనకాపల్లి ప్రజాసంఘాల జేఏసీ నేతలు ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి. సుధీర్ కు వినతిపత్రం అందజేశారు. కొప్పాక లో ఎక్సైజ్ కార్యాలయంలో గురువారం ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి. సుదీర్ కు ప్రజా సంఘాల జెఎసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ ఇండియా అధ్యక్షులు గుడాల సత్యనారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ అనకాపల్లి జీవీఎంసీ పరిధి లో ఎలాంటి పార్కింగ్ స్థలం లేని ప్రాంతం లో ఉన్న భవనంలో బార్ అండ్ రెస్టారెంట్ కు అనుమతులు మంజూరు చేయడం సరికాదన్నారు.
పట్టణ నడిబొడ్డున, పైగా నిత్యం రద్దీ గా ఉన్న పార్కింగ్ సౌకర్యం లేని ట్రాఫిక్ సిగ్నల్స్ కు అతి సమీపంలో ఈ బార్ అండ్ రెస్టారెంట్ తెరిచి ఉన్న సమయంలో ఏదైనా అనుకొని ప్రమాదం జరిగితే ఏ శాఖ అధికారులు బాధ్యత వహిస్తారని అధికారులను నిలదీశారు. అంతేకాదు ఆలాంటి ప్రాంతంలో బార్ అండ్ రెస్టారెంట్ ఏర్పాటు కు ఒప్పుకున్న జీవీఎంసీ అనకాపల్లి జోనల్ కమీషనర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ భవనం లో ఫైర్ సేఫ్టీ లేదని సత్యనారాయణ ముదిరాజ్ అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ కొణతాల హరనాథ్ బాబు మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో బార్ అండ్ రెస్టారెంట్ కు అనుమతిస్తే ట్రాఫిక్ సమస్య తలెత్తే అవకాశం ఉందన్నారు.
ప్రజా సంఘాల జెఎసి నేత బొట్టా చిన్నియాదవ్ మాట్లాడుతూ నిబంధనలు పాటించని ఈ బార్ అండ్ రెస్టారెంట్ ఏర్పాటు విషయంలో సంబందిత అధికారులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బోడి వెంకటరావు, మాజీ కౌన్సిలర్ బొబ్బిలి గోవింద, మళ్ళ శివనారాయణ పాల్గొన్నారు.

# నూకాంబిక అమ్మవారి ని దర్శించుకున్న ఇచ్చాపురం నైమిశారణ్య వారాహి పీఠాధిపతి బాలబ్రహ్మానంద సరస్వతి స్వామి



**అనకాపల్లి, ఫిబ్రవరి 19 (మనసులో మాట):** ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన అనకాపల్లి గవరపాలెం లోని శ్రీ నూకాంబిక అమ్మవారిని గురువారం ఇచ్చాపురం నైమిశారణ్య వారాహి పీఠాధిపతి శ్రీ బాల బ్రహ్మనంద సరస్వతి స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ముందు గా బాల బ్రహ్మనంద సరస్వతి స్వామి కి స్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ మండపం లో స్వామి వారి శ్రీదేవి భాగవతతత్త్వ ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యళ్ళశ్రీధర్, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్,పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు,కాండ్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి, యర్రవరపు సంతోష్ కుమారి, బిజెపి నాయకులు గంగుపాం నాగేశ్వరావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బడి పిల్లల ఆరోగ్యం పై నిర్లక్ష్యం వద్దు

## - జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



**(పాడేరు రూరల్ పోలవరం జిల్లా ) ఫిబ్రవరి 19, అల్లూరి సీతారామరాజు,** జిల్లా పోలవరం జిల్లా పరిధిలోని పి.హెచ్.సి లకు అనుబంధంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు అనారోగ్య కారణాలతో మరణాలకు గురి కాకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని నిర్దేశించారు. ఈ మేరకు జిల్లా జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ స్కూళ్లలో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. రాబోయే ఎపిడమిక్ సీజన్ దృష్ట్యా వైద్య ఆరోగ్య శాఖ తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై విస్తృతంగా చర్చించారు. జిల్లాలోని ప్రతి స్కూల్‌లో వైద్యాధికారుల సమక్షంలో తప్పనిసరిగా వైద్య శిబిరాలు నిర్వహించాలని, విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు, జ్వరాలు, సీజనల్ వ్యాధులపైన గుర్తింపు, అవసరమైన మందుల పంపిణీ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల అమలుకు సంబంధించి వివరాలు డి ఎం హెచ్ ఓ, ఏ డి ఎం హెచ్ ఓ పాడేరు, అలాగే అన్ని పి.హెచ్.సి ల వైద్యాధికారులు, పంచాయతీ రాజ్ మరియు వైద్య సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు.స్కూళ్లలో పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్ల వినియోగం, దోమల నివారణ చర్యలు, వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. అధికారుల ఆదేశాలను నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత వైద్యాధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి వర్చువల్ విధానం ద్వారా ఇందుకు సంబంధించిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి హెచ్చరించారు.
విద్యార్థుల ఆరోగ్యం పై తీసుకుంటున్న చర్యల జిల్లా పరిపాలనకు అత్యంత ప్రాధాన్య అంశమని, ఇందుకు సంబంధించిన అధికారులందరూ సమిష్టిగా బాధ్యతతో పనిచేయాలని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాష్ట్రీయ బలే స్వస్థ్య కార్యక్రమం (ఆర్.బి.ఎస్.కె) కార్యక్రమం ద్వారా జిల్లాలలో 0 నుండి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లల ఆరోగ్య పరిరక్షణకు సమగ్ర వైద్య సేవలు అందిస్తున్నట్లు జిల్లా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం కింద అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూళ్లలో వైద్య శిబిరాలు నిర్వహించి పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. పుట్టుకతో వచ్చే లోపాలు, చిన్నప్పటి వ్యాధులు, పోషక లోపాలు, ఎదుగుదల, అభివృద్ధి లోపాలను తొందరగా గుర్తించి ఉచితంగా వైద్య చికిత్స అందిస్తున్నారు. జిల్లాలోని పి. హెచ్. సి ల పరిధిలో మొబైల్ హెల్త్ టీమ్స్ ద్వారా స్కూల్ విద్యార్థులకు కంటి, చెవి, దంత, రక్తహీనత తదితర పరీక్షలు నిర్వహించి, అవసరమైన పిల్లలను డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్(డిఈఐసి) కు రిఫర్ చేస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,స్కూల్ కమిటీ సభ్యులతో చర్చించి ఈ కార్యక్రమానికి సహకరించి పిల్లల ఆరోగ్య సమస్యలను వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేయాలని అధికారులు కోరారు. పిల్లల ఆరోగ్యం జిల్లా అభివృద్ధికి మూలాధారమని, ప్రతి బాలుడు ఆరోగ్యంగా ఉండేలా, ద్వారా చదువులో క్రీడల్లో అన్ని రంగాల్లోఎదగేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుం, విధి నిర్వహణలో అలసత్వంగా ఉన్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమ అమలు పై రెండు జిల్లాల ప్రాజెక్టు అధికారులు పర్యవేక్షించి, రాత్రి బసలు నిర్వహించి విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన అధికారులు, సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెండు ప్రాజెక్టర్ అధికారులు, డి ఏం హెచ్ ఓలు, ఏడి ఏం హెచ్ వోలు, డి ఎల్ డి ఓ, డిడి ట్రైబల్ వెల్ఫేర్,తదితర అధికారులు పాల్గొన్నారు.

### పరిశ్రమల ఏర్పాటుకు

# మౌలిక సదుపాయాలు

## - జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి
## - కొండకరకాం ఎంఎస్ఎంఈ పార్కు స్థలం పరిశీలన



**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట) ఫిబ్రవరి 19 :** జిల్లాలో భారీ ఎత్తున పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మండలంలోని కొండకరకాం గ్రామ పరిధిలోని ప్రతిపాదిత ఎంఎస్ఎంఈ పార్కు స్థలాన్ని గురువారం జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి సందర్శించారు. సుమారు 12 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ఈ పార్కులో రోడ్లు, కాలువలు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. స్థలాన్ని చదునుచేసి, వీలైనంత వేగంగా వాటిని కల్పించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఆర్‌డిఓ డి.కీర్తి, పరిశ్రమలశాఖ జిఎం కరుణాకర్, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ ఎం.మురళీమోహనరావు, తాహసీల్దార్ కూర్మనాధ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## సివిల్ తగాదాలలో ఇరు పక్షాల వారిని పిలిపించి పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి**

ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి :(మనసులోమాట ), ఫిబ్రవరి 19:: రెవిన్యూ అధికారుల వద్దకు సివిల్ తగాదాలు వచ్చేటప్పుడు ఇరు పక్షాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ చేసి, సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. అటువంటి సమస్యను అలాగే వదిలేస్తే ఎప్పటికీ పరిష్కారం కాదని, రెవిన్యూ వారు ఉన్నది రెవిన్యూ సమస్యలను పరిష్కరించడానికేనని స్పష్టం చేసారు.

రెవిన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పి.జి.ఆర్.ఎస్, రెవిన్యూ క్లీనిక్, మ్యుటేషన్స్ , రీ సర్వే జాయింట్ ఎల్.పి.ఎం తదితర అంశాల పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో రెవిన్యూ వినతులు ఎక్కువగా తిరస్కరించబడుతున్నాయని , ఆ తిరస్కరణలు తగ్గాలని అన్నారు. రెవిన్యూ క్లినిక్స్ కు వచ్చే వినతులను సర్వీసెస్ క్రింద నమోదు చేసి పరిష్కరించాలని తెలిపారు. రీ సర్వేలో మొదటి మూడు దశలలో పెండింగ్ ఉన్నవాటిని పూర్తి చేయాలనీ, అలసత్వం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేసారు. 4వ దశ లో జరుగుతున్న గ్రామాలలో గ్రౌండ్ ట్రూతింగ్ జరగాలని, దీని కోసం ప్రభుత్వం 90 రోజులు గడువు ఇచ్చిందని, మార్చి 15 నాటికి గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తి చేసి, ఏప్రిల్ 11 నాటికి తప్పులను సరిదిద్దుకొని పూర్తి చేయాలనీ అన్నారు. 4 వ దశ లో డైలీ ప్రోగ్రెస్ ఉండాలని, వారం వారం సమీక్షించడం జరుగుతుందని తెలిపారు.

సంయుక్త కలెక్టర్ సేదు మాధవన్ మాట్లాడుతూ మ్యుటేషన్స్ కోసం వచ్చిన దరఖాస్తులు గడువు దాటి ఉన్నాయని, గడువు దాటిన వారికీ నోటీసు లు జారీ చేసి, ఆలస్యం అయినందుకు గల కారణాలను, వివరణ కోరడం జరుగుతుందని అన్నారు. జాయింట్ ఎల్.పి.ఎం , రీ సర్వే ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు.

ఈ సమావేశం లో వి.సి హాల్ నుండి సర్వే ల్యాండ్ శాఖ ఏ.డి ఆర్. విజయ్ కుమార్, కలెక్టరేట్ పలు సెక్షన్ల నుండి సూపరింటెండెంట్ లు, వి.సి ద్వారా ఆర్.డి.ఓ లు , తఃసిల్దార్లు , సర్వేయర్లు పాల్గొన్నారు ..

హొటళ్లపై పౌర సరఫరా అధికారుల దాడులు

## 19 గృహ వినియోగ సిలిండర్లు స్వాధీనం

**- 6-ఏ కేసులు నమోదు**

**- డిఎస్ఓ మురళీనాథ్**







**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట).. ఫిబ్రవరి19:** జిల్లా పౌర సరఫరా అధికారి జి.మురళీనాథ్ ఆదేశాల మేరకు బుధవారం విజయనగరం పట్టణంలో పలు హొటళ్లు, డాబాలు, టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లపై ఆ శాఖ అధికారులు దాడులు చేశారు. గ్యాస్ సిలండర్లను తనిఖీ చేసి, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న 19 గృహ వినియోగ సిలండర్లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం ఏడు చోట్ల సివిల్ సప్లయిస్ డిటిలు తనిఖీలు నిర్వహించి, 6-ఏ కేసులను నమోదు చేసారు. ఈ సందర్భంగా డిఎస్ఓ మురళీనాథ్ మాట్లాడుతూ, డొమెస్టిక్ సిలండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కమర్షియల్ సిలండర్లను మాత్రమే వాణిజ్య అవసరాలకు వినియోగించాలని ఆయన స్పష్టం చేశారు.

## మాకవరపాలెం మండలంలో రిజర్వాయర్ అక్రమ దారులపై ఉద్రిక్తత



**మాకవరపాలెం ఫిబ్రవరి 19 (మనసులో మాట)..** మాకవరపాలెం మండలం పరిధిలోని రాచపల్లి రెవెన్యూ ప్రాంతంలో ఉన్న చిన్న రాచపల్లి రిజర్వాయర్‌కు సంబంధించిన రాచపల్లి గ్రామ సర్వే నంబర్ 737లో సుమారు 21 ఎకరాల మేర అక్రమ దారులు ఉన్నట్లు పిజిఆర్‌ఎస్‌లో ఫిర్యాదు చేయడంతో ఉద్రిక్తత నెలకొంది. ఫిర్యాదు మేరకు ఇరిగేషన్ మరియు రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అయితే అక్రమ దారులను స్పష్టంగా గుర్తించకుండా, పూర్తి స్థాయి సర్వే నిర్వహించకుండా తిరిగి వెళ్లిపోయారని ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు. అధికారులు తూతి మంత్రంగా పరిశీలన చేసి వెళ్లిపోయారని, సమస్యను పరిష్కరించకుండా పిజిఆర్ఎస్ ఫిర్యాదును క్లోజ్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వాయర్ పరిధిలో జరిగిన ఆక్రమణల కారణంగా సాగు భూములు మరియు నీటి వనరులు నష్టపోతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా సర్వే నంబర్ 737లో హద్దులు స్పష్టంగా దారించకపోవడం వల్ల ప్రభుత్వ భూమి రక్షణలో నిర్లక్ష్యం కనిపిస్తోందని వారు పేర్కొన్నారు. తక్షణం పూర్తి స్థాయి సర్వే నిర్వహించి, రిజర్వాయర్ హద్దులు ఖరారు చేసి, అక్రమ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సమస్య పరిష్కారం కాకుండానే పిజిఆర్ఎస్ ఫిర్యాదును క్లోజ్ చేస్తే జిల్లా కలెక్టర్‌ను కలిసి మరోసారి ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు. అధికారులు పారదర్శకంగా విచారణ జరిపి ప్రభుత్వ భూమిని రక్షించి, ప్రజలకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## జిల్లాలో పర్యటించనున్న విక్రమ్ పూల మండలి వెంకట కృష్ణారావు రాష్ట్ర అధికార భాషా సంఘం ఛైర్మన్ విక్రమ్



**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట) ఫిబ్రవరి 19:** విజయనగరం జిల్లాలో పర్యటించనున్నారని తెలుగు భాషా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ పేర్కొన్నారు. ఆ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించి మాట్లాడుతూ 21వ తేదీన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గీతాంజలి పాఠశాలలో నిర్వహిస్తున్న ఉత్సవంలో విక్రమ్ పూల పాల్గొంటారని అన్నారు. 1958 ఆగస్టు 20వ తేదీన విజయవాడలో జన్మించిన విక్రమ్ ఆర్ట్స్ లో మాస్టర్ డిగ్రీతో పాటు న్యాయశాస్త్రం లో పట్టా సాధించారు. అధికార భాషా సంఘం ఛైర్మన్‌గా బాధ్యతలను చేపట్టిన తరువాత విక్రమ్ విజయనగరంలో తొలిసారిగా పర్యటిస్తున్నారని గురుప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సమైక్య భారతి సమన్వయకర్త పి.కన్నయ్య, గీతాంజలి పాఠశాల కరస్పాండెంట్ ఏ శ్రీనివాసరావు ,డైరెక్టర్ రాజేష్ ,ప్రిన్సిపాల్ మల్లిక తదితరులు పాల్గొన్నారు. ఇంతింతై వటుడింతై ఎదిగిన విక్రమ్ పూల విలువలు గల పాత్రికేయ వృత్తినుండి ఇంతింతై వటుడింతై విక్రమ్ పూల ఎదిగారు. తెలుగు పాత్రికేయ రంగంలో మొట్టమొదటి రాజకీయ వారపత్రిక " ఆదివారం " కు సబ్ ఎడిటర్‌గా సేవలందించారు. ఈ తరం అనే పేరుతో గల రాజకీయ వారపత్రికకు సీనియర్ సబ్ ఎడిటర్‌గా వ్యవహరించారు. పల్లకి, మయూరి వారపత్రికలకు, బొబ్బిలిపులి రాజకీయ వారపత్రికకు ఎగ్జిక్యూటివ్ ఎడిటర్‌గా సేవలందించారు. ఆంధ్ర భూమి దినపత్రికలో సీనియర్ సబ్ ఎడిటర్‌గా సేవలందించారు. షేర్ కోలమ్ బిజినెస్ వీక్లీకి ఎగ్జిక్యూటివ్ ఎడిటర్‌గా వ్యవహరించారు. తెలుగుదేశం మ్యాగజైన్‌కు ఎగ్జిక్యూటివ్ ఎడిటర్‌గా విశేషమైన సేవలందించారు. 1993లో పల్లకీ వారపత్రికలో ఎన్ టి ఆర్ జీవితచరిత్రను రాసారు. 2013లో నారా చంద్రబాబునాయుడుపై మహా స్వాప్నికుడు అనే రచన గావించారు. ఎన్ టి రామారావు అసెంబ్లీలో చేసిన ప్రసంగాలను, ఇతర చారిత్రాత్మక ప్రసంగాలకు సంపాదకునిగా వ్యవహరించారు. ఎన్ టి ఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా శకపురుషుడు అనే రచన చేసారు. తెలంగాణా మాజీ హోంమంత్రి, రాజ్యసభ సభ్యులు టి.దేవేందర్ గౌడ్ అసెంబ్లీలోను, రాజ్యసభలోను చేసిన ప్రసంగాలకు అక్షరరూపం కల్పించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ప్రసంగాలను రెండు భాగాలుగా ప్రచురించారు. 1984 ప్రజాస్వామ్య పరిరక్షణోద్యమం వివరాలతో ఎన్ టి ఆర్ సజీవ చరిత్ర పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా ఆవిష్కరింపచేసారు. వివిధ యూ ట్యూబ్ ఛానల్స్‌లో 250కు పైగా రాజకీయ ఇంటర్వ్యూలు చేసారు. 2014 నుండి గడిచిన 14 ఏళ్లుగా రచయితగా విశేషంగా రాణించడమే గాక ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ గా, రాజకీయ విశ్లేషకునిగా వ్యవహరిస్తున్నారు. రాజకీయ, క్రీడా,వ్యాపార, పర్యావరణ రంగాలకు చెందిన వ్యాసాలు పుంఖానుపుంఖాలుగా రాసారు.

## హెరిటేజ్ సంస్థకు బొత్స బహిరంగ క్షమాపణ చెప్పాలి

**- మాజీ ఎమ్మెల్సీ... బుద్ధ నాగ జగదీశ్వరరావు**



**అనకాపల్లి టౌన్ ఫిబ్రవరి 19, మనసులో మాట.** తిరుమల లడ్డు సిట్ దర్యాప్తులో రసాయనాలతో నెయ్యి తయారు చేసినట్లుగా సుప్రీంకోర్టుకి చార్జ్ సీట్ లో స్పష్టమైన తరువాత జగన్ రెడ్డి మండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ భక్తులను, ప్రజలను పక్కతోవా పట్టించడానికి, మూడు దశాబ్దాలుగా కోట్లాదిమంది ప్రజలు నమ్మకాన్ని సంపాదించుకున్న హెరిటేజ్ సంస్థపై తప్పుడు ప్రచారం చేసేందుకు వైసిపి నేతలు కుట్రలు చేస్తున్నారని మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసిపి ఆరోపణను తీవ్రంగా ఖండిస్తున్నామని, శ్రీ వెంకటేశ్వర స్వామి శిక్ష నుండి తప్పించుకోలేరని అన్నారు. హెరిటేజ్ ప్రొడక్షన్స్ పాలు, నెయ్యి, పాల ఉత్పత్తులు నాణ్యత పాటిస్తూ, సరఫరా చేస్తూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు ప్రత్యేకతలు పొందడం జరిగిందని, హెరిటేజ్ సంస్థ నుండి ఏ దేవాలయానికి కానీ ఇంతవరకు నెయ్యి సరఫరా చేయలేదని, కానీ వైసిపి నాయకులు, తన మాస పత్రిక అబద్దాల సాక్షి, సాక్షి మీడియా తప్పుడు ప్రచారాలతో హెరిటేజ్ సంస్థ ప్రతిష్టను దెబ్బతీయడానికి కుట్రలు చేస్తున్నారని, నాగ జగదీష్ అన్నారు. ఇందాపూర్ డైరీ స్వాతంత్ర ప్రతిపత్త గల కంపెనీ మహారాష్ట్ర రాష్ట్రంలో పూణేలో ఉందని, దీన్ని హెరిటేజ్ అనుబంధ సంస్థని వైసిపి ప్రచారం చేస్తుందని, ఇందాపూర్ డైరీ నుండి హెరిటేజ్ ఆ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం పన్నీరు సీజ్ యు హెచ్ ఐ టి మిల్క్, మిల్క్ ప్రోడక్టు తీసుకోవడం జరుగుతుందని, ఇంతవరకు హెరిటేజ్ సంస్థ ప్రభుత్వానికి గాని, తిరుమల తిరుపతి దేవస్థానం కానీ, రాష్ట్రంలో ఏ దేవాలయానికి నెయ్యి సరఫరా చేయటం లేదని అన్నారు. హెరిటేజ్ స్పష్టంగా చెప్పినప్పటికీ దానిపై వైసీపీ బురదజల్లే ప్రయత్నం చేస్తుందని నాగ జగదీష్ మండిపడ్డారు. బొత్స సత్యనారాయణ శాసనమండలి వెలుపల మీడియాతో మాట్లాడుతూ హెరిటేజ్ సీజ్ ప్యాకెట్ చూపిస్తూ నెయ్యి ప్యాకెట్ ల నమ్మించాలని ప్రయత్నం చేయడం చూస్తుంటే ప్రజలు మేమేం చెప్పినా నమ్ముతారని, పదే పదే చెప్తే అబద్ధం నిజమవుతాదని అబద్ధాన్ని నమ్ముకున్న వైసిపి ప్రజలు తిరస్కరించిన, ఇంకా బుద్ధి లేకుండా, అవినీతి అక్రమాలను సమర్థించుకుంటూ, చేసిన నేరాలు ఒప్పుకోకుండా, కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతూ ఉన్నారు అన్నారు, మాపై అక్రమ కేసులు కక్ష సాధింపులు చేస్తున్నారని వైసీపీ నాయకులు వైఖరి స్పష్టమవుతుందని నాగ జగదీష్ అన్నారు. వైసిపి దుష్ప్రచారాలపై హెరిటేజ్ సంస్థ బొత్స సత్యనారాయణ కి లీగల్ నోటీసు ఇవ్వడం జరిగిందని, బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేకపోతే పరువు నష్ట దావా వేయడం జరుగుతుందని హెరిటేజ్ సంస్థ ప్రకటించిందని నాగ జగదీష్ అన్నారు. ఆధారాలు లేని ప్రచారాలు చేస్తే భవిష్యత్తులో మరెన్నో కేసులు ఎదుర్కోవడం జరుగుతుందని వైసీపీ ని నాగ జగదీష్ హెచ్చరించారు.



## పల్లావూరులో అట్టహాసంగా రామాలయ ప్రారంభోత్సవం

**గొలుగొండ, ఫిబ్రవరి 19(మనసులో మాట):** పల్లావూరు గ్రామం భక్తి భావంతో కళకళలాడింది. రామాలయం ప్రారంభోత్సవ వేడుకలు గురువారం అత్యంత వైభవంగా ఆధ్యాత్మిక ఉత్సాహంతో ప్రారంభించారు. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య ఆలయ ద్వారాలు తెరిచారు. ఉదయం ప్రత్యేక పూజలు, హోమాలు కలశాభిషేకాలతో కార్యక్రమం ప్రారంభమైంది. సర్పంచ్ యలమంచిలి రఘురామ చంద్రరావు వైస్ ప్రెసిడెంట్ పి.సుబ్రహ్మణ్యం గ్రామ పెద్దలు ఆధ్యాత్మిక గురువులు ప్రజాప్రతినిధులు కలిసి ధ్వజారోహణ చేసి ఆలయాన్ని ప్రజలకు అంకితం చేశారు. భక్తులు భారీగా హాజరై శ్రీరామున్ని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. భక్తి గీతాలు హరిదాసుల కీర్తనలు సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి. గ్రామ అభివృద్ధికి, ఆధ్యాత్మిక చైతన్యానికి ఈ రామాలయం ఒక కేంద్రంగా నిలవాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

## ఫిబ్రవరి 20న అమరావతిలో 'జనగణన-2027'పై రాష్ట్ర స్థాయి సదస్సు

**- హాజరు కానున్న జిల్లా కలక్టరు ఎస్.రాంసుందరరెడ్డి**

**- శుక్రవారం జనగణన, శనివారం సిసిఎల్ఏ వర్కు షాపునకు హాజరు.**

**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనస్సుమాట )ఫిబ్రవరి, 19:** ఫిబ్రవరి 20 న జనగణన పై, 21న శనివారం రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన వర్కుషాపులో , జిల్లా కలక్టరు ఎస్.రాంసుందరరెడ్డి పాల్గొననున్నారు. ఈ వర్కు షాపులో పున: సర్వే, సెక్షను 22 ఎ కింద నిషేధించబడిన ఆస్తులను జోడించడం, తొలగించడం లేదా సవరించడం కోసం అధికారాల అప్పగింత, వెబ్ ల్యాండ్ శుద్ధి కోసం ప్రవేశ పెట్టబడిన వివిధ మాడ్యుల్స్, పాత భూమి రికార్డుల డిజిటలైజెషను తదితర అంశాలపై చర్చించనున్నారు. భారత జనగణన (జవఅంబం) - 2027 నిర్వహణకు సంబంధించి సన్నద్ధతను సమీక్షించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నెల 20వ తేదీన (శుక్రవారం) రాష్ట్ర స్థాయి సదస్సును నిర్వహించనుంది. వెలగపూడిలోని ఏపీ సెక్రటేరియట్, బ్లాక్-5 కాన్ఫరెన్స్ హాల్ లో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఈ సమావేశం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (జష్ట్రఅవట ూవవఔతీమ్ఖతీఎ) అధ్యక్షతన జరుగుతుంది. సమావేశంలో జనగణన నిర్వహణకు అవసరమైన అడ్మినిస్ట్రేటివ్ యూనిట్ల ఖరారు, ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్ల అవసరాలను అంచనా వేయడం, మాస్టర్ ట్రైనర్ల జాబితాను సిద్ధం చేయడం మరియు క్షేత్రస్థాయి శిక్షణా కార్యక్రమాలపై సమావేశంలో చర్చించనున్నారు. ఈ సమావేశంనకు రాష్ట్ర స్థాయి సెన్సస్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, అన్ని జిల్లాల కలెక్టర్లు (ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్లు), మున్సిపల్ కమిషనర్లు, మరియు సంబంధిత ప్రభుత్వ కార్యదర్శులు ఈ సదస్సుకు తప్పనిసరిగ హాజరుకావాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నెల 23 నుండి జిల్లా స్థాయి అధికారులకు ప్రారంభం కానున్న 3 రోజుల శిక్షణా కార్యక్రమాలపై కూడా ఈ సమావేశంలో తుది నిర్ణయాలు తీసుకోనున్నారు.

## 43 లక్షల రూ. నిధులతో సీసీ రోడ్డు పనులకు తాండవ ప్రాజెక్ట్ ఛైర్మన్ కరక సత్యనారాయణ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన



**నాతవరం ఫిబ్రవరి19( మనసులో మాట)..** నాతవరం మండలం డి.యర్రవరం గ్రామంలో సుమారు 43 లక్షల రూ. నిధులతో సీసీ రోడ్డు పనులకు తాండవ ప్రాజెక్ట్ ఛైర్మన్ కరక సత్యనారాయణ , మండల పార్టీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, నాతవరం మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు ఇనపసప్పల సత్యవతి, తాండవ ప్రాజెక్ట్ కమిటీ వైస్ ఛైర్మన్ మేడపురెడ్డి జోగుబాబు, ఉప సర్పంచ్, మండల తెలుగు రైతు ఉపాధ్యక్షుడు లాలం రామునాయుడు, టీడీపీ గ్రామ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు అప్పలనాయుడు, శృంగవరం రాజూ డైరెక్టర్ అంకంరెడ్డి రామకృష్ణ, చింతంరెడ్డి బెన్నయ్యనాయుడు, మండల తెలుగు యువత కార్యనిర్వాహణ కార్యదర్శి అంకంరెడ్డి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం పరీక్షించిన పట్టణ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ



**వి మాడుగుల ఫిబ్రవరి 19 (మనసులో మాట)..** మాడుగుల జడ్పీ గర్ల్స్ హై స్కూల్ 38 లక్షలతో స్కూలు ప్రహరీ గోడ నిర్మాణం చివరి దశలో ఉన్నది మరొక నాలుగు ఐదు రోజుల్లో నిర్మాణం పూర్తవుతుంది. జడ్పీ గర్ల్స్ హై స్కూల్ లో డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజన పథకంలో భాగంగా ఆహారాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేసిన పట్టణ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ పిల్లల్ని ఆహారం గురించి అడగడం జరిగింది. హెడ్మాస్టర్ హిమబిందు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఢిల్లీ నానాజీ. ఎర్ర చెట్టు ప్రసాద్. మరియు కొర్ని శంకర్ (జనసేన)పాల్గొన్నారు.



# అనకాపల్లి లో రైతు బజారు ఏర్పాటు హామీ నెరవేరేనా

- రైతు బజారు కోసం 28 రోజులు నిరహర దీక్ష చేపట్టిన ఆమ్ ఆద్మీ పార్టీ
- వ్యవసాయాధికారి అశోక్ కుమార్ కు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ కొణతాల హరనాథ్ బాబు వినతి

**అనకాపల్లి, ఫిబ్రవరి 19 (మనసు లో మాట):** అనకాపల్లి లో రైతు బజార్ ఏర్పాటు కోసం ఆమ్ ఆద్మీ పార్టీ అధ్వర్యంలో 28 రోజులు నిరాహార దీక్ష చేపట్టడం తో గత జనవరి నెలఖరుకు రైతు బజార్ ఏర్పాటు చేస్తామన్న వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారి అశోక్ కుమార్ హామీ ఇవ్వడం తో దీక్ష విరమించిన సంగతి తెలిసిందే. అయితే

గడువు దాటినా రైతు బజారు ఏర్పాటు అమలు కాక ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అనే చందన కన్పిస్తుంది. కాగా ఫిబ్రవరి నెలఖరు లోనైనా రైతు బజార్ ప్రారంభించాలని వ్యవసాయ మార్కెటింగ్ ఆధికారి ఆశోక్ కుమార్ కు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ కొణతాల హరనాథ్ బాబు వినతిపత్రం అందజేశారు. ఏదేమైనా రైతు బజార్ ఏర్పాటు కానీ పక్షంలో మరలా ఆమ్ ఆద్మీ పార్టీ అధ్వర్యాన మార్చి మొదటి వారంలో నిరాహార దీక్షకు దిగడం జరుగుతుందని హరనాథ్ బాబు ఉద్ఘాటించారు.

# అయిదవ తరగతిలో చేరేందుకు అన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి



**ఎస్. రాయవరం, ఫిబ్రవరి 19,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం లింగరాజు పాలెం గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే ఎపి బి సి బాలికల వసతి గృహంలో అయిదవతరగతిలో చేరదలచిన బాలికలు మార్చినాలుగవ తేదీలోగా అన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆ వసతిగృహం ప్రిన్స్ పాల్ ఐ. లక్ష్మి తెలిపారు. దరఖాస్తుదారులుకు ఏప్రిల్ 12 వతేదీన వ్రాత పరీక్ష ఉంటుందని ఆమెతెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా మాపాఠశాలలో చదివిన విద్యార్ధినిలు10 వతరగతిలో ప్రధమ, ద్వితీయ స్ధానాలు సాధించటంతోపాటు అత్యధికస్కోరుసాధించినట్లు ఆమెతెలిపారు. తమపాఠశాలలో విద్యార్థినిలుకు పట్ల ప్రత్యేక తరగతులు నిర్వహించడంతోపాటు పోటీపరీక్షలుకుశిక్షణ ఇవ్వనున్నట్లు ఆమెతెలిపారు. అభ్యర్ధులుతమవెబ్సైట్ లో దరఖాస్తుచేసుకోవాలని సూచించారు.

# శ్రీ వారి సేవలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ



మునగపాక, ఫిబ్రవరి 19, మనసులో మాట

తిరుమలలోని తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో గురువారం తెల్లవారుజామున జరిగిన పవిత్రమైన తోమాల సేవలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ కుటుంబ సభ్యులతో కలిసి భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీవారికి మొక్కులు చెల్లించుకుని శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని స్వామివారిని ప్రార్ధించారు.

# స్వర్గీయ మాజీ ఎంపీ అప్పలన నరసింహం పార్టీకి, ప్రజలకు అందించిన సేవలు అజరామరం

అప్పల నరసింహ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు - పేదలకు బట్టలు పంపిణీ చేస్తున్న నేతలు



**మునగపాక, ఫిబ్రవరి 19, మనసులో మాట..** స్వర్గీయ మాజీ ఎంపీ పి అప్పల నరసింహం తెలుగుదేశం పార్టీకి, విశాఖ జిల్లా ప్రజలకు అందించిన సేవలు చరిత్రలో అజరామరంగా నిలిచిపోతాయని టిడిపి నేతలు కొనియాడారు.

దివంగత నేత, అనకాపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ పెతకంశెట్టి అప్పలనరసింహం 90వ జయంతి వేడుకలు మండలంలో నాగులాపల్లి గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పీవీజీఆర్.నాయుడు(గణబాబు) తనయుడు పెతకంశెట్టి మౌర్య, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, పలువురు నేతలు, అభిమానులు నాగులాపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద గల అప్పలనరసింహం విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పలనరసింహం చేసిన సేవలు కొనియాడారు. నేటి తరానికి మార్గదర్శకులు పెతంకంశెట్టి అప్పలనరసింహం అన్నారు. ఆయన సేవలు నేటికి ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. ఎంతో మందికి రాజకీయ భీక్ష పెట్టారన్నారు. ఎంపీగా, ఎమ్మెల్యేగా, వుడా చైర్మన్ గా అనేక పదవుల్లో నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసి ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ప్రజలతో నేరుగా మమేకమయ్యి వారి కష్టాలను తెలుసుకుని ఎంతటి వారతోనైనా పోరాడి సాధించే కొద్దిమంది నేతలలో అప్పలనరసింహం ఒకరన్నారు. అటువంటి మహానియుని ।అడుగుజాడల్లో నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

టీడీపీ సీనియర్ నాయకుడు పెతకంశెట్టి రాజు నాయుడు (పెదబాబు) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, మునగపాక మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్, అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దొడ్డి శ్రీనివాసరావు,బిజెపి మండల శాఖ అధ్యక్షుడు మల్ల కాలేశ్వ రావు, టిడిపి నేతలు దాడి ముసిలినాయుడు, మల్ల వరహా నర్సింగ్ రావు, ఉల్లింగల గోవిందా, మల్ల అప్పలనాయుడు, పొలమరశెట్టి నూకాలయ్య, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు మల్ల ఉమామహేశ్వరరావు పెద్ద ఎత్తున పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# 22 న మరిడిమాంబ నూతన ఆలయం ప్రారంభం.. విగ్రహా ప్రతిష్ఠ మహోత్సవం

- తోటాడ సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు



**మునగపాక, ఫిబ్రవరి 19, మనసులో మాట..** మండలంలోని తోటాడ,గవర్ల అనకాపల్లి గ్రామాల ప్రజల సంయుక్త నిర్వహణలో నిర్మించిన శ్రీ మరిడిమాంబ నూతన ఆలయం ప్రారంభోత్సవశీ మరియు అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఈనెల 22 ఆదివారం ఘనంగా నిర్వహించనున్నారు.ఈ మేరకు రెండు గ్రామాల కమిటీలు ఏర్పాట్లలో నిమగ్నమయ్యాయి.ఆరోజు ఉదయం 11.52 నిమిషాలకు అమ్మవారిని ప్రతిష్టించనున్నారు.అదే రోజు మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భారీ అన్నసమారాధన ఏర్పాటు చేసినట్లు రెండు గ్రామాల కమిటీల సమన్వయకర్త,సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.శంకుస్థాపన చేసిన అనతికాలంలోనే ఆలయ నిర్మాణం జరగడం రెండు గ్రామాల ప్రజలు చేసుకున్న గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.ఆలయ నిర్మాణానికి సహకరించిన వారందరికీ ఆహ్వాన పత్రికను పంపినట్లు తెలిపారు.ఆరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగే కార్యక్రమాల్లో రెండు గ్రామాల ప్రజలంతా పాల్గొనాలని కోరారు.రెండు కమిటీలు సమన్వయంతో పనిచేసి ఆలయాన్ని తీర్చిదిద్దారని కొనియాడారు.అదేవిధంగా త్రిమూర్తుల ఆలయ సమీపంలో నిర్మించిన శ్రీ సత్తెమ్మతల్లి ఆలయాన్ని అదేరోజు ప్రారంభిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.

# జి ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం పై కొంతమంది ఉపాధ్యాయులకు అవగాహన లేదు

- డీఈఓ అప్పారావు నాయుడు



**రావికమతం ఫిబ్రవరి 19 (మనసులో మాట)** ప్రాథమిక స్థాయిలో విద్యా స్థాయి మెరుగుకు ప్రభుత్వం అమలు చేస్తున్న జి ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం పై జిల్లాలో కొంతమంది ఉపాధ్యాయులకు అవగాహన లేదని డీఈవో అప్పారావు నాయుడు తెలిపారు. గురువారం మండలంలో గర్నికం ప్రాథమిక పాఠశాల ను అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాలలో జి ఎఫ్ ఎల్ ఎన్( గ్యారెంటీ ఫండమెంటల్ లీటరసి అండ్ న్యూమరసి ) 48 వ రోజు కార్యక్రమంలో భాగంగా నాలుగో తరగతి విద్యార్థులచే సొంతంగా కథ వ్రాయిస్తున్న ఉపాధ్యాయుల పనితీరును చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో ప్రతి ఒక్క విద్యార్థికి తెలుగు, ఇంగ్లీషు, పాఠ్యపుస్తకాలు చదవడం రాయడం, గణితం పై కనీస అవగాహన ఉన్నది లేనిది డైట్ విద్యార్థులతో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలో ప్రభుత్వం సర్వే చేయించిందన్నారు . దీనిలో జిల్లాలో 1060 పాఠశాలలకు గాను 70 పాఠశాలలలో మాత్రమే విద్యార్థులు స్థాయి మెరుగ్గా ఉందన్నారు వీరిని స్పై విద్యార్థులుగా గుర్తించామన్నారు మరొక 80 పాఠశాలల విద్యా స్థాయి మధ్యంతరంగా ఉన్నాయని చెప్పారు ఈ పాఠశాలలో మౌంటెన్ పాఠశాలలుగా గుర్తించమన్నారు . మిగిలిన 910 పాఠశాలలోని ప్రాథమిక స్థాయి విద్యార్థులు అక్షరాలు చదవడం గుర్తించడం రానివారు ఉన్నారని తెలిపారు. వీరందరి విద్యా స్థాయి పెంపొందించేందుకు 75 రోజుల ప్రణాళికతో జి ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం అమలు చేస్తున్నామని చెప్పారు. దీనిపై జిల్లాలో విస్తృతంగా తనిఖీ చేసినప్పుడు అచ్యుతాపురం మండలంలో కొన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు దీనిపై అవగాహన లేదని తెలిపారు. వీరిని మొదటి తప్పుగా భావించి ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు ఇది ఇలా ఉండగా జిల్లాలో ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికె విద్యాశాఖ రూపొందించిన 100 రోజుల ప్రణాళిక అన్ని హైస్కూల్లోనూ అమలు చేస్తున్నామని వివరించారు ఈ ఎడాది 21 వేల మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలలో పాల్గొంటుండగా వీరిలో 600 మంది విద్యార్థులు పూర్తిగా వెనకబడి ఉన్నారని గుర్తించమన్నారు. వీరిని జిల్లాలో 20 వసతి గృహాలకి తీసుకెళ్లి 30 రోజుల ప్రణాళికపై శిక్షణ ఇవ్వడానికి వసతి గృహానికి నలుగురు ఉపాధ్యాయులు ను నియమించమని తెలిపారు అయితే వీరిలో ప్రస్తుతం 114 మంది వస్తు గృహాల్లో శిక్షణ పొందుతున్నారన్నారు . గత ఏడాది పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలో అనకాపల్లి జిల్లా 5వ స్థానానికి పరిమితం అయిందని, ఈ ఏడాది మొదటి స్థానం రావడానికి ఉపాధ్యాయ సిబ్బంది కృషి చేస్తున్నారని చెప్పారు. ఇంటికి వచ్చిన విద్యార్థులను శ్రద్ధగా చదివించాలని తల్లిదండ్రులుని ఆయన కోరారు. 20 రోజులు పాటు విద్యార్థులను టీవీకి దూరంగా ఉంచాలని తల్లిదండ్రులను మీడియా ద్వారా కోరారు. ఈ తనిఖీలు ఎంఈఓ బ్రహ్మాజీ పాల్గొన్నారు.

# పెదబయలు ఫొటోస్ జర్సింగి పొట్టన్న పి డి నివాళులు అర్పిస్తున్న ప్రిన్సిపాల్ గెస్ట్ ఉపాధ్యాయులు



**పెదబయలు ఫిబ్రవరి 19 మనసులో మాట:** అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలంలో గల గిరిజన బాలురా గురుకులం లో పి డి గా జర్సింగి పొట్టన్న 45 విధులు నిర్వర్తిస్తూ విశాఖపట్నం కే జి హెచ్ లో మృతి చెందారు విషయం సోషల్ మీడియాలో ప్రచారం జరగడంతో అల్లూరి జిల్లాలో గెస్ట్ అవుట్ సోర్సింగ్ ఉధ్యాయులంతా ముంచింగి పుట్టు మండలం బంగారు మెట్ట పంచాయతీ సొలగం పుట్టు గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు.వివరాల్లోకి వెళితే గిరిజన గురుకులంలో 20 ఏళ్లుగా గెస్ట్ ఫ్యాకేల్టీ లో విధులు నిర్వర్తిస్తున్నారు. పొట్టన్న విధులు నిర్వర్తిస్తున్న పాఠశాలలో గత ఏడాది డి ఎస్ సి ద్వారా నూతన ఉపాధ్యాయులను ప్ర భుత్వం నియమించడం దింతో ఏప్రిల్ చివరి వారంలో విధులనుండి తొలగిస్తున్నట్లు గురుకులం అధికారులు ప్రకటించడం తో తీవ్ర ఆందోళన చెందరని ఉద్యోగం ఉడిపోతుందని భార్య పిల్లాలు పో సించడానికి ఇబ్బందాన్ని దింతో మనస్థాపనికి గురికావడంతో బ్రెయిన్ బుధవారం విది నిర్వహణసమయంలో బ్రెయిన్ స్ట్రోక్ కు గు య్యారు ప్రిన్సిపాల్ వేణు తో పాటు తోటి సిబ్బంది స్పందించి పాడేరు సి హెచ్ సి కు తరలించారు.పృరిస్థితి విషవించడం తో విశాఖపట్నం కే జి హెచ్ కు తరలించగా చికిత్స అందకుండానే మృతిచెంది నట్లు తోటి ఉపాధ్యాయులు కుటుంబసభ్యులు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్స్ వేణు పారయ్య ఉపా ధ్య య సిబ్బంది హాజరై మృతుని కుటుంబసభ్యులకు ఓదార్చి మట్టి ఖర్చులకు గాను 15000/ రూపాయలు అందజేశారు ఈకార్యక్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తడబరికి సురేష్ సీతాగుంట సర్పంచ్ పి మాధవరావు మాజీ సారంచ్ డి.రాంబాబు ఆదివాసీ జె ఏ సి నాయకులు రామరావు దొర. ఎంపీటీసీ చెండా కొండమ్మ పెదబయలు అరకువెలి జి. మాడుగుల గుమ్మకోట చింతాపల్లి కొయ్యురు సీలేరు జి కే వీధి పాడేరు గురుకులం ప్రిన్సిపాల్స్ ఉపాధ్యాయులు గెస్ట్ ఉధ్యాయుల యూనియన్ అధ్యక్షులు బాలన్న పాల్గుణ బొండం రాజు కూడా విశ్వనాధం తదితరులు పాల్గొని నివాళు లు అర్పించారు.:



# శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి పెళ్లిరాటం ఉత్సవం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

**మునగపాక, ఫిబ్రవరి 19, మనసులో మాట..** మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మునగపాక మెయిన్ రోడ్డు లో గల శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో పెళ్లిరాట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అలాగే శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు విశాలాక్షి విశ్వేశ్వరుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందని, అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు భారీ స్థాయిలో అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ సూరిశెట్టి రాము, కోశాధికారి వీధి సాయిబు నాయుడు తెలిపారు. సాయంత్రం 6 గంటలకు ఉత్సవమూర్తులను గ్రామంలోని ప్రధాని వీధుల్లో ఊరేగింపు నిర్వహించి భక్తులకు కనువిందు కల్పించడం జరుగుతుందని వారు తెలిపారు.

# నిరక్షరాస్యులు అంతా అక్షరాంధ్ర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా విద్యాశాఖ అదనపు డైరెక్టర్ డి చిన్ని కృష్ణ




**మునగపాక , ఫిబ్రవరి 19, మనసులో మాట..** మునగపాక మండలం లో మునగపాక పంచాయితీ లో అక్షరాంధ్రా వయెజన విద్య అందిస్తున్న సెంటర్ లను జిల్లా విద్యశాఖ అదనపు డైరెక్టర్ డిచిన్ని కృష్ణ సందర్శించడం జరిగింది. ముఖ్యంగా చదువు కోలేని పెద్దలు ఈ అక్షరాంధ్ర కార్యక్రమన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. చదవడం రాయడం సంతకాలు నేర్చుకోవడం ద్వారా కొంతైన జ్ఞానాం వస్తుందని సంఘాల నిర్వహణ లోపాలు గుర్తించవచ్చుని లెక్కలు సరిచుసుకో వచ్చుని , దుర ప్రయాణాలు చేసేటప్పుడు బస్సు పేర్లు, చదువుకుని వెళ్ళ వచ్చని , శిక్షణ సభ్యులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం బాలరాజు , సీసీ వేణు, శిక్షణ టీచర్ కస్పా రమాదేవి హాజరుకావడం జరిగింది.

# తిమ్మాపురం లో రోడ్డుపనులు ప్రారంభం



**ఎస్. రాయవరం, ఫిబ్రవరి19,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం తిమ్మాపురం పంచాయితీ పరిధిలోని తిమ్మాపురం,గోకులపాడు,కొనవానిపాలెం గ్రామాలకు రోడ్డు నిర్మాణానికి రూ. 41.40 లక్షలు గ్రాంట్ మంజూరు కాగా తిమ్మాపురం లో రూ.22లక్షలు తోచేపట్టనున్న రోడ్డుపనులును స్థానిక కూటమినేతలు గురువారం ప్రారంభించారు.గత సంవత్సరం 25 లక్షలు మంజూరుఅయ్యిందని,ఈ ఏడాది తిమ్మాపురం గ్రామానికి 22 లక్షలు,గోకులపాడు గ్రామానికి 10 లక్షలు,కొనవాని పాలెం కు 10 లక్షలు ప్రభుత్వం మంజూరుచేసినట్లు మండలటిడిపి అధ్యక్షుడు అమలకంటి అబద్ధం తెలిపారు.దీనిలో బాగంగా టేకువారి వీధి కి రోడ్డునిర్మాణంకు శంకుస్థాపన చేసినట్లు ఆయనతెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, కొరుప్రోలు పీఏసీఎస్ చైర్మన్ గుర్రం రామకృష్ణ,జనసేన మండల అధ్యక్షులు పప్పల శివ,బీజేపీ అధ్యక్షులు బాదంపల్లి జోగు నాయుడు ,మాజీ సర్పంచులు వంగలపూడి గోవింద్,కట్టా అప్పలకొండ,మాజీ ఎంపీటీసీ కొత్తల నాగేశ్వరావు,జనసేన సీనియర్ నాయకులు బాబూరావు మాస్టారు ,కూటమి నాయకులు అమలకంటి గోవింద్,ప్రసాదుల గణేష్,కట్టా శ్రీను,బదిరెడ్డి లోవరాజు,అప్పికొండ లోవరాజు.వి బుజ్జి,వి రమణ,వి బాబులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మరిడిమాంబ ఆలయ గర్భగుడికి స్టీల్ గేట్ వితరణ



**మునగపాక, ఫిబ్రవరి 19, మనసులో మాట..** తోటాడ గవర్ల అనకాపల్లి గ్రామ దేవత శ్రీ మరిడిమాంబ ఆలయ నిర్మాణం కొరకు గవర్ల అనకాపల్లి వాస్తవ్యులు క్రీస్తు శేషులు పీలా అప్పలనాయుడు మరియు అప్పలనరసమ్మ పీలా భాగ్యలక్ష్మి,పీలా రఘు జ్ఞాపకార్థం కుమారులు రమణ బాబు నాగమణి,రాము వెంకటలక్ష్మి ఆలయ నిర్మాణం కొరకు 26116/ రూపాయలు విలువ గల అమ్మవారి గర్భగుడి కి స్టీల్ గేట్ విరాళంగా ఇవ్వడం జరిగింది. వారికి వారి కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## అచ్యుతాపురం నుండి కొండకర్ల జంక్షన్ వరకు ఉన్న రోడ్డు గుంతలు లేకుండా బాగు చేయాలి

- సిపిఎం

**అచ్చుతాపురం ఫిబ్రవరి 19 మనసులో మాట..** రోడ్డు విస్తరణలో భాగంగా అచ్యుతాపురం జంక్షన్ నుండి కొండకర్ల వరకు ఉన్న గుంతల లను పూడ్చి ప్రయాణికుల ప్రాణాలు కాపాడాలని సిపిఎం అచ్చుతాపురం కన్వీనర్ ఆర్ రాము డిమాండ్ .ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రోడ్డులో ప్రయాణించే గర్భిణీలు, వృద్ధులు, ఎస్ ఈ జడ్ కార్మికులు, ఉద్యోగులు నానా అవస్థలు పడుతున్నారు కొత్త రోడ్డు పేరుతో పక్కనే ఉన్న ఈ రోడ్డు గతుకుల మయంగా మారి రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు రోడ్డు కాంట్రాక్టర్ ఇష్టానుసారం వ్యవహరించడం వలన దుమ్ము, ధూళి తో పాటు ఎప్పుడు ఎటువైపు వెళ్ళాలో తెలియక రాత్రులు వెలుతురు లేక అనేక ప్రమాదాలు కు గురవుతున్నారు రోడ్డుపైన దుమ్ము ధూళి రాకుండా నీళ్లు చల్లడం గానీ గోతులు లేకుండా చేయడం వంటి పనులు రోడ్డు కాంట్రాక్టర్ వదిలేశారు వీటిపై ఆర్ అండ్ బి అధికారులు వెంటనే కలుగజేసుకొని ఈ ప్రాంతంలో రాకపోకలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ అచ్చుతాపురం మండల కమిటీ డిమాండ్ చేస్తున్నది.

## రగ్బీ ఖేలో ఇండియా ఆంధ్రప్రదేశ్ జట్టుకి కోచ్ గా అచ్యుతాపురం చెందిన వెంకట్ ఎంపికయ్యారు



**అచ్చుతాపురం ఫిబ్రవరి 19 మనసులో మాట.** ఈనెల 20 నుంచి 23 వరకు జోహార్ లాల్ నెహ్రూ స్టేడియం, చెన్నై , తమిళనాడు లో జరగబోతున్న సౌత్ జోన్ ఖేలో ఇండియా నేషనల్ కి అండర్ 15 టీం కి కోచ్ గా అనకాపల్లి సిద్ధార్థ ఈ టెక్నో స్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వెంకట్ ఎంపికైనట్లు ఆంధ్రప్రదేశ్ సెక్రటరీ బి.రామాంజనేయులు తెలియజేశారని అనకాపల్లి జిల్లా సెక్రెటరీ కూండ్రపు నాగ వెంకట రావు ఒక ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి జిల్లా రగ్బీ అసోసియేషన్ సభ్యులు వెంకట్ ను మంచి ఫలితా లను తీసుకురావాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత



**నర్సీపట్నం రూరల్, ఫిబ్రవరి 19 , ( మనసులో మాట)** : పెద్ద బొడ్డేపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని 11కే వీ విద్యుత్ లైన్ జంగిల్ క్లియరెన్స్ మరియు మెయింటెయినెన్స్ కారణంగా ఈ నెల 20 న నర్సీపట్నం లోని కొన్ని ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, నర్సీపట్నం ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ తెలిపారు. ఈ కారణంగా పాలిటెక్నిక్ కాలేజ్ ఏరియా, ధనిమిరెడ్డి వీధి, శివపురం, 5 రోడ్ల జంక్షన్, గచ్చపువీధి, కేడీపేట రోడ్డు, పాత మున్సిపల్ ఆఫీసు ఏరియా, కృష్ణ బజార్ ఏరియా, గంగాధర థియేటర్ ఏరియా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఆయన తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# మనసులో మాట కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించిన ద్వారపురెడ్డి

- మోడీజీ ఆశయాలను విస్తృతంగా ప్రచారం చేయాలి



**అనకాపల్లి రూరల్, ఫిబ్రవరి 19 (మనసులో మాట):** దేశం కోసం పరితపిస్తున్న మోడీజీ ఆశయాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని మోడీజీ చేపట్టిన మనసులో మాట కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అనకాపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు ద్వార పెద్ది పరమేశ్వర పిలుపునిచ్చారు. బుధవారం బీజేపీ అనకాపల్లి జిల్లా కార్యాలయంలో "మనసులో మాట" వాల్ పోస్టర్లను అనకాపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, బొడ్డేడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రీతమ్మ నాయకులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ మనసు లో మాట కార్యక్రమంను జిల్లా లోని ప్రతి విద్యార్థి, విద్యార్థినులకు చేరేటట్టు కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు. ఈ మనసులో మాట కార్యక్రమం ద్వారా మోడీజీ నేరుగా ప్రజలతో సంభాషిస్తారన్నారు. మనసులో మాట రేడియో, టీవీ, ఇతర సోషల్ బాధ్యమాలు ద్వారా జరుగుతుందని, ప్రజలు నేరుగా పాల్గొనవచ్చునన్నారు. దేశభక్తి, స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక కార్యక్రమాలలో ప్రజలు తమ అభిప్రాయాలను ప్రధానితో నేరుగా పంచుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమం సంబందించి జిల్లా కన్వీనర్ గా కర్రి రామకృష్ణ వ్యవహారిస్తారని వారు పేర్కొన్నారు. భారతదేశంలో అనేక సంస్కారణలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చి అవి ఏ విధంగా చేతస్థాయిలో అమలవుతున్నాయో, సామాన్య ప్రజలకు ముఖ్యంగా విద్యార్థులు తెలుసుకొనేలా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అలాగే కర్రి రామకృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహించడం కోసం ప్రతీ మండలంలో కమిటీ ఏర్పాటు చేసుకొని ఆయా మండలం పరిదిలోని హాస్టల్ లు, కాలేజ్ లు, పాఠశాలలో పలు కార్యక్రమాలుఏర్పాటు అవగాహన చేస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా క్విజ్ క్వాలిటీ పోటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో బహుమతులు, ప్రోత్సాహకాలు, ప్రశంసా పత్రాలు అందిస్తామన్నారు. బావి తరాలలో దాగి ఉన్న ఆలోచన శక్తి, నైపుణ్యాలు, టెక్నాలజీపై అవగాహనను గుర్తించి మరింత ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు గొటివాడ సామ్రాట్ కుమార్, ఉపాధ్యక్షులు దొగ్గ ఈశ్వర ప్రసాద్, శాంతకుమార్, ఆకాష్, ప్రసన్న కుమార్, రాజు, కనక మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**గాజువాక (మనసులోమాట)ఫిబ్రవరి 19..** గాజువాక పాతకర్నవానిపాలెం బిజెపి పార్టీ కార్యాలయంలో విశ్వహిందూ పరిషత్ గాజువాక ప్రఖండ కార్యదర్శి మద్ది కృష్ణారెడ్డి ఆధ్యక్షతన మరాఠా సామ్రాజ్య చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘణంగా జరిగాయి. ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ తన పదిహేడేళ్ల వయసులోనే మొగలులను ఎదురించి యుద్ధం చేసి, విజయం సాధించి మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించారని అన్నారు. ఆయన
భారత మాత ముద్దు బిడ్డ అని,హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన మహనీయుడని,స్త్రీ గౌరవానికి ప్రతీక అని కొనియాడారు. ఆయన మార్గంలో పయనిస్తూ నేటి ప్రధాని నరేంద్ర మోదీ హిందూ ధర్మాన్ని కాపాడుతున్నారని,దేశ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు,సిరసపల్లి అప్పారావు,దుర్గాప్రసాద్, ప్రసాద్ శర్మ,జగదీష్,సత్యనారాయణ,అప్పారావు,రామారావు,గండిబోయిన అప్పారావు,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# ఐ వి ఆర్ ఎస్ కాల్స్ పట్ల ప్రజలకు సచివాలయ సేవలపై అవగాహన కల్పించాలి

- ఆర్డీవో ఎం.వి.ఎస్. లోకేశ్వర రావు



అరకులోయ, ఫిబ్రవరి 19 (మనసులో మాట): ప్రభుత్వ సచివాలయాల ద్వారా అందుతున్న సేవలనుప్రజలు పూర్తిస్థాయిలోవినియోగించుకోవాలని, సేవల నాణ్యతపై ప్రభుత్వం నిర్వహించే ఐ వి ఆర్ ఎస్ కాల్స్ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని గౌరవ పాడేరు రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.ఎస్. లోకేశ్వర రావుఅధికారులనుఆదేశించారు.
గురువారం అరకులోయ,డుంబ్రి గూడ, మండల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవోమాట్లాడుతూకీలకఆదేశాలు జారీ చేశారు. సచివాలయ సేవల కోసం సిబ్బంది ఎవరైనా అదనంగా డబ్బులు వసూలు చేసినా, లేదా నిర్ణీత సమయంలో సేవలు అందించడంలో విఫలమైనా ప్రజలు తమకు వచ్చే ఐ వి ఆర్ ఎస్ కాల్‌లో నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలకు సిబ్బంది వివరించాలన్నారు. ఎలక్టర్ మ్యాపింగ్ ప్రక్రియను, ఎలక్షన్ ఫార్మ్స్ డిస్పోసల్‌ను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని స్పష్టంచేశారు. ఇందులోఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న రెవెన్యూసేవలపై ఆరాతీస్తూవాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.
ఈసమావేశంలో అరకులోయ, డుంబ్రిగూడ మండలాల తహసీల్దారులు, గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు మరియు ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రోలుగుంట హైస్కూల్లో ఇంగ్లీష్ లాంగ్వేజ్ ఫెస్టివల్ డే



**రోలుగుంట మనసులో మాట ఫిబ్రవరి 19..** సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లాంగ్వేజ్ ఫెస్టివల్స్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లా పరిషత్ హైస్కూల్, అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన రోలుగుంటలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పాఠశాల స్థాయిలో విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో పలు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.
ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఎస్సే రైటింగ్ పోటీలు, క్విజ్ పోటీలు,డిబేట్ పోటీలు, కాన్వర్సేషన్ స్కిట్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించబడినవి. అదేవిధంగా మ్యాగజైన్ రీడింగ్, స్టోరీ టెల్లింగ్ కార్యకలాపాలు, నిర్వహించి విద్యార్థుల్లో వినడం, మాట్లాడడం, చదవడం, వ్రాయడం వంటి నైపుణ్యాలను పెంపొందించేలా చర్యలు తీసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ టి.వి. శేషగిరిరావు, మాట్లాడుతూ, ఇంగ్లీష్ భాష ప్రస్తుత ప్రపంచంలో అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన భాష అని, విద్యార్థులు భాషపై పట్టు సాధించడం ద్వారా ఉన్నత అవకాశాలను పొందగలరని తెలిపారు. ఆంగ్ల ఉపాధ్యాయులు పి.వి.ఎం. నాగజ్యోతి మాట్లాడుతూ భాష యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా ఫోనెటిక్స్ వంటి విషయాలను నేర్చుకోవడంలో భాషలో స్పష్టత ఎంత అవసరమో తెలిపారు. ఇంగ్లీష్ ఒక గ్లోబల్ లాంగ్వేజ్‌గా ప్రపంచవ్యాప్తంగా సంభాషణకు వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆలోచనా శక్తి మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించేందుకు ఈ ఇంగ్లీష్ లాంగ్వేజ్ యాక్టివిటీస్ ఎంతగానో సహాయపడతాయని వివరించారు. సిఆర్పి శ్రీ సతీష్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశనం చేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. లాంగ్వేజ్ ఫెస్టివల్స్ ద్వారా విద్యార్థుల్లో భాషాపట్ల ఆసక్తి పెంపొందించడమే కాకుండా, సృజనాత్మకత మరియు ఆత్మవిశ్వాసం పెరిగేలా పాఠశాల యాజమాన్యం చర్యలు చేపట్టింది.

# ప్రజలకు సచివాలయ సేవలపై అవగాహన కల్పించాలి...

- ఆర్డీవో లోకేశ్వరరావు...



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 19, (మనసులో మాట):** ప్రభుత్వ సచివాలయాల ద్వారా అందుతున్న సేవలను ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, సేవల నాణ్యతపై ప్రభుత్వం నిర్వహించే ×ఎ=ూ కాల్స్ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని పాడేరు రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.ఎస్. లోకేశ్వర రావు అధికారులను ఆదేశించారు.
గురువారం డుంబ్రిగుడ అరకువేలి మండల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ కీలక ఆదేశాలు జారీ చేశారు. సచివాలయ సేవల కోసం సిబ్బంది ఎవరైనా అదనంగా డబ్బులు వసూలు చేసినా, లేదా నిర్ణీత సమయంలో సేవలు అందించడంలో విఫలమైనా ప్రజలు తమకు వచ్చే ×ఎ=ూ కాల్‌లో నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలకు సిబ్బంది వివరించాలన్నారు. ఎలక్టర్ మ్యాపింగ్ ప్రక్రియను, ఎలక్షన్ ఫార్మ్స్ డిస్పోసల్‌ను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇందులో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సేవలపై ఆరా తీస్తూ, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.
ఈ సమావేశంలో అరకు తాసిల్దార్, డుంబ్రిగుడ మండలా తాసిల్దార్ త్రివేణి , గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు మరియు ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పదో తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధించుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

**చీడికాడ, ఫిబ్రవరి 19, (మనసులో మాట)..** పదో తరగతిలో విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా ఆకాడమిక్ మానిటరింగ్ టీం లీడర్ వాసు కోరారు మండలంలో వరహాపురం హైస్కూల్ ను జిల్లా అకాడమిక్ మానిటరింగ్ టీం గురువారం పరిశీలించింది ఈ సందర్భంగా ఆ టీం తరగతుల గదికి వెళ్లి విద్యార్థుల చదువులు పై ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు అనంతరం 6 నుండి పదో తరగతి వరకు ఇప్పుడు వరకు జరిగిన విద్యార్థుల మార్కులను పరిశీలించారు అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి వరహమూర్తి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాటు కోళ్లు కి వ్యాక్సినేషన్

### జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జయరాజు



**పెదబయలు ఫిబ్రవరి 19 మనసులో మాట:** జిల్లా పశువర్ధన శాఖ జనవరి 1వ తేదీ నుండి నిర్వహించబడుతున్న పౌల్ట్రీ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా నాటు కోళ్లను పెంచుతున్న ఫారంలను సందర్శించారు. ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా పెదబయలు మండలంలోని గ్రామాలలో 11,200 కోళ్లకు మరియు ముంచంగిపుట్టు మండలంలోని గ్రామాలలో 9,750 కోళ్లకు వ్యాక్సిన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమం ముగిసిన ఒక నెల తర్వాత బూస్టర్ డోస్ కూడా వేయబడుతుంది. త్వరలో ప్రభుత్వం ఫౌల్ పాక్స్ వ్యాక్సిన్ అందించనున్నారు. అందిన వెంటనే ఆ వ్యాక్సిన్ కూడా వేయబడుతుంది. సందర్శనలో భాగంగా కప్పడ గ్రామంలో ఒక నాటు కోళ్ల ఫారం మరియు అడుగులపుట్టు ప్రాంతంలో మరో ఫారం పరిశీలించబడింది. ఈ ఫారంలలో సుమారు 100కు పైగా కోళ్లు ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఏ విధమైన వైద్య సహాయం అవసరమైనా అందిస్తామని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి జయరాజు , సహాయ సంచాలకులు డా. కిషోర్ మరియు పశు వైద్య అధికారి డా. మోక్ష రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చెత్తరహిత గ్రామాలుగా తీర్చి దిద్దడమే కూటమి ప్రభుత్వా లక్ష్యం

స్వచ్ఛ రథాన్ని ప్రారంభిస్తున్న కూటమి నేతలు



**మునగపాక, ఫిబ్రవరి 19, మనసులో మాట..** మునగపాక మండలం మూలపేట గ్రామపంచాయతీలోశాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదేశాలతో స్వచ్ఛ రథం కూటమి నాయకులు ఆడారి జనార్దన్ రావు, టిడిపి నాయకులు.(జెకే.బ్రదర్స్), కాండ్రేగుల గాంధీ, జనసేన నాయకులు చేతులు మీదుగా ప్రారంభం జరిగింది. గ్రామాలు చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ధ్యేయంఅని జనార్దన్ రావు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ,మొల్లేటి గంగాధర్, , ఆడారి కాశీ రావు, పెంటకోట మహేశ్వరరావు, కాండ్రేగుల రాము ,కాండ్రేగుల సూర్యనారాయణ, కాండ్రేగుల తమ్మ నాయుడు పాల్గొన్నారు.

## పాడేరు ఎక్సైస్ శాఖలో చక్రం తిప్పుతున్న కానిస్టేబుల్




**పాడేరు రూరల్ ఫిబ్రవరి 19 మనుసులో మాట..** జిల్లా పాడేరులో పాడేరు ఎక్సైజ్ శాఖలో తనదైన రీతిలో దండాలకు పాల్పడుతున్న కానిస్టేబుల్ తను ఇక్కడే కాదు పనీ చేసిన ప్రతి చోట కూడా ఇదేనా తరహాలో దండాలకు పాల్పడుతున్నాడు ఒక కేసు నుండి కేసు లేకుండా చేయటానికి సుమారు 30 వేల నుంచి 50 వేల రూపాయలు డిమాండ్ చేస్తున్నారని బాధితులు లబోదిబోమంటున్నారు దీనిపై వ బాధితులను వివరణ గ్రీవెన్స్ సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని బాధితులు తెలిపారు దందాలు చేస్తున్నాయి కానిస్టేబులు అధికారులకు తెలిసి చేస్తున్నాడా తెలియక చేస్తున్నారా అనేది తెలియాల్సి ఉంది గిరిజన సంఘం నాయకులు గిరిజన సంఘాలు ఇలాంటి అధికారులు అమాయక గిరిజనులను చూసుకొని వాళ్ల దగ్గర నుంచి వేలల్లో డబ్బులు డిమాండ్ చేయడం అన్నది సరికాదని ఇలాంటి వారిపై ఉన్నతాధికారులు కట్నం అయినా చర్యలు తీసుకోవాలని పత్రికా ముఖంగా తెలిపారు.



## బాలికల భవిష్యత్తును కాపాడుతూ ప్రతిజ్ఞ కిషోర బాలికల అవగాహనా కార్యక్రమం!

**రోలుగుంట మనసులో మాట, ఫిబ్రవరి - 19..** రావికమతం ప్రాజెక్ట్ తురకలపూడి సెక్టార్ మల్లం హైస్కూల్లో బాల్యవాహాలు, బాల్యవివాహాల నిర్మూలనపై చైతన్యంతురకలపూడి, మల్లం: కిషోర్ వికాసం కోసం రావికమతం ప్రాజెక్ట్ తురకలపూడి సెక్టార్లో మల్లం గ్రామం హైస్కూల్లో బాల్యవాహాలు, బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిషోర బాలికలకు బాల్యవివాహాల వల్ల సంభవించే నష్టాలు, కిషోర దశలో ఎదుర్కొనే సమస్యలు, వ్యక్తిగత పరిశుభ్రత వంటి కీలక అంశాలపై వివరంగా తెలియజేశారు. కిషోర బాలికలు ప్రతిజ్ఞ చేసుకుని, ఈ చెడు అలవాట్లను నిర్మూలించుకోవాలని నిర్ణయించుకున్నారు. సెక్టార్ సూపర్వైజర్ హేమ, అంగన్వాడీ టీచర్లు, హైస్కూల్ హెడ్మాస్టర్, టీచర్లు అందరూ పాల్గొని, విద్యార్థినులకు మార్గదర్శకత్వం చేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తును రక్షించడంలో మైలురాయిగా మారింది. అందరూ కలిసి బాలికల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## 22 న అనకాపల్లి లో నందమూరి అభిమానుల ఆత్మీయ సమావేశం



**అనకాపల్లి, ఫిబ్రవరి 19 (మనసు లో మాట):** అనకాపల్లి పట్టణ బాలకృష్ణ ఫాన్స్ గౌరవ అధ్యక్షులు పొలిమేరనాయుడు అధ్యక్షతన గురువారం శ్రీ పరమేశ్వరి పార్క్ జంక్షన్ లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ ఈనెల 22 న ఉదయం అనకాపల్లి లో ఉన్న నందమూరి అభిమానుల ఆత్మీయ సమావేశం పూడిమడక రోడ్డులో మల్ల లక్ష్మీ ప్రసాద్ తోటలో ఏర్పాటు చేయడమైనది. ప్రతి సంవత్సరం జరిగే విధంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నందమూరి అభిమానులు తప్పనిసరిగా హాజరు కావలన్నారు. ఈ కార్యక్రమంలో కొణతాల బాల, దూలం ప్రసాద్,విల్లూరి అప్పలనాయుడు, కొణతాల బాబురావు, సదరం శివ అప్పారావు, కొణతాల సూర్య అప్పారావు పాల్గొన్నారు.

## దీబాలిక పై లైంగిదాడి కేసు లో ఫోక్సో చట్టం పరిధి లో అరెస్ట్

**గాజువాక (మనసులోమాట) ఫిబ్రవరి 19..** క్రైమ్ నం. 21/2026 ఖ/o 65(2) భారతీయ న్యాయ సంహిత (బి ఎన్ ఎస్) మరియు సెక్షన్ 5(ఎ) =/ష 6, ఫోక్సో చట్టం,ప్రకారం 2012ఆఫ్ న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్లో18తేదీన న సాయంత్రం 4.15 గంటల నుండి 5.00 గంటల మధ్య, గంగవరం పరిధిలోని రామాలయం వీధి, పెదగంట్యాడ, లో ఒక మైనర్ బాలికపై లైంగిక దాడి జరిగిన సంఘటనకు సంబంధించి న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నం. 21/2026 గా కేసు నమోదు చేసారు.న్యోర్ట్ సీఐ కామేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం వివరాలలోకి వెళితే, ఆరోపితుడు వయస్సు సుమారు 17 సంవత్సరాల 11 నెలల 11 రోజులు బాధిత కుటుంబానికి పరిచయం ఉన్న వ్యక్తి. 18తేదీన న సుమారు సాయంత్రం 4.00 గంటల సమయంలో బాధిత బాలిక ఇంటికి వచ్చి, సమీపంలోని కిరాణా దుకాణానికి తీసుకెళ్లి బిస్కెట్లు కొనిపెడతానని నమ్మబలికి, సుమారు 4.15 గంటలకు మైనర్ బాలికను తన వెంట తీసుకెళ్లాడు. అనంతరం బాలికపై లైంగిక దాడి జరిపి, సుమారు సాయంత్రం 5.00 గంటల సమయంలో తిరిగి ఇంటి వద్ద వదిలివేసి అక్కడి నుండి పరారయ్యాడు. కొంతసమయం తరువాత బాలిక కుటుంబ సభ్యులు ఆమె ఏడుస్తూ, తీవ్ర మానసిక ఆందోళనలో ఉన్నట్లు గమనించి, బాలికపై లైంగిక దాడి జరిగినట్లు గుర్తించారు. దీనిపై మైనర్ బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పై కేసు నమోదు చేయబడింది. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, అవసరమైన సాక్ష్యాలు సేకరించి, బాధిత బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించారు. దర్యాప్తు చర్యలలో భాగంగా ఆరోపితుడుతండ్రి పేరు కొండబాబు, వాడబలిజ వర్గానికి చెందినవాడు, 19తేదీన న ఉదయం 11.30 గంటలకు గంగవరం ఆటో స్టాండ్ సమీపంలో అదుపులోకి తీసుకోబడ్డాడు. అనంతరం జ్యువినల్ మెజిస్ట్రేట్ వద్ద హాజరుపరచి అనంతరం బాలల సంరక్షణ కేంద్రం కు తరలించడం జరిగింది. ఈ కేసు దర్యాప్తు హార్బర్ డివిజన్ ఎ.సి.పీ చిట్టిబాబు పర్యవేక్షణలో, న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కామేశ్వరరావు సహకారంతో కొనసాగింది. ఫోక్స్ చట్టం నిబంధనల ప్రకారం బాధిత బాలిక యొక్క వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచినట్లు సీఐ కామేశ్వరరావు తెలిపారు.

## సహకార ఉద్యోగుల సమ్మెను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్రావుడిమాండ్**



**అనకాపల్లి,ఫిబ్రవరి 19 (మనసు లో మాట):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగులు తమ న్యాయబద్ధమైన, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఈనెల 16 నుండి శాంతియుతంగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెను గురువారం అనకాపల్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్రావు మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేసేలా వ్యవహరించడం అన్యాయమన్నారు. ముఖ్యంగా 2019 తర్వాత విధుల్లో చేరిన ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని, వారిని విధుల్లోంచి తొలగిస్తామంటూ మౌఖిక ఆదేశాలు జారీ చేయడం అత్యంత దారుణం దుర్మార్గమైన చర్య అన్నారు. సమ్మె చేయడం అనేది కార్మిక చట్టాల ప్రకారం ఉద్యోగుల రాజ్యాంగబద్ధమైన హక్కు. కేవలం సమ్మెలో పాల్గొన్నారనే సాకుతో ఉద్యోగులను తొలగించే అధికారం ఏ అధికారికి లేదు. ఇలాంటి మౌఖిక ఆదేశాలకు చట్టబద్ధత లేదని గుర్తుంచుకోవాలి అన్నారు. 2019 తర్వాత చేరిన ఉద్యోగులెవరూ భయపడాల్సిన అవసరం లేదు. ఏ ఒక్క ఉద్యోగిపై చేయి పడినా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది సహకార ఉద్యోగులతో పాటు సిఐటియు కార్మిక సంఘాలు మీకు అండగా ఉంటాయని తెలిపారు. సమస్యలను పరిష్కరించే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే, తక్షణమే అపరిష్కృత సమస్యలపై స్పష్టమైన హామీ ఇవ్వాలి. అంతే తప్ప, ఉద్యోగులను బెదిరించి లొంగదీసుకోవాలని చూడటం ప్రజాస్వామ్య విరుద్ధం అన్నారు. ప్రభుత్వం తక్షణమే తన మొండి వైఖరిని వీడి, ఉద్యోగుల సమస్యలపై సానుకూల నిర్ణయం తీసుకోవాలి. అప్పటి వరకు సమ్మె మరింత ఉధృతంగా కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు వివి శ్రీనివాసరావు, సంఘం జిల్లా కార్యదర్శి జి రమణ, వై లక్షణరావు, లోవరాజు, జగన్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఖాదర్ షా దర్బార్ లో.. రంజాన్ తొలి ఇఫ్తార్ విందు..!



**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులో మాట): ఫిబ్రవరి 19:** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం సాయంత్రం బాబామెట్ట హజరత్ ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ లో ముతవల్లి డాక్టర్ ముహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ(ఖలీల్ బాబు) ఆధ్వర్యంలో తొలి ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది. ప్రేమ, త్యాగం, ఆత్మశుద్ధి, ఆధ్యాత్మిక, మానవత్వానికి ప్రతీకగా పవిత్ర రంజాన్ పర్వదినాలను గురువారం నుంచి ముప్పై రోజుల పాటు ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు కఠోరమైన ఉపవాస దీక్షలను ఆచరించడం రంజాన్ లో గల ఆధ్యాత్మిక విశిష్టత. సూర్యాస్తమయం తర్వాత ఉపవాస దీక్షను వీడిన దీక్షాదారులకు పోషక విలువలతో కూడని పసందైన ఆహారంతో ఇఫ్తార్ విందు ను ఖలీల్ బాబు అందిస్తూ వస్తున్నారు. ప్రతీ ఏటా ఖాదర్ బాబా దర్గార్ షరీఫ్ లో జరిగే ఈ ఇఫ్తార్ విందులో అధిక సంఖ్యలో ఉపవాస దీక్షకులు పాల్గొని ఇఫ్తార్ ను స్వీకరిస్తూ ఉంటారు.

## బ్రాహ్మణ ఐక్యత కోసం కదలిరండి



**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట ):ఫిబ్రవరి 19:** పూర్వీకులు బ్రాహ్మణ జాతికి ఇచ్చిన ఆస్తులను కాపాడటం కోసం ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ అర్చక పురోహిత సంక్షేమ సేవా సంఘం ద్వారా కార్యాచరణకు రూపకల్పన చేసింది. అందులో భాగంగా గురువారం విజయనగరం పట్టణ పరిధిలో రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న బొడ్డమ్మ బంగళను అభివృద్ధి చేసి ఆ భవనాన్ని బ్రాహ్మణ సామాజిక ధార్మిక స్మృతి భవనం గా మార్చుటకు జిల్లా బ్రాహ్మణ సంఘాలు నిర్ణయించాయి.. విజయనగరం జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క బ్రాహ్మణులు అభివృద్ధి కార్యక్రమంలో భాగస్వాములై మీ వంతు సహాయ సహకారాలు అందించి ఆ భవన పునరాభివృద్ధి పాల్గొన గలరని తెలియజేస్తున్నాము. ఇకమీదట ఆ భవనంలో పితృదేవతా కార్యక్రమాలు జరగని మన దేవి దేవతలకు సంబంధించిన కార్యక్రమాలు జరిగేలా తీర్చిదిద్దామని అలాగే ధార్మిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆ భవనంలో జరిగేలా చేస్తామని బ్రాహ్మణ సంఘం పెద్దలు తెలియజేశారు. కావున రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొంది రిజిస్ట్రేషన్ జరిగిన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ అర్చక పురోహిత సంక్షేమ సేవ సంఘంలో సభ్యత్వం తీసుకొని ప్రభుత్వం ద్వారా మన బ్రాహ్మణ జాతికి అందవలసిన పథకాలు గురించి ఉద్యోగాల గురించి జీతాలు గురించి మన హక్కులను మనం సాధించుటకు ఈ సంఘం ద్వారా ప్రయత్నం చేయడం జరుగుతుందనీ రాష్ట్ర అధ్యక్షులు దుర్వాసుల రామశాస్త్రి రాష్ట్ర అధికార ప్రతినిధి పెంట శేషుబాబు రాష్ట్ర కోశాధికారి కళ్యాణ్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణంలో ఉన్న బ్రాహ్మణ సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కస్టమ్స్ దినోత్సవం 2026 సందర్భంగా ప్రతిష్టాత్మకమైన "టాప్ కస్టోడియన్ - పోర్ట్" అవార్డును గెలుచుకున్న అదానీ గంగవరం పోర్ట్







**గాజువాక (మనసులోమాట)ఫిబ్రవరి 19..** భారతదేశంలోని అత్యంత లోతైన మరియు అత్యంత ఆధునిక ఓడరేవులలో ఒకటైన అదానీ గంగవరం పోర్టును అంతర్జాతీయ కస్టమ్స్ దినోత్సవం 2026 వేడుకల్లో ప్రతిష్టాత్మకమైన టాప్ కస్టోడియన్ – పోర్ట్ అవార్డుతో సత్కరించారు, వాణిజ్య సులభతరం, కార్యాచరణ నైపుణ్యం మరియు భారతదేశ ఏక్సిమ్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో దాని అద్భుతమైన సహకారాన్ని గుర్తిస్తూ. ఈ అవార్డు పోర్టు యొక్క అత్యుత్తమ కార్గో నిర్వహణ సామర్థ్యం, సజావుగా కస్టమ్స్ సమన్వయం, అధునాతన మౌలిక సదుపాయాలు మరియు దిగుమతి, ఎగుమతి సరుకుల టర్నరౌండ్ సమయాన్ని తగ్గించడంలో నిబద్ధతను గుర్తించి ఇచ్చినట్లు తెలిపారు.

ఈ విశిష్ట గుర్తింపుతో పాటు, అదానీ గంగవరం పోర్ట్ మరో రెండు ముఖ్యమైన అవార్డులను కూడా అందుకుంది. అత్యల్ప దిగుమతి నివాస సమయానికి అవార్డుఅందుకున్నట్లు చెప్పారు. విశాఖపట్నంలో ఇ ఎక్స్ ఐ ఎమ్ వాణిజ్యాన్ని బలోపేతం చేయడానికి అత్యుత్తమ సహకారం మరియు అవిశ్రాంత ప్రయత్నాలకు అవార్డు

ఈ గుర్తింపులు ప్రాసెస్ ఆప్టిమైజేషన్, డిజిటల్ ఎనేబుల్మెంట్, వాటాదారుల సహకారం మరియు కస్టమర్-కేంద్రీకృత కార్యకలాపాలపై పోర్ట్ యొక్క స్థిరమైన దృష్టిని ప్రతిబింబిస్తాయని అన్నారు. ఈ విజయం సముద్ర లాజిస్టిక్స్‌లో సామర్థ్యం, పారదర్శకత మరియు విశ్వసనీయతను నడిపించడంలో అదానీ గంగవరం పోర్ట్ యొక్క నాయకత్వాన్ని తెలియ చేసారు.

ఈ సందర్భంగా అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం మాట్లాడుతూ కస్టమ్స్ డిపార్ట్‌మెంట్, మా విలువైన కస్టమర్లు, వాణిజ్య భాగస్వాములు, షిప్పింగ్ లైన్లు, కస్టమ్ హౌస్ ఏజెంట్ల సంఘం మరియు అన్ని వాటాదారుల అచంచలమైన మద్దతుకు మేము చాలా కృతజ్ఞతలు తెలుపుతున్నాము. ఇలస్ మైలురాయి శ్రేష్ఠతకు మా సమిష్టి నిబద్ధతకు నిదర్శనం. అదానీ గంగవరం పోర్టు వాణిజ్య మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయడానికి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడానికి మరియు భారతదేశం యొక్క పెరుగుతున్న ప్రపంచ వాణిజ్య ఆశయాలకు దోహదపడే ప్రపంచ స్థాయి సేవలను అందించడానికి కట్టుబడి ఉందిఅని అన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**- ఏఈ వెంకటరావు**

**చీడికాడ, ఫిబ్రవరి 19, (మనసులో మాట)..** మండలంలో అప్పలరాజుపురం చీడికాడ విద్యుత్ సబ్ స్టేషన్ లో 21వ తారీఖున శనివారం మరమత్తు పనుల చేపడుతున్నందున అన్ని ఫీడర్లో లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఏఈ వెంకట రావు తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటలు వరకు సబ్ స్టేషన్ లో పరిధిలోని అన్ని గ్రామాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని పేర్కొన్నారు. ఆయా గ్రామాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.



## తురకలపూడి రామాలయం నిర్మాణానికి రూ.50,000 విరాళం

**బుచ్చియ్యపేట, ఫిబ్రవరి 19 (మనసులో మాట);** మండలంలోని తురకలపూడి గ్రామంలో నిర్మాణంలో ఉన్న రామాలయానికి కసింకోట గ్రామానికి చెందిన ఆర్ ఎ సి యస్ మేనేజింగ్ డైరెక్టర్ గరిమెళ్ళ శ్రీనివాసరావు జ్ఞాపకార్థంగా ఆయన భార్య హైమావతి, కుమారుడు సంతోష్ పవన్ గురువారం రామాలయం కమిటీ సభ్యులకు 50 వేల రూపాయలు విరాళం అందించారు. రామాలయం నిర్మాణంలో భాగంగా రామాలయం నిర్మాణానికి ఉదారంగా 50 వేల రూపాయలు విరాళం అందించిన దాత హైమావతిని రామాలయ కమిటీ సభ్యులు దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో కోరుకొండ అప్పలనాయుడు, అక్కిరెడ్డి నరసింగ రావు, గంటల చిన్ననాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 1 న వడ్డాది ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు



బుచ్చియ్యపేట, ఫిబ్రవరి 19 (మనసులో మాట); మండలంలోని వడ్డాది వెంకటేశ్వర స్వామి 153వ వార్షిక కళ్యాణ మహోత్సవాల సందర్భంగా స్థానిక జడ్పీ హైస్కూల్లో మార్చి 1వ తేదీన వడ్డాది ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు సంబంధిత గోడపత్రికను వారు గురువారం ఆవిష్కరించారు. వడ్డాదికి చెందిన ఓల్డ్ క్రికెట్ ప్లేయర్స్, సుదూర ప్రాంతాల్లో స్థిరపడిన వారు ఈ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ప్రతి ఏటా ఇక్కడ స్థాయిలో నిర్వహిస్తారు.

## జానకిరాంపురం పిఎసిఎస్ లో అవినీతికి పాల్పడిన ఉద్యోగులను విధుల నుంచి తొలగింపు



**రోలుగుంట మనసులో మాట, ఫిబ్రవరి 19..** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం జానకీరాంపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్)లో అవకతవకాలకు పాల్పడిన సీఈవో రామకృష్ణ, స్టాఫ్ అసిస్టెంట్ మడక దేవుడిని విధుల నుంచి తొలగించారు. బినామీ పేర్లతో రుణాలు పొందించుకోవడం సహా పలు అవకతవకాలకు పాల్పడ్డారు. గత ఏడాది ఫిబ్రవరిలో సస్పెండ్ అవ్వడంతో జీతభత్యాలు రాకపోవడంపై నర్సీపట్నం డీసీసీబీ కార్యాలయంలో పెట్రోల్ టిన్లతో సిబ్బందిని బెదిరించారు. ఈ బెదిరింపు కేసులో సీఈవో రామకృష్ణకు 75 రోజులు, మడక దేవుడికు 45 రోజుల జైలుశిక్ష విధించారు.అవకతవకాలు రుజువైన నేపథ్యంలో శాఖా క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఈ నెల 16 పిఎసిఎస్ కార్యవర్గ సమావేశంలో తొలగింపు తీర్మానం చేశారు. పర్సన్-ఇన్-చార్జి బలిజి మహరాజు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత సీఈవో మడ్డు గణేష్ విలేకరులకు వివరించారు.

## వృద్ధురాలు అదృశ్యం..



**కే కోటపాడు, ఫిబ్రవరి 19 (మనసులో మాట)..** మండలంలో గొండుపాలెం గ్రామానికి చెందిన ఇజుము రెడ్డి లక్ష్మి ఈనెల 7వ తేదీ నుండి కనిపించట్లేదని ఆమె కుమారుడు ఇజుము రెడ్డి సతీష్ ఫిర్యాదు చేసినట్లు కే కోటపాడు ఎస్ ఐ రాజాన ధనంజయ్ తెలియజేశారు. ఆయన అందించిన వివరాల ప్రకారం ఈ నెల 7వ తేదీన ఇజుము రెడ్డి లక్ష్మి అనకాపల్లి వెళ్లి నేటి వరకు తిరిగి ఇంటికి రాలేదని ఆమె మానసిక పరిస్థితి కూడా సరిగ్గా లేనందున కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ఆర్ ధనుంజయ్ విలేకరులకు తెలియజేశారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం

**- సీఐ హిమగిరి**



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 19, (మనసులో మాట):** ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరమని అరకు సీఐ హిమగిరి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సే నో టు డ్రగ్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాల నివారణకు తోడ్పాటునివ్వాలని, మత్తు పదార్థలకు దూరంగా ఉండాలన్నారు. పది పరీక్షలకు ధృడ సంకల్పంతో ముందుకెళ్లి ఫలితాలను సాధించాలన్నారు గంజాయి వంటి మత్తు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు ఎంపీడీవో ప్రేమ్కుమార్, ఎంఈవో సుందర్రావు, ఎస్సై సురేస్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక


కోస్తాంధ్ర

| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
|---|---|---|
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |




# మత్స్యకారుల అభివృద్ధికి పవన్ మాస్టర్ ప్లాన్

- ఉప్పాడ తీరంలో మొదలైన ఆసక్తికర చర్చ!



పిఠాపురం, (మనసులో మాట) ఫిబ్రవరి 19:ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించారు. గురువారం ఈ మేరకు ఆయన కార్యాలయం నుండి అధికారిక ప్రకటన విడుదలైంది. గత ఏడాది అక్టోబర్ 9న కాకినాడ కలెక్టరేట్‌లో మత్స్యకారులు తన దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యను లోతుగా అధ్యయనం చేసి, అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఈ ప్రణాళికకు రూపకల్పన చేసినట్లు ఆయన పేర్కొన్నారు. తీర కాలుష్య నివారణ, సముద్ర కోత అరికట్టడం, మత్స్య సంపద వృద్ధి, ఆధునిక వేట పద్ధతులు, మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు మరియు ప్రకృతి వైపరీత్యాల నుండి రక్షణ కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కేవలం మత్స్య రంగమే కాకుండా, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, వ్యవసాయాభివృద్ధి, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను కూడా ఈ ప్రణాళికలో పొందుపరిచామని, దీనిని తన తదుపరి పిఠాపురం పర్యటనలో అధికారికంగా ప్రకటించనున్నట్లు వెల్లడించారు.

**మత్స్యకార గ్రామాల్లో ముమ్మర చర్చ**

మరోవైపు, ఉప ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వెలువడిన ఈ ప్రకటనతో ఉప్పాడ-కొత్తపల్లి మండలంలోని సముద్ర తీర గ్రామాల్లో ఒక్కసారిగా సందడి నెలకొంది. దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న కాలుష్యం, సముద్ర కోత వంటి సమస్యలకు ఈ ప్లాన్ ద్వారా శాశ్వత పరిష్కారం దొరుకుతుందని మత్స్యకారులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ తమకు ఏ విధంగా ఉపాధి మార్గాలను మెరుగుపరుస్తారు.. అధునాతన వేట పద్ధతులు అంటే ఏ రకమైన రాయితీలు అందుతాయి..అన్న అంశాలపై తీర ప్రాంత గ్రామాల్లోని రచ్చబండల వద్ద పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. పిఠాపురం పర్యటనలో పవన్ కళ్యాణ్ చేయబోయే పూర్తిస్థాయి ప్రకటన తమ జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపుతుందని తీర ప్రాంత ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. దీంతో అందరి దృష్టి ఇప్పుడు పిఠాపురం వేదికగా మత్స్యకారుల అభివృద్ధి, తీర ప్రాంత సంరక్షణపై జరగబోయే ఆ అధికారిక ప్రకటనపైనే నెలకొంది.



### ప్రాథమిక స్థాయిలోనే ప్రతీ విద్యార్థికి..

# రాయడం, చదవడం రావాలి

**- చిన్నపాటి లెక్కలూ చేయాలి.. - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 19:** విద్యార్థులు పునాది దశలోనే ప్రాథమిక అంశాలు నేర్చుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం గ్యారెంటీడ్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (జీఎఫ్ఎల్ ఎన్) కార్యక్రమం అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. గురువారం ఉదయం స్థానిక కంబాల పేట లో గల చున్నీలాల్ జాజూ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలలో విద్యా శాఖధికారులతో కలిసి జీఎఫ్ఎల్ఎన్ అమలు తీరును పరిశీలించారు. వంద శాతం మంది పిల్లలకు ప్రాథమిక దశలో తెలుగు, ఇంగ్లీష్ చదవడం, రాయడం, గణితంలో ప్రాథమిక లెక్కలు చేయడం వంటి బేసిక్స్ తప్పని సరిగా రావాలన్నారు. 1వ తరగతి- 5వ తరగతి విద్యార్థుల లో స్ట్రీమ్ లో ఉన్న విద్యార్థుల ప్రగతి పరిశీలించారు. చక్కగా రైమ్ చదివిన విద్యార్థినిని అభినందించారు. పాఠశాల విద్యార్థుల వివరాలను లీప్ ఆప్ ఓపెన్ చేసి మరీ పరిశీలించారు. పాఠ్య పుస్తకం లోని పదాలే కాకుండా తాను స్వయం గా తన మొబైల్ లో ఓపెన్ చేసి చదివించారు. విద్యార్థుల స్పందన బావుందని కితాబు నిచ్చారు. ఇద్దరు విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని, వారి తల్లిదండ్రులు ఆర్థికంగా స్థోమత లేనివారని, వారికి వైద్య సహాయం అవసరం ఉందని ప్రధానోపాధ్యాయుడు గోపి అప్పారావు కలెక్టర్ దృష్టి కి తీసుకు రాగా, తక్షణమే స్పందించి డీఎంహెచ్ఓ కు ఫోన్ చేసి ఆ విద్యార్థులకు అవసరం అయిన వైద్య సహాయం అందించమని ఆదేశించారు. జిల్లా విద్యా శాఖాధికారి కంది వాసుదేవరావు మాట్లాడుతూ 1, 2 తరగతులు, 3-5 తరగతుల విద్యార్థులకు వేర్వేరుగా యాక్షన్ ప్లాన్ అందజేశామని, డిసెంబరు 8 నుంచి మార్చి 24 వరకు ఈ కార్యక్రమం అమలు చేసేలా చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఏపీసీ ఎస్ సుభాషిణి, గౌరీ శంకర రావు, అర్బన్ రేంజ్ డీఐ బీ దిలీప్ కుమార్, ఉపాధ్యాయులు వీ మౌళిక, ఎస్ సోమశేఖర్, సీహెచ్ఎల్ఎన్ పద్మావతి, కే వనజాక్షి, ఏ ఉదయభాను తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ వ్యవస్థను ప్రక్షాళన చేయాలి

**అంగన్వాడీ టీచర్లకు హెల్పర్లకు జీతాలు పెంచాలి**

**ప్రభుత్వ పథకాలకు అర్హులను చేయాలి**

**అసెంబ్లీలో ఎమ్మెల్యే నల్లమిల్లి**

**అనపర్తి( మనసులో మాట) ఫిబ్రవరి 19:** అసెంబ్లీలో గురువారం సమావేశాలలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ, రాష్ట్రంలో అంగన్వాడీ వ్యవస్థ గురించి మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసే ప్రయత్నం చేస్తున్నాను. ఒక అద్భుతమైన లక్ష్యంతో 40 సంవత్సరాల క్రితం ఏర్పాటైన అంగన్వాడి వ్యవస్థ లక్ష్యానికి దూరంగా వెళుతున్న పరిస్థితులు ఉన్నాయి. పేద గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ తద్వారా ఒక ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలి అనే లక్ష్యానికి ఈరోజు ఆటంకాలు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం తక్షణమే స్పందించి అంగన్వాడి వ్యవస్థను ప్రక్షాళన చేయాలి నిర్వీర్యం అయిపోతున్న వ్యవస్థను గాడిలో పెట్టుకునే ప్రయత్నం చేయాలి. ఇటీవల మా నియోజకవర్గంలో రెండు, మూడు అంగన్వాడి సెంటర్లను విజిట్ చేసినప్పుడు వచ్చిన అబ్జర్వేషన్లను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాను. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 55 వేల అంగన్వాడి సెంటర్లు ఉన్నాయి. అందులో లక్షా పదివేల మంది టీచర్లు గానీ హెల్పర్లు గాని పనిచేస్తున్నారు. కారణాలు ఏమైనా సెంటర్లలో పిల్లల సంఖ్య తగ్గిపోతూ వస్తుంది. కొన్ని సెంటర్లలో ఇద్దరు ముగ్గురు పిల్లలు మించి ఉండని పరిస్థితి ఉంది. అటువంటి పరిస్థితులలో అంగన్వాడీ సెంటర్లో టీచర్లు గానీ, హెల్పర్లు గానీ వాళ్ళ శాలరీ కూడా సరిపోని పరిస్థితులలో చాలా నిర్లిప్తంగా వ్యవహరించడం జరుగుతుంది. 1990 వ దశకంలో గౌరవ వేతనం 250 రూపాయలు తీసుకుంటే నేడు 11వేల రూపాయలకు పెరిగిన పరిస్థితి ఉంది. వారి వేతనాన్ని పెంచాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించాల్సిందిగా కోరుతున్నాను. పదివేల రూపాయల వేతనం దాటడంతో వారు ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలకు అనర్హులు అవుతున్నారు. వారికి సంక్షేమ పథకాలు అందేందుకు అర్హులని చేసే విధంగా చర్యలు తీసుకుంటే వారికి అదనంగా లబ్ధి చేకూర్చినట్లు అవుతుంది. కొన్నిచోట్ల అద్దె భవనాల్లో అంగన్వాడి సెంటర్లు నిర్వహిస్తూ ఉండడం ప్రభుత్వం అద్దె రెండు వేల రూపాయలుగా నిర్ణయించడంతో అర్బన్ లో గానీ, సెమీ అర్బన్ ఏరియాలో గాని 2000 రూపాయలకు అద్దె ఇల్లు దొరకని పరిస్థితుల్లో టీచర్స్ కొంత మొత్తం భరించాల్సి వస్తుంది. యాక్చువల్ అద్దెను ప్రభుత్వం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాను. హెల్పర్లు ఉన్న 1810 మినీ సెంటర్లను అప్ గ్రేడ్ చేయవలసిందిగా కోరుచున్నాను. వైసీపీ ప్రభుత్వంలో పిల్లలకు ఇచ్చే కోడిగుడ్లపై కూడా దిష్టిబొమ్మను వేయడం జరిగింది. ఈరోజు లోకేష్ గారి సారథ్యంలో విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగింది. ఈ పరిస్థితులలో అంగన్వాడీ వ్యవస్థను కూడా సరైన గాడిలో పెట్టేదిశగా కృషి చేయడం వల్ల చాలామందికి ప్రయోజనం చేకూరుతుందని తెలియజేసుకుంటున్నాను.

# నీ అంతు చూస్తా

## - ఎస్సైపై అంబటి రాంబాబు ఆగ్రహం



**అమలాపురం (మనసులోమాట) ఫిబ్రవరి 19:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో 18 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న అంబటి రాంబాబు, బుధవారం వారం బెయిల్‌పై విడుదలయ్యారు. అయితే జైలు నుంచి ఇంటికి తిరిగి వెళ్లే క్రమంలో కాజా టోల్‌గేట్ వద్ద పోలీసులతో మరోసారి ఘర్షణ చోటుచేసుకుంది. దతో టోల్‌గేట్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. జైలు నుంచి విడుదలైన అంబటి రాంబాబుకు స్వాగతం పలికేందుకు వైకాపా శ్రేణులు భారీగా తరలివచ్చారు. కాజా టోల్‌గేట్ వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా ఉండేందుకు పోలీసులు నిబంధనలు అమలు చేయగా, అంబటి అనుచరులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో విధులు నిర్వహిస్తున్న ఎస్సై వెంకట్ పై అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "నీ అంతు చూస్తా.. నీ తాట తీస్తా" అంటూ బెదిరింపులకు దిగినట్లు సమాచారం యూనిఫాంలో ఉన్న అధికారి అని కూడా చూడకుండా వేలెత్తి చూపిస్తూ అంబటి మాట్లాడిన తీరు ఇప్పుడు సోషల్ మీడియా, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. సీఎంపై బూతులు తిట్టిన కేసులో ఆయనను జనవరి 31, 2026న అరెస్ట్ చేసి రాజమండ్రి జైలుకు తరలించారు. జైలు నుంచి బయటకు వచ్చినప్పుడు "జైలు జీవితాన్ని ఎంజాయ్ చేశాను, ఇది నాకు శిక్ష కాదు శిక్షణ" అని ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం. తాజాగా పోలీసులపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయనపై మరో కేసు నమోదయ్యే అవకాశం ఉంది.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 19:** ముస్లిం సోదర, సోదరీమణులకు పవిత్ర రంజాన్ నెల ఆరంభ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...రంజాన్ నెల ప్రారంభం సందర్భంగా పవిత్ర మాసాన్ని క్షేమంగా జరుపుకోవాలని అన్నారు. ప్రేమ, కరుణ, సహనం, దాతృత్వానికి రంజాన్ మాసం ప్రతీక అని, క్రమశిక్షణతో కూడిన ఉపవాస దీక్షలు, నిరంతర దైవచింతనతో గడిపే ఈ పవిత్ర నెల అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని, ఈ పవిత్ర మాసంలో ప్రతి ఒక్కరూ సోదర భావాన్ని చాటాలని ఆకాంక్షించారు. జిల్లాలోని అన్ని మసీదుల వద్ద ముస్లిం సోదరులకు నమాజ్, ఇఫ్తార్ సమయాల్లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

### పనికిమాలిన పనులతో ప్రజలను ఇబ్బంది పెట్టిన వైసీపీ

# గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలను సరిచేస్తున్నాం

- ప్రజలకు అందుబాటులోకి కమ్యూనిటీ హాల్స్
- 4వ వార్డు సచివాలయం వేరే భవనాల్లోకి స్వర్ణ వార్డు కార్యాలయాలుగా మార్పు
- ఈ వార్డులో మొత్తం రూ 4న్నర కోట్ల పనులు - కమ్యూనిటీ హాలు మరమత్తు పనులకు ఎమ్మెల్యే వాసు శంకుస్థాపన



**రాజమహేంద్రవరం, (మనసులో మాట), ఫిబ్రవరి 19:** గత వైసీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలను కూటమి ప్రభుత్వం సరిచేస్తోందని, ప్రజల అవసరాలను తీర్చే విధంగా పనిచేస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 4వ వార్డులో కమ్యూనిటీ హాలు మరమత్తు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ గతంలో అన్ని వార్డుల్లో పేద బడుగు వర్గాల ప్రజల అవసరాల కోసం నిర్మించిన కమ్యూనిటీ హాల్స్ ని గత వైసీపీ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయంతో సచివాలయాలుగా మార్చేసి ప్రజలకు ఇబ్బందులు సృష్టించిందని వాపోయారు. ప్రజలకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించకుండా ఇలా చేయడం దారుణమన్నారు. ఇదే వార్డులో ఖాళీగా ఉన్న భవనాల గురించి నక్కా చిట్టిబాబు తమ దృష్టికి తీసుకొచ్చి, సచివాలయాన్ని అక్కడికి తరలించి, కమ్యూనిటీ హాలును ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని కోరారని ఎమ్మెల్యే వాసు తెలిపారు. ఈ విషయం అధికారులతో చర్చించినపుడు మంచి నిర్ణయం అన్నారన్నారు. దాంతో వేరే భవనాల్లోకి స్వర్ణ వార్డు కార్యాలయాలుగా తరలించినట్లు ఎమ్మెల్యే వాసు వివరించారు. ఈ కమ్యూనిటీ హాలుని మరమత్తులు చేయడానికి రూ. 23 లక్షలతో అంచనాలు రూపొందించి, ఫ్లోరింగ్, వాష్ బేసిన్స్ తో సహా అన్నింటినీ చేపట్టడానికి ఇప్పుడు శంకుస్థాపన చేశామని తెలిపారు. త్వరలోనే పనులు పూర్తిచేసి ఇక్కడ బలహీన వర్గాలకు చిన్న చిన్న వేడుకలకు అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఇది మా నాయకుల ఆలోచన విధానమని, మరి వైసీపీ నాయకుల విధానం ఉన్నదాన్ని నిరుపయోగంగా చేయడమని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజలు ఈ విషయాలను గమనించాలన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఈ వార్డులో 42లక్షల 50వేల రూపాయల పనులు పూర్తి చేశామన్నారు. రూ 19లక్షల పనులు నడుస్తున్నాయన్నారు. ఇప్పుడు రూ. 23లక్షల పనులకు శంకుస్థాపన చేశామన్నారు. కోటి 80 లక్షలతో సూర్య రెస్టారెంట్ నుంచి ఆర్ట్స్ కాలేజీ వరకు రోడ్డువేసే పని త్వరలో చేపడతామన్నారు. ఇవి కాకుండా పుష్కరాల పనులలో భాగంగా కోటి 60 లక్షల పనులు చేపడతామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. మొత్తంగా రూ.4.5 కోట్లతో ఈ వార్డులో అభివృద్ధి పనులు చేపట్టినట్టు ఆయన వివరించారు. తాడేపల్లిగూడెం పరిశీలకులు నక్కా చిట్టిబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఆదిరెడ్డి వాసు విజయం సాధించిన తర్వాత 4వ వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో మూడు సచివాలయాలు, కల్వర్టుల ప్యాచ్ వర్కులు చేశారని, అలాగే గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యంగా సచివాలయం కోసం వినియోగించిన కమ్యూనిటీ హాలుకు మళ్ళీ పూర్వ వైభవం కల్పించడానికి మరమ్మత్తులు చేపట్టాలని కోరిన వెంటనే అంగీకరించి, రూ.23 లక్షల అంచనాతో పనులు చేయించడానికి శంకుస్థాపన చేయడం అభినందనీయమని వివరించారు. వార్డులో అన్ని రకాల పనులు చేపడుతున్న ఎమ్మెల్యే వాసుకి కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు కాశీ నవీన్ కుమార్, దొండపాటి సత్యంబాబు, నక్కా దేవి వర ప్రసాద్, యాళ్ల శ్రీనివాసరావు, గూటాల సంజీవరావు, గుత్తుల రమేష్, అప్పిరెడ్డి కుమార్, కొండిశెట్టి రామకృష్ణ, బొట్టా వీరబాబు, లంక మణికంత, గుత్తుల లోకేష్, ఎం సత్యనారాయణ, కాంట్రాక్టర్ మార్గాని రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సౌలభ్యం కోసం డే కేర్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తా..

**- కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్**



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 19..** కాకినాడ నగర పరిధిలో వయోవృద్ధుల రిక్రియేషన్ కోసం 'డే కేర్' సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక ఎంపీ కార్యాలయంలో కాకినాడ జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు గురువారం ఎంపీ ఉదయ్ శ్రీనివాస ను కలిసి డే కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలంటూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ను సంప్రదించి అనువైన స్థలాన్ని నిర్ధారించి డే కేర్ సెంటర్ కు తన పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధి నిధులతో పాటు సిఎస్ఆర్ ఫండ్స్ సమీకరించి ఏర్పాటు చేస్తానని హామీని ఇచ్చారు. ఆర్గనైజేషన్ అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ప్రధాన కార్యదర్శి అడబాల రత్న ప్రసాద్, సభ్యులు భమిడి శివమూర్తి, ప్రసాద్ నాయుడు, ఎం వి వీరభద్ర స్వామి, పార్థసారథి , ఆచంట రామానాయుడు, అడబాల సత్యనారాయణ, రేలంగి బాపిరాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



అబుదాబి ఓపెన్ మాస్టర్ గేమ్స్ లో

# రాజమహేంద్రవరం క్రీడాకారుడి ప్రతిభ

- టెన్నిస్ సింగిల్స్ డబుల్, మిక్స్ డబుల్స్ ఈవెంట్స్ లో 3 మెడల్స్ సాధన



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 19:** అబుదబిలో ఈ నెల 6 నుంచి 15వ తేదీ వరకూ ఘనంగా నిర్వహించిన 2026 "ఓపెన్ మాస్టర్ గేమ్స్" టెన్నిస్ పోటీల్లో రాజమహేంద్రవరానికి చెందిన క్రీడాకారుడు, ముదునూరి సత్య రాజ ఇంద్ర రాజు, అంతర్జాతీయ వేదికపై తన ప్రతిభను చాటుతూ విశేష విజయాలను నమోదు చేశారు. ఈ అంతర్జాతీయ టోర్నమెంట్ లో భారతదేశం తరపున మెన్స్ 40 ప్లస్ సింగిల్స్, డబుల్స్, మిక్స్ డబుల్స్ టెన్నిస్ ఈవెంట్లలో పాల్గొన్న ఇంద్రరాజు 3 బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ విజయ ఆనందాన్ని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌తో పంచుకోగా మూడు బ్రాంజ్ మెడల్స్ సాధించిన ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ 52 దేశాల నుంచి 500 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్న ఈ టెన్నిస్ ఈవెంట్‌లో మన ప్రాంతీయ ఆటగాడు దేశానికి గౌరవం తెచ్చేలా పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. సత్య రాజ ఇంద్రరాజు మాట్లాడుతూ గ్లోబల్ సీనియర్ టెన్నిస్ అసోసియేషన్ ద్వారా ఆల్ ఇండియా ర్యాంకింగ్ టోర్నీల్లో పాల్గొంటూ విజయాలు సాధించి ర్యాంకింగ్ పాయింట్లు సేకరించి అబుదాబి ఈవెంట్‌కు భారతదేశం తరపున ప్రాతినిథ్యం వహించే అర్హత పొందడం జరిగిందన్నారు. తాను ఈ పతకాలు సాధించేందుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. ఇది కేవలం విజయం కాదు... మూడేళ్ల తన పోరాటమన్నారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు టెన్నిస్ స్పోర్ట్సుకు ప్రోత్సాహం ఇస్తూ, క్రీడలకు రాజమహేంద్రవరంలో అద్భుతమైన మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు కల్పించడం జరుగుతోందన్నారు. విజనరీ నాయకత్వం దొరకడం రాజమహేంద్రవారం పౌరులకు మంచి అవకాశమని కొనియాడారు. ఈయన స్ఫూర్తి... ప్రోత్సాహం తరతరాలకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. తన ఈ విజయం రాజమహేంద్రవారం యువతను క్రీడల పరంగా ముందుకు సాగేలా ప్రేరేపిస్తుందని ఇంద్రరాజు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్.. ఇంద్రరాజును ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరిన్ని జాతీయ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని మరిన్ని శిఖరాలను అధిరోహిస్తూ దేశానికి మరిన్ని పథకాలను తీసుకురావాలని ఆకాంక్షించారు.

# సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలిగా కందుకూరి స్వర్ణ ఎన్నిక



**ఎటపాక( మనసులో మాట) ఫిబ్రవరి 19:** సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలిగా పోలవరం జిల్లా ఎటపాక మండలం గన్నవరం గ్రామానికి చెందిన కందుకూరి స్వర్ణ ను కాకినాడలో జరిగిన సీపీఐ సమావేశాల్లో రాష్ట్ర అధిష్టానం ప్రకటించింది. గిరిజనుల ఆశాజ్యోతి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే నాయకురాలిగా ఆమెకు మంచి గుర్తింపు ఉంది. ఇప్పటికే ఉప సర్పంచ్‌గా, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శిగా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలిగా పలు బాధ్యతలు నిర్వహించిన ఆమె పార్టీకి విశేష సేవలందించారు. గిరిజనుల హక్కులు, భూమి సమస్యలు, సంక్షేమ పథకాల అమలులో ఆమె చురుకైన పాత్ర పోషించారు. ఆమె ఎన్నికపై పార్టీ శ్రేణులు, ఎటపాక మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# కొనసాగుతున్న సహకార ఉద్యోగుల ఆందోళన





**పెద్దాపురం(మనసులో మాట) ఫిబ్రవరి 20;** పెద్దాపురం నియోజకవర్గంలో సహకార ఉద్యోగుల ఆందోళన కొనసాగుతోంది. పెద్దాపురం డిసిసిబి బ్రాంచ్, సామర్లకోట డిసిసిబి బ్రాంచ్ వద్ద సహకార సొసైటీల ఉద్యోగులు గురువారం ఆందోళన నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తమ న్యాయ సమ్మతమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సహకార ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. సామర్లకోట జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కార్యాలయం వద్ద కోరాడ మారుతీ రావు ఆధ్వర్యంలో సహకార సొసైటీల ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుర్రాల వెంకటేశ్వరరావు వీరబాబు సాంబశివరావు నవీన్ కుమార్ శ్వేత తదితరులు పాల్గొన్నారు, పెద్దాపురం డిసిసిబి కార్యాలయం వద్ద సహకార ఉద్యోగుల యూనియన్ డైరెక్టర్ గుణం వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం ఆందోళన నిర్వహించారు. రాయ భూపాలపట్నం సీఈఓ నల్లల వీర వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ సహకార ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు. న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని డైరెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సనపల్లి నాగభూషణం, అర్జునుడు, బొడ్డు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# మంచి దిగుబడులు కోసం రైతులు కృషి చేయాలి



**సామర్లకోట (మనసులో మాట) ఫిబ్రవరి 19;** మంచి దిగుబడుల కోసం రైతులు వ్యవసాయ శాఖ సేవలు సద్వినియోగం చేసుకోవాలని, ఆధునిక వ్యవసాయ విజ్ఞానాన్ని అలవర్చుకోవాలని సామర్లకోట మండల వ్యవసాయ అధికారి మురళీధర్ రావు కోరారు. గురువారం సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో రైతులకు పొలంబడి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయరంగా అభివృద్ధి, రైతుల కోసం వ్యవసాయ శాఖ అందిస్తున్న వ్యవసాయ విజ్ఞానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పంట పొలాలను నిరంతరం పరిశీలిస్తూ పంట పొలాల్లో మిత్ర పురుగుల సంరక్షణ, శత్రు పురుగులను నాశనం చేయుట వంటి యాజమాన్య పద్ధతులను పాటించాలని మురళీధర్ రావు కోరారు. పంట పొలాలను ప్రతినిత్యం నిశితంగా పరిశీలించినప్పుడే చీడపీడలను గుర్తించే అవకాశం లభిస్తుందన్నారు. రసాయనిక మందులను వినియోగించకుండా, సాంప్రదాయ పద్ధతులను పాటించడం ద్వారా కూడా వ్యవసాయ రంగంలో మంచి ఫలితాలు సాధించవచ్చునని మురళీధర్ రావు తెలిపారు. ఏ డి ఏ దుర్గా లక్ష్మీ ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ రంగంలో కనీస జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నట్లు మురళీధర్ రావు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రూప దేవి, వివిఏలు ప్రవీణ్, మణికంఠ, శ్రీను, రైతు నేతలు పాలచర్ల వీర్రాజు గుమ్మల్ల వీరకుమార్ గుణం శేషయ్య వేసిన సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు

# శిథిలావస్థకు చేరిన ర్యాలీ వంతెన

- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ర్యాలీ గ్రామస్తులు



**కొత్తపేట మనసులో మాట ఫిబ్రవరి 19..** ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామానికి వెళ్లే వంతెన శిథిలావస్థకు చేరుకుంది. మండలంలో నే అధిక సంఖ్యలో జనాభా కలిగిన గ్రామం. ప్రజలు మండల కేంద్రం కి వెళ్లాలన్న, రైతులు తమ పంటలను మార్కెట్కు తరలించాలన్న, ఈ వంతెన పైనుండే ప్రయాణాలు సాగించాలి, గ్రామంలోని ప్రసిద్ధి చెందిన జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి వివిధ జిల్లాల నుండే కాక రాష్ట్రాల నుండి టూరిస్ట్ బస్సులపై తరలివస్తుంటారు. నిత్యం వంతెన పైనుండి అనేక వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయి. సరిహద్దు గ్రామం అంకంపాలెం, నుండి రావులపాలెం మార్కెట్ కి రైతులు తమ పంటలను అరటి, కంద, పసుపు, వరి ధాన్యం, ఈ వంతెన పైనుండి తరలిస్తుంటారు. వంతెనలపై తుప్పులు పెరిగిపోయి, వంతెన రైలింగ్ పాడైపోవడంతో కాలినడకన ప్రయాణించే ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. గ్రామానికి వెళ్లే రోడ్డు పై ప్రయాణం భయం భయంగా మారింది, గుంతలతో ఉన్న రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు అదుపుతప్పి పడిపోవడం, గాయలు బారిన పడుతున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు ఎప్పటికైనా వంతెన,రోడ్డు, నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**కొత్తపేట మనసులో మాట ఫిబ్రవరి 19..** గో రక్షకులు ప్రముఖ హిందూ ధార్మిక నాయకుడు కోటిపల్లి రఘురాం వేణుగోపాల్ ఆధ్వర్యంలో హిందూ సామ్రాజ్య స్థాపకుడు మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరి సత్యానందం పాల్గొన్నారు. కొత్తపేట బోడి పాలెం వంతెన వద్ద శివాజీ మహారాజ్ ఫ్లెక్సీ కి పూలమాలలు వేసి, అనంతరం ర్యాలీగా వెళ్లి వాడపాలెం పంచాయతీ సెంటర్ వద్ద శివాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జై భవానీ, వీర శివాజీ,అంటూ నినాదాలు చేశారు. అనంతరం

ఆరెస్సెస్ బౌద్ధ ప్రముఖ్ తొగరు సీతారామాంజనేయులు మాట్లాడుతూ... ఛత్రపతి శివాజీ (1630-1680) పశ్చిమ భారతదేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప యోధుడని ఆయన ఫిబ్రవరి 19, 1630న శివనేరి కోటలో జన్మించిన శివాజీ, తల్లి జిజాబాయి, తండ్రి షాహాజీ భోంస్లేల మార్గదర్శకత్వంలో చిన్న వయస్సులోనే తోర్నా కోటను గెలిచి, గెరిల్లా యుద్ధతంత్రం (గోరిల్లా వార్‌ఫేర్) ద్వారా మొఘల్, బీజాపూర్ సుల్తానులను ఎదిరించి స్వరాజ్యాన్ని నెలకొల్పారని అన్నారు. 16 ఏళ్ల వయస్సులోనే తోర్నా కోటను స్వాధీనం చేసుకుని, రాజ్గఢ్, కొండన, పురందర్ కోటలను గెలుచుకున్నారన్నారు. శివాజీ గెరిల్లా యుద్ధ విద్యలో నిష్ణాతులు. ఆదిల్షా, మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యాల పై మెరుపు దాడులచేశారని కొనియాడారు. 1674 జూన్ 6న రాయఘడ్ కోటలో 'ఛత్రపతి'గా పట్టాభిషేకం చేసుకుని, స్వతంత్ర మరాఠా సామ్రాజ్యాన్ని ప్రకటించారు. ఎనిమిది మంది మంత్రుల మండలి (అష్టప్రధాన్) ద్వారా పాలించారు. మహిళల పట్ల గౌరవం, ఇతర మతాల పట్ల సహనం, సరైన పరిపాలనా వ్యవస్థ ఆయన ప్రత్యేకత. ఏప్రిల్ 3, 1680న అనారోగ్యంతో రాయఘడ్ కోటలో మరణించారని. శివాజీ భారతీయ చరిత్రలో ధైర్యసాహసాలకు, స్వపరిపాలనకు, హిందూ సనాతన ధర్మానికి ప్రతీకగా నిలిచారని హిందువులరికీ ఆదర్శ వంతులని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కోటిపల్లి సుబ్రహ్మణ్యం, కోటిపల్లి దామోదర్, గంగారాం, అంజిబాబు, హిందూ బంధువులు నాయకులు పాల్గొన్నారు.

# జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి




**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 19..** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డా.డి. చెన్నారావు ఆధ్వర్యంలో చరిత్ర విభాగం యందు వీరమహానుభావుడు ఛత్రపతి శివాజీ మహారాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఛత్రపతి శివాజీ మహారాజు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ డా. డి. చెన్నారావు మాట్లాడుతూ, శివాజీ మహారాజు దేశభక్తి, ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యం గురించి విద్యార్థులకు వివరిస్తూ, ఆయన జీవిత చరిత్ర యువతకు ఆదర్శమని పేర్కొన్నాడు. తదుపరి హిస్టరీ అధ్యాపకుడు రాయుడు శ్రీను మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ ఒక గొప్ప యోధుడు, రాజకీయ వేత్త మరియు హిందూ ధర్మాన్ని రక్షించిన మహా పురుషుడు అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు కూడా శివాజీ మహారాజు జీవితం, స్వరాజ్య స్థాపనలో ఆయన పాత్ర, సమాజానికి చేసిన సేవల గురించి ప్రసంగించారు. కార్యక్రమం దేశభక్తి వాతావరణంలో సాగి విద్యార్థుల్లో చరిత్ర పట్ల ఆసక్తిని పెంపొందించింది.

ఈ కార్యక్రమంలో కళాశాల ఐ.క్యూ.ఏ.సి కో-ఆర్డినేటర్ డా. పి.వి.వి. సత్యా నారాయణ , కెమిస్ట్రీ అధ్యాపకుడు వి. మల్లికార్జున శర్మ , తెలుగు అధ్యాపకురాలు డా. డి.సత్యలత, గణిత అధ్యాపకుడు సి. హెచ్.ఝాన్సీదేవి, ఫిజిక్స్ అధ్యాపకుడు వి. గోపాలకృష్ణ , కామర్స్ అధ్యాపకుడు డా.జి. సురేష్ , పి. పద్మ శేఖర్ మరియు కె.వెంకట రావు , జువాలజీ అధ్యాపకుడు పి. శ్రీనివాస రావు , బోటని అధ్యాపకుడు పి.నవీన , కంప్యూటర్ అధ్యాపకుడు వి. దేవీ ప్రసన్న , ఇతర అద్యపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కారం కొరకై సహకార సంఘాల ఉద్యోగులు నిరవధిక సమ్మె

**గండేపల్లి (మనసులో మాట) ఫిబ్రవరి 19..** మండల కేంద్రమైన గండేపల్లిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక (జేఏసీ) ఆధ్వర్యంలో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం కోరుతూ నిరవధిక సమ్మె లో భాగంగా గండేపల్లి జిల్లా సహకార బ్యాంక్ వద్ద టెంటు ఏర్పాటు చేసి యూనియన్ బ్రాంచ్ డైరెక్టర్ భక్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో సహకార ఉద్యోగులు మురారి, గండేపల్లి ,మల్లేపల్లి, ఉప్పలపాడు సహకార బ్యాంకుల సీఈవోలు సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తమ యొక్క న్యాయమైన కోర్కెలు తీర్చాలని మరియు జీవో నెంబర్ 36 ను వెంటనే అమలు చేసి హెచ్ ఆర్ పాలసీని అమలు పరచాలని నినాదాలు చేశారు.

# యాదగిరి సత్య ప్రకాష్ కుటుంబాన్ని పరామర్శించిన ముద్రగడ గిరిబాబు



**రౌతులపూడి, (మనసులో మాట)ఫిబ్రవరి 19:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కాకినాడ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి యాదగిరి సత్య ప్రకాష్ కుటుంబాన్ని ప్రతిపాదు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ముద్రగడ గిరిబాబు పరామర్శించారు. ఈ సందర్భంగా సంఘటన వివరాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ సత్య ప్రకాష్ మరణం ఆ కుటుంబానికి ఆ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని ముద్రగడ గిరిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి మండల జడ్పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి (చిన్న దివానం ), రౌతులపూడి ఉప సర్పంచ్ వాసిరెడ్డి భాస్కర బాబు, రౌతులపూడి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతకాయల వీర వెంకట సత్యనారాయణ, మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలు బాలల భద్రతకు

# పోక్సో చట్టం ఎంతో ప్రయోజనం

- ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి




**ఏలేశ్వరం (మనసులో మాట) ఫిబ్రవరి 19..** ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పడాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోక్సో చట్టం పై అవగాహన కార్యక్రమానికి ఏలేశ్వరం మండల ఎంపీపీ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక అవగాహన దిశగా ఈ అవగాహన సదస్సు ఒక మంచి ముందగు అడుగుఅన్నారు . ముఖ్యంగా మహిళలు బాలల భద్రతకు సంబంధించిన ఈ పోక్సో (పి ఓ సి ఎస్ ఓ ) చట్టం గురించి అవగాహన కల్పించడం ప్రస్తుత కాలంలో చాలా అవసరం అని గొల్లపల్లి బుజ్జి వ్యాఖ్యానించారు. పోక్సో ( పిఓసిఎస్ఓ ) చట్టం పై సమాజం లో చాలా మందికి ఈ చట్టం గూర్చి సరైన అవగాహన లేదన్నారు. 18 ఏళ్ల లోపు పిల్లలపై జరిగే లైంగిక వేధింపుల నుండి వారిని రక్షించడం పిల్లలపై ఏదైనా నేరం జరిగినట్లు తెలిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయడం తప్పనిసరిఅన్నారు. ఈ చట్టం కింద నేరస్థులకు కఠినమైన శిక్షలు ఉంటాయన్నారు . సమాజ సేవలో నిమగ్నమైన పడాల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులను ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి శాలువాకప్పి పూలమాల తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు,ఎం.జి.ఎన్.ఆర్.జి.ఎస్ సిబ్బంది, ఎన్డీఏ శ్రేణులు అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ




**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 19..** కాకినాడ లో ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా రూ.4,44,716 ఆర్థిక సహాయాన్ని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు సిఫార్సు మేరకు మొత్తం ఎనిమిది చెక్కులను రాజ్యసభ సభ్యుల కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు కార్యాలయ ఇన్‌చార్జ్ మేకా లక్ష్మణమూర్తి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పీఏ గౌరీ శంకర్ ఇతరులు పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 28 లోగా విశ్రాంతి ఉద్యోగులు జీవన ప్రమాణపత్రం అందజేయాలి

**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 19..** ఉభయ గోదావరి జిల్లాలలో ఉన్న ఏపీ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు ఎక్కడ ఉన్నా వారి జీవన ప్రమాణపత్రం (లైఫ్ సర్టిఫికెట్ ఇంకనూ సమర్పించవలసిన వారు ఈ నెల 28 లోపుగా సమర్పించాలని,లేనిచో మార్చి నెల నుండి పెన్షన్లు ఆగిపోతాయని ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.పద్మనాభం ప్రకటనలో కోరారు. కాకినాడ జిల్లాలో సబ్ ట్రెజరి ఆఫీస్ నందు గాని,అర్బన్ ఎమ్మార్వో కార్యాలయ ఆవరణలో గల పెన్షనర్స్ భవనము నందు గాని,ఏపీఎస్పీ విశ్రాంత కార్యాలయములో గాని, ఏదైనా నెట్ సెంటర్ లో గాని తమ యొక్క జీవన ప్రమాణ సర్టిఫికెట్ (అనగా వేలిముద్ర లేక ఐరిష్) ఈయవలసినదిగా కోరారు. ఎవరైనా రాలేని పరిస్థితులలో ఇంటికే పరిమితమైన వారు ఉన్న యెడల వారి ఇంటికి తమ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ ద్వారా వారు ఉన్న ఇంటికి మనిషిని పంపి జీవన్ ప్రమాణము చేయించగలమని తెలిపారు.ఇతర వివరములకు కార్యాలయ ఫోన్ నెంబర్లను సంప్రదించ వలసినదిగా కోరుచున్నాము.వి.శేషగిరి- 9182047819 టి. నూకరాజు, జనరల్ సెక్రటరీ,- 9440710596, జి. స్వాతి, కంప్యూటర్ ఆపరేటర్ 6300180491 లను సంప్రదించాలని కోరారు.

## ఇంద్ర పాలెం లో నారా లోకేష్ యోజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 19..** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు కాకినాడ లోని ఇంద్రపాలెం పార్కులో నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. శివాజీ విగ్రహానికి ఫౌండేషన్ అధ్యక్షుడు మండపాక సుబ్బు, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుబ్బు మాట్లాడుతూశివాజీ మహారాజ్ ఆర్ష ధర్మాన్ని నిలబెట్టడానికి గోవులను రక్షించారని,గోవధ యధేఛ్ఛగా జరుగుతున్న రోజుల్లో, గోవులను రక్షించడాన్ని జీవన కర్తవ్యంగా పెట్టుకుని గోవులను కాపాడారని అన్నారు. ప్రతీ స్త్రీనీ అమ్మవారిగా భావించి పరమతానికి చెందినటువంటి స్త్రీలను కూడా గౌరవించారని అన్నారు. భవానీ ఖడ్గాన్ని చేత పట్టుకునే శివాజీ హైందవ సామ్రాజ్యాన్ని స్థాపించారన్నారు.ప్రతి ఒక్కరూ శివాజీ చూపిన బాటలో పయనించి దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాలాడి వెంకటేష్, పేర్ల సత్తిబాబు, కర్రి వీరబాబు, టాక్సీ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 18 మిల్లీ లతో ఛత్రపతి శివాజీ సూక్ష్మ కళా ఖండం



**మండపేట (మనసులో మాట ) ఫిబ్రవరి 1..** మండపేట సూక్ష్మ కళాకారుడు ,గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత దొంతంశెట్టి బాల నాగేశ్వరరావు హిందూ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ 396 వ జయంతిని పురస్కరించుకొని బంగారపు త్రీడీ సూక్ష్మ కళా ఖండాన్ని తయారు చేశారు . గతంలో వివిధ సూక్ష్మ కళా ఖండాలు తయారు చేసి వివిధ అవార్డులతో పాటు గిన్నిస్ రికార్డ్ , రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేతులమీదుగా అవార్డును అందుకున్న విషయం అందరకూ తెలిసిందే . వడ్లగింజ కంటే చిన్నగా ఛత్రపతి శివాజీ సూక్ష్మ కళా ఖండాన్ని తయారుచేసి అందరనూ ఆకట్టుకున్నారు . నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ పై అభిమానం , దేశానికి చేసిన సేవలపై ఈ సూక్ష్మ కళా ఖండాన్ని తయారు చేయడం జరిగిందని అన్నారు . ఈ కళా ఖండాన్ని తయారు చేసేందుకు సుమారు 18 మిల్లీ గ్రాముల బంగారం , 5 మిల్లీ గ్రాముల గులాబీరంగు ను వినియోగించి 5 రోజులలో ఈ సూక్ష్మ కళా ఖండాన్ని తయారుచేజాడం జరిగిందన్నారు . ఛత్రపతి శివాజీ సూక్ష్మ త్రీడి కళా ఖండాన్ని చూసిన పలువురు నాగేశ్వరరావు ను అభినందించారు.

# మామిడికుదురు లో కాంపోనెంట్ ఉత్పత్తుల తయారీ, క్వాయర్ పరిశ్రమల స్థాపనకు సన్నాహాలు - కలెక్టర్



**అమలాపురం (మనసులోమాట) ఫిబ్రవరి 19:** కేంద్ర ప్రభుత్వం సంకల్పించిన ఒక జిల్లా ఒక ఉత్పత్తి లో భాగంగా కోనసీమ జిల్లాలో మామిడికుదురు నందు అయిదు ఎకరాలు విస్తరణంలో అన్ని రకాల కాంపోనెంట్ ఉత్పత్తుల తయారీ,క్వాయర్ పరిశ్రమల స్థాపనకు సన్నాహాలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా పరిశ్రమల కేంద్రం ఏపీఐఐసీసీ అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడికుదురు నుండి ఫ్లాట్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఎంఎస్ఎమ్ఈ పార్క్ ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు ద్వారా గ్రామీణ ఉపాధి సృష్టి, క్వాయర్ ఎగుమతుల పెంపుదలకు ఆస్కారం ఏర్పడుతుందన్నారు. ఐదు ఎకరాల విస్తీర్ణంలో అన్ని కాంపోనెంట్స్తో పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. రీజనల్ క్వాయర్ బోర్డు అధికారి పవన్ కుమార్, ఏపీఐఐసీసీ జిల్లా జోనల్ మేనేజర్ రమణారెడ్డి, డిప్యూటీ జనరల్ మేనేజర్ రాధామణి, క్వాయర్ బోర్డ్ ప్రతినిధి పవన్ కిరణ్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ అరుణలతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిపిఆర్ రూపకల్పన ఉత్పత్తుల తయారీ నాణ్యత ఎగుమతుల ప్రోత్సాహకం వంటి అంశాల పై సమీ క్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పలగుప్తంశీ నందు రూ 13.50 కోట్ల అంచనా వ్యయంతో క్వాయర్ ఉత్పత్తుల అభివృద్ధి కోసం కామన్ ఫెసిలిటీ సెంటర్, ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ మరియు ఇంక్యుబేషన్ సెంటర్ స్థాపనకు నిర్మాణశీ క్వాయర్ ఆధారిత ఉత్పత్తులు క్వాయర్ యార్న్, మ్యాట్స్, కోకోపిట్, జియో టెక్స్టైల్స్, వుడ్, గార్డెన్ ఉత్పత్తులు మొదలైనవి తయారీకి సమగ్ర సౌకర్యాలు అందించేందుకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఆధునిక యంత్రాలు వాటి ఆపరేషన్ విధానాలు సాధనాల ప్రాప్తి,ఉత్పత్తి నాణ్యత మెరుగుదల ప్రామాణికరణ, బ్రౌన్ ఫైబర్ వైట్ ఫైబర్ గా కన్వర్షన్ ప్రక్రియలపై చర్చించారు. స్టార్టప్‌లకు ఇంక్యుబేషన్ సపోర్ట్. మార్కెటింగ్, ఎగుమతి బ్రాండింగ్ ప్రోత్సాహం వంటి హాశీగులతో ఎక్స్పో జర్ విజిట్ కేంద్రంగా తీర్చిదిద్ది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ఆకర్షించే రీతిలో ఉండాలన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఏ ఉత్పత్తికి ఎంత మేర పెట్టుబడి వ్యయంతో ఏ రకాల మిషనరీ ఆధారంగా ఉత్పత్తి జరిగి లాభదాయ కంగా ఉంటుందో అధ్యయనం చేసేలా ఈ కేంద్రం అన్ని విధాల తీర్చిదిద్దాలన్నారు. ఈ అధ్యయనం ఆధారంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ప్రభుత్వ పథకాల రాయితీలతో యూనిట్లు స్థాపించుకుని గ్రామీణ అభివృద్ధిలో కీలక భూమిక పోషించాలన్నారు.స్థానిక యువతకు, మహిళలకు ఉపాధి అవకాశాల పెంపు. కామన్ ఫెసిలిటీ సెంటర్ ద్వారా యూనిట్ల స్థాపనకు ఈ కేంద్రం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఈ యూనిట్ ఒక దిక్సూచిగా నిలవాలన్నారు. జియోటె క్స్టైల్ ప్రొడక్షన్ యూనిట్ డైయిం గ్, ఫినిషింగ్ యూనిట్, టెస్టింగ్ ల్యాబ్, క్వా లిటీ కంట్రోల్ విభాగం ప్యాకేజింగ్ స్టోరేజ్ సదుపాయాలు సామూహిక వనరుల వినియోగం ద్వారా ఖర్చు తగ్గింపు అంశాలపై దృష్టి పెట్టి పరిశ్రమల స్థాపనకు చేయూతనందించాల న్నారు.నాణ్యతప్రమాణాల సాధన ఉత్పత్తి సామర్థ్యం పెంపు అంశాలతో పూర్తి స్థాయి ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు . అన్ని కాంపోనెంట్స్ తో ఎకరం విస్తీర్ణంలో పూర్తి ఉత్పత్తులు తయారీ రూపకల్పనకు అంచనాలు రూపొందించి నివేదించాలన్నారు.

క్లస్టర్ ఆధారిత అభివృద్ధి సహకార వాతావరణం ప్రభుత్వ రాయితీలతో ప్రోత్సాహాలు కల్పన ద్వారా ముందుకు సాగాలన్నారు.

కొత్త ఆలోచనలకు ప్రోత్సాహం ఇస్తూ యువ పారిశ్రామిక వేత్తలకు మార్గదర్శకం, ఇన్నోవేటివ్ ఉత్పత్తుల అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్వాయర్ పరిశ్రమ సమగ్ర అభివృద్ధికి మార్గ నిర్దేశం చేసేలా యూనిట్ ఉండాలన్నారు. స్థానిక వనరులను సమర్ధ వంతంగా వినియోగించి ఉపాధిని సృష్టించి ఆదాయాన్ని అర్జించేలా పాటుపడాలని కలెక్టర్ సూచించారు.

### శాసనసభ పర్యటనకు నూజివీడు విద్యార్థులు

# ఆప్యాయంగా పలకరించిన మంత్రులు

- విద్య, క్రీడల్లో బాగా రాణించాలని సూచించిన మంత్రులు..
- పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ చూపితే ఆర్థికసాయం చేస్తానని మంత్రి పార్థసారథి హామీ...
- ఐఐటీ ర్యాంకులు సాధించిన వారికి పెద్దమొత్తంలో ఆర్థికసాయం ఇస్తానని భరోసా
- సంతోషం వ్యక్తం చేసిన నూజివీడు నియోజకవర్గ విద్యార్థులు...



**నూజివీడు/ ఏలూరు ఫిబ్రవరి:19 (మనసులో మాట)..** ఏపీ శాసనసభ వ్యవహారాలను పరిశీలించి, అవగాహన పొందేందుకు రాష్ట్ర శాసనసభ ఇచ్చిన అవకాశం మేరకు ఈరోజు ఉదయం నూజివీడు నియోజకవర్గం నుండి 40మంది విద్యార్థులు శాసనసభ పర్యటనకు వెళ్లడం జరిగింది. శాసనసభ వ్యవహారాలను వీఐపీ గ్యాలరీలో ఉండి పరిశీలించిన విద్యార్థులు బయటకు వచ్చిన అనంతరం వారితో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార మరియు పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి మరియు రాష్ట్ర బీసీసంక్షేమశాఖ మంత్రి సవితమ్మ సరదాగా ముచ్చటించారు. విద్యార్థులతో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ.

విద్యార్థి దశలోనే రాష్ట్ర శాసనవ్యవస్థపై,చట్టాలపట్ల అవగాహన పెంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ఈ అవకాశాన్ని మన రాష్ట్ర విద్యార్థులకు అందిస్తోందన్నారు. రాష్ట్ర సంక్షేమం కోసం ప్రభుత్వం చట్టాలు ఎలా చేస్తుంది? ప్రజా సమస్యల మీద శాసనసభలో ఎలాంటి చర్చలు చేస్తుంది? ప్రజల హక్కులు, చట్టాలపై ఎలాంటి చర్చలు జరుగుతాయి అనే ప్రతి అంశాన్ని విద్యార్థులు గమనించి, అవగాహన పొందాలనేది దీని ఉద్దేశం. విద్యార్థి దశలో వీటిపై అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తులో ఆసక్తి ఉన్నవారు రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవ మరింత ఉత్తమంగా చేయడానికి ఉపయోగపడుతుం దన్నారు. రాజకీయాల్లోకి కొత్తతరం రావాలంటే ఇది ఒక మంచి ప్రయత్నం అని సూచించారు.

**పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ చాటితే ప్రోత్సాహకాలు :**

నూజివీడు నియోజకవర్గంలో 10వ తరగతి చదివే విద్యార్థులు పబ్లిక్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ చాటితే వారిలో మొదటి ఐదుగురికి కొలుసు పెదరెడ్డయ్య చారిటబుల్ ట్రస్టు నుండి ఆర్థికసాయం అందిస్తామన్నారు. పాఠశాలలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి రూ. 25వేలు, రెండవ స్థానంలో నిలిస్తే రూ. 15వేలు, మూడవ స్థానంలో నిలిస్తే రూ. 10వేలు, నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచిన వారికి రూ. 5వేలు చొప్పున ఆర్థికసాయం ఇప్పటికే అందిస్తున్నామన్నారు. విద్యార్థులకు తెలియజేసారు. అదేవిధంగా ఐఐటీ ర్యాంకులు సాధిస్తే పెద్దమొత్తంలో ఆర్థికసాయం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఐఐటీ ర్యాంకులు సాధించిన ఎస్టీ విద్యార్థులకు 1లక్ష రూపాయలు, ఎస్సీ విద్యార్థులకు రూ. 75వేలు, బీసీ విద్యార్థులకు రూ. 50వేలు, ఓసీ విద్యార్థులకు రూ. 25వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. పదోతరగతి విద్యార్థులు వీటిని దృష్టిలో పెట్టుకుని బాగా చదవాలని కోరారు.

**3నెలలు నారా లోకేష్ విద్యామృతం :**

నూజివీడు నియోజకవర్గంలో పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు 3నెలల ముందు నుండి కొలుసు పెదరెడ్డయ్య చారిటబుల్ ట్రస్టు నుండి ప్రతిరోజు సాయంత్రం పాఠశాలల్లో "నారా లోకేష్ విద్యామృతం" పేరుతో పౌష్టికాహారాన్ని స్నాక్స్ రూపంలో అందిస్తున్నామని బాగా కష్టపడి చదివే విద్యార్థులకు మరింత శక్తి ఉండాలనే సదుద్దేశంతో నా సొంత నిధులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానని తెలిపారు. ప్రతి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి, విద్యలో రాణించాలని మంత్రివర్యులు విద్యార్థులకు సూచించారు.

**విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి - మంత్రి సవితమ్మ..**

శాసనసభకు వెళ్లిన నూజివీడు విద్యార్థులతో రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితమ్మ సరదాగా కాసేపు ముచ్చటించారు. ఎలా చదువుతున్నారని విద్యార్థులను మంత్రి సవితమ్మ అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుతున్నాం అని చెప్పిన విద్యార్థులతో సవితమ్మ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులంతా బాగా రాణించాలని సూచించారు. క్రీడారంగంలోనూ భవిష్యత్తులో చాలా మంచి అవకాశాలు వస్తాయని, వాటిని కూడా అందిపుచ్చుకోవాలని సూచించారు. ఏ సబ్జెక్టు మీద బాగా మక్కువ ఉందో.ఆ సబ్జెక్టుపై బాగా శ్రద్ధ పెట్టి చదవాలని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు వెళ్లాలని కోరారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని సూచించారు. తదనంతరం విద్యార్థులతో మంత్రులు పార్థసారథి, సవితమ్మ ఫోటోలు దిగి విద్యార్థులకు సంతోషాన్ని నింపారు.

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ పుట్టినరోజు



**ముమ్మిడివరం( మనసులో మాట) ఫిబ్రవరి 19..** మహారాష్ట్రకు చెందిన చత్రపతి శివాజీ మహారాజ్ పుట్టినరోజు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.గురువారం ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని పోలమ్మ చెరువు బుద్ధ పార్క్ వద్ద ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో మరాఠా సామ్రాజ్య యోధుడు చత్రపతి శివాజీ పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి ముమ్మిడివరం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వడ్డీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. మొగల్ రాజులతో నిరోచకంగా పోరాడి క్షత్రియ వంశానికి చెందిన వారిగా గుర్తింపు పొందారు. చత్రపతి శివాజీ ఫిబ్రవరి 19,1630 లో శివనేరి కోటలో జన్మించారు. శివాజీ మహారాజ్ గిరిల్లా యుద్ధంలో మొగల్, బీజాపూర్ సుల్తానాన్ని ఓడించి 1674లో రాయగడ్ లో పట్టాభిషేకం చేసుకున్నారు.చత్రపతి శివాజీ బోన్సే వంశానికి చెందినవాడు కావడం చేత ఆయన పట్టాభిషేకానికి మహారాష్ట్రలోని బ్రాహ్మణులు ఎవరు వెళ్లకుండా హుకుం జారీ చేశారు. ఆయన పట్టాభిషేకాన్ని అప్పటి హిందూ సాంద్రసవాద వేరే రాష్ట్రం నుండి తీసుకొచ్చిన బ్రాహ్మణుడు తన కాలు బొటనవేలు తో శివాజీ మహారాజ్ నుదుటిపై బొట్టు పెట్టడం జరిగింది. శివాజీ సామ్రాజ్యం లో మహిళలకు అత్యంత గౌరవం దక్కేదని , అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాతినిధ్యం కల్పించిన చక్రవర్తిగా అనేక బిరుదులు పొందాలని పలువురు వక్తలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాశి బాబు జగజీవన్ రావ్, మాజీ జడ్పిటిసి మానేపల్లి సత్యనారాయణ, దాసరి వెంకటరమణ, కాశి సిద్ధార్థ కుమార్, పీవీ చక్రవర్తి, ధోనిపాటి ఆంజనేయులు, బుడితి శరత్, సభ్యత్ సత్యనారాయణ, కొప్పిశెట్టి బాలకృష్ణ చిల్ల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలి

**- కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్**

**కాకినాడ (మనసులో మాట ) ఫిబ్రవరి 19..** జనసేన పార్టీ బలోపేతం, కార్యకర్తల సంక్షేమమే పరమావధిగా చేపడుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని, ఉద్యమంలా చేపట్టాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం కాకినాడ క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎంపీ ఉదయ్ లాంఛనంగా ప్రారంభించారు, అనంతరం పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకురాలు డా. దివ్యరాజ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, వీర మహిళల సమక్షంలో సభ్యత్వ నమోదు గోడ పత్రిక, పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ వాస్తవంగా ఈ నెల 26 నుండి సభ్యత్వ నమోదు ప్రారంభం కానుండగా, వారం రోజులు ముందుగా పిఠాపురం నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు నియోజకవర్గంలో మండల పార్టీ అధ్యక్షులు, బూత్ ఇన్చార్జులు, నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్తలతో పాటు, పార్టీ సిద్ధాంతాలు నచ్చి ముందుకు వచ్చిన వారికి సభ్యత్వం అందించేందుకు కృషి చేయాలన్నారు. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆలోచనల మేరకు గత సభ్యత్వాల భిన్నంగా ఈసారి మూడు విభాగాలుగా సభ్యత్వ నమోదు చేపట్టనున్నామని తెలిపారు. పార్టీ సభ్యత్వం తో కార్యకర్తకు గుర్తింపు పాటు, భీమా సౌకర్యం కల్పిస్తున్న ఏకైక పార్టీ జనసేన పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

### కుటుంబ సమగ్ర సమాచార సర్వేకు ప్రజల అందరు

# అధికారులకు సహకరించాలి

**- కమీషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ**



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 19..** ప్రభుత్వం నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర సమాచార సర్వేకు నగర ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని కాకినాడ నగర పాలక సంస్థ కమీషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. నగరంలోని నరసన్న నగర్ ప్రాంతంలో కొనసాగుతున్న సర్వే కార్యక్రమాన్ని ఆయన డిప్యూటీ కమీషనర్ కె. శ్రీనివాసుతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి అందిన ఆదేశాల మేరకు కుటుంబ సమగ్ర సమాచార సర్వేను వేగవంతంగా చేపట్టినట్లు తెలిపారు. నిర్దిష్ట గడువులో సర్వేను పూర్తి చేయడానికి ప్రత్యేక బృందాలను నియమించి పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు చెప్పారు.ప్రతి కుటుంబంలోని ఆర్థిక, సామాజిక, విద్యా తదితర అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలను సిబ్బందికి స్పష్టంగా అందించాలని ఆయన ప్రజలను కోరారు. సర్వే ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి సమర్ధవంతంగా అందించవచ్చని తెలిపారు.సర్వే సిబ్బందికి అవసరమైన సమాచారం ఇవ్వడంలో ప్రజలు సహకరించాలని, ఎలాంటి అపోహలకు తావులేకుండా నిజమైన వివరాలను తెలియజేయాలని కమీషనర్ సత్యనారాయణ సూచించారు. నగర అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఈ సర్వే కీలకమని ఆయన పేర్కొన్నారు.

# ధైర్యానికి దేశభక్తికి పాలనకు మారు పేరు చత్రపతి శివాజీ



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 19..** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ఆదేశాల మేరకు భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ ఇంద్రపాలెంలో ఉన్న పార్కులో గల చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి గురువారం పూలమాల వేసే నివాళులర్పించారు . ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుండల సాయి మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని తన రాజ్యంలోని ఆడవాళ్ల అందరిని మరియు తన శత్రురాజ్య స్త్రీలను కూడా తన తోబుట్టువులుగా భావించి పసుపు, కుంకుమ, చీరలు ఇచ్చేవారని అలాంటి ధీరుడు భరతఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు. దేశంలో అత్యధిక విగ్రహాలు కలిగిన మహారాజు శివాజీ ఒక్కరేనని తెలిపారు .ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఏడిది కృష్ణ, శంకర్ సింగ్,భారతీయ జనతా యువమోర్చా కాకినాడ జిల్లా అధ్యక్షులు మొనగాల సాయి గోపి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు మారే నాగరాజు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఘంటసాల గోవిందరాజు, యువమోర్చా నాయకులు గుండ్ర అరుణ్ కుమార్, ఓలేటి రాము, పడాల శ్రీనివాస్, వనమాడి దుర్గబాబు, లచ్చబాబు, వీరేంద్ర, సూర్య, పార్థు,చక్క రమేష్, కాకినాడ వెస్ట్ మండల అధ్యక్షులు దొడ్డి వీరేంద్ర, పెంకే శివ, కెవిఎస్ సుబ్బారావు, గొల్లపూడి శివ, దొడ్డి అప్పలరాజు, శివ మరియు పెద్ద ఎత్తున బిజెపి నాయకులు,కార్యకర్తలు యువమోర్చా నాయకులు కార్యకర్తలు హాజరు కావడం జరిగింది.



## వైభవంగా భీమేశ్వర స్వామి శ్రీపుష్ప యాగం

**సామర్లకోట (మనసులో మాట) ఫిబ్రవరి 19;** యావత్ భారతదేశం లోనే పంచరామ క్షేత్రం గా ప్రసిద్ధి చెందిన సామర్లకోట భీమేశ్వర స్వామి ఆలయంలో బాలత్రిపుర సుందరి సమేత భీమేశ్వర స్వామి శ్రీ పుష్ప యాగం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ఈవో బల్ల నీలకంఠం, చైర్మన్ కంటే జగదీష్ మోహన్ ఆధ్వర్యంలో అర్చకులు రాంబాబు శర్మ సత్యనారాయణమూర్తి, వెంకన్న శర్మ, రాజగోపాల్ శర్మ, వినయ్ శర్మ తదితర పండితులు బాల త్రిపుర సుందరీ సమేత భీమేశ్వర స్వామికి విశేష పూజలు చేశారు. శ్రీ పుష్ప యాగానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ పాలకమండలి సభ్యులు చీమల కొండ ప్రసాద్, అరుణ వంశీ, గోల్టి సత్యనారాయణ, కంచర్ల సుష్మా మోహిని, వల్లూరి దొరబాబు నిడదవోలు వీర్రాజు, సూపర్డెంట్ ఈశ్వరరావు పాల్గొన్నారు.

## పి ఎస్ రాజు, కరుటూరి, కుటుంబాలను పరామర్శించిన, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం



**కొత్తపేట మనసులో మాట ఫిబ్రవరి 19..** ఆత్రేయపురం మాజీ ఎంపీపీ, మహాత్మా గాంధీ విద్యాసంస్థల కస్పాండెంట్ సెక్రెటరీ, పి ఎస్.రాజు మాతృమూర్తి రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం రాజమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పి.ఎస్.రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే అంకంపాలెం గ్రామానికి చెందిన కరుటూరి పట్టాభి రామారావు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. కుమారుడు రఘునాథ్ చౌదరిని పరామర్శించి పట్టాభిరామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈయన వెంట కరుటూరు నరసింహారావు,కుదప కృష్ణమూర్తి, మద్దిపాటి రంగారావు,వరప్రసాద్ తదితరులున్నారు.

## రేపు పిఠాపురంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పిఠాపురం, (మనసులో మాట) ఫిబ్రవరి 19:** స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మత్తు పనుల కారణంగా శనివారం పిఠాపురం పట్టణం సహా పరిసర గ్రామాల్లో విద్యుత్ నిలిపివేస్తున్నట్లు పెద్దాపురం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.వి.ఎన్.డి.ఎస్. ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు పిఠాపురం పట్టణం సహా , కొలంక, జములపల్లి, మాధవపురం, ఇల్లింద్రాడ, నరసింగపురం గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## రెండు బైకులు ఢీ... ముగ్గురికి గాయాలు



**పిఠాపురం,( మనసులో మాట) ఫిబ్రవరి 19:** స్థానిక కుంతీ మాధవస్వామి కోనేరు సమీపంలో గురువారం జరిగిన రహదారి ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు కథనం ప్రకారం.. ఎదురెదురుగా వస్తున్న రెండు మోటార్ సైకిళ్లు బలంగా ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. క్షతగాత్రులను మహేష్, కె. సూరిబాబు, యాసరపు రాజుగా గుర్తించారు. కాకినాడ వైపు వెళ్తున్న మహేష్ ద్విచక్ర వాహనం, ఎదురుగా వస్తున్న సూరిబాబు, రాజుల ద్విచక్ర వాహనాలు ఒకదానికి ఒకటికి బలంగా ఢీ కొట్టుకోవడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.. ఇదే సమయంలో అదే ప్రాంతంలో ప్రయాణిస్తున్న మరొక వ్యాన్ మోటార్ సైకిళ్ళకి తగలడంతో ప్రమాద తీవ్రత పెరిగింది. గాయపడిన వారికి పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం, మెరుగైన వైద్యం కోసం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### పూజ్యబాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం

# కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

- రాష్ట్రంలో ప్రతి మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంద్ర కార్యక్రమాలతో మంచి ఫలితాలు వస్తున్నాయి
- పర్యావరణ పరిరక్షణకు, పరిశుభ్రత కార్యక్రమాలకు మరింత బలాన్ని చేకూర్చే దిశగా ఎలక్ట్రికల్ ఆటోలు పంపిణీ
- ఏపి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా ఏలూరు జిల్లా తొలివిడతగా నియోజకవర్గానికి ఒక్కొక్క ఆటో చొప్పున 7 గ్రామ పంచాయతీలకు ఎలక్ట్రికల్ ఆటోలు పంపిణీ చేసిన ఏపి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ...
- చైర్మన్ తో పాటు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ పాల్గొన్నారు





**ఏలూరు, ఫిబ్రవరి 19(మనసులో మాట)..** జిల్లా కలెక్టరేటు జిల్లా కలెక్టరు కార్యాలయం ప్రాంగణంలో గురువారం ఏపి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా ఏలూరు జిల్లా తొలివిడతగా నియోజకవర్గానికి ఒక్కొక్క ఆటో చొప్పున 7 గ్రామ పంచాయతీలకు ఏపి స్వచ్ఛ ఆంధ్రకార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీలు సంయుక్తగా పాల్గొని ఎలక్ట్రికల్ ఆటోలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఏపి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దుటకు, పరిశుభ్రంగా మార్చటం కోసం రాష్ట్రంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఒక ఉద్యమంగా ముందుకుతీసుకు వెళ్ళుతున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఏపీ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా 12 వేలు ట్రై సైకిల్స్, 5 వేలు పుష్ కాట్స్ అందించామని అన్నారు. పైలెట్ మేనేజ్మెంటు ప్రాసెస్ ద్వారా 200 ఎలక్ట్రికల్ ఆటోలు పంపిణీ చేశామని, ఈ రోజున ఏలూరు జిల్లా ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అందించామని అన్నారు. రెండు పేజ్ లో రాష్ట్రంలో 3 వేలు ఎలక్ట్రికల్ ఆటోలు పంపిణీకి రంగంసిద్ధం చేస్తున్నామని అన్నారు. జిల్లాలో 8 చోట్ల ప్లాస్టిక్ మేనేజ్మెంటు యూనిట్లు స్థాపనకు శ్రీకారం చుట్టనున్నామని ఒక్కొక్క ప్లాంటుకు రూ 17 నుండి రూ 18 లక్షలు ఖర్చు అవుతుందని చెప్పారు. రాష్ట్రంలో స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగం వల్ల కాలుష్యం తగ్గడమే కాకుండా నిర్వహణ ఖర్చులు బాగా తగ్గుతాయని పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్రకార్పొరేషన్ ద్వారా అందజేస్తున్న ఈ ఎలక్ట్రికల్ ఆటోలు పరిశుభ్రత కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా సాగేందుకు దోహదపడతాయని తెలిపారు. ఇంటి నుంచి తడి, పొడి చెత్తను నూటికినూరుశాతం సేకరించాలని అన్నారు. ప్రతినెల మూడో శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరిలో ఆలోచనలు కలిగి మంచి ఫలితాలను ఇస్తుందని అన్నారు. గ్రామస్థాయిలో ప్రతిరోజు చెత్తసేకరణ అనంతరం చెత్తను డంపింగు యార్డులకు తరలించేందుకు ఈ ఎలక్ట్రికల్ ఆటోలను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా ఇస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ ప్రాంతాలు పారిశుధ్ధ్య సేవలు, పరిపాలనా కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏపీ స్వచ్ఛంద కార్పొరేషన్ ద్వారా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఎలక్ట్రికల్ ఆటోలు పంపిణీ కార్యక్రమం మంచి శుభపరిణామం అన్నారు. పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగం ద్వారా ఇంధన వ్యయం తగ్గడంతో పాటు కాలుష్యాన్ని నియంత్రించ వచ్చునని పేర్కొన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, పన్నులు వసూళ్లు, అభివృద్ధి పనులు పర్యవేక్షణ వంటి కార్యకలాపాలు వేగవంతం కావడానికి ఈ వాహనాలు దోహదపడతాయని తెలిపారు. గ్రామ పంచాయతీలు పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయడం, గ్రామీణ సేవలను సమర్థవంతంగా అందించడం లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు చెప్పారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య, సుపరి పాలనకు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎలక్ట్రికల్ ఆటోలు పంపిణీ చెయ్యడం కూటమి ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయం అన్నారు. గ్రామసీమల్లో పారిశుధ్యం , పన్నులు వసూళ్ళు, అభివృద్ధి పనులు పర్యవేక్షణ వంటి సేవలు వేగవంతం కావడానికి ఈ వాహనాలు ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. గ్రామ పంచాయతీలు సుపరిపాలనకు, పారిశుధ్యశీ మరింత మెరుగుపరిచి, ప్రజలకు మంచి సేవలు అందించడానికి కలసికట్టుగా పనిచేసి మంచి ఫలితాలు సాధించాలన్నారు. దశలు వారీగా జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీలకు ఎలక్ట్రికల్ వాహనాలు, తదితరు వాహనాలు అందించుటకు అన్ని చర్యలు తీసుకుంటామని, అందుకు ఏపీ స్వచ్ఛంద కార్పొరేషన్ సిద్ధంగా ఉందని తెలిపారు.

## కాకినాడ నగర సుందరీ కరణకు ప్రత్యేక చర్యలు..

### - కమిషనర్ సత్యనారాయణ



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 19..** కాకినాడ నగరాన్ని మరింత సుందరీకరణతో తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికతో చర్యలు చేపడుతున్నామని నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. గురువారం ఉదయం ఆయన శశికాంత్ నగర్, ఫ్రెండ్స్ కాలనీ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి పారిశుధ్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా కాలనీల్లో , చెత్త సేకరణ, డ్రైనేజీ శుభ్రత, వంటి అంశాలపై అధికారులకు కమిషనర్ సత్యనారాయణ పలు సూచనలు చేశారు. నగర సుందరీకరణలో పారిశుధ్యం కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి కాలనీ శుభ్రంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.

అలాగే త్రాగునీటి సరఫరా నాణ్యతను ప్రజల సమక్షంలోనే పరీక్షించారు. నీటి నమూనాలను పరిశీలించి, వాటి శుద్ధి స్థాయిని వివరిస్తూ కార్పొరేషన్ సరఫరా చేస్తున్న త్రాగునీరు పూర్తిగా సురక్షితమైందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి అనుమానాలు లేకుండా పారదర్శకంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతోందన్నారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర అభివృద్ధికి పన్నుల వసూళ్లు కీలకమని పేర్కొన్నారు. ఆస్తి పన్ను, నీటి పన్ను తదితరాలను సకాలంలో చెల్లించి కార్పొరేషన్‌కు సహకరించాలని సూచించారు. ప్రజల సహకారంతోనే అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని అన్నారు.

ఈ పర్యటనలో భాగంగా ఆయా కాలనీల్లో ఉన్న పార్కులను కూడా కమిషనర్ సందర్శించారు. పార్కుల అభివృద్ధి, పచ్చదనం పెంపు, పిల్లల ఆట పరికరాల ఏర్పాటు వంటి అంశాలపై చర్యలు తీసు కుంటున్నామని తెలిపారు. కాలనీవాసులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం నగర పాలక సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక కాలనీవాసులు తమ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాల మరమ్మతులు, రోడ్ల మరమ్మతులు తదితర అంశాలపై వినతులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి దశలవారీగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు.

ఈ పర్యటనలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, టిపిఎస్ రామ్మోహన్, డీఈలు లక్ష్మీనారాయణ, ప్రవీణ్, శానిటేషన్ సూపర్వైజర్ నాయకులు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి నిరూపించకపోతే

# మీ కాళ్లు పట్టుకుని క్షమాపణ అడుగుతా

- నిరూపిస్తే మీరు దోచిన డబ్బు ప్రభుత్వానికి కడతారా
- నెహ్రూ నవీన్ నేను సిద్ధం మీరు సిద్ధమా - పాటంశెట్టి సూర్యచంద్ర



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జగ్గంపేటలో ఎన్నికల ప్రచారసభలో జగ్గంపేట నియోజకవర్గంలో విపరీతమైన మట్టి ఇసుక తోలకాలు జరిగాయని అవినీతి అనకొండలుగా మారి ప్రజాధనం దోచుకు తిన్నారని అవినీతిపై ప్రశ్నించాలని, భయపడకుండా ధైర్యంగా అవినీతి చేసే వారిపై పోరాడి వారు చేసిన అవినీతిని అందరికీ తెలిసే విధంగా ప్రజలందరూ తమ గళం వినిపించాలని తెలిపిన వీడియోని చూపిస్తూ నాటి ప్రభుత్వానికి నేటి ప్రభుత్వానికి తేడా ఎక్కడ అని జ్యోతుల నెహ్రూని, జ్యోతుల నవీన్ ని సూర్యచంద్ర ప్రశ్నించారు. ఈ రెండు సంవత్సరాల్లోనూ జగ్గంపేట నియోజకవర్గంలో మట్టి, ఇసుక అక్రమ రవాణాలో 200 కోట్లు పైనే అవినీతి జరిగిందని నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని నిరూపించ లేకపోతే జగ్గంపేట నడిబొడ్డున మీరు ఏర్పాటు చేసిన సమావేశంలో నేను మీ కాళ్లు పట్టుకొని క్షమాపణ చెప్పి రాజకీయాల నుండి తప్పుకుంటానని, మీరు చేసిన అవినీతి నిరూపించినట్లయితే మీరు దోచుకున్న ప్రజాధనాన్ని ప్రభుత్వానికి తిరిగి చెల్లించాలని పాటంశెట్టి సూర్యచంద్ర షరతులు తెలియజేయడం జరిగింది.రెవెన్యూ మైనింగ్ డిపార్ట్మెంట్ లతో మామిడాడ, కృష్ణవరం, గండేపల్లి, మురారి, నాయకంపల్లి, ఎన్ టి రాజాపురం, రంపయర్రంపాలెం, వీరలంకపల్లి ,బావాజీపేట, సూదికొండ, వేలంక ఇంకా అనేక గ్రామాలలో మరియు మట్టి ఇసుక ఓవర్ లోడ్ లారీలు ప్రభుత్వ టోల్గేట్ లోకి వెళ్లకుండా బూరుగుపూడి కృష్ణవరం మధ్యలో పోలవరం, పుష్కర కాలువలనుండి రాత్రి పగలు తోలుతున్న మీ పర్సనల్ టోల్గేట్ ఆదాయం, ఏలేరులో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న గ్రామాలలో ఇసుక తీసిన అన్ని ప్రాంతాలను స్వయంగా చూపించి అవినీతి నిరూపించడానికి మేము సిద్ధంగా ఉన్నామని టైము డేటు ప్లేస్ శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ నిర్ణయించుకుని తెలియచేయాలని పాటంశెట్టి సూర్యచంద్ర మీడియా ద్వారా కోరారు



## అంగర పిహెచ్సి పరిధిలో విద్యార్థులకు కళ్ళజోళ్ళ పంపిణీ

**కపిలేశ్వరపురం (మనసులో మాట )ఫిబ్రవరి 19..** జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా కపిలేశ్వరపురం మండలం అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పి.రత్నకుమారి ఆధ్వర్యంలో కపిలేశ్వరపురం శ్రీ సర్వారాయ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ సాకా శ్రీనివాస్ సారద్యం లో దృష్టి దోషం వున్న విద్యార్థులను వైద్య పరిక్ష ల ద్వారా గుర్తించి, వారిలో 30 మంది విద్యార్థులకు కళ్ళజోళ్ళు అవసరంగా గుర్తించి, వారికి కళ్ళజోళ్లు ఉచితంగా అందజేశారు. అలాగే అంగర జడ్పీ హైస్కూల్లో దృష్టి దోషం వున్న విద్యార్థులకు 32 మందికి కళ్ళజోళ్ళు అందజేశారు.మండల ప్రజా పరిషత్ మెయిన్ స్కూల్ పడమర ఖండ్రిక నందు దృష్టి దోషం వున్న ఒక విద్యార్థి కి కళ్ళ జోడు అందజేశారు. ఈ కార్యక్రమంలో అప్తాలమిక్ ఆఫీసర్ అరవింద్, అంగర పీహెచ్సీ ఎంపీహెచ్ఇఒ మల్లికార్జునుడు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. రామారావు, హెల్త్ విజిటర్ టి.మేరీమణి, హెల్త్ సూపర్వైజర్ ఎం. నానిబాబు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

### - వన్ టౌన్ సీఐ ఎం.నాగ దుర్గా రావు



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 19..** మద్యం సేవించి వాహనాలు నడపడం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని, ఇలాంటి వారికి భారీ జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని కాకినాడ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం .నాగ దుర్గా రావు గురువారం హెచ్చరించారు. కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు వన్ టౌన్ పరిధిలో రోడ్డు యాక్సిడెంట్లను తగ్గించాలని ఉద్దేశంతో ప్రత్యేకంగా డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించి ఆరుగురు వ్యక్తులు పై కేస్ నమోదు నమోదు చేస్తున్నట్లు వివరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడిన వారిని ఒకటవ ఎస్ జె ఎస్ సి ఎం కోర్టు ఆరుగురు పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు శిక్ష విధించడం అయ్యింది . ఇద్దరు వ్యక్తులకు 10 వేల రూపాయలు చొప్పున 20 వేల రూపాయలు వంతున జరిమానా విధించగా నలుగురికి రెండు రోజులు జైలు శిక్ష విధించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం తమకే కాకుండా, ఇతరుల ప్రాణాలకు ముప్పుగా మారుతుందని, ఇది ఒక సామాజిక సమస్యగా మారుతోందని పేర్కొన్నారు. కాబట్టి ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపకుండా జాగ్రత్తపడాలి అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఉమేష్ చంద్ర మెమోరియల్ క్రికెట్ టోర్నీ ప్రారంభం

### - ముఖ్యఅతిథిగా చింతూరు ఐటిడిఏ పిఓ శుభం నౌక్వాల్



**ఎటపాక( మనసులో మాట) ఫిబ్రవరి 19:** పోలవరం జిల్లా కూనవరం పోలీస్ స్టేషన్ గ్రౌండ్ లో ఉమేష్ చంద్ర( ఐపీఎస్ ) మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ను ను చింతూరు ఐటీడీఏ పీఓ శుభం నౌక్వల్ గురువారం ప్రారంభించారు.చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా జెండాను ఆవిష్కరించారు.అనంతరం చొప్పలీ మరియు వి.ఆర్.పురం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కడబాల సుధ( విశ్వ హిందూ రామసేన ఇంచార్జ్ , పోలవరం జిల్లా ), టిడిపి మండల అధ్యక్షులు యడవల్లి భాస్కర్, బిజెపి నాయకులు పాయం వెంకయ్య, నోముల రామారావు, వైసీపీ నాయకులు ఆవుల మరియదాసు, సింజంట కంపెనీ ఆర్గనైజర్ యాలం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**మండపేట (మనసులో మాట) ఫిబ్రవరి 19..** మండపేట మండలం ద్వారపూడి గ్రామంలో కనకరాజు నగర్ లో గురువారం చత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసారు. హిందూ సామ్రాజ్యట కోసం, సనాతన హైందవ ధర్మ పరిరక్షణ కోసం శివాజీ చేసిన కృషి ని త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండపేట నియోజకవర్గ బిజెపి కో కన్వీనర్ కంకటాల మురళీకృష్ణ, ద్వారపూడి బిజెపి అధ్యక్షులు నీలా సత్యనారాయణ, దూలం శ్రీనివాసు, దాసరి సత్తిబాబు, కంకటాల రామలక్ష్మి, గుత్తుల సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## హిందూ సామ్రాట్ ఛత్రపతి కి ఘన నివాళులు

**కాకినాడ బిజెపి పూర్వ జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్**

**ఏలేశ్వరం( మనసులో మాట )ఫిబ్రవరి 19:** భారత దేశ చరిత్రలో హిందూ సామ్రాట్ గా నిలిచిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గురువారం ఏలేశ్వరం మండలం సిరిపురం లో బీజేపీ కాకినాడ జిల్లా పూర్వ కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ ఛత్రపతి చిత్ర పటానికి పుష్పాలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొఘలులను గడగడలాడించి హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ గొప్ప మహనీయుడని,1630 లో మహారాష్ట్రలో జన్మించిన శివాజీకి చిన్ననాటి నుండి తల్లి జీజాబాయి రామాయణ,మహాభారత గాథలను తెలిపి, యుద్ధ నైపుణ్యాలను నేర్పించిందని,దేశ భక్తి, పోరాట పటిమతో తక్కువ సైన్యంతో పెద్ద శత్రువులను జయించిన విజేయుడని తెలిపారు.ఆయన పాలనలో మహిళల గౌరవం, రైతుల సంక్షేమం అధిక ప్రాధాన్యత కల్పించారన్నారు. నేటితరం యువత ఛత్రపతి శివాజీ చరిత్రను తెలుసుకుని ఆయన ఆదర్శాలను,ధైర్య సాహసాలను స్మరించుకోవాలని శ్రీనివాస్ కోరారు.

## భార్యను చంపి భర్త పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నాం



**అనపర్తి (మనసులో మాట) ఫిబ్రవరి 19:** అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం రంగాపురం గ్రామానికి చెందిన జ్యోతి(28)కి తన మేనమామ అయిన దుర్గయ్య తో ఎనిమిదేళ్ల క్రితం ఆమెకు వివాహమైంది. కాగా వీరికి ఇద్దరు సంతానం ఉన్నారు. కాగా కొన్ని ఏళ్లుగా భార్యాభర్తలకు మనస్పర్ధలు కారణంగా సఖ్యత సరిగా ఉండటం లేదు. దీంతో ఆమె తన పుట్టింటికి వెళ్లిపోయింది. అయితే గతంలో కొన్నిసార్లు సఖ్యతగా ఉండాలంటూ గ్రామంలో పెద్దలు నచ్చి చెప్పారు.

కాగా జ్యోతి ఓ ఆక్వా పరిశ్రమలో పనిచేస్తుంది. బుధవారం మధ్యాహ్నం డ్యూటీ కి వెళ్ళిన జ్యోతి రాత్రి 10:30 దాటిన తర్వాత రంగాపురం చేరుకుంది. దీంతో జ్యోతిని ఆమె భర్త దుర్గయ్య తలపై కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.

అనంతరం అక్కడి నుంచి వెళ్లిన దుర్గయ్య ఇంటివద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. దీంతో అతని కుటుంబ సభ్యులు స్థానికులు అతన్ని ఆసుపత్రికి తరలించిగా, ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నాడు. అదేవిధంగా జ్యోతి మృతదేహాన్ని అనపర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని అనపర్తి సీఐ సుమంత్, బిక్కవోలు ఎస్సై రవిచంద్ర కుమార్ పరిశీలించారు. ఈ ఘటనపై విచారణ జరుపుతున్నట్లు సీఐ సుమంత్ తెలిపారు.

## కారు ఢీకొట్టిన ఘటనలో వ్యక్తి మృతి

**అమలాపురం(మనసులో మాట) ఫిబ్రవరి 19 :**మోటార్ సైకిల్ పై వెళ్తున్న వ్యక్తిని వేగంగావెళ్తూ ఎర్టికా కారు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు పాలైన మోటార్ సైక్లిస్ట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన అమలాపురంలో చోటుచేసుకుంది .వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం మధ్యాహ్నం సమయంలో ముత్తా మాణిక్యలరావు తన నివాసం నుండి అమలాపురం సెంటర్ వైపు టివిఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ పై బైపాస్ రోడ్డలో వెళ్తుండగా, కామనగరువు గ్రామంలోని అమాని ఆటో మొబైల్స్ సమీపానికి చేరుకున్న సమయంలో, పేరూరు వై జంక్షన్ నుండి భట్నవిల్లి వైపు వెళ్తున్న ఎర్టిగా కారు డ్రైవర్ అధిక వేగంతో, నిర్లక్ష్యంగా వాహనం నడిపి, మృతుడి వాహనాన్ని ఢీకొట్టాడు.

దీంతో మృతుడు తలకు తీవ్ర రక్తస్రావ కావడంతో గాయపడిన వ్యక్తిని వెంటనే అమలాపురం కిమ్స్ ఆసుపత్రి కి తరలించారు. చికిత్స పొందుతూ ఆవ్యక్తి మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారు. దీనిపై అమలాపురం రూరల్ ఎస్ ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# విజయవంతంగా ముగిసిన ఏవీజీసీ-ఎక్స్ఆర్ సమ్మిట్ -2026

**- ఆర్ టీఐహెచ్ ద్వారా సృజనాత్మక గుర్తింపు - తగిన ప్రోత్సాహం**

**- యువతకు ప్రపంచ స్థాయి ఉపాధి అవకాశాలు**

**- సృజనాత్మక యువతకు ప్రపంచ స్థాయి ఉపాధి అవకాశాలు - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**







**రాజమహేద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 19:** రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్) ఆధ్వర్యంలో ఏపీవీఏజీఏ సంయుక్త సహకారంతో ఈ నెల 18, 19 తేదీలలో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఏవీజీసీ-ఎక్స్ఆర్ సమ్మిట్- 2026 గురువారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ మరియు ఎక్స్టెండెడ్ రియాలిటీ రంగాల్లో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై విద్యార్థులు, పరిశ్రమ నిపుణులు ఒకే వేదికపై చర్చించుకునే అవకాశాన్ని ఈ సమ్మిట్ కల్పించిందన్నారు.

ఏవీజీసీ-ఎక్స్ఆర్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా విస్తృతమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని ఆమె అన్నారు. యువత తమ సృజనాత్మకతను పెంపొందించుకుని, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అలవరుచుకోవాలని సూచించారు. ఉద్యోగాలను కోరుకునే వారిగా కాకుండా, ఉద్యోగాలను సృష్టించే వారిగా ఎదగాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా తాము ఉన్నామని తెలిపారు. యువతలో నైపుణ్యం గుర్తించి, నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించే దిశలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ రాజమహేంద్రవరం హబ్ కీలకంగా నిలనుందని తెలిపారు. జాయింట్ కలెక్టర్ , రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ డైరెక్టర్ వై మేఘ స్వరూప్ మాట్లాడుతూ యువత తమ వినూత్న ఆలోచనలను కార్యరూపంలోకి తీసుకురావడానికి ఆర్టీఐహెచ్ వంటి వేదికలను వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు “ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త” లక్ష్యంతో ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒకరు వ్యాపారవేత్తగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్కే రామచంద్ర విద్యార్థులు విద్యను నైపుణ్యాలతో అనుసంధానించి ఆధునిక సాంకేతిక రంగాల్లో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెండవ రోజు నిర్వహించిన సాంకేతిక సదస్సుల్లో పరిశ్రమ నిపుణులు వీఎఫ్ఎక్స్, ఫిల్మ్ మేకింగ్, ఏఆర్, వీఆర్, ఎక్స్ఆర్ సాంకేతికతలపై సమగ్ర అవగాహన కల్పించారు. క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేయగా, కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

ఈ సమ్మిట్ ద్వారా పాల్గొన్న విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలపై కొత్త ఉత్సాహం నెలకొనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐహెచ్ హెడ్ ఇన్క్యుబేషన్ కామన చంద్ర ప్రకాష్, హెడ్ ల్యాబొరేటరీ, టెస్టింగ్ డాక్టర్ జీ సౌజన్య, ఏపీవీఏజీఏ అధ్యక్షుడు బాల బాలాజీ రుద్ర, వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, సెక్రటరీ మేఘన తిరుమల శెట్టి, దేవ్ గాంధీ, గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.కే రామచంద్ర, ఇన్క్యుబేషన్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ బేబీ నిర్మల, వివిధ కళాశాలల విద్యార్థులు, పరిశ్రమ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ రామ సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద**

# భారీ అన్నసమారాధనలో పాల్గొన్న కంబాల


**- మహాశివరాత్రి పేరుతో 25 వేల మందికి అన్నసంతర్పణ**

**- విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు**



**గోకవరం (మనసులో మాట), ఫిబ్రవరి 19 :** మహా శివరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని, గోకవరం మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీ రమా సత్యనారాయణ స్వామి, శ్రీ ఉమా గోకర్ణేశ్వర స్వామి ఆలయం వద్ద గురువారం నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలిత ఆయనకు కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్ని, భక్తులకు వడ్డించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ అన్నసమారాధన కార్యక్రమానికి వంటలు చేసిన అమ్మాజీ అనే మహిళలకు 20 వేలు రూపాయలు అందించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా కోరుకొండ మండలం కనుపూరు గ్రామంలో 15 వేల మందికి, పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం వై.రామవరం మండలం పూతికుంట, గురబంధ, రేగడిపాలెం అలాగే రంపచోడవరం మండలం చిన్న గెద్దాడ, గంగవరం మండలం శర్భవరం, పైడి పుట్ట, అలాగే రాజొమ్మగి మండలం కిరాబు, లబ్బర్తి, నెల్లి మెట్ల గ్రామాలలోని శివాలయాల వద్ద 10 వేల మందికి, మొత్తం కలిపి 25 వేల మందికి అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలుపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పని ఒత్తిడి తగ్గించాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన



**గండేపల్లి (మనసులో మాట) ఫిబ్రవరి 19.** స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్వోలు, విఆర్ఏలు, సర్వేయర్లు నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు.అమరావతి జేఏసీ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు వీఆర్వోల మండల ప్రెసిడెంట్ తురక కృష్ణ ఆధ్వర్యంలో తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేపట్టారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ వీఆర్వో, వీఆర్ఏ, సర్వేయర్ల పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. వీఆర్వో,వీఆర్ఏ,సర్వేయర్లకు డిడిఓ గా స్థానిక ఎమ్మార్వోని నియమించాలని కోరారు.పలు మండల ఉన్నతాధికారుల పని భారంతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన చెందారు.పనికి మేము వ్యతిరేకం కాదని,మాకు పని నిర్దేశించేది ఒక్కరే అయి ఉండాలన్నారు. వీఆర్వోలు గ్రామాల్లో రీసర్వే పనుల్లో బిజీగా ఉంటే,వారికి మళ్లీ ఫ్యామిలీ మెంబర్ సర్వేలు, తక్కువ టైం లోనే పాస్ బుక్కులు, ఈ కేవైసీలు చేయమని ఒత్తిడి చేస్తున్నారని,ఇటువంటి పని ఒత్తిడి వలన చాలా ఇబ్బందులు పడుతున్నామని,పని ఒత్తిడి తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అమరావతి జాయింట్ కమిటీ పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమం జరుగుతుందన్నారు. మా న్యాయమైన సమస్యలను పరిష్కరించని ఎడల మార్చి 1వ తేదీ నుండి మా ఉద్యమాన్ని తీవ్రతం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం స్థానిక తాసిల్దార్ శ్రీనివాస్ కు వీరందరూ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోల సెక్రటరీ సుబ్బారావు,వీఆర్వోలు, వీఆర్ఏలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కృషి తో ప్రజలకు అందుబాటులోకి శ్రీ సత్యసాయి మంచి నీరు

**- హర్షం వ్యక్తం చేసిన మహిళలు, శ్రీ సత్య సాయి కార్మికులు**

**- గత వైసీపీ పాలకులు నిర్లక్ష్యాన్ని ఎండగట్టిన తెలుగు తమ్ముళ్లు**



**గోకవరం (మనసులో మాట), ఫిబ్రవరి 19 :** నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు జగ్గంపేట శాసనసభ్యులు ,టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ అని గోకవరం మండల తెలుగు తమ్ముళ్లు అన్నారు. కార్మికులకు కనీసం జీతాలు ఇవ్వలేక, చెడిపోయిన మోటార్లను రిపేరు చేయించలేక గత ప్రభుత్వం శ్రీ సత్యసాయి మంచి నీరు ప్రాజెక్టును పూర్తిగా మరుగున పడేసిందని వారు ఆరోపించారు. గ్రామస్తుల తాగునీటి కష్టాలను తెలుసుకున్న జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రత్యేక చొరవ తీసుకుని సత్యసాయి ప్రాజెక్టు బాధ్యతలను ఆయన స్వయంగా భుజాన వేసుకుని, ప్రక్క నియోజవర్గం పురుషోత్తపట్నం వెళ్ళి మరమ్మతు పనులను వేగవంతం చేశారన్నారు. ఉభయ జిల్లాల కలెక్టర్ ల తో మాట్లాడి ఆయన కృషితో పెండింగ్లో ఉన్న కార్మికుల జీతాలు సుమారు 80 లక్షల రూపాయలు చెల్లించడంతో ఆయన కృషి ఎనలేనిదన్నారు. రెండవ దఫా తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ తో చర్చించి పాడైపోయిన మోటార్లు, పైప్లైన్లను రిపేర్ చేయించి తిరిగి తాగునీటి సరఫరాను పునరుద్ధరించారన్నారు. నెలల తరబడి తాగునీటికి ఇబ్బందులు పడిన గ్రామస్తులు, మహిళలు, ఇప్పుడు మళ్లీ నీరు వస్తుండటంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. నీటి సరఫరా పునరుద్ధరణను పురస్కరించుకుని గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఉన్న వాటర్ ట్యాంక్ వద్ద తాగునీటి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గోకవరం మండల టీడీపీ అధ్యక్షుడు పిల్లా చంటిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన స్వయంగా మహిళలకు నీటిని అందించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ దాసరి తమన్న దొర, మాజీ జెడ్పీటీసీ పాలూరి బోసుబాబు, మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్, మాజీ ఎంపీటీసీ పులపర్తి బుజ్జి, మండిగ గంగాధర్, కార్యదర్శి పోసిన ప్రసాద్, గుబ్బలమ్మ గుడి ఆలయ కమిటీ చైర్మన్ ఆచంట రాజు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ అల్లాడ అరుణ, మేడిశెట్టి వీరబాబు, గన్రెడ్డి సన్యాసిరావు తదితర పాల్గొన్నారు



## అనధికారికంగా ప్రమాదకరంగా ఉన్న హైవే రోడ్డు క్రాసింగ్ పాయింటును క్లోజ్ చేయించిన పోలీస్



**అన్నవరం (మనసులో మాట )ఫిబ్రవరి 19..** కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఉత్తర్వుల మేరకు పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి డి. శ్రీహరి రాజు సూచనలతో ప్రత్తిపాడు సిఐ బి.సూర్య అప్పారావు అన్నవరం ఎస్ఐ శ్రీ హరి బాబు నేషనల్ హైవే 16 పై కత్తిపూడి హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద అనధికారికంగా రోడ్డు క్రాసింగ్ పాయింట్ ఉండుట కారణంగా సంవత్సర కాలంలో నాలుగు యాక్సిడెంట్లు జరిగాయన్నారు. దీనిలో మూడు మరణాలు, ఇద్దరికీ గాయాలు తగలడం జరిగిందని తెలిపారు. దీనిని గుర్తించిన కాకినాడ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆ యొక్క రోడ్డు క్రాసింగ్ పాయింట్ను గురువారం మూసివేయడం జరిగినది. కావున ప్రజలం దరికీ పోలీసు వారి విజ్ఞప్తి ఏమనగా అనధికారికంగా హైవేను క్రాసింగ్ చేయొద్దని దానివలన ఎక్కువ ప్రమాదాలు జరుగుచున్నవని అన్నవరం ఎస్సై శ్రీహరి బాబు విజ్ఞప్తి చేశారు.

## ఆసుపత్రికి వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించాలి



**గండేపల్లి (మనసులో మాట) ఫిబ్రవరి 19..** ఆసుపత్రికి వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ జిల్లా అధికారి డాక్టర్ మహేష్ వైద్యులకు సూచించారు. గండేపల్లి మండలంలో జడ్ రాగం పేట లో ఉన్న సిహెచ్ సి హెల్త్ సెంటర్ ను గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆస్పత్రి పరిసరాలతో పాటు రోగులకు వైద్యం ఎలా అందుతుందని దానిపై ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ టి ప్రణీత్ ని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.అలాగే ఆసుపత్రి పరిసరాలు, బాత్రూములు కూడా పరిశుభ్రంగా ఉండడంతో ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు.

## వైభవంగా లక్ష పూజ



**కొత్తపేట మనసులో మాట ఫిబ్రవరి 19..** ప్రసిద్ధిగాంచిన ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయంలో లక్ష తులసి వైభవంగా నిర్వహించారు. తొలుతగా విశ్వక్షేన పూజ, పుణ్యాః వాచకం, మండపారాధన, కలశ పూజ, స్వామి కి విశేష అభిషేకం, అనంతరం బాలభోగం, తులసి పూజ, శాంతి హోమం, పూర్ణహుతి అనంతరం శాంతి కళ్యాణోత్సవం కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ఆలయ ఈఓ,భాగవతుల వెంకటరమణమూర్తి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సాయంత్రం శాంతి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది శ్రీనివాస్ దత్తు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తల్లి తండ్రి కోల్పోయిన చిన్నారులకు 10 వేల ఆర్థిక సాయం



**పల్నాడు, ఫిబ్రవరి 19, (మనసులో మాట ):** పెదకూరపాడు గ్రామానికి చెందిన ప్రవీణ్ శివమణి ఇద్దరు చిన్నారులు బాల్యంలోనే తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలారు. వారి విషయం తెలుసుకుని చలించిపోయిన పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గుంజ గంగారావు పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ స్ఫూర్తితో ఆ చిన్నారులకు 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఇటువంటి చిన్నారులకు ఆర్థిక సాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏసు పాదం, నితీష్ ,మణికంత తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



ఫిబ్రవరి 21తేదిన ప్రతి గ్రామంలో

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర నిర్వహించాలి..

### కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 19..** జిల్లాలో ఈ నెల 21న ప్రతీ గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర– స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రభావవంతంగా పటిష్టమైన రీతిలో నిర్వహించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి గురువారం ఒక ప్రకటనలో అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెలా మూడో శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఈ నెల 21 వతేదీన జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల "జీరో వేస్ట్ లిట్టర్ గవర్నెన్స్" అనే థీమ్ తో స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన తెలిపారు.

స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం సంబంధించి ముందు రోజు శుక్రవారం ప్రజలందరికీ తెలిసే విధంగా టాం టాం, మైక్ అనౌన్స్మెంట్ లు ద్వారా ప్రచారం చేయించి, శనివారం రోజున జరిగే కార్యక్రమాల, ప్రదేశాల వివరాలు ప్రజలందరూ అందరికీ తెలిసేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో శుభ్రపరచడం చేయాలని, వేస్టుకు సంబంధించిన వస్తువులను సేకరించి ఒక చోట ఉంచాలన్నారు. అన్ని మేజర్ మరియు హెడ్ క్వార్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయాలు, సంస్థలు మరియు ప్రజల నుండి వేస్టును సేకరించాలన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, సంస్థలు ప్రజలు అందరూ ఈ కార్యక్రమంలో చైతన్యంతో పాల్గొని ప్రజా ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. వ్యర్థాల నియంత్రణపై ప్రతి గ్రామంలో అవగాహన ర్యాలీలు, మానవహారాలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి గ్రామపంచాయతీలో స్వర్ణాంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర ఫిబ్రవరి నెల థీమ్ పై ప్రత్యేక గ్రామసభ నిర్వహించాలన్నారు. కాలుష్యాల కారణంగా దెబ్బతింటున్న పర్యావరణాన్ని పరిరక్షించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన కృషిలో ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యలను చేయాలని కోరారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, పరిశ్రమలు, ఆర్టీసీ బస్టాండ్, మార్కెట్ యార్డు, రైతు బజార్లు, దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలు, ప్రధాన కూడళ్లలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆయా శాఖల ద్వారా నిర్వహించిన కార్యక్రమాల ఫోటోలు, వీడియోలు తీసి స్వచ్చాంధ్ర వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు.

## పోలవరం జిల్లా డిఆర్‌డిఏ పి.డి గా డా. దాసరి రత్నాకర్ రావు



**రంపచోడవరం (మనసులో మాట) ఫిబ్రవరి 19..** పోలవరం రంపచోడవరం జిల్లా డి ఆర్ డి ఏ పీడిగా డాక్టర్ దాసరి రత్నాకరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు రంపచోడవరం వెలుగు ఏపిడి గా పనిచేసిన సిరిగిరి దేగలయ్య విజయవాడ బదిలీ అయ్యారు. రంపచోడవరం వెలుగు ఏపిడి కార్యాలయంలో గురువారం దేగలయ్య బాధ్యతలు రత్నాకరరావుకు అప్పగించారు. కార్యాలయం అవసరాల దృష్ట్యా డాక్టర్ దాసరి రత్నాకర రావును పోలవరం డి ఆర్ డి ఏ పీడీ గా నియమిస్తూ సెర్ప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి. కరుణ ఉత్తర్వులు జారీ చేసారు. కాగా ప్రస్తుతం విజయనగరం జిల్లా డి ఆర్ డి ఏ అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న రత్నాకరరావు పోలవరం (రంపచోడవరం) జిల్లా డి ఆర్ డి ఏ పీడిగా బదిలీపై వచ్చారు. కాగా ఇప్పటివరకు రంపచోడవరం ఐటీడీఏ వెలుగు ఏపిడి గా పనిచేసిన సిరిగిరి దేగలయ్య రిలీవ్ అయ్యారు. దేగలయ్యను విజయవాడ సెర్ప్ కార్యాలయంలో రిపోర్ట్ చేయమని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

పసిపిల్లలపై, విద్యార్థినులపై అత్యాచారాలు, దాడులు జరగకుండా

# పటిష్టమైన చట్టాలు తీసుకురావాలి

### - రుషిక ప్రియకు పి.డియస్.యు విజృంభణ నివాళి




**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 19..** ఆంధ్రప్రదేశ్ లోని అన్నమయ్య జిల్లాలో మదనపల్లి పట్టణంలో ఆరు సంవత్సరాల పసి బాలికపై అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసిన సంఘటన మానవత్వానికే మచ్చ అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(విజృంభన) రాష్ట్ర కార్యదర్శి కే. సతీష్ అన్నారు. రుషిక ప్రియా అత్యాచారానికి నిరసనగా ఈరోజు కాకినాడ జిల్లా జగ్గంపేట గురుకుల పాఠశాలలో పిడిఎస్యు విజృంభణ ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
పసిబాలికల భద్రతను కాపాడలేని పాలన ప్రజల విశ్వాసాన్ని కోల్పోతుంది. రాష్ట్రంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాలు స్వేచ్ఛగా లభ్యమవుతుండటమే ఇటువంటి పాశవిక నేరాలకు దారితీస్తోంది. గంజాయి నియంత్రణలో ప్రభుత్వ వైఫల్యం ఈ ఘటనతో స్పష్టమైందని ఆయన విమర్శించారు. బాధిత కుటుంబానికి కనీసం 50 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.
రాష్ట్రవ్యాప్తంగా గంజాయి విక్రయాలపై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని,
రాష్ట్రవ్యాప్తంగా గంజాయి మాఫియాపై కఠిన చర్యలు తీసుకుని సరఫరా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయాలని డిమాండ్ చేశారు. పసిపాపల ప్రాణాలకు హాని కలిగే పరిస్థితి కొనసాగితే ప్రజలు సహించరన్నారు. గంజాయి నియంత్రణలో నిర్లక్ష్యం ప్రాణాంతక పరిణామాలకు దారి తీస్తోందని ఆయన తెలిపారు. ఇకనైనా విద్యార్థులపై, మహిళలపై, పసిబిడ్డలపై ఇటువంటి అఘాయిత్యాలు జరగకుండా ,ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఇటువంటి ఘటనలకు సంబంధించి ఏ రకమైన జాగ్రత్తలు విద్యార్థులు తీసుకోవాలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాది నీలపల్లి అప్పారావు, రైతు కూలీ సంఘం నాయకులు రామలింగేశ్వరరావు, బత్తిన శీను, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఆందోళన బాటలో సహకారసంఘ ఉద్యోగులు



**అమలాపురం(మనసులో మాట) ఫిబ్రవరి 19 :** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో సహకార సంఘాల ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. జీవో నంబర్ 36ను వెంటనే అమలు చేయాలని, సహకార సంఘాలను ప్రైవేటీకరణ చేయవద్దని డిమాండ్ చేస్తూ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కార్యాలయం ఎదుట గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉద్యోగుల వయోపరిమితిని పెంచాలని, వేతన సవరణ వెంటనే అమలు చేయాలని, అలాగే డి.ఎల్.ఎస్.ఎఫ్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా, ఉద్యోగులకు చట్టప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే అందించాలని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు.
డ్యూయల్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని ప్రధాన డిమాండ్‌గా పేర్కొన్నారు.
ఈ ఆందోళనలో ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ మాజీ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు పాల్గొని ఉద్యోగులకు మద్దతు తెలిపారు.

# పంతల నాగమ్మకు కుటుంబానికి టిడిపి సీనియర్ నాయకుడు దిండి ఆర్థిక సహాయం



**గోకవరం (మనసులో మాట), ఫిబ్రవరి 19 :** గోకవరం మండలం కామరాజుపేట గ్రామానికి చెందిన పంతల నాగమ్మ కుటుంబ పరిస్థితి బాగాలేదని తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి ఒక నెలకు సరిపడగా నిత్యవసర వస్తువులు, కూరగాయలు, కొద్దిగా డబ్బులను కొత్తపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు దిండి వెంకటేశ్వరరావు అందించి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంతల నాగమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, ఆ కుటుంబానికి అందరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకురాలు చల్లా రాజ్యలక్ష్మి, టిడిపి దివ్యాంగుల మండల అధ్యక్షుడు అడబాల సింగరయ్య, టిడిపి నాయకుడు. దిండి సూరిబాబు, కొత్తపల్లి శివాలయం మాజీ చైర్మన్ బలస ప్రకాషశీ, తెంటి అప్పారావు, భవిరిశెట్టి నరేష్, నరసింహశీ. జనసేన నాయకులు వడ్డే ఆనంద్, బాపిరాజు, కడిమి శివరామ గణేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయవరంలో 'ఇండిగ్యాప్' పొలంబడి

### - పురుగుమందుల అవశేషాల్లేని పంటలతోనే అధిక లాభాలు - రైతులంతా ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలి



**పిఠాపురం (మనసులో మాట) ఫిబ్రవరి 19:** పిఠాపురం మండలం రాయవరం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం 'ఇండిగ్యాప్' పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది రైతులు ఐదు గ్రూపులుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పంటను పరిశీలించారు. పొలం పరిసరాల విశ్లేషణ ద్వారా నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులు, చీడపీడల యాజమాన్యంపై అవగాహన పెంచుకున్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి గంగాధర్ మాట్లాడుతూ.. రైతులు రసాయన పురుగుమందుల వాడకాన్ని తగ్గించి, అవశేషాలు లేని నాణ్యమైన పంటలను పండించాలని సూచించారు. ఇండిగ్యాప్ సర్టిఫికేషన్ పొందడం ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి ధర లభిస్తుందని, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా రైతులు తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# పిఠాపురంలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

### - విశ్వ హైందవ పరిషత్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ - శివాజీ మహారాజ్ కి జై అంటూ హోరెత్తిన పిఠాపురం పురవీధులు



**పిఠాపురం, (మనసులో మాట) ఫిబ్రవరి 19:** హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జన్మోత్సవం సందర్భంగా గురువారం పిఠాపురంలో విశ్వ హైందవ పరిషత్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పాదగయా పుణ్యక్షేత్రం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణ పురవీధుల గుండా ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా విశ్వ హైందవ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు దువ్వ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. నలువైపుల నుండి పరాయి పాలకులు హిందూ ధర్మాన్ని అణచివేయాలని చూస్తున్న కాలంలో, హిందూ సమాజంలో ఆత్మవిశ్వాసాన్ని నింపి హైందవ సామ్రాజ్యాన్ని స్థాపించిన ధీశాలి శివాజీ అని కొనియాడారు.
నేటి సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లపై ఆయన ఆందోళన వ్యక్తం చేస్తూ.. "ప్రస్తుతం విధర్మీయుల ఆక్రమణలు, యువతలో పెరుగుతున్న మత్తు అలవాట్లు, తగ్గుతున్న హిందూ జనాభా, అర్బన్ వంటివి హిందూ సమాజానికి ప్రధాన సవాళ్లుగా మారాయి. వీటన్నింటికీ పరిష్కారం జాగృత, సంఘటిత, సమతాయుక్త సమాజ నిర్మాణమే. శివాజీ మహారాజ్ స్ఫూర్తితో హిందూ సమాజాన్ని విజయపథంలో నడిపించాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మణికుమార్, ఓబు సింగ్, సురేంద్ర, లక్ష్మణ్ శర్మ, కిషోర్, కోసూరి ఉదయ్ , కొండేపూడి శివ, సికోలు రాజశేఖర్, చెల్లుబోయిన సతీష్,విశ్వ హైందవ పరిషత్ కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

# రీ సర్వేలో లోపాలను సరి చేయాలని డిమాండ్



**పిఠాపురం, ( మనసులో మాట) ఫిబ్రవరి 19:** రీ-సర్వే పేరుతో భూములు కోల్పోయిన రైతులకు తక్షణమే న్యాయం చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని సీపీఐ నాయకులు హెచ్చరించారు. గురువారం కాకినాడ జిల్లా గొల్లప్రోలు తహశీల్దార్ కార్యాలయం వద్ద దుర్గాడ గ్రామానికి చెందిన బాధితులు, సీపీఐ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ రామ్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకుడు సాకా రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వం భూముల నిర్ధారణ కోసం తీసుకువచ్చిన రీ-సర్వే విధానాన్ని గ్రామ రెవెన్యూ అధికారులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. రికార్డుల తారుమారు వల్ల ఒకరి భూమి మరొకరి పేరు మీదకు మారిందని, దీనివల్ల సామాన్య, చిన్నాచితక రైతులు ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అధికారులు తక్షణమే స్పందించి తప్పులను సరిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు కేసవరపు అప్పలరాజు, బోనాసుల శివ, సత్యవేణి, మోర్తా నాగేశ్వరరావు, ఎం. సత్తిబాబు బాధితులు పాల్గొన్నారు.



# లొల్లలాకుల వద్ద సినీ సందడి



**కొత్తపేట మనసులో మాట ఫిబ్రవరి 19..** ఆత్రేయపురం లొల్ల లోపల వద్ద సినీ సందడి నెలకొంది. ది పర్సెంట్ ఇండ్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాజీవ్ జగన్నాథం దర్శకత్వంలో గురువారం చిత్రీకరించారు. రాజీవ్ కనకాల, శివాజీ రాజా, శ్రీనివాస్ గవి రెడ్డి, పై సన్నివేశాలు చిత్రీకరించారు. ఆత్రేయపురం పూతరేకులు షాపులలో కొన్ని సన్నివేశాలను చిత్రీకరించారు. పది రోజులు పాటు ఈ ప్రాంతంలోనే చిత్రీకరణ జరుగుతుందని దర్శకుడు తెలిపారు.

# లోక్ అదాలత్ ద్వారా కేసులు సత్వర పరిష్కారం

### - ఏసీబీ కోర్టు జడ్జి వెంకటేశ్వరరావు



**అనపర్తి,( మనసులో మాట) ఫిబ్రవరి 19:** లోక్ అదాలత్ ద్వారా కేసులు సత్వర పరిష్కారం జరుగుతుందని ఏసీబీ కోర్టు జడ్జి వెంకటేశ్వర రావు అన్నారు. బుధవారం అనపర్తి కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ కోర్టు జడ్జ్ ఎల్ వెంకటేశ్వరరావు, అనపర్తి జడ్జ్ టీవీ రాఘవేంద్రరావు, బార్ ప్రెసిడెంట్ రవి షణ్ముఖ రెడ్డి, అనపర్తి సీఐ సుమంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక్ అదాలత్ లో సివిల్ కేసులు, కుటుంబ వివాదాలు, ట్రాఫిక్ చలానాలు తదితర కేసులు చాలా తక్షణం పరిష్కారం అవుతాయని, లోక్ అదాలత్ ఇచ్చిన తీర్పుపై అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని, ఇరుపక్షాల సమ్మతితో సంతోషకరమైన వాతావరణంలో కేసులు పరిష్కారం అవుతాయని, కోర్టు ఫీజు కూడా ఉండదని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# సామూహిక ఎలుకలు నిర్మూలన




**మండపేట (మనసులో మాట ) ఫిబ్రవరి 19..** మండపేట మండలంలో అన్ని రైతు సేవా కేంద్రల పరిధిలో సామూహిక ఎలుకల నివారణా కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. మారేడుబాక లో సామూహిక ఎలుకల ముందు పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ వాసంశెట్టి గోవిందరాజులు, డి ఆర్ సి ఏ డి రాజశేఖర్ ఆలమూరు ఏ డి ఏ సిహెచ్ కెవి చౌదరి, మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు. గ్రామ నాయకులు రాయుడు గంగరాజు , ముత్యాల అన్నవరం , వ్యవసాయ విస్తరణ అధికారి వనము బాలకృష్ణ, గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ బాజీ రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి కుడుపూడి ప్రభాకరరావు జయంతి



**అమలాపురం( మనసులోమాట) ఫిబ్రవరి 19:** రాష్ట్ర పన్నుల శాఖ మాజీ మంత్రి కుడిపూడి ప్రభాకర్ రావు జయంతి ని పురస్కరించుకుని గురువారం అమలాపురంలో ఆయన విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళిలు అర్పించారు. ఈసందర్భంగా అమలాపురం రూరల్ మండలం నడిపూడి లాకుల వద్ద నున్న దివంగత కుడుపూడి ప్రభాకర రావు విగ్రహానికి ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్ధార్ కాటన్ ఉమ్మడి తూర్పు గోదావరి ప్రాంతంలో కాలువల ఆధునికరణ ద్వారా సస్యశ్యామలం చెస్తే దివంగత ప్రభాకర్ రావు డ్రైనేజీ బోర్డు చైర్మన్ గా పంటకాలువలు ఆధునీ కారణచేసి రైతులకు మేలు చేకూర్చారన్నారు. ఆయన మంత్రి హయాంలో గిడ్డంగుల నిర్మాణానికి, వాణిజ్య పంటల ఎగుమతులకు మౌలిక సదుపాయాలు కల్పించారని ఎమ్మెల్సీ సూర్యనారాయణ అన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక గ్రామ ప్రజలు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## రాజమండ్రి సెంట్రల్ జైల్ ను సందర్శించిన

# బోర్డు ఆఫ్ విజిటర్స్ బృందం





**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 19:** రాజమండ్రి సెంట్రల్ జైలు, మహిళా ప్రత్యేక కారాగారాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత, కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ తదితరులు సందర్శించారు. గురువారం సాయంత్రం 'బోర్డ్ ఆఫ్ విజిటర్స్' బృందం రాజమండ్రి సెంట్రల్ జైలు, మహిళా ప్రత్యేక కారాగారాన్ని సందర్శించింది. తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్ శ్రీలక్ష్మి, ఇతర జిల్లా స్థాయి శాఖాధికారులు పాల్గొన్నారు. అధికారులు ఖైదీలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, యోగక్షేమాలు, సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సందర్శన సందర్భంగా ఖైదీలకు అందిస్తున్న భోజన వసతులు, బ్యారకుల పరిస్థితి, పరిశుభ్రత, జైలు ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు, ఉపాధి కల్పన పరిశ్రమలు, బేకరీ విభాగం, జైలు కిచెన్, లైబ్రరీ, ఖైదీల స్కూల్ తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కలెక్టర్ కీర్తి చేకూరి స్వయంగా ఖైదీల భోజనాన్ని రుచి చూసి నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. జైలు కిచెన్ పరిశుభ్రత, ఆహార నాణ్యత, బ్యారకుల నిర్వహణ, హాస్పిటల్ సేవలపై బృందం ప్రశంసలు వ్యక్తం చేసింది. ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందుతున్న విధానం, బెయిల్స్ మంజూరు పరిస్థితి, షూరిటీ లేని ఖైదీలకు వ్యక్తిగత బెయిల్ కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేసే అవకాశాలపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి మార్గదర్శకాలు ఇచ్చారు. ఖైదీలను కుల వివక్ష ఆధారంగా పనులు చేయిస్తున్నారా అనే అంశంపై విచారించగా, అలాంటి పరిస్థితులు లేవని ఖైదీలు తెలిపారు. జైలు ప్రాంగణంలోని పచ్చదనం, పరిశుభ్రత, క్రమశిక్షణ పట్ల బోర్డు సభ్యులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, పెండింగ్ సమస్యల పరిష్కారానికి తగిన సూచనలు చేశారు. మహిళా ప్రత్యేక కారాగార పర్యవేక్షణాధికారిణి వసంత కుమారి, సిబ్బంది సమన్వయంతో జైలు సమర్థవంతంగా నిర్వహించబడుతోందని ప్రశంసించారు. పరిశుభ్రతకు సంబంధించిన జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పీ భావన (చీఫ్ మెడికల్ ఆఫీసర్), బీ దిలీప్ కుమార్ (డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్), ఎండీ ఘుజుద్దీన్ (జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్), కే రాబర్ట్ పాల్ (జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసర్), డాక్టర్ ఇందిరా భారతి రాయ్ (మెడికల్ ఆఫీసర్), కారు సుభాషిణి (డిప్యూటీ జైలర్), బీ నాగమణి (డిప్యూటీ జైలర్) తదితరులు పాల్గొన్నారు.



## ధ్వజస్థంభానికి జీర్ణోద్ధరణ కార్యక్రమం

**తాళ్లరేవు (మనసులో మాట) ఫిబ్రవరి 19:** పోలేకుర్రు గ్రామంలో సుమారు 300 సంవత్సరాల క్రితం నిర్మించిన రామజీవ ధ్వజస్థంభం జీర్ణం కావడంతో గురువారం జీర్ణోద్ధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి జీర్ణమైన ధ్వజస్థంభాన్ని తొలగించారు. దాని స్థానంలో నూతన ధ్వజస్థంభాన్ని ఈ నెల 27,28 తేదీలలో ధ్వజస్థంభం పునః ప్రతిష్ఠా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## పునర్విక శ్రీ కు పునర్జన్మ ఇవ్వండి

### - విరాళాలు సేకరిస్తున్న తాళ్లరేవు యువత




**తాళ్లరేవు (మనసులో మాట) ఫిబ్రవరి 19:** పునర్వికకు పునర్జన్మ ఇవ్వాలి అంటూ తాళ్లరేవు యువత ఇంటింటికీ వెళ్లి సహాయం అర్ధించారు. కర్నూలు జిల్లాకు చెందిన పునర్విక అనేక చిన్నారి ఎస్ఎంఏ టైప్ 1 అనే అరుదైన వ్యాధితో పోరాడుతున్న వైనాన్ని ఇన్స్టాగ్రామ్లో చూసిన యువతీయువకులు ఆ చిన్నారిని కాపాడాలనే లక్ష్యంతో ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించారు. ముఖ్యంగా చిన్నారి జీవితాన్ని కాపాడేందుకు అత్యవసర చికిత్స కావాలని, రూ.16 కోట్ల విలువైన ఇంజక్షన్తో మాత్రమే బ్రతికే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆ పాపను ఆదుకునేందుకు తమ వంతు సహాయంగా పాఠశాలలు, కళాశాలలు, వ్యాపార దుకాణాలతో పాటు ఇళ్లకు కూడా వెళ్లి సహాయాన్ని అర్థించారు. మూడు రోజులపాటు ఈ కార్యక్రమాన్ని కొనసాగించి సమకూరిన మొత్తాన్ని పునర్వికశ్రీ తల్లిదండ్రులు సురేష్కుమార్, పుష్పవతిలకు అందజేయనున్నట్లు నాగార్జున, దుర్గాసాయి తెలిపారు.ం

## ఆంధ్రప్రదేశ్ శాసనసభలో డ్రైనేజీ లపై జరిగిన కబ్జాలను అక్రమ నిర్మాణాల పై చర్య తీసుకోండి..

### - కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 19..** ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాల్లో కాకినాడ రూరల్, కాకినాడ సిటీ పరిధిలో గత ప్రభుత్వ కాలంలో డ్రైనేజీల పై జరిగిన కబ్జాలు, అక్రమ నిర్మాణాల కారణంగా వాకలపూడి, వలసపాకల, రమణయ్యపేట, తిమ్మాపురం గ్రామాలు, అదేవిధంగా గోడారిగుంట, పల్లంరాజు నగర్ ప్రాంతాలు వరద ముంపుకు గురవుతున్నాయని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ప్రస్తావించారు. ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపించి ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సభాధ్యక్షులను కోరారు.

## కొల్లేరు అభయారణ్య పరిధి సరిహద్దుల సర్వే పనుల పురోగతిపై

# అధికారులతో కలెక్టర్ సమీక్ష





**ఏలూరు, ఫిబ్రవరి, 19(మనసులో మాట)..** ఏలూరు జిల్లా పరిధిలోని కొల్లేరు అభయారణ్య పరిధి సరిహద్దులను రెవిన్యూ, సర్వే, అటవీ శాఖల సిబ్బంది ఉమ్మడి తనిఖీ సర్వే చేసి పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో గురువారం కొల్లేరు అభయారణ్య పరిధి సరిహద్దుల సర్వే పనుల పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో కొల్లేరు ప్రాంతంలోని 55 గ్రామాలలో జి.ఓ 120 ప్రకారం కొల్లేరు అభయారణ్య పరిధిలో సరిహద్దులను రెవిన్యూ, సర్వే, అటవీ శాఖల సిబ్బంది ఉమ్మడి తనిఖీ సర్వే త్వరితగతిన పూర్తిచేయాలని, సర్వే చేసిన అనంతరం ఆయా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. ఇప్పటికే దాదాపు 52 గ్రామాలలో సరిహద్దులను గుర్తించడం జరిగిందని, మిగిలిన గ్రామాలలో కూడా సర్వే పనులు పూర్తిచేయాలన్నారు.

# నిత్య కళ్యాణ వీరేశ్వరునికి ఘనంగా తెప్పోత్సవం

**ఐ పోలవరం మండలం, ( మనసులో మాట) ఫిబ్రవరి 19.** హంస వాహనంపై వృద్ధగౌతమీ నదిలో విహరించిన శ్రీ భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి అంబేద్కర్ కోనసీమ జిల్లా మురమళ్లలో నిత్య కళ్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగాయి. పవిత్ర మహా శివరాత్రి సందర్భంగా ఈ నెల 15వ తేదీన ప్రారంభమైన ఉత్సవాలు 19వ తేదీ వరకు భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల ఆరంభ దినాన ధ్వజారోహణ కార్యక్రమంతో వేడుకలకు శ్రీకారం చుట్టారు. ప్రతిరోజూ ఉదయం సుప్రభాత సేవలతో ప్రారంభమయ్యే కార్యక్రమాలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, లింగార్చనలు, బిల్వార్చనలు, రుద్రపారాయణాలు, శివపార్వతుల కళ్యాణోత్సవ సేవలతో కొనసాగాయి. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగే అభిషేకాలు ఆలయాన్ని ఆధ్యాత్మిక స్ఫూర్తితో నింపాయి. భక్తులు పెద్దఎత్తున పాల్గొని ప్రత్యేక దర్శనాలు, అర్చనలు నిర్వహించారు.

ఉత్సవాల చివరి రోజు గురువారం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. మధ్యాహ్నం 3 గంటలకు స్వామివారు అమ్మవార్ల అత్యంత సుందరంగా అలంకరించిన రథంపై గ్రామోత్సవం నిర్వహించారు. రథోత్సవం మార్గమంతా భక్తులు హారతులు పట్టి, భజనలు చేస్తూ స్వామివారిని అనుసరించారు. గ్రామ వీధులన్నీ శివనామస్మరణలతో మార్మోగాయి. సాంప్రదాయ వాయిద్యాల నాదం, పూలతో అలంకరించిన రథం, వేదఘోషల మధ్య రథయాత్ర భక్తుల్లో భక్తిరసాన్ని కలిగించింది.





సాయంత్రం 6 గంటల నుండి పవిత్ర వృద్ధ గౌతమి నది తీరంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గోదావరి మాతకు, స్వామివారికి, అమ్మవార్లకు ఆలయ అర్చకులు, పురోహితులు, వేదపండితులు పూజలు, పంచహారతులు సమర్పించారు. అనంతరం హంస వాహనంపై స్వామివారు అమ్మవార్లను నదీ విహారం చేశారు. విద్యుత్ దీపాల కాంతులు నీటిపై ప్రతిఫలిస్తూ ఆధ్యాత్మిక సౌందర్యాన్ని సృష్టించాయి. భారీ బాణాసంచా ప్రదర్శనల మధ్య జరిగిన తెప్పోత్సవం భక్తులకు విశేషానందాన్ని కలిగించింది. భారీ ఊరేగింపులో కేరళ వాయిద్య బృందాల ప్రదర్శనలు, కోలాటం ట్రూప్ విన్యాసాలు, వెంకటేశ్వర మహత్యం రూపకాలు, కథకళి నృత్యాలు, శివలీలల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిత్ర విచిత్ర వేశదారణలు భక్తులకు ఉత్సాహాన్ని రేకెత్తించాయి. వృద్ధ గౌతమి తీరంలో ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా దూర ప్రాంతాల భక్తులు కూడా కార్యక్రమాలను వీక్షించేలా సదుపాయాలు కల్పించారు.

ఉత్సవాల నిర్వహణను దేవస్థానం చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, అసిస్టెంట్ కమిషనర్ & ఈవో వి. సత్యనారాయణ సమగ్రంగా పర్యవేక్షించారు. ముమ్మిడివరం, ఐ.పోలవరం పోలీసులతో పాటు అగ్నిమాపక సిబ్బంది విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. వేలాది మంది భక్తులు హాజరైన ఈ మహోత్సవం మురమళ్ల గ్రామాన్ని ఆధ్యాత్మిక క్షేత్రంగా మలిచింది. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన ఈ వైభవోత్సవాలు ప్రాంతంలో భక్తి, భరిత వాతావరణాన్ని నెలకొల్పాయి.



## తల్లిదండ్రులను దైవాలుగా పూజించాలి



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 19..** కని పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులను దైవాలుగా భావించి వృద్ధాప్యంలో వారిని ఆదుకోవాలని విభిన్న ప్రతిభావంతుల, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఏవై. శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక రాజీవ్ గాంధీ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విభిన్న ప్రతిభావంతుల ,సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల పోషణ- రక్షణ చట్టంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కుటుంబాలలో మాత్రం వృద్ధులకు- పిల్లలకు మధ్య అనుబంధాలు కొంతవరకు బలంగా ఉండేవని కానీ నేడు చిన్న కుటుంబాలు ఏర్పడటంతో వారి పట్ల ఆదరణ తగ్గిందని అన్నారు. కుటుంబానికి వంశ వృక్షమైన పెద్దలను ఆదరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని శ్రీనివాస్ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని జి. సుబ్బలక్ష్మి మాట్లాడుతూ కుటుంబాలకు పెద్దలు పునాది రాళ్లు వంటి వారని జీవితమంతా కుటుంబ సభ్యుల కోసం పనిచేసిన పెద్దలను గౌరవప్రదంగా చూడటం కుటుంబ సభ్యుల బాధ్యతని అన్నారు. అనంతరం వయోవృద్ధుల సంక్షేమంపై వీధి నాటకం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ప్రధాన కార్యదర్శి అడబాల రత్న ప్రసాద్, కార్యాలయ సూపరింటెండెంట్ రాజు, సభ్యులు ప్రసాద్ నాయుడు, చింతపల్లి సుబ్బారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోరుతూ వీఆర్వోల నిరసన



**తాళ్లరేవు (మనసులో మాట) ఫిబ్రవరి 19:** సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేసారు. గురువారం భోజన విరామ సమయంలో వీఆర్వోల సమస్యలపై రాష్ట్ర సంఘం పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ సర్వేలు, పని ఒత్తిడి వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ముఖ్యంగా జీఎస్ డబ్ల్యూ అధికారుల మధ్య సమన్వయం లేక క్షేత్రస్థాయిలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, పని ఒత్తిడి . కారణంగా పలువురు వీఆర్వోలు రోడ్డు ప్రమాదాలకు గురౌతున్నారని, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. పని ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఈనెల 20 వ తేదీన ఎంప్లాయిస్ గ్రీవెన్స్ సెల్

**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 19..** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ననుసరించి ప్రతినెలా 3వ శుక్రవారం నిర్వహించే ఎంప్లాయిస్ గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం ఈ నెల 20వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకూ కలెక్టరేట్ లోని ప్రజావాణి హాలులో జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులు ఈ అంశాన్ని గమనించాలని, జిల్లా అధికారులు మద్యాహ్నం 3-45 గంటలకే ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన తెలిపారు.

## 25 నుంచి అమరావతిలో ఆమరణ నిరాహారదీక్ష



**తాళ్లరేవు (మనసులో మాట) ఫిబ్రవరి 19:** దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె నాలుగవరోజైన గురువారం కొనసాగింది. జెఏసీ పిలుపు మేరకు స్థానిక కోఆపరేటివ్ బ్యాంకు వద్ద బైఠాయించి తమ డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేసారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధి బోనం గౌరీశంకర్ సహకార సంఘ ఉద్యోగులకు జీఓ నెంబరు 36 విడుదల చేసినప్పటికీ పూర్తిస్థాయిలో అమలు చేయని కారణంగా ఈ నెల 16 నుంచి నరవధిక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. గ్రాట్యుటీ చట్టప్రకారంగా ఇవ్వాలని, 2019 తరువాత ఉద్యోగంలో చేరిన వారిని క్రమబద్ధీకరించాలని, భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసారు. ఆయా డిమాండ్లతో ఈ నెల 25 నుంచి అమరావతి ఆమరణ నిరాహార దీక్ష చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూర్మదాసు సంపత్ కుమార్, విజయభాస్కర్రెడ్డి, రాజేష్. రామన్న తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
శుక్రవారం 20 ఫిబ్రవరి 2026



# ప్రభుత్వ ఆసుపత్రి మరింత అభివృద్ధి బాటలో నడిపేందుకు కృషి చేస్తాం

### - ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు

**ధర్మవరం ఫిబ్రవరి 19 (మనసులో మాట)..** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ను మరింత అభివృద్ధి బాటలో నడిపేందుకు కృషి చేస్తామని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ సోనియా, రిటైర్డ్ కంటి వైద్యాధికారి డాక్టర్ సంకారపు నరసింహులు, పుల్లయ్య, డాక్టర్ హరి శ్రీనివాస్, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తీపేంద్ర నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. వివిధ వార్డులను వారు పరిశీలించారు. ఫార్మసీ వాడను కూడా పరిశీలించి అన్ని మందులు సక్రమంగా రోగులకు అందే విధంగా బాధ్యతతో పనిచేయాలని సిబ్బందికి తెలియచేశారు. తదుపరి ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రికి లక్షల విలువచేసే వైద్య పరికరాలను కూడా వారు



పరిశీలించారు. ఇటువంటి పరికరాలు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి రావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలియజేశారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని విభాగాల జబ్బులకు డాక్టర్లు ఉండడం, ఓపిగూడ అధికంగా పెరగడం శుభదాయకమని తెలిపారు. లక్షలు విలువ చేసే పరికరాలు పేద ప్రజలకు సేవలు చేసే విధంగా వైద్యులందరూ కూడా సహకరించాలని తెలిపారు. ప్రస్తుతం రేడియాలజిస్ట్ డాక్టర్ లేకపోవడం, ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తెచ్చి వెంటనే ఆ పోస్టును భర్తీ చేసే విధంగా కృషి చేస్తామని తె లి పా ర ు. ప్రభుత్వ పథకాలు రోగులకు అందే విధంగా రోగులకు అవగాహనను కూడా కల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఏ ఫిర్యాదు అందినా కూడా, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఇంకనూ ప్రభుత్వ ఆసుపత్రికి కొన్ని వైద్య పరికరాలు అవసరంగా ఉన్నాయని, వాటిని ప్రభుత్వ ఆసుపత్రి నిధులతో భర్తీ చేయాలని సూపర్డెంట్ కు సూచించారు. రోగులతో ప్రేమతో మాట్లాడాలని, మందుల కన్నా వైద్యులు సిబ్బంది మాట్లాడే సందర్భాలలో సగం ఆరోగ్యవంతులు అవుతారని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఇకపోతే ప్రభుత్వ ఆసుపత్రి 24 గంటల పాటు రోగులకు సేవలు చేస్తుందని వారు స్పష్టం చేశారు. ఏవైనా సమస్యలు వస్తే సూపర్డెంట్ కు తెలియజేసి పరిష్కరించుకోవాలని తెలిపారు.



### జాతీయ లోక్ అదాలత్ ను

## విజయవంతం చేయండి..

### - సీనియర్ సివిల్ జడ్జ్, చైర్మన్ వెంకటేశ్వర్లు

**ధర్మవరం ఫిబ్రవరి 19 (మనసులో మాట)** మార్చి 14వ తేదీన నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ జడ్జ్, చైర్మన్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా జడ్జి చాంబర్లో కోర్టు పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లో సిఐలకు, ఎస్ఐలకు, కోర్టు న్యాయవాదులతో వారు అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలతో ఇచ్చిన తీర్పు తుది తీర్పు అవుతుందని, ఈ విషయాన్ని కచ్చి దారులకు తప్పక అవగాహన కల్పించినప్పుడే ఈ లోక్ అదాలత్ విజయవంతం అవుతుందని తెలిపారు. రాజీకి కాపడే కేసులు మాత్రమే ఈ అదాలత్ పంపాలని తెలిపారు. కోర్టు పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్లో రాజీకు తగ్గ కేసులపై సమగ్ర విచారణ జరిపి, రాజి అయ్యే విధంగా తమ వంతు సహాయ సహకారాలు అందించి జాతీయ లోక్ అదాలత్ నమోదు చేసుకోవాలని తెలిపారు. తదుపరి ప్రతి పోలీస్ స్టేషన్ నుండి రాజీకు తగ్గ కేసులో వివరాలను జడ్జి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వా న్యాయవాది ఆదినారాయణమ్మ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## ఈనెల 21న మాతృభాషా పరిరక్షణ సదస్సు

**పలమనేరు ఫిబ్రవరి 19 (మనసులో మాట):** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 21వ తేదీ శనివారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో కళామందిరంలో మాతృభాషా పరిరక్షణ సదస్సు నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్ష కార్యదర్శులు పి.తులసినాథం నాయుడు,పుష్ప తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్, ఢిల్లీకి చెందిన ప్రముఖ రచయిత సంక్రాంత్ సాను పాల్గొంటున్నారు. ఉదయం 10 గంటలకు పిల్లలు ప్రదర్శించే భువన విజయం నాటకంతో కార్యక్రమంప్రారంభమవు తుందన్నారు. భాషాభిమానులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పలమనేరులో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శోభాయాత్ర

**పలమనేరు ఫిబ్రవరి 19 ( మనసులో మాట):** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శోభాయాత్ర లయన్స్ క్లబ్ వద్దనుండి అంగరంగ వైభవంగా యాత్ర ప్రారంభమైంది ఈ యాత్రకు ముఖ్య అతిథులుగా విశ్వహిందూ పరిషత్ డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్, సత్య ప్రకాష్, ఆంజనేయులు, ప్రవీణ్, చెంచు రెడ్డి, కృష్ణమూర్తి రెడ్డి, జస్వంత్,ప్రమోద్, రవీంద్రారెడ్డి,



రవి, జై సింగ్, భరత్, తదితరులతో పాటు హిందూ చైతన్య వేదిక కన్వీనర్ మురుగేష్, గంగమ్మ గుడి చైర్మన్ డాక్టర్ మురుగేష్, వీరందరూ పాల్గొని చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించుకొని పురవీధులైన రంగ మహల్ క్రాస్, లింగాయత్ వీధి, బజారు వీధి, రామలక్ష్మణ సర్కుల్, రంగాపురం రోడ్డు, ఎం.బి.టీ రోడ్డు, జవిలి వీధి, బసవన్న కట్ట వీధి, లలో చత్రపతి శివాజీ శోభాయాత్ర హిందూ బంధువులందరూ తమ ఇంటి ముందు ముగ్గులు వేసి కర్పూర హారతి ఇచ్చి స్వాగతించారు. ప్రతి హిందువు యొక్క కర్తవ్యం ఈ సందర్భంగా హిందూ సామ్రాజ్య నిర్మాత, హిందూ ధర్మ రక్షకుడు, తన యావత్ జీవితాన్ని, హిందూ ధర్మ పరిరక్షణ, కొరకు సమర్పించిన యోధుడు, వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. అనంతరం పెట్రోల్ బంక్ వద్ద ముస్లిం మైనార్టీ వారు హిందువులకు పండ్లు, బిస్కెట్లు వాటర్ పంపిణీ చేశారు. చత్రపతి శివాజీ మహారాజ్ కి జై అంటూ నినాదాలు చేశారు. ఆయన చిత్రపటాన్ని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ డాక్టర్ జనార్దన్, రమేష్, యువరాజు, నాగేంద్ర, సంతోష్, సురేష్, సాయి భరత్, అరుణ్, రేవంత్,తోపాటు బిజెపి నాయకులు రామన్న, శరవణ, వంశి, మొగిలి ఈశ్వర్, ఉమాపతి, వీరభద్ర గౌడ్, బజరంగ్ దళ్ ప్రణీత్, హిందువులు తదితరులు పాల్గొన్నారు.

### రిషి విద్యాలయలో

## జూనియర్ రెడ్ క్రాస్ యూనిట్ ప్రారంభం

### - జిల్లా కోఆర్డినేటర్ రమేష్



**ధర్మవరం ఫిబ్రవరి 19 (మనసులో మాట)..** ఇండియన్ రెడ్ క్రాస్ శ్రీ సత్యసాయి జిల్లా శాఖకు అనుబంధంగా జూనియర్ రెడ్ క్రాస్ యూనిట్ను రిషివిద్యాలయలో ప్రారంభించామని జిల్లా కోఆర్డినేటర్ బి. రమేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ యూనిట్ రిజిస్ట్రేషన్ను డీన్ భాస్కర్ రెడ్డి , సీఏఓ రవీంద్ర పూర్తి చేయడం జరిగిందన్నారు. "నేను సేవ చేస్తాను" అనే నినాదంతో జూనియర్ రెడ్ క్రాస్ వాలంటీర్లు ఆరోగ్యం, సేవాతత్పరత, స్నేహభావం పెంపొందించే కార్యక్రమాలలో పాల్గొనాలని తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా 192 దేశాలలో రెడ్ క్రాస్ సేవలు అందిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కట్టుబాటును ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప్ సింగ్ విద్యార్థుల్లో సేవాభావం, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ. రంగారెడ్డి వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి పాల్గొన్నారు.

## టీడీపీ నేతల మృతికి సంతాపం ఎమ్మెల్యే సతీమణి సంతాపం

**పలమనేరు ఫిబ్రవరి 19 (మనసులో మాట):** పలమనేరు నియోజకవర్గం లోని ఆకస్మికంగా మృతి చెందిన ఇద్దరు టీడీపీ నేతలకు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి సతీమణి రేణుకా రెడ్డి స్థానిక టీడీపీ నాయకులతో కలసి నివాళులు అర్పించి సంతాపాన్ని తెలియజేశారు. వీ.కోట మండలం కుంబార్లపల్లికి చెందిన టీడీపీ సీనియర్



నాయకులు, మాజీ ఉప సర్పంచ్ గణపతి మంగళవారం గుండెపోటుకు గురై మృతి చెందారు. అదేవిధంగా పలమనేరు మండలం కొలమాసనపల్లి పంచాయతీ గొల్లపల్లికి చెందిన రిటైర్డ్ పోలీస్ అధికారి, పలమనేరు పరిరక్షణ సమితి నాయకులు, టీడీపీ సీనియర్ నేత అయిన సుబ్రహ్మణ్యం పిళ్ళయ్ మంగళవారం రాత్రి గుండె పోటు కారణంగా మృతి చెందారు. దీంతో వారి పార్థీవ దేహాలను ఆమె మండల టీడీపీ నాయకులతో కలసి సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సంతాప కార్యక్రమంలో మాజీ ఎంపిపి సులోచన రంగనాథ్ మండల నాయకులు రాంబాబు, రంగనాథ్, ధీరజ్, శభరీష్, పలమనేరు మండల నాయకులు నాగరాజు రెడ్డి, గణేష్, వెంకట ముని రెడ్డి, పెద్దబ్బ, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన శ్రీ చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

### - స్వకుల శాలి సంగం



**ధర్మవరం ఫిబ్రవరి 19 (మనసులో మాట)..** పట్టణంలోని శ్రీ అంబా భవాని దేవస్థానం సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ చత్రపతి శివాజీ 399వ జయంతి కార్యక్రమము శకుల సాలి సంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంభా భవాని దేవస్థానంలో సమావేశం ఏర్పాటు చేసుకొని శ్రీ చత్రపతి శివాజీ మహారాజు చరిత్రను ఆయన చేసినటువంటి విలు విద్య విన్యాసాలను, ముఖ్యంగా ఆయన చేసినటువంటి గొరిల్లా యుద్ధం గురించి హిందూ మతం మనుగడ కోసం ఆయన చేసినటువంటి గొప్ప గొప్ప కార్యక్రమాలన్నిశీటిని వారు తెలియజేశారు.అనంతరం ధర్మవరం పట్టణంలోని ప్రముఖ పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించి, గొట్లూరు గ్రామంలో ఉన్నటువంటి శివాజీ విగ్రహమునకు పాలాభిషేకం చేసి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ జూజారే సురేష్ , స్వకుల శాలి సంఘం అధ్యక్షులు సరోదే కృష్ణమూర్తి, భుజంగారావు, కాంలే లక్ష్మణ్, జూజారే నాగరాజు, సునీల్, జయప్రకాశ్, సుధాకర్, సురేష్,, దీజీపీ నాయకులు జల్లా కార్తీక్, శంకర్ చంద్ర, బీరే వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిద్య డిగ్రీ కళాశాలలో 124 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

**పలమనేరు ఫిబ్రవరి 18( మనసులో మాట):** పట్టణంలో ఉన్న శ్రీవిద్య డిగ్రీ కళాశాలలో బుధవారం(18/2/26) ఏపీ స్కిల్ డెవలప్మెంట్,డి ఎస్ టి ఓ,కళాశాల యాజమాన్యం సంయుక్తం గా నిర్వహించిన జాబ్ మేళాకు ప్రముఖ 25 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు.ఇందులో 254 మంది పాల్గొనగా 123 మంది ఉద్యోగాలకు



ఎంపిక చేసినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. 21 మందిని షార్ట్ లిస్ట్ చేసినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమం నందు చిత్తూరు జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గుణశేఖర్ రెడ్డి,కళాశాల చైర్మన్ ఇంటి మనోహర్, పలమనేరు ఎంపీడీవో భాస్కర్, హాజరై ఎంపీడీవో భాస్కర్ మాట్లాడుతూ... ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారు శ్రీ విద్యా డిగ్రీ కళాశాల యజమాన్యం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జాబ్ మేళాకు విశేషమైన స్పందన రావటం శుభపరిణామమని అన్నారు. చెన్నై, బెంగళూరు, హైదరాబాదు వంటి నగరాలకు వెళ్లకుండా కళాశాల ప్రాంగణంలోకి కంపెనీ ప్రతినిధులను పిలిపించి ఉద్యోగాలు కల్పించటం మంచిదని తెలిపారు. ఈ కార్యక్రమం నందు స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ చైతన్య, శశి కుమార్, స్వర్ణాంధ్ర 2047 కన్వీనర్ కళ్యాణ్ చక్రవర్తి, కళాశాల డైరెక్టర్ హర్ష, శివ, శ్రీ సిటీ హెచ్ ఆర్ ప్రియా, గ్రో హెచ్ ఆర్ పల్లవి, కిరణ్,వైస్ ప్రిన్సిపాల్ వెంకటరమణ, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల హామీ అమలు కదిరిగేట్ నిర్వాసితులకు

## రూ.10.74 కోట్ల చెల్లింపు

### - మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు



**ధర్మవరం ఫిబ్రవరి 19 (మనసులో మాట)..** ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య , ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతోందని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ధర్మవరం అభివృద్ధికి అత్యంత కీలకమైన కదిరి గేట్ ఫ్లైఓవర్ నిర్మాణం గతంలో జరిగిన నిర్లక్ష్య పాలన కారణంగా నిలిచిపోయిందని తెలిపారు.ఈ పరిస్థితిని పూర్తిగా మార్చేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. ఆ హామీ అమలులో భాగంగా 20252026 ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.10,74,43,588 రూపాయలను నిర్వాసితులకు ప్రభుత్వం జమ చేయడం జరిగిందని తెలిపారు. ఈ మొత్తం (20252026): రూ.10,74,43,588 చెల్లింపులతో నిర్వాసితుల సమస్యలు పరిష్కార దిశగా అడుగులు పడగా, ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కూడా వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, సోమ్లా నాయక్, భాస్కర్ రెడ్డి, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## రిటైర్డ్ ఎస్సై సుబ్రహ్మణ్యం పిలై మృతికి నివాళులు

పలమనేరు ఫిబ్రవరి 18( మనసులో మాట): పలమనేరు పాతపేట పోలీసు లైన్ వీధిలో ఉన్న రిటైర్డ్ ఎస్సై సుబ్రహ్మణ్యం పిలై మృతికి బాస్ ఆధ్వర్యంలో ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఆయన గతంలో పిపిఎస్ అధ్యక్షులుగా కూడా పనిచేయడం జరిగింది. పట్టణంలో ఉన్న ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు.రిటైర్డ్ ఎస్సై సుబ్రహ్మణ్యం పిళ్ళై మృతికి బలిజ అభ్యుదయ సేవా సంఘం తరఫున పూలమాల సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎం. సుధాకర్, అధ్యక్షుడు వి ఎం రూపేష్, చెంచు రెడ్డి, డాక్టర్ జనార్ధన్, దైవప్రసాద్, పుష్పాల వెంకటేశ్వర్లు, ఎన్జీవో ఆనంద్, పి పి ఎస్ అధ్యక్షులు నరసింహులు, కోటి,శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

తెలంగాణ

| హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ |
|---|---|---|---|---|
| నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం |

శుక్రవారం 20 ఫిబ్రవరి 2026



# 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

**తొలిరోజు వర్నర్ ప్రసంగంతో ప్రారంభం**

**28న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి**




**హైదరాబాద్, ఫిబ్రవరి 19 :** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తేదీ ఖరారైంది. ఈనెల 26 నుంచి శాసనసభ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఫిబ్రవరి 28న అసెంబ్లీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. సారి సభను 10 నుంచి 15 రోజులపాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ రూపకల్పనపై సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో శాఖల వారీగా ప్రీ బ్జడెట్ సమావేశాలను పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. ఈసారి బ్జడెట్‌లో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. రైతు సంక్షేమం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి ఆరు గ్యారంటీల అమలుకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉంది. కొత్త సంక్షేమ పథకాలు, నీటిపారుదల, మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధి వంటి అంశాలపైనా ప్రభుత్వం దృష్టి సారించనుంది. ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో పెన్షన్ల విషయంలో కీలక నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఇక, ఈనెల 23న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్‌లో బ్జడెట్ సమావేశాలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# కృత్రిమ మేధ ఆవిష్కరణలకు వేదికగా తెలంగాణ

**ఏఐ యూనివర్సిటీ, ఏఐ హబ్‌ల ఏర్పాటుకు బడ్జెట్ కేటాయింపులు**

**ఇంపాక్ట్ సమ్మిట్ రౌండ్ టేబుల్ సమావేశంలో శ్రీధర్ బాబు**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 :** కృత్రిమ మేథకు సంబంధించిన నూతన ఆవిష్కరణల వేదికగా నిలుస్తున్న తెలంగాణా రాష్ట్రం అమెరికా పెట్టుబడిదారులకు అనేక అవకాశాలను కల్పిస్తోందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రతిష్టాత్మక 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్-2026' లో భాగంగా దేశ రాజధానిలో అమెరికా- ఇండియా వాజిజ్య మండలి ప్రతినిధులతో జరిగిన రౌండ్ టేబుల్ సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేసారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యున్నత టెక్నాలిజి ఎకోసిస్టం రాష్ట్రంలో నూతన అవకాశాలను సృష్టించిందని శ్రీధర్ బాబు తెలిపారు. అమెరికా టెక్ దిగ్గజాలతో పబ్లిక్ ప్రేవేల్ భాగస్వామ్యాన్ని ఇప్పటికే తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. ముందు చూపుతో కూడిన స్థిరమైన విధానాలు ఏఐ పరిశోధనలకు ఆలంబనగా మారాయని శ్రీధర్ బాబు వివరించారు. ప్రజా సేవలపై రియల్ టైం పర్యవేక్షణతో కృత్రిమ మేథ వినియోగాన్ని పెంచిన విషయాన్ని ఆయన వెల్లడించారు. ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, పట్టణాభివృద్ధి వంటి రంగాలపై దృష్టి సారించిన ఇన్నోవేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణను ఏఐ రంగంలో అగ్రగామిగా నిలబెట్టింది. కృత్రమ మేథ ఆవిష్కరణలకు ప్రపంచంలోనే ఒక ముఖ్య కేంద్రంగా నిలబడేలా తెలంగాణాను తీర్చుదిద్దు తున్నామని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రధర్ బాబు వెల్లడించారు. వేగంగా దూసుకుపోతున్న టెక్నాలజి ప్రపంచంతో పోటీ పడాలన్నదే తమ సంకల్పం అని ఆయన అన్నారు. ఏఐ యూనివర్సిటీ, ఏఐ హబ్ ల ఏర్పాటు, ప్రతిభావంతులతో కూడిన స్కిల్ ఫోర్స్ ను అందుబాటులోకి తెచ్చేందుకు త్వరలో ప్రవేశ పెట్టనున్న రాష్ట్ర బడ్జెట్ లో అత్యంత ప్రాధాన్యతనిస్తాం అని వెల్లడించారు.

# గద్దర్ జ్యూరీ కమిటీలో మార్పు

**హైదరాబాద్, ఫిబ్రవరి 19:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సినిమా రంగానికి ఇచ్చే అత్యున్నత పురస్కారాలైన గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ పక్రియను వేగవంతం చేసింది. ఈ క్రమంలో జ్యూరీ కమిటీలో కీలకమైన మార్పు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్‌లో భాగంగా ఇచ్చే 'స్పెషల్ అవార్డ్స్' విభాగం జ్యూరీ చైర్మన్‌గా ప్రముఖ నిర్మాత, విశ్లేషకుడు తమ్మారెడ్డి భరద్వాజను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఇప్పటి వరకు ఈ బాధ్యతల్లో ఉన్న లెజెండరీ దర్శకుడు కె. రాఘవేంద్రరావు స్థానంలో ఇప్పుడు తమ్మారెడ్డి భరద్వాజ బాధ్యతలు స్వీకరించనున్నారు. చలనచిత్ర పరిశ్రమలో తమ్మారెడ్డికి ఉన్న సుదీర్ఘ అనుభవం, సామాజిక అంశాలపై ఆయనకున్న అవగాహనను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రజా గాయకుడు గద్దర్ స్మారకార్థం తెలంగాణ ప్రభుత్వం ఈ అవార్డులను ప్రవేశపెట్టింది. గద్దర్ పేరుతో ఇస్తున్న ఈ అవార్డులు తెలుగు చిత్ర పరిశ్రమలో నూతన ఉత్తేజాన్ని నింపనున్నాయి. ముఖ్యంగా తెలంగాణ సంస్కృతి, కళలను ప్రతిబింబించే చిత్రాలకు ఈ అవార్డులలో ప్రాధాన్యత దక్కే అవకాశం ఉంది. గతంలో ఉన్న నంది అవార్డుల స్థానంలో ఈ నూతన అవార్డులను ప్రతి ఏడాదీ అందించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది.



# 'ప్రజల తెలంగాణే' కాంగ్రెస్ కార్యాచరణ

## ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

- **మున్సిపల్, స్థానిక ఎన్నికల విజయంపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు అభినందన**
- **మేడారం చరిత్రపై ఆసక్తి చూపిన రాహుల్ గాంధీ.. సీతక్కకు ప్రత్యేక ప్రశంసలు**
- **మేడారం వీరగాథపై సినిమా తీయాలని సూచన!**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 'ప్రజల తెలంగాణ' లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణను రూపొందిం చినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం అందించడం తమ ప్రధాన సంకల్పమని ఆయన వెల్లడించారు. ఢిల్లీలోని మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ కాంగ్రెస్‌కు సంబంధించిన కీలక సమీక్ష సమావేశం జరిగింది. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, దామోదర రాజనర్సింహా, అడ్లూరి లక్ష్మణ్, అజహరు-ద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్, పార్టీ ప్రస్తుత పరిస్థితులు, ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభినందించారు. ముఖ్యంగా తెలంగాణ మున్సిపల్ ,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఘనవిజయం నేపథ్యంలో ఈ సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నామని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మల్లికార్జున ఖర్గే తన అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిందని, రాష్ట్ర నాయకులు, మంత్రులతో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా తదుపరి కార్యాచరణపై చర్చించామని, సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం అనే లక్ష్యాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడి ఆకాంక్షలను సాకారం చేస్తూ సమగ్ర తెలంగాణ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. సుమారు 2 గంటలపాటు భేటీ కొనసాగింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సీఎం, మంత్రులు, నాయకులతో సమగ్ర సమీక్ష నిర్వహించాం. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం చేయడంతో పాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నాం. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం అని ఖర్గే పేర్కొన్నారు. ఈ సమావేశంలో మేడారం జాతరను ఘనంగా నిర్వహించినందుకు మంత్రి సీతక్కను కాంగ్రెస్ అగ్రనేతలు అభినందించారు. ఆదివాసీల అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతరపై సుమారు పది నిమిషాల పాటు చర్చ జరిగింది. సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ.. మేడారం జాతర చరిత్ర, ప్రాశస్త్యం గురించి మంత్రి సీతక్కను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమ్మక్క-సారలమ్మల పోరాట గాథను ఖర్గే, రాహుల్ ఆసక్తిగా విన్నారు. సమ్మక్క ? సారలమ్మల చరిత్రను దేశవ్యాప్తంగా చాటేందుకు సినిమా తీయాలని రాహుల్ గాంధీ సూచించారు. పార్టీ సమావేశంలో మంత్రి సీతక్క, రాహుల్ గాంధీ మధ్య సరదా సంభాషణ జరిగింది. మేడారం జాతరకు ఆహ్వానిస్తే తాము తప్పకుండా హాజరయ్యేవారమని రాహుల్ గాంధీ అన్నారు. 'ఆహ్వానిస్తే తాను కూడా తల్లుల దర్శనానికి వచ్చే వాడిని' అని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. అయితే సమయాభావం వల్ల వ్యక్తిగతంగా ఆహ్వానించలేకపోయినట్లు మంత్రి సీతక్క వివరించారు. వచ్చే జాతరకు తప్పకుండా అధికారిక ఆహ్వానం అందిస్తామని సీతక్క అన్నారు. 'ఆహ్వానం అందితే తప్పకుండా వస్తాము' అని రాహుల్ గాంధీ, ఖర్గే హామీ ఇచ్చారు.

# దేవ్‌జీ లక్ష్యంగా కూంబింగ్

- **కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్**
- **ఐదురుగు మావోలు మృతి చెందినట్లు గుర్తింపు**



**రాయపూర్, ఫిబ్రవరి 19:** ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాల కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టు అగ్రనేత, ఆ పార్టీ కార్యదర్శి దేవ్ జీ లక్ష్యంగా కర్రెగుట్టల అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. కర్రెగుట్టల్లో తలదాచుకున్న మావోయిస్టులు.. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. వెంటనే భద్రతా బలగాలు సైతం ఎదురుకాల్పులకు దిగాయి. ఇరువైపులా నుంచీ హోరాహోరీగా కాల్పులు జరిగాయి. కొద్దిసేపటి తర్వాత మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి. ఆ ప్రాంతంలో ఐదుగురు మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు గుర్తించాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భద్రతా బలగాలు వెల్లడించాయి. మృతుల్లో అగ్రనేతలు ఉండవచ్చని భద్రతా దళాలు భావిస్తున్నాయి. మధ్యప్రదేశ్ నుంచి కర్రెగుట్టల్లోకి మావోలు ప్రవేశించారంటూ నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో నిఘా వర్గాల సమాచారం మేరకు భద్రతా బలగాలు.. ఈ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టాయి. మరోవైపు దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ గడువు మరికొన్ని రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆ లక్ష్యం దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందగా.. వేలాది మంది వివిధ రాష్ట్రాల ప్రభుత్వాల ఎదుట లొంగిపోయారు. పలువురు మావోలను ప్రభుత్వం ఇప్పటికే అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం తెలంగాణకు చెందిన 15మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. ఆ జాబితాలో రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, మావోయిస్టు కీలక నేత ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, పుసునూరి నరహరి అలియాస్ సంతోష్, ముప్పిడి సాంబయ్య, వార్త శేఖర్, జోడే రత్నభాయి, బడే చొక్కారావుల కోసం భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. ఇక ఈ రెండేళ్లలో 588 మంది మావోయిస్టులు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

# దక్షిణ మండల విద్యుత్ సంస్థలో అవినీతి

**హైదరాబాద్, ఫిబ్రవరి 19:** దక్షిణ మండల విద్యుత్ సంస్థలో అవినీతి ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో మొత్తం 8 మంది ఇంజినీర్లను సస్పెండ్ చే స్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విజిలెన్స్ విచారణలో అవి నీతి ఆరోపణలు నిజమని తేలడంతో ఈ చర్యలు తీసుకుం ది. ఈ ఘటన విద్యుత్ శాఖలో తీవ్ర చర్చకు దారి తీసిం ది. ప్రజలకు సేవలందించే కీలక విభాగంలో అవినీతి చోటుచేసుకోవడం ఆందోళనకరంగా మారింది. విద్యుత్ శాఖలో అవినీతి జరుగుతోందన్న ఆరోపణలపై కొం తకాలంగా అనేక ఫిర్యాదులు అందాయి. మొత్తం 150కు పైగా ఫిర్యాదులు అందిన నేపథ్యంలో.. విజిలెన్స్ అధి కారులు సమగ్ర విచారణ చేపట్టారు. ఈ విచారణలో భా గంగా అధికారులు పలు ఆధారాలను సేకరించారు. ఫిర్యాదుల్లో పేర్కొన్న అంశాలను పరిశీలించి సంబంధిత ఇంజినీర్ల పాత్రను గుర్తించారు. ఈ విచారణలో అవినీతి జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయి. విజిలెన్స్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇంజినీర్లు ఫోన్ పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపు మార్గాల ద్వారా లంచాలు తీసుకున్నట్లు అధికారులు గు ర్తించారు. సాధారణంగా నగదు రూపంలో జరిగే లంచాల స్థానంలో డిజిటల్ చెల్లింపులను ఉపయోగించడం గమ నార్హం. సేవలు అందించేందుకు, ఫైళ్లను త్వరగా పరిష్క రించేందుకు, కొత్త కనెక్షన్లు ఇచ్చేందుకు 8 మంది అధికా రులు లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. డి జిటల్ చెల్లింపుల ద్వారా జరిగిన లావాదేవీలను అధికారులు సాంకేతికంగా పరిశీలించి ఆధారాలు సేకరించారు. సస్పెండ్ అయిన వారిలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు , అసిస్టెంట్ ఇంజినీర్లు, సబ్ ఇంజినీర్లు ఉన్నారు. మొత్తం 8 మంది అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. వారిపై మరింత శాఖాపరమైన విచారణ కూడా చేపట్టే అవకాశం ఉంది. అవినీతి విషయంలో తెలంగాణ సర్కార్ కఠిన వైఖరి అవలంభిస్తోంది. ప్రజలకు సేవలందించే ప్రభుత్వ శాఖల్లో అవినీతి సహించమని ప్రభుత్వం స్పష్టం చేసింది. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ కేసులో మరికొందరి పాత్ర కూడా ఉండే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో మరిన్ని చర్యలు తీసుకునే అవకాశం ఉంది. విద్యుత్ శాఖలో పారదర్శకత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.



# మేలో పార్టీని ప్రకటిస్తా

**ప్రధాన ప్రతిపక్షంగా ఎదుగుతాం ● అధికారంలోకి రావడం ఖాయం**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**

**హైదరాబాద్, ఫిబ్రవరి 19:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీ ప్రకటనకు ముహూర్తం ఖరారు చేశారు. మే నెల మొదటి వారంలో మంచి రోజు చూసుకుని పార్టీని అధికారికంగా ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. పార్టీ పేరులో 'తెలంగాణ' అనే పదం తప్పనిసరిగా ఉంటుందని కవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన మొదటి ఛాయిస్ సిద్దిపేట అని, రెండో ఛాయిస్ బోధన్ అని పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ఉండదని, ప్రధాన ప్రతిపక్షంగా తామే అవుతామని కవిత ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తామే వస్తామని, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా పోటీ చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ దారిలోనే వెళ్తోందని, కొత్త తరహా రాజకీయం చేయడం లేదని విమర్శించారు. తన పార్టీ వ్యక్తుల మీద కాకుండా వ్యవస్థల మీద నడవాలన్నారు. ప్రాంతీయ పార్టీలు లీడర్ సెంట్రిక్‌గా ఉ ంటాయని.. కానీ వ్యవస్థ నిర్మాణం జరగాలని,సైద్ధాంతిక పునాది ఉండాలని అన్నారు. మహిళలను అవమానించవద్దన్నారు కవిత. వైఎస్ షర్మిలా రెడ్డి నేడు ఏపీలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఉన్నారని.. కానీ, షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం ప్రజలకు నచ్చలేదని తెలిపారు. చిరంజీవి పార్టీ పెట్టి మూసివేయలేదా అని ప్రశ్నించారు. 'నా లైన్‌లో నేను వెళ్తున్నా.. నా ప్రయత్నం నాది' అని అన్నారు. తెలంగాణ వాదమే తమ పార్టీ మొదటి లైన్ అని తేల్చిచెప్పారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కింది స్థాయి నుంచి వచ్చినవారు కేంద్ర మంత్రులు అయ్యారని చెప్పుకొచ్చారు. కొత్త తరానికి తాను పెట్టబోయే పార్టీలో అవకాశాలు ఉంటాయని కవిత పేర్కొన్నారు.

## మంత్రుల అవినీతి చిట్టా బయటపెడతాం: బండి



**హైదరాబాద్, ఫిబ్రవరి 19:** మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీల చెంపచెల్లుమనిపించామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ బరితెగించి కాంగ్రెస్‌తో కుమ్మక్కైందని విమర్శించారు. భాజపాను అడ్డుకునేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ కుమ్మక్కయ్యాయి. మజ్లిస్ కోసమే భాగ్యనగరాన్ని సీఎం రేవంత్‌రెడ్డి మూడు ముక్కలు చేశారు. రూ.2.18 లక్షల కోట్ల పెట్టుబడులు ఎక్కడికి పోయాయి. దిల్లీకి మూటలు పంపేందుకే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఒక్కో మంత్రి అవినీతి చిట్టా బయటపెడతాం. అవినీతికి సంబంధించిన ఆడియో రికార్డులు మా వద్ద ఉన్నాయి. 2029లో ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ అధికారంలో ఉండదని బండి సంజయ్ అన్నారు.




# తెలంగాణ ఇంటర్ హాల్ టికెట్లు విడుదల

**ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 19:** తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హాల్ టికెట్ల ప్రక్రియ పూర్తయింది. మార్చిలో జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించి ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థుల హాల్ టికెట్లను బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ తాజాగా విడుదల చేసింది. ఈ ఏడాది దాదాపు 9.9 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానుండటంతో, బోర్డు అన్ని ఏర్పాట్లను ముమ్మరం చేసింది. షెడ్యూల్ ప్రకారం, ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. హాల్ టికెట్లు ఇప్పటికే ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చాయి. అయితే, విద్యార్థులు నేరుగా డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయంతో పాటు, వారి సంబంధిత కళాశాల ప్రిన్సిపాళ్ల నుండి ధ్రువీకరించిన హాల్ టికెట్లను తీసుకోవాలని బోర్డు సూచించింది. విద్యార్థుల సౌకర్యార్థం వారి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకునే లింక్‌ను కూడా పంపుతున్నారు. ఈసారి సాంకేతికతను జోడిస్తూ బోర్డు కీలక మార్పులు చేసింది. విద్యార్థులు తమ పరీక్షా కేంద్రాలను సులభంగా , ఖచ్చితంగా గుర్తించడానికి వీలుగా హాల్ టికెట్లపై కోడ్ ను ముద్రించారు. దీనిని స్కాన్ చేయడం ద్వారా సెంటర్ లొకేషన్ వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు. ఒకవేళ హాల్ టికెట్‌లో పేరు, ఫోటో, సంతకం లేదా సబ్జెక్టులకు సంబంధించి ఏవైనా తప్పులు ఉంటే, వెంటనే కళాశాల ప్రిన్సిపాల్ ద్వారా బోర్డు దృష్టికి తీసుకెళ్లాలని అధికారులు హెచ్చరించారు. పరీక్షల సమయం దగ్గర పడుతుండటంతో విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. హాల్ టికెట్లు అందిన వెంటనే అన్ని వివరాలు సరిచూసుకోవడం, పరీక్షా కేంద్రాన్ని ఒక రోజు ముందే సందర్శించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని బోర్డు అధికారులు తెలిపారు. ఈ నెలాఖరు నుంచే ప్రారంభం కానున్న ఈ వార్షిక పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా వందలాది కేంద్రాలను సిద్ధం చేశారు.

# బడ్జెట్‌లో నిధులు ఇవ్వాల్సిందే!

- రెండేళ్లుగా తెలంగాణ ప్రజలను నిట్టనిలువునా మోసం చేశారు
- మహిళల 2500, రైతుబంధు 15 వేలు, పెన్షన్ల పెంపు ఏమైంది?
- హామీల అమలుపై 'హస్తం' సర్కార్‌కు కేటీఆర్ అల్టిమేటం
- సీఎం రేవంత్‌కు ఘాటైన లేఖ



**హైదరాబాద్, ఫిబ్రవరి 19:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సగం కాలం పూర్తవుతున్నా, ఆరు గ్యారెంటీలతో సహా ఎన్నికల వేళ ఇచ్చిన 420 హామీల్లో 5 శాతం కూడా అమలు చేయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. త్వరలో ప్రవేశపెట్టనున్న 2026-27 బడ్జెట్‌లోనైనా ఈ హామీల అమలుకు అవసరమైన పూర్తి నిధులను కేటాయించి, ప్రభుత్వం తన నిజాయితీని చాటుకోవాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన గురువారం ఒక బహిరంగ లేఖ రాశారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు ప్రజలకు 'బాకీ కార్డులు' మిగిల్చిందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. "నాడు పీసీసీ అధ్యక్షుడిగా తొలి కేబినెట్‌లోనే ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామన్న హామీ ఏమైంది? గడిచిన 25 నెలల్లో ఒక్క మహిళకైనా మహాలక్ష్మి పథకం కింద 2500 రూపాయలు అందాయా?" అని ప్రశ్నించారు. పెన్షన్లను 4 వేలకు పెంచుతామన్న హామీ, కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం వంటి వాగ్దానాలను అమలు చేయకపోవడం ఆడబిడ్డలను వంచించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణను దేశానికే ధాన్యాగారంగా మార్చిన కేసీఆర్ హయాంలోని రైతుబంధును 15 వేలకు పెంచుతామని చెప్పి, ఇప్పుడు పాత బకాయిలు కూడా చెల్లించకుండా అన్నదాతలకు కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచిందని కేటీఆర్ మండిపడ్డారు. రైతులు, కౌలు రైతులు, రైతు కూలీల ఖాతాల్లో వెంటనే నిధులు జమ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రెండేళ్లలో 2 లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి వంటి హామీలు గంగలో కలిశాయని, జాబ్ క్యాలెండర్ పేరుతో యువత గొంతు కోశారని విమర్శించారు. ప్రజాపాలన పేరిట అటెన్షన్ డైవర్ట్ చేసే కుట్రలను తెలంగాణ సమాజం గమనిస్తోందని కేటీఆర్ హెచ్చరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. "ఈ బడ్జెట్‌లోనైనా ఇచ్చిన ప్రతి హామీకి లెక్కగట్టి నిధులు కేటాయించాలి. లేనిపక్షంలో తెలంగాణ సమాజం ఓపిక పట్టే ప్రసక్తే లేదు. ప్రభుత్వంపై ప్రజల తరపున ఒత్తిడి పెంచి, మోసకారి కాంగ్రెస్‌ను అసెంబ్లీ లోపల, బయటా నిలదీస్తాం" అని కేటీఆర్ తన లేఖలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పోలీసులూ తస్మాత్ జాగ్రత్త

**వచ్చేది మా ప్రభుత్వమే!**

- బలం లేని చోట కాంగ్రెస్ ఎలా గెలుస్తుంది? రేవంత్ సమాధానమివ్వాలి
- ఆదిలాబాద్ జైలులో బాల్క సుమన్‌కు పరామర్శ..
- సర్కార్ అరాచకాలపై నిప్పులు



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 19:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, ప్రజాతీర్పును కాలరాస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదిలాబాద్ జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను గురువారం పరామర్శించిన ఆయన, అనంతరం జైలు వెలుపల మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంపై, పోలీసు అధికారులపై నిప్పులు చెరిగారు. క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ (14/22) ఉన్నప్పటికీ, మంత్రి వివేక్ వెంకటస్వామి అండతో కాంగ్రెస్ అరాచకాలకు పాల్పడిందని ఆరోపించారు. చైర్మన్ ఎన్నిక జరగకుండా పోలీసులే బందోబస్తు లేకుండా చేశారని, దళిత, గిరిజన మహిళా కౌన్సిలర్లపై దాడులు జరుగుతుంటే అధికారులు ప్రేక్షక పాత్ర వహించారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులపైనే దాడులు చేసి, రివర్స్‌లో బాల్క సుమన్‌పై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పోలీసులకు సీరియస్ వార్నింగ్**

కొందరు పోలీసు అధికారులు పోస్టింగ్‌ల కోసం కాంగ్రెస్ నేతలకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని హరీష్ రావు విమర్శించారు. "వినాశకాలే విపరీత బుద్ధి.. పోలీసులూ తస్మాత్ జాగ్రత్త! రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే, అప్పుడు ప్రతి ఒక్కరి లెక్కా తేలుస్తాం, ఎవరినీ వదిలిపెట్టం" అని ఆయన హెచ్చరించారు. జనగామ, ఇబ్రహీంపట్నం, ఆమనగల్‌లో కూడా బలవంతంగా ఓటింగ్ అడ్డుకున్నారని, రాహుల్ గాంధీ చెప్పే రాజ్యాంగం ఇదేనా? అని నిలదీశారు.

**గవర్నర్ జోక్యం చేసుకోవాలి**

రాష్ట్రంలో జరుగుతున్న ఈ అరాచక పర్వంపై గవర్నర్ స్పందించి, క్యాతన్‌పల్లి ఘటనపై నివేదిక తెప్పించుకోవాలని హరీష్ రావు కోరారు. బాల్క సుమన్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని, అధికార అహంకారంతో వ్యవహరిస్తున్న వారికి కాలమే సమాధానం చెబుతుందని పేర్కొన్నారు. ఈ పరామర్శలో హరీష్ రావుతో పాటు ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, మాజీ మంత్రి జోగు రామన్న తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేట బస్టాండ్‌లో భారీ చోరీ

- బస్సు ఎక్కుతున్న మహిళ బ్యాగులో బంగారం చోరీ
- ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు



**సంగారెడ్డి, ఫిబ్రవరి 19:** సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో పట్టపగలే భారీ చోరీ జరిగింది. ఓ శుభకార్యానికి వెళ్తున్న వృద్ధురాలిని లక్ష్యంగా చేసుకున్న దుండగులు.. ఆమె బ్యాగులోని 16 తులాల బంగారాన్ని అత్యంత చాకచక్యంగా అపహరించారు. అల్లాదుర్గానికి చెందిన చెగురి లక్ష్మి అనే వృద్ధురాలు.. హైదరాబాద్‌లోని తన మేనకోడలి కుమారుడి వివాహానికి హాజరయ్యేందుకు బయలుదేరింది. క్రమంలో అల్లాదుర్గం నుంచి జోగిపేట బస్టాండ్‌కు చేరుకున్న ఆమె.. అక్కడ దిగి, తన బంధువుతో కలిసి హైదరాబాద్ వెళ్లే మరో బస్సు ఎక్కేందుకు సిద్ధమైంది. అయితే బస్సు ఎక్కుతున్న సమయంలో ప్రయాణికుల రద్దీని అదునుగా చేసుకున్న గుర్తు తెలియని దుండగుడు.. ఆమె వద్ద ఉన్న బ్యాగు నుంచి 16 తులాల బంగారు ఆభరణాలను దొంగిలించి పరారయ్యాడు. ఈ భారీ చోరీ ఘటన స్థానికంగా కలకలం రేపింది. చోరీకి పాల్పడిన వ్యక్తిని గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. బంగారం పోయిందని గుర్తించిన బాధితురాలు.. కన్నీరుమున్నీరుగా విలపిస్తూ జోగిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బస్టాండ్ ఆవరణ, పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నారు. అనుమానిత వ్యక్తుల కదలికల ఆధారంగా నిందితుడిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. బస్టాండ్‌లు, రద్దీ ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ముఖ్యంగా విలువైన వస్తువులు తీసుకెళ్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. నిందితుడిని త్వరగా గుర్తించి బంగారాన్ని స్వాధీనం చేసుకుంటామని పోలీసులు తెలిపారు.

# ఏప్రిల్ నుంచి పలు రాష్ట్రాల్లో ఎన్నికల సవరణ

**సర్ ప్రక్రియపై ఆయా రాష్ట్రాలకు ఈసీ ఆదేశం**




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏప్రిల్ నుంచి దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితాను పక్కాగా రూపొందించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నద్ధమవుతోంది. ఈ మేరకు పలు రాష్ట్రాలప్రధాన ఎన్నికల అధికారులకు అత్యవసరంగా లేఖలు రాసింది. ఏప్రిల్ నుంచి ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ ప్రక్రియ ద్వారా ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదును అత్యంత పారదర్శకంగా నిర్వహించనున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం మొత్తం 20కి పైగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఈ ఆదేశాలు జారీ చేసింది. వాటిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీ, పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ / కాశ్మీర్, లడఖ్, కర్ణాటక, ఒడిశా, జార్ఖండ్, సిక్కిం, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, త్రిపుర, మహారాష్ట్ర, దాద్రా నగర్ హవేలీ, డామన్ డయ్యూ ఉన్నాయి. సర్ కార్యక్రమానికి సంబంధించి సన్నాహక పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఆయా రాష్ట్రాల అధికారులు చర్యలు చేపట్టాలని సూచించింది. 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లో అధికారులు వీలైనంత త్వరగా సన్నాహకాలను పూర్తి చేసి, ఏప్రిల్ 2026 నుంచి ప్రారంభమయ్యే ఎఫ్ఐఆర్ సజావుగా జరిగేలా చూడాలని దిశానిర్దేశం చేసింది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక







# శివాజీతత్వం కులమతాలకు అతీతం

- బాలానగర్ చౌరస్తాలో శివాజీ విగ్రహ ఆవిష్కరణ
- ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్
- నేటి యువతకు శివాజీ పోరాటపటిమ స్ఫూర్తిదాయకం

**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 19 (మనసులో మాట):**

చత్రపతి శివాజీ మహారాజ్ తత్వం కుల, మత, ప్రాంతాలకు అతీతమైనదని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. శివాజీ జయంతిని పురస్కరించుకుని బాలానగర్ కు చెందిన జై శ్రీరామ్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో బాలానగర్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. భారతదేశ చరిత్రలో హిందూ ధర్మ పరిరక్షణ కోసం చత్రపతి శివాజీ చేసిన ధైర్యవంతమైన పోరాటం, సాహసం నేటి యువతకు గొప్ప స్ఫూర్తినిస్తాయని కొనియాడారు. ధర్మం కోసం ఆయన చేసిన పోరాటాలు అజరామరమని గుర్తుచేశారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, పులి శివకుమార్ గౌడ్, మాదిరెడ్డి యుగేందర్ రెడ్డి, ఆకుల నరేందర్ ముదిరాజ్ పాల్గొన్నారు. వీరితో పాటు పుష్ప రెడ్డి, పులి శ్రీకాంత్ పటేల్, గోపిశెట్టి రాఘవేందర్, సతీష్ గౌడ్, శివ చౌదరి, జై శ్రీరామ్ జేఏసీ సభ్యులు తదితరులు పాల్గొని వేడుకలను జయప్రదం చేశారు.

# విదేశీ ఉన్నత విద్యపై విద్యార్థినులకు అవగాహన

- ఐఈఎల్టీఎస్ శిక్షణతో అంతర్జాతీయ అవకాశాలు
- బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు శిక్షణ
- నైపుణ్యాభివృద్ధిపై నిపుణుల మార్గదర్శనం




**గజ్వేల్, ఫిబ్రవరి 19 (మనసులో మాట):**

గజ్వేల్ లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఐఈఎల్టీఎస్ (ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టెస్టింగ్ సిస్టమ్), విదేశీ ఉన్నత విద్యావకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం ప్రోత్సాహంతో బీసీ స్టడీ సర్కిల్, గ్లోబల్ ఎడ్యుకేషన్ కన్సల్టెంట్స్ ఫోరం, ప్లేస్‌మెంట్ సెల్, టీఎస్‌కేసీ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. ఈ సందర్భంగా అనిత అబ్రహం మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సమర్థవంతమైన భావవ్యక్తీకరణ నైపుణ్యాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కమల క్రిస్టియాన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి అవకాశాలను సాధించాలంటే భాషా ప్రావీణ్యంతో పాటు సమగ్ర నైపుణ్యాలు అవసరమని వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ పీ. కృష్ణ దయాసాగర్ హాజరయ్యారు. రిసోర్స్ పర్సన్స్ ఇర్ఫాన్ ఖాన్, సమిరన్ రాయ్ లు ఐఈఎల్టీఎస్ పరీక్ష ఉద్దేశ్యం, ప్రాముఖ్యత, విదేశీ విద్య సాధించే విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ శోభారాణి, డాక్టర్ శ్రీలత, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ ఎం.ఎం. లక్ష్మి మాట్లాడుతూ.. వారం రోజుల పాటు జరగనున్న ఈ శిక్షణను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు మహమ్మద్ అన్వర్, స్వర్ణ, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

# బల్దియాపై గులాబీ జెండా ఎగరేస్తాం



- ఘనంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు
- జీహెచ్ఎంసీ ఎన్నికల్లో అన్ని స్థానాలు బీఆర్ఎస్ వశం
- మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతరెడ్డి ధీమా

**చందానగర్, ఫిబ్రవరి 19 (మనసులో మాట):**

కూకట్‌పల్లి హ్యాట్రిక్ ఎమ్మెల్యే, శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలను చందానగర్‌లో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అభిమానుల కోలాహలం మధ్య నవతరెడ్డి కేక్ కట్ చేసి, ఎమ్మెల్యే కృష్ణారావుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బొబ్బ నవతరెడ్డి మాట్లాడుతూ.. మాధవరం కృష్ణారావు లాంటి అనుభవజ్ఞుడైన నాయకుడి మార్గదర్శకత్వంలో శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. కృష్ణారావు సమర్థవంతమైన నాయకత్వంలో, కార్యకర్తల కృషితో రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లను కైవసం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో గులాబీ పార్టీ సత్తా చాటేలా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు

కార్యక్రమం అనంతరం వేడుకలకు విచ్చేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కోసం నిర్వాహకులు భారీ ఎత్తున భోజన ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకల్లో నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల ముఖ్య నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళలు, యువజన విభాగం నేతలు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రాంపూర్‌లో అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు

- దుర్గమ్మ, ఎల్లమ్మకు ఘనంగా బోనాల ఊరేగింపు
- శివసత్తుల పూనకాలు, డప్పు చప్పుళ్లతో మారుమోగిన వీధులు
- గ్రామం సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి మొక్కులు



**కొల్చారం, ఫిబ్రవరి 20 (మనసులో మాట):**

కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో పెద్దమ్మతల్లి ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో భాగంగా మొదటి రోజు దుర్గమ్మ తల్లి, ఎల్లమ్మతల్లికి బోనాల ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. "దుర్గమ్మ చల్లగా చూడమ్మా" అంటూ భక్తులు చేసిన నినాదాలు, శివసత్తుల ఆటపాటలు, డప్పు చప్పుళ్లతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. సర్పంచ్ సంగమేశ్వర్ ఊరేగింపులో పాల్గొని ఆలయాల వద్ద ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలు, రైతులు అమ్మవారి దయతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. మరో రెండు రోజుల పాటు ఈ బోనాల ఉత్సవాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఊరేగింపు పొడవునా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీశైలం, సీనియర్ నాయకులు జంగిటి పోచయ్య, జంగిడి కృష్ణ, ఆకుల మధు, కుమ్మరి మల్లేశం పాల్గొన్నారు. వీరితో పాటు రవి, ప్రశాంత్, అనిల్, గురు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణికి ఘన సన్మానం

**బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం**

**చేతి వృత్తుల వారికి అండగా ఉంటామని వెల్లడి**

**బీసీ సంక్షేమ సంఘం నేతల విన్నపం**



**గొల్లపెల్లి, ఫిబ్రవరి 19 (మనసులో మాట):**

జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన సమిండ్ల వాణి శ్రీనివాస్ దంపతులను బీసీ సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలో గురువారం ఘనంగా సన్మానించారు. బీసీల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ, వారి అభివృద్ధికి తోడ్పడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ.. బీసీల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ముఖ్యంగా చేతి వృత్తుల వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని, బీసీలకు తగిన న్యాయం చేయాలని విన్నవించారు. దీనిపై మున్సిపల్ చైర్ పర్సన్ వాణి స్పందిస్తూ.. చేతి వృత్తుల వారిని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. స్వయం ఉపాధి కార్యక్రమాలపై దృష్టి సారించి బీసీ వర్గాల ఆర్థిక ఉన్నతికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుప్పాల శ్రీనివాస్, రాపర్తి రవి, జనార్ధన్, బండి సత్యం పాల్గొన్నారు. వీరితో పాటు బేతి సత్యనారాయణ, ద్యావనపెల్లి శంకర్, కార్తీక్ తదితరులు హాజరై చైర్ పర్సన్ ను అభినందించారు.

# శివాజీ స్ఫూర్తితో హిందువులంతా సంఘటితమవ్వాలి

**హిందూ సమాజం ఏకం కావాలని ప్రదీప్ కుమార్ పిలుపు**

**జూలపల్లిలో ఘనంగా శివాజీ మహరాజ్ జయంతి**

**శివాజీ బాటలోనే నరేంద్ర మోదీ పాలన**



**జూలపల్లి, ఫిబ్రవరి 19 (మనసులో మాట):**

హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహరాజ్ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, దేశభక్తి నేటి తరానికి ఆదర్శమని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు అమరగాని ప్రదీప్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. జూలపల్లి మండల కేంద్రంలోని యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ లో మల్లెత్తుల అంజి యాదవ్ ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రదీప్ కుమార్, శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులాలకు అతీతంగా హిందువులంతా ఏకం కావాలని, హిందుత్వమే ఈ దేశం యొక్క ఆత్మ అని స్పష్టం చేశారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం, స్వరాజ్య స్థాపన కోసం శివాజీ మహరాజ్ చేసిన అసమానమైన పోరాటం హిందువుల ఆత్మాభిమానాన్ని నిలబెట్టిందని కొనియాడారు. శివాజీ చూపిన బాటలోనే నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినవ ఛత్రపతిలా పరిపాలన సాగిస్తున్నారని ప్రశంసించారు. దేశాన్ని ప్రపంచంలోనే గురు స్థానంలో నిలబెట్టేందుకు ప్రతి హిందువు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మెరుగు రమేష్, యాదవ సంఘం అధ్యక్షులు కొమ్మా ఐలయ్య, మల్లెత్తుల నరసయ్య, మల్లెత్తుల కనకయ్య పాల్గొన్నారు. వీరితో పాటు దాడి రవీందర్, పెద్దల్ల ఐలయ్య, మల్లెత్తుల ఆంజనేయులు, మారం వెంకటరమణ, మారం ఐలయ్య, మెండే రాజయ్య, ఆవుల ఐలయ్య, కాల్వ రాములు, బాలయ్య, కొమురయ్య, మల్లేశం వంటి పలువురు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జూలపల్లిలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, బహుమతుల ప్రధానం**

**కులాలకు అతీతంగా హిందువులంతా ఏకం కావాలి**

**బీజేపీ మండల అధ్యక్షుడు కొప్పుల మహేష్ పిలుపు**

**జూలపల్లి, ఫిబ్రవరి 19 (మనసులో మాట):**



జూలపల్లి మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను బీజేపీ మండల అధ్యక్షుడు, ఉపసర్పంచ్ కొప్పుల మహేష్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శివాజీ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. నేటి తరం విద్యార్థులకు శివాజీ మహరాజ్ ఆశయాలను వివరించాలనే ఉద్దేశంతో ఈ పోటీలు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కొప్పుల మహేష్ మాట్లాడుతూ.. కులాలకతీతంగా హిందువులంతా సంఘటితం కావాలని కోరారు. హిందుత్వమే ఈ దేశపు ఆత్మ అని, శివాజీ చూపిన బాటలో నడిచి భారతదేశాన్ని ప్రపంచంలోనే గురు స్థానంలో నిలబెట్టేందుకు ప్రతి హిందువు కృషి చేయాలని ఆకాంక్షించారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం, స్వరాజ్య స్థాపన కోసం శివాజీ మహరాజ్ చేసిన అలుపెరగని పోరాటం హిందువుల ఆత్మాభిమానాన్ని నిలబెట్టిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మల్లేశం, పాతకుల అనిల్, రాజయ్య, లచ్చయ్య, సురేష్ పాల్గొన్నారు. వీరితో పాటు స్థానిక నాయకులు, యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివాజీ మహరాజ్ చిత్రపటానికి నివాళులర్పించారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# రాజ్యసభ స్థానాలు బీసీలకే కేటాయించాలి

**కాంగ్రెస్ ప్రభుత్వానికి టీఆర్పి నాయకుడు బొంగు వెంకటేష్ గౌడ్ డిమాండ్**

**సామాజిక న్యాయం చేతల్లో చూపాలని ఏఐసీసీకి సవాల్**

**అగ్రవర్ణాలకు ఇస్తే నడిబజార్లో దోషిగా నిలబెడతామని హెచ్చరిక**



**ఎల్బీనగర్, ఫిబ్రవరి 19 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్రం నుండి ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల్లో బీసీలకే అవకాశం కల్పించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పి) రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి, ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ బొంగు వెంకటేష్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు. బీసీల జనాభా దామాషా ప్రకారం వారికి చట్టసభల్లో సముచిత స్థానం దక్కాలని ఆయన ఆకాంక్షించారు.

### మాటల్లో కాదు.. చేతల్లో సామాజిక న్యాయం

అనునిత్యం ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక న్యాయం, కులగణన అంటూ రాజ్యాంగాన్ని చేత పట్టుకుని మాట్లాడుతున్నారని ఆయన గుర్తుచేశారు. పూలే, అంబేద్కర్ ఆశయాలతో నడుస్తున్నామని చెబుతున్న ప్రభుత్వ మాటలకు గీటురాయిగా పెద్దల సభలోకి బీసీలను పంపాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలన అని చెబుతున్న రేవంత్ రెడ్డి సర్కార్.. రాష్ట్రంలో అత్యధికంగా 65 శాతం ఉన్న బీసీలకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడే నిజమైన న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.

### అగ్రవర్ణాలకు కేటాయిస్తే సహించేది లేదు

ఖాళీగా ఉన్న ఈ రాజ్యసభ స్థానాలను మళ్లీ రెడ్డి, వెలమ, కమ్మ సామాజిక వర్గాలకు కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీని నడి బజార్లో దోషిగా నిలబెడతామని వెంకటేష్ గౌడ్ హెచ్చరించారు. అదే జరిగితే కాంగ్రెస్ పార్టీపై సామాజిక హంతకులుగా ముద్ర వేస్తామని తేల్చిచెప్పారు. తెలంగాణలో తరతరాలుగా అగ్రకుల దొరల చేతుల్లో బీసీలు తీవ్రంగా మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ప్రతి అవకాశంలో, అన్ని రంగాల్లో బీసీల హక్కుల సాధన కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# శివాజీ దేశభక్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలి

**భారీ ర్యాలీతో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు**

**ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**



**ఎల్బీనగర్, ఫిబ్రవరి 19 (మనసులో మాట):**

హిందూ స్వరాజ్య స్థాపకుడు, ధైర్యసాహసాల ప్రతీక అయిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఎల్బీనగర్ నియోజకవర్గంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. మాన్సూరాబాద్ డివిజన్ జడ్జెస్ కాలనీలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యువకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించిన ఆయన, అనంతరం జడ్జెస్ కాలనీలోని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇదే వేదికపై స్థానికుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే తన చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు.

### పరాక్రమం, ధర్మనిరత పాలనే శ్రీరామరక్ష

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ అప్పట్లోనే ప్రజాహిత పరిపాలనకు ఆదర్శప్రాయుడిగా నిలిచారని కొనియాడారు. ఆయన అచంచలమైన దేశభక్తి, అలుపెరగని పరాక్రమం, ధర్మబద్ధమైన పాలనా విధానాలను నేటి యువత తప్పక ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రతి భారతీయుడు శివాజీ చూపిన సన్మార్గంలో నడుచుకుంటూ సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ పర్వదినం సందర్భంగా ఆయన ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, బీఆర్ఎస్ మాన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, మాజీ అధ్యక్షుడు పోచబోయిన జగదీష్ యాదవ్, జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జక్కిడి రఘువీర్ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు పలువురు సీనియర్ నాయకులు, జడ్జెస్ కాలనీ అధ్యక్షుడు, సంక్షేమ సంఘం సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# సబ్బండ వర్గాలను ఏకం చేసిన బహుజన చక్రవర్తి శివాజీ

- శివాజీ మహారాజ్ కేవలం ఒక మతానికి పరిమితం కారు
- సామాజిక న్యాయం, ఆత్మగౌరవానికి ఆయన ప్రతీక
- ఘనంగా సీపీఐ ఆధ్వర్యంలో ఛత్రపతి జయంతి వేడుకలు

**రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 19 (మనసులో మాట):**

ఛత్రపతి శివాజీ మహారాజ్ కేవలం ఒక మతానికి చెందిన వ్యక్తి కాదని, ఆయన అణగారిన వర్గాల ఆశాజ్యోతి, బహుజనుల చక్రవర్తి అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి స్పష్టం చేశారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలం రావి నారాయణ రెడ్డి కాలనీ ఫేజ్ 3లో సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో గురువారం శివాజీ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా హాజరైన నాయకులు శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

### కుల వివక్షపై నాడే పోరాటం

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అసమానతలు నిండిన కుల వ్యవస్థలో బందీలైన ప్రజలను చేరదీసి శివాజీ జాతీయ భావనను రగిలించారని కొనియాడారు. విశాల సామ్రాజ్యాన్ని జయించి రాజ్యాధికారం సాధించిన బహుజన చక్రవర్తిని నాడు అగ్రవర్ణాలు శూద్రుడనే నెపంతో రాజుగా గుర్తించడానికి నిరాకరించాయన్నారు. అదే తరహా భావజాలం నేడు బహుజనులైన బీసీలను, మూలవాసులైన ముస్లింలను విడదీసేందుకు, మత విద్వేషాలు రగిలించేందుకు శివాజీని ముందు పెట్టుకోవడం ఈ దేశ పాలిట పెద్ద విషాదం అని ఆవేదన వ్యక్తం చేశారు. శివాజీని కేవలం ఒక మతం చట్రంలో బంధించి ఆయన విరాట్ స్వరూపాన్ని కుంచితం చేయడం ఆయనకు చేసే పరాభవం అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### అన్ని వర్గాలకు పెద్దపీట వేసిన గొప్ప పాలకుడు

సబ్బండ వర్గాలను ఏకం చేసి రాజ్యాధికారం సాధించిన సార్వభౌముడు శివాజీ అని నాయకులు ప్రశంసించారు. తన ప్రాణరక్షణ బాధ్యతను ముస్లిం వర్గానికి చెందిన మదారీ మెహతర్‌కు, అత్యంత కీలకమైన గూఢచారి వ్యవస్థను దళితులకు, వీర సైన్యాన్ని పేద రైతు బిడ్డలకు అప్పగించిన గొప్ప సామాజిక విప్లవకారుడు అని గుర్తుచేశారు. ఆయన పోరాటం మతం మీద కాదని, అణచివేత మీద సాగిందన్నారు. శివాజీ అంటే కాషాయం కాదని, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, అజేయమైన ప్రజాస్వామ్య శక్తి అని ఉద్ఘాటించారు. చరిత్ర తెలియని కొందరు మతాల మధ్య చిచ్చుపెట్టే కుట్రలను మేధావులు, విద్యావంతులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సీపీఐ మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, బాలాపూర్ మండల కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, బీవోసీ జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్ పాల్గొన్నారు. వీరితో పాటు వామపక్ష నాయకులు కాటి అరుణ, మధు, యేశాలి నర్సింహా, సైదులు ముదిరాజ్, నవనీత, పెరాల గోపి, యాదగిరి, రాఘవేంద్ర, సుధాకర్, దేవమ్మ, నిరంజన్, పాండు, వీణ, నీలా, కావేరి తదితరులు హాజరయ్యారు.

# నూతన సర్పంచులకు శిక్షణ తరగతులు ప్రారంభం

- పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించనున్న ప్రభుత్వం
- ఐదు విడతలుగా పెద్దపల్లిలో శిక్షణా శిబిరాలు
- పాలనపై అవగాహన కల్పించేందుకు అధికారుల కరదీపికలు



**జూలపల్లి, ఫిబ్రవరి 19 (మనసులో మాట):**

గ్రామ పంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, పాలకవర్గాలకు పల్లె పాలనపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా పంచాయతీరాజ్ చట్టంలోని ముఖ్యాంశాలను వారికి వివరించేందుకు ఈ నెల 19 నుంచి 24 వరకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రంలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఈ కార్యక్రమాలను పంచాయతీ అధికారులు పకడ్బందీగా ఏర్పాటు చేశారు. ఈ శిక్షణను ఐదు రోజుల పాటు ఐదు విడతలుగా నిర్వహించనున్నారు. అందరికీ ఒకేసారి కాకుండా వంద మందిని ఒక బ్యాచ్‌గా విభజించి తరగతులు బోధించనున్నారు. గ్రామాల పరిపాలనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిధుల వినియోగం, పల్లె ప్రగతి వంటి కీలక అంశాలపై అధికారులు అవగాహన కల్పిస్తారు. సర్పంచులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేలా ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడనుంది. ఈ కార్యక్రమం కోసం అధికారులు ప్రత్యేకంగా కరదీపికలను రూపొందించారు. పాలనలో ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేసుకునేందుకు ఇవి దోహదపడతాయి. ప్రతి సర్పంచ్ విధిగా ఈ శిక్షణలో పాల్గొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని అధికారులు కోరుతున్నారు. నూతన పాలకవర్గాలు ఉత్సాహంగా ఈ శిక్షణకు తరలివచ్చేలా మండల స్థాయి అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.



# మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ కు ఘన సన్మానం

- ప్రెస్ క్లబ్ అధ్యక్షుడి నుండి వైస్ చైర్మన్ స్థాయికి
- మెదక్ మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ప్రథమంగా తీర్చిదిద్దే లక్ష్యం
- జర్నలిస్టు మిత్రుల ఆధ్వర్యంలో ఘన సత్కారం

**మెదక్ టౌన్, ఫిబ్రవరి 19 (మనసులో మాట):**

మెదక్ పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దొంతి నరేష్ గౌడ్ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అఖండ విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థిగా 15వ వార్డు నుంచి ఆయన, 14వ వార్డు నుంచి ఆయన మాతృమూర్తి దొంతి లక్ష్మి విజయం సాధించడం విశేషం. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న నరేష్ గౌడ్ సేవలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ, ఆయనను మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో మెదక్ ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నరేష్ గౌడ్ మాట్లాడుతూ.. తనకు ఈ గౌరవం దక్కడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అటు ప్రెస్ క్లబ్ సమస్యలతో పాటు ఇటు వార్డు సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. మెదక్ మున్సిపాలిటీని తెలంగాణలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి కూడా పెద్దపీట వేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శంకర్, దాయల్ చారి, నాగరాజ్ పాల్గొన్నారు. వీరితో పాటు కిషన్, ప్రకాష్, సంగమేశ్వర్, గోపాల్ గౌడ్, రామకృష్ణ, పరశురాం, రాజశేఖర్ హాజరయ్యారు. రియాజ్, రాజా గౌడ్, సురేందర్ రెడ్డి, సుభాష్, కార్తీక్, శ్రీహరి, జనార్దన్, మల్లికార్జున్, రహమత్, గిరి, లక్ష్మణ్ తదితరులు పాల్గొని నరేష్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు.



# ఆధ్యాత్మిక పరిశుద్ధతే రంజాన్ లక్ష్యం



## ఆధ్యాత్మికత, సేవా భావంతో రంజాన్ మాసాన్ని గడపాలి

## పేదలకు ఆహారం, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే అత్యున్నతమైన పూజ

## దర్బార్ వద్ద జరిగే నిరంతర 'లంగర్' సేవలో భక్తులు పాల్గొనాలి

## అతా మహమ్మద్ ఖ్వాజా నిజాముద్దీన్ షా తాజ్ ఖాదరీ






**గుంటూరు (మనసులో మాట) :**

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు, భక్తులకు ఏ.ఏ.బి.ఎస్.టి.ఏ దర్బార్ నిర్వాహకులు అతా మహమ్మద్ ఖ్వాజా నిజాముద్దీన్ షా తాజ్ ఖాదరీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పీర్ ఓ ముర్షిద్ హజ్రత్ సూఫీ మహమ్మద్ అతవుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా పవిత్ర ఆశీస్సులతో, అతా మహమ్మద్ ఖ్వాజా నిజాముద్దీన్ షా తాజ్ ఖాదరీ ఆధ్వర్యంలో ఈ ఏడాది రంజాన్ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సూఫీ సంప్రదాయంలో రంజాన్ కేవలం ఉపవాస దీక్షలకే పరిమితం కాదని, అది ఆత్మ నియంత్రణకు, అల్లాహ్ స్మరణకు అంకితమైన పవిత్ర కాలమని పేర్కొన్నారు. మనిషి తనలోని అహంకారాన్ని వీడి వినయాన్ని అలవర్చుకోవాలని, అజ్ఞానమనే చీకటి నుంచి దైవిక వెలుగు వైపు ప్రయాణించడమే ఈ మాసం యొక్క నిజమైన ఉద్దేశమని వివరించారు.

### దర్బార్ వద్ద నిరంతర 'లంగర్' సేవ

మానవ సేవయే మాధవ సేవ అనే సంకల్పంతో.. రమజాన్ మాసం అంతటా జంపానిలోని దర్బార్ వద్ద కులమతాలకు అతీతంగా ప్రజలందరికీ ఉచిత లంగర్ సేవ (అన్నదానం) ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పేదలకు ఆహారం అందించడం, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే అత్యున్నతమైన పూజ అని, ఈ సేవలో భక్తులందరూ పాల్గొని పుణ్యఫలాన్ని పొందాలని కోరారు.

### సోదర భావాన్ని బలపరచాలి

ప్రతి ముస్లిం సోదరుడు నిష్టతో ఉపవాస దీక్షలు పాటిస్తూ, నమాజ్, ఖురాన్ పారాయణం, దానధర్మాల్లో నిమగ్నం కావాలని సూచించారు. ఈ పవిత్ర నెల అందరి హృదయాలను పరిశుభ్రం చేసి, సమాజంలో సోదరభావాన్ని మరింత బలపరచాలని వారు ఆకాంక్షించారు. లోకమంతా శాంతి సౌభాగ్యాలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు.





# శివాజీ జీవితం యువతకు ఆదర్శం

- ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఘనంగా జయంతి వేడుకలు
- పాల్గొన్న బీజేపీ, వీహెచ్ పీ ముఖ్య నాయకులు
- శివాజీ వేషధారణలో ఆకట్టుకున్న బాలుడు పవన్ రిత్విక్

**ఎల్బీనగర్, ఫిబ్రవరి 19 (మనసులో మాట):**

ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని మన్సూరాబాద్, హయత్ నగర్, బీఎన్ రెడ్డి నగర్, వనస్థలిపురం డివిజన్లలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు అట్టహాసంగా జరిగాయి. శివం హిల్స్ కాలనీ, జడ్జెస్ కాలనీ, సహారా రోడ్డు, శివాజీ చౌరస్తా, శ్రీపురం కాలనీల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో నాయకులు శివాజీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



### స్వరాజ్య స్థాపకుడు శివాజీ

హిందూ స్వరాజ్య స్థాపన కోసం శివాజీ మహారాజ్ చేసిన పోరాటాలు, చూపిన అచంచల ధైర్యం భారత చరిత్రలో చిరస్మరణీయమని నాయకులు కొనియాడారు. ఆయన జీవిత చరిత్ర నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ధర్మ పరిరక్షణలో ఆయన చూపిన మార్గంలో నడవడం ప్రతి భారతీయుడి కర్తవ్యమని గుర్తుచేశారు. ఈ వేడుకల్లో హయత్ నగర్ ఆర్టీసీ కాలనీకి చెందిన పవన్ రిత్విక్ అనే బాలుడు అచ్చం శివాజీ వేషధారణలో వచ్చి అందరినీ ఆకర్షించాడు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, వీహెచ్ పీ నాయకుడు రావినూతల శశిధర్ హాజరయ్యారు. వీరితో పాటు బీజేపీ రాష్ట్ర నాయకులు కళ్లెం రవీందర్ రెడ్డి, కొత్త రవీందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, వివిధ కాలనీల అధ్యక్షులు కళ్ళెం శంకర్ రెడ్డి, యాస శ్యాంసుందర్ రెడ్డి, ఇతర నాయకులు, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొని వేడుకలను జయప్రదం చేశారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

"దేశ భాషలందు తెలుగు లెస్స" అని శ్రీకృష్ణదేవరాయలు కొనియాడినా, "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని పాశ్చాత్యులు ప్రశంసించినా.. నేడు మన మాతృభాష స్వరాష్ట్రంలోనే పరాయికరణకు గురవుతోంది. తేట తెలుగులో భావప్రకటనా స్వతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేడు ప్రతి తెలుగువాడిపై ఉంది. దురదృష్టవశాత్తూ, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు భాష పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. పత్రికల్లో ఆంగ్ల పదాల వినియోగం పెరిగిపోయింది. కొన్ని పదాలకు తెలుగు అర్థాలు వెతుక్కోవాల్సిన పరిస్థితి దాపురించింది. సగం తెలుగు, సగం ఆంగ్లంలో మాట్లాడటానికి అలవాటు పడ్డ నేటి తరం, స్వచ్ఛమైన తెలుగును అర్థం చేసుకునే స్థితిలో కూడా లేదు.

ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి: ఎం. విజయభాస్కర్ (మనసులో మాట)



# మా తెలుగు భాషకి మల్లె పూదండ

## మాతృభాషా పరిరక్షణ మనందరి బాధ్యత

భాష అనేది కేవలం సంభాషణకు సాధనం మాత్రమే కాదు, అది ఒక జాతి సంస్కృతికి, చరిత్రకు ప్రతిబింబం. మాతృభాషను ప్రోత్సహించడం వల్ల భాషా వైవిధ్యం, బహుభాషా విద్య అభివృద్ధి చెందుతాయని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మేడవరపు రంగనాయకులు వ్యాఖ్యానించారు. ప్రతిఒక్కరూ మాతృభాషపట్ల అమితమైన గౌరవం, ప్రేమ ఉండాలని, మాతృ మూర్తిని, మాతృ భాష ను ఎప్పటికీ మరువకూడదని రంగనాయకులు స్పష్టం చేశారు.

### కార్యాలయాల్లో ఆంగ్ల పైత్యం

ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యక్రమాలు తెలుగులో జరగకపోవడం, న్యాయస్థానాల్లో తీర్పులు తెలుగులో వెలువడకపోవడం వల్ల సామాన్యుడు పరాయివాడిని ఆశ్రయించక తప్పడం లేదు.

### సాహిత్యానికి దూరం

మన ఇతిహాసాలు, చారిత్రక గ్రంథాలు చదవకపోవడం వల్ల భాషా ప్రాధాన్యత క్రమక్రమంగా తగ్గుతోంది.

ప్రతి ఏటా ఫిబ్రవరి 21న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. దీని వెనుక ఒక గొప్ప త్యాగపూరిత చరిత్ర ఉంది. 1947లో పాకిస్తాన్ విభజన తర్వాత, మెజారిటీ ప్రజలు బెంగాలీ మాట్లాడే తూర్పు పాకిస్తాన్‌పై ఉర్దూను జాతీయ భాషగా రుద్దారు. అదే సమయంలో బెంగాలీని కూడా అధికార భాషగా గుర్తించాలని ఢాకా విశ్వవిద్యాలయ విద్యార్థులు ఉద్యమించారు. 1952లో, భాషా ఉద్యమం ఉధృతమైంది. 1952 ఫిబ్రవరి 21న జరిగిన ర్యాలీపై పోలీసులు జరిపిన కాల్పుల్లో సలాం, బర్కాట్, రఫీక్ వంటి విద్యార్థులు ప్రాణాలు అర్పించారు. 1999లో యునెస్కో ఫిబ్రవరి 21ని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా ప్రకటించింది. 2000 సంవత్సరం నుంచి ప్రతి ఏటా మాతృభాషా పరిరక్షణ కార్యక్రమాన్ని యునెస్కో డైరెక్టర్ జనరల్ ప్రకటిస్తూ వస్తున్నారు. ప్రపంచంలో చిన్న, పెద్ద భాషలన్నిటినీ రక్షించుకోవాలని, భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవడం ద్వారానే మనం జీవ వైవిధ్యాన్ని కాపాడుకోగలమని చెబుతోంది. చరిత్రలో ఇది చాలా అరుదైన సంఘటన, ప్రజలు తమ మాతృభాష కోసం ప్రాణాలను అర్పించారు. పోలీసుల దాడికి నిరసనగా ముస్లిం లీగఅదే రోజు పార్లమెంటరీ పార్టీకి రాజీనామా చేశారు. ఉద్యమం పెరుగుతున్న నేపథ్యంలో, పాకిస్తాన్ కేంద్ర ప్రభుత్వం చివరకు దిగి వచ్చింది. 1954 మే 8 న పాకిస్తాన్ రాజ్యాంగ సభలో బెంగాలీని రాష్ట్ర భాషలలో ఒకటిగా స్వీకరించారు. 1956 లో పాకిస్తాన్ మొదటి రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు, ఆర్టికల్ 214 లో బెంగాలీ ఉర్దూలను పాకిస్తాన్ రాష్ట్ర భాషలుగా పేర్కొంది. 1971 లో బంగ్లాదేశ్ స్వతంత్రమైనప్పుడు, బెంగాలీ ఏకైక రాష్ట్ర భాషగా ప్రవేశపెట్టబడింది. పరస్పరం సంఘర్షించుకున్న చోట చరిత్ర పుడుతుందని మహాకవి అన్నట్లు భాష కోసం సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం కూడా ఉద్యమాలు చేపట్టి అమరులయిన వారెందరో ఉన్నారు.



### కాళోజీ హెచ్చరిక - మన కర్తవ్యం


తెలంగాణ ప్రజాకవి కాళోజీ నారాయణరావు అప్పట్లోనే తెలుగువారిని హెచ్చరిస్తూ ఇలా అన్నారు



*"ఏ భాష నీది ఏమి వేషమురా... ఈ భాష*
*వేషము ఎవరికోసమురా..*
*తెలుగువాడివై తెలుగురాదనుచు*
*సిగ్గులేక ఇంక చెప్పలెందుకురా..*
*అన్య భాషలు నేర్చి ఆంధ్రమ్ము రాదంచు*
*నకిలించు ఆంధ్రుడా చావవెందుకురా!"*

ఈ మాటలు నేటికీ అక్షర సత్యాలు. ఏ దేశమేగినా, ఎందుకాలిడినా మన జాతి గౌరవాన్ని, మాతృభాషను కాపాడుకోవాలి. భాషా వైవిధ్యాన్ని కాపాడుకోవడం ద్వారానే మనం జీవ వైవిధ్యాన్ని, మన మూలాలను కాపాడుకోగలం. తెలుగు భాషను కేవలం ఒక రోజు పండుగలా కాకుండా, మన నిత్య జీవితంలో భాగంగా మార్చుకుందాం. మన మాతృభాష మన అస్తిత్వం. దాన్ని గౌరవిద్దాం.. భావి తరాలకు సగర్వంగా అందిద్దాం.





## తెలుగు భాషా ఉద్యమకారులు - స్ఫూర్తి ప్రదాతలు

**తెలుగు భాషను వాడుకలోకి తెచ్చేందుకు, సామాన్యుడికి చేరువ చేసేందుకు ఎందరో మహానుభావులు కృషి చేశారు.**

**గిడుగు వెంకట రామమూర్తి:** వాడుక భాషా ఉద్యమ పితామహుడు. గ్రాంథిక భాషలో బందీగా ఉన్న తెలుగును సామాన్యుడి చెంతకు చేర్చిన మహనీయుడు.

**గురజాడ అప్పారావు:** గిడుగుతో కలిసి వ్యావహారిక భాషా ఉద్యమంలో పోరాడారు. తన రచనల ద్వారా భాషా శక్తిని చాటారు.

**కందుకూరి వీరేశలింగం:** తెలుగు పునరుజ్జీవనోద్యమ పితామహుడిగా సామాజిక సంస్కరణలతో పాటు భాషా వికాసానికి కృషి చేశారు.

**తాపీ ధర్మారావు:** 'జనవాణి' పత్రిక ద్వారా ఆధునిక ప్రమాణ భాషలో వార్తలను అందించి కొత్త ఒరవడి సృష్టించారు.







# బాబర్‌ను తీసేయాలని చెప్తే, నన్నే తీసేశారు

## పాక్ మాజీ సంచలన వ్యాఖ్యలు

## బాబర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన యూసుఫ్..


టీ20 వరల్డ్ కప్‌లో భారత్ చేతిలో పాకిస్తాన్ ఘోర పరాజయం ఆ దేశంలో తీవ్ర ఆగ్రహానికి కారణమవుతోంది. అభిమానులు, పాక్ మాజీలు పాక్ టీమ్‌పై, ప్లేయర్ల ఆటతీరుపై విరుచుకుపడుతున్నారు. ముఖ్యంగా, పాకిస్తాన్ స్టార్ ఆటగాడిగా భావించే బాబర్ అజమ్‌పై విమర్శలు ఎక్కు పెడుతున్నారు. బాబర్‌తో పాటు షహీన్ అఫ్రిది, షాదాబ్ ఖాన్‌పై పాకిస్తాన్ మాజీ క్రికెటర్లు విరుచుకుపడుతున్నారు. తాజాగా, పాకిస్తాన్ మాజీ ఆటగాడు మహ్మద్ యూసుఫ్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. బాబర్ ప్రస్తుత టీ20 వరల్డ్ కప్‌లో రన్స్ చేయడంలో దారుణంగా విఫలమవుతున్నాడు. మూడు మ్యాచుల్లో కేవలం 66 పరుగులు మాత్రమే చేశాడు. యూనస్ మాట్లాడుతూ.. బాబర్‌ను టీం నుంచి డ్రాప్ చేయాలని తాను సెలక్టర్‌గా ఉన్నప్పుడు సూచించానని, కానీ అందరూ తనపై తిరుగుబాటు చేసి, రాజీనామా చేసేలా చేశారని ఆయన అన్నారు. గత 2-3 ఏళ్లుగా బాబర్ టెక్నిక్ పూర్తిగా దెబ్బతిందని, అతను ఫామ్‌లో లేడని అన్నారు. నిజానికి ఒక ప్లేయర్ ఫామ్ లేకపోవడం కేవలం ఒకటి రెండు టోర్నీలో మాత్రమే ఉంటుందని, కానీ బాబర్ మూడు ఏళ్లుగా పెద్ద స్కోర్లు చేయడంలో విఫలమవుతున్నాడని యూసుఫ్ విమర్శించారు. బాబర్‌ను టీం నుంచి తీసేయాలని నేను చెబితే, మేనేజ్మెంట్ తిరస్కరించిందని, చివరకు తాను సెలక్టర్ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చిందని యూసుఫ్ చెప్పారు. బాబర్‌ను తమ కాలం నాటి దిగ్గజ ప్లేయర్లతో పోల్చే స్థాయి కాదని స్పష్టం చేశారు. ఇంజమామ్ ఉల్ హక్, సయీద్ అన్వర్, జహీర్ అబ్బాస్ వీరి స్థాయి వేరే అని, వీరిని బాబర్ మ్యాచ్ చేయలేదని అన్నారు.

# యూనస్ ఎగ్జిట్

## భారత క్రికెట్ సంబంధాల కోసం బంగ్లాదేశ్ ఆరాటం..

## సమస్యల్ని చర్చల ద్వారా పరిష్కరించుకుంటామన్న కొత్త మంత్రి





**ఢాకా:** టీ20 ప్రపంచ కప్‌లో బంగ్లాదేశ్, పాకిస్తాన్ చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. బంగ్లాదేశ్‌లోని మహ్మద్ యూనస్ సర్కార్ తన రాజకీయ స్వలాభం కోసం భారత్‌ను బూచిగా చూపించే విధంగా గేమ్ ఆడారు. బంగ్లా ప్లేయర్లు భారత్‌లో ఆడేందుకు సిద్ధంగా ఉన్నా.. భారత్‌తో భద్రతా సమస్యలు ఉన్నాయని తమ టీం అక్కడ ఆడదంటూ వితండవాదం చేశారు. చివరకు ఐసీసీ బంగ్లాదేశ్‌ను టోర్నీ నుంచి నిషేధించింది. ఇదిలా ఉంటే, ప్రస్తుతం తారిక్ రెహ్మాన్ నేతృత్వంలో బీఎన్పీ ప్రభుత్వం అక్కడ అధికారంలోకి వచ్చింది. మహ్మద్ యూనస్ అధికారం పోయింది. దీంతో, ఇప్పుడు భారత్‌తో సంబంధాలను మెరుగుపరుచుకోవాలని చూస్తోంది. క్రికెట్ సంబంధాలను మళ్లీ నెలకొల్పాలని బంగ్లా కొత్త క్రీడా మంత్రి అమీనుల్ హక్ భావిస్తున్నారు. భారత డిప్యూటీ హైకమిషనర్‌తో చర్చలు జరిపినట్లు హక్ చెప్పారు. "స్నేహపూర్వకం చర్చల"ద్వారా విభేదాలను పరిష్కరించుకోవాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. ఈ మొత్తం వివాదానికి కారణమైన బంగ్లాదేశ్ బోర్డును కూడా హక్ విమర్శించారు. పొరుగుదేశాలో స్నేహపూర్వక సంబంధాలు పెంచుకోవాలని ఆయన అన్నారు. దౌత్యపరమైన సమస్య కారణంగా బంగ్లా టీం టీ20 వరల్డ్ కప్ ఆడలేకపోయిందని, ఒక వేళ చర్చించి పరిష్కరించుకుంటే ఇప్పుడు తమ టీం టోర్నీలో ఆడుతూ ఉండేదని ఆయన అన్నారు. షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ మద్దతుదారులుగా ఉన్న క్రికెటర్లు షకీబ్ అల్ హసన్, మష్రఫే మోర్తాజాపై ఉన్న కేసులను పరిష్కరించడం ద్వారా జాతీయ జట్టులోకి వస్తారని హక్ అన్నారు. గతంలో ఈ ఇద్దరు అవామీ లీగ్ ఎంపీలుగా పనిచేశారు. యూనస్ అధికారం చేపట్టిన తర్వాత విదేశాల్లో ఉంటున్న షకీబ్ బంగ్లాకు తిరిగిరాలేదు. ఇక మోర్తజా బహిరంగంగా కనిపించడం లేదు.

# శ్రీలంక గడ్డపై జింబాబ్వే సంచలనం విజయం..

## టేబుల్ టాపర్‌గా రజా సేన



టీ20 ప్రపంచకప్ 2026లో జింబాబ్వే అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. టోర్నీలో పెద్ద జట్లను కుదిపేయాలని కెప్టెన్ సికందర్ రజా ఇప్పటికే కంకణం కట్టుకున్నాడు. తాజాగా శ్రీలంక జట్టును ఆ దేశ ఓన్ గ్రౌండ్‌లోనే ఓడించింది. ఈ గ్రాండ్ విక్టరీతో సూపర్-8కు ముందే గ్రూప్‌ఉబీలో అగ్రస్థానాన్ని దక్కించుకుంది. ఇప్పటికే ఆస్ట్రేలియా లాంటి భారీ టీమ్‌ను ఓడించి సూపర్-8లోకి అర్హత సాధించిన జింబాబ్వే.. తాజాగా శ్రీలంకను సైతం ఓడించి గ్రూప్ టాపర్‌గా నిలిచింది. ప్రస్తుతం అంతర్జాతీయ టీ20 ర్యాంకింగ్స్‌లో జింబాబ్వే స్థానం చాలా తక్కువ. కానీ ఎనిమిదో స్థానంలో ఉన్న శ్రీలంకను ఓడించడం పెద్ద అప్‌సెట్‌గా మారింది. గత ఏడాది కూడా జింబాబ్వే శ్రీలంకపై రెండు సార్లు గెలిచింది. 2024లోనూ ఒకసారిఓడించింది. ఇప్పటివరకు ఈ రెండు జట్ల మధ్య జరిగిన పన్నెండు మ్యాచ్‌లలో శ్రీలంక ఎనిమిది గెలిచినా, జింబాబ్వే నాలుగు విజయాలతో తమ పోరాటస్ఫూర్తిని చూపించింది. కొలంబో ఆర్‌పీఎస్ మైదానం మాత్రం శ్రీలంకకు అదృష్టం కలిగించలేకపోతోంది. అక్కడ ఆడిన 34 మ్యాచ్‌లలో కేవలం తొమ్మిది విజయాలే రావడం బలహీనతను బయటపెట్టింది. ఈ మ్యాచ్‌లో శ్రీలంక మొదట బ్యాటింగ్ చేసి మంచి ఆరంభం చేసింది. పాతుమ్ నిస్సంక అద్భుతంగా ఆడి 41 బంతుల్లో 62 పరుగులు చేశాడు. చివరి ఓవర్లలో పావన్ రత్నాయకే వేగంగా 25 బంతుల్లో 44 పరుగులు చేసి జట్టును 178 పరుగుల బలమైన స్కోరుకు చేర్చాడు. జింబాబ్వే బౌలర్లలో గ్రేమ్ క్రీమర్, బ్లెసింగ్ ముజరబాని, బ్రాడ్ ఇవాన్స్ ఇద్దేసి వికెట్లు తీసి పరుగులు అదుపులో పెట్టారు. 179 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే బ్యాటింగ్ చాలా పద్ధతిగా సాగింది. బ్రియాన్ బెన్నెట్ మరోసారి అద్భుతంగా ఆడి 63 పరుగులతో జట్టుకు పునాది వేశాడు. ఈ ప్రపంచకప్‌లో వరుసగా మూడో అర్ధశతకం ఇది. ఓమాన్‌పై 48 నాటౌట్, ఆస్ట్రేలియాపై 64 నాటౌట్‌గా నిలిచి శ్రీలంకపై అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. కెప్టెన్ సికందర్ రజా 45 పరుగులతో మ్యాచ్‌ను జింబాబ్వే వైపు తిప్పేశాడు. చివరకు 19.3 ఓవర్లలోనే నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించారు. ఈ విజయంతో తమ గ్రూపులో అగ్రస్థానాన్ని సంపాదించారు.

# వాహ్ నువ్వు తోపు భయ్యా!

## ఒకే మ్యాచ్‌లో 4 వికెట్లు.. 4 క్యాచ్‌లు.. వరల్డ్ రికార్డ్!



**కోల్‌కతా:** టీ20 వరల్డ్ కప్ జోరుగా సాగుతోంది. రికార్డులు, విజయోత్సవాల మధ్య ఈ వరల్డ్ కప్ మ్యాచ్‌లు కొనసాగుతున్నాయి. అయితే.. తాజాగా కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ మైదానంలో వెస్టిండీస్ జట్టు ఇటలీపై 42 పరుగుల తేడాతో గెలిచింది. ఇది ఆ జట్టుకు వరుసగా నాలుగో గెలుపు. ఇటలీ మొదటిసారి ఈ ప్రపంచకప్ ఆడుతోంది. ఈ మ్యాచ్‌లో తగ్గేదేలే అన్న రీతిలోనే మొదట దూసుకుపోయింది. పవర్‌ప్లేలోనే బ్రాండన్ కింగ్, షిమ్రోన్ హెట్‌మైర్‌లను ఔట్ చేసి వెస్టిండీస్‌ను కాస్త ఒత్తిడిలోకి నెట్టింది. ఈ సమయంలో కెప్టెన్ షాయ్ హోప్ ఓపికగా ఆడాడు. మరోవైపు వికెట్లు పడుతూనే ఉన్నా కెప్టెన్ మాత్రం చివరివరకు నిలబడి 46 బంతుల్లో 75 పరుగులు చేసి జట్టును 165 పరుగుల వరకూ తీసుకెళ్లాడు. ఇటలీ బౌలర్లు క్రిషన్, కెప్టెన్ బెన్ మానెంటీ కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. 165 పరుగుల లక్ష్యంతో ఇటలీ గ్రౌండ్‌లోకి దిగింది. ఈ జట్టు బ్యాటింగ్ మొదలుపెట్టినప్పుడు మ్యాచ్ ఆసక్తికరంగా మారింది. మోస్కా సోదరులు వేగంగా పరుగులు తీయడానికి ప్రయత్నించారు. కానీ వెస్టిండీస్ బౌలర్లు ఒక్కసారిగా మ్యాచ్ దిశ మార్చేశారు. షమర్ జోసెఫ్ అద్భుతంగా బౌలింగ్ వేస్తూ 30 పరుగులకు నాలుగు వికెట్లు తీసుకున్నాడు. అతనికి తోడుగా మాథ్యూ ఫోర్డ్ సైతం 19 పరుగులకు మూడు వికెట్లు తీసి ఇటలీ ఆశలను చెదరగొట్టాడు. చివరకు ఇటలీ జట్టు 18వ ఓవర్‌లోనే మొత్తం ఔట్ అయింది. అయితే.. ఈ మ్యాచ్‌లో షమర్ జోసెఫ్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. ఏకంగా నాలుగు వికెట్లు తీయడమే కాకుండా.. నాలుగు క్యాచ్‌లు పట్టి ఒక అరుదైన రికార్డు సృష్టించాడు. ఒకే మ్యాచ్‌లో నాలుగు వికెట్లు తీసి నాలుగు క్యాచ్‌లు పట్టిన తొలి ఆటగాడిగా చరిత్రలో నిలిచాడు. ఇరవై ఓవర్ల ఆటలో నాలుగు వికెట్లు తీసుకోవడం పెద్ద విషయం. నాలుగు క్యాచ్‌లు పట్టడం కూడా చాలా అరుదు. ఈ రెండూ రికార్డులు ఒకే మ్యాచ్‌లో జరగడం దాదాపు అసాధ్యమే. కానీ జోసెఫ్ అసాధ్యాన్ని సుసాధ్యం చేశాడు. టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌ల్లో వికెట్‌కీపర్ కాకుండా నాలుగు క్యాచ్‌లు పట్టిన ప్లేయర్ల జాబితాలో డారెన్ సామీ, ఏడెన్ మార్క్రామ్, గ్లెన్ మాక్స్‌వెల్, జార్జ్ మున్సీతో పాటు ఇప్పుడు షమర్ జోసెఫ్ పేరు చేరింది.

# డైరెక్ట్ ఎంట్రీ సాధించిన 12 జట్లు!

## 21 నుంచి సూపర్ 8 ..




అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) 2028లో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వేదికలుగా జరగనున్న టీ20 ప్రపంచకప్‌కు సంబంధించి కీలక అప్డేట్ ఇచ్చింది. ప్రస్తుతం జరుగుతున్న 2026 వరల్డ్ కప్‌లో సూపర్ 8కు చేరిన జట్ల ఆధారంగా తదుపరి టోర్నీకి నేరుగా అర్హత సాధించే టీమ్స్‌ను దాదాపు ఖరారు చేసింది. నిబంధనల ప్రకారం ఆతిథ్య దేశాలైన ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లు నేరుగా అర్హత సాధించగా.. 2026 ఎడిషన్‌లో సూపర్ 8కు చేరిన భారత్, పాకిస్తాన్, వెస్టిండీస్, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా, శ్రీలంక, జింబాబ్వే జట్లు కూడా తమ స్థానాలను భద్రపరుచుకున్నాయి. మొత్తం 20 జట్లు పాల్గొనే ఈ మెగా టోర్నీలో ఇప్పటికే 9 జట్లు డైరెక్ట్ ఎంట్రీని ఖాయం చేసుకున్నాయి. ఇక మిగిలిన మూడు స్థానాలను ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ ఆధారంగా భర్తీ చేయనున్నారు. మార్చి 9వ తేదీని కట్-ఆఫ్ డేట్‌గా నిర్ణయించగా.. అప్పటిలోపు పెద్దగా అంతర్జాతీయ మ్యాచ్‌లు లేకపోవడంతో ప్రస్తుతం ఉన్న ర్యాంకింగ్స్ ప్రకారమే అఫ్గానిస్తాన్, బంగ్లాదేశ్, ఐర్లాండ్ జట్లు నేరుగా క్వాలిఫై అయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా బంగ్లాదేశ్ విషయంలో ఇది ఊరట కలిగించే అంశం. 2026 వరల్డ్ కప్‌లో భద్రతా కారణాల దృష్ట్యా భారత్‌లో ఆడేందుకు నిరాకరించినందుకు గానూ ఆ జట్టును ఐసీసీ టోర్నీ నుంచి తప్పించింది. అయితే, ర్యాంకింగ్స్ పరంగా మెరుగ్గా ఉండటంతో 2028 టోర్నీలో ఆ జట్టు తిరిగి భాగం కానుంది. కాగా గతేడాది భారత్‌కు వచ్చిన స్కాట్లాండ్ జట్టు ఈసారి మాత్రం రీజినల్ క్వాలిఫైయర్స్ ద్వారా తన అదృష్టాన్ని పరీక్షించుకోవాల్సి ఉంటుంది. మొత్తంగా 12 జట్లు నేరుగా అర్హత సాధించగా.. మిగిలిన 8 స్థానాల కోసం ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో రీజినల్ క్వాలిఫైయర్ రౌండ్లు జరగనున్నాయి. ఈ క్వాలిఫైయర్ మ్యాచ్‌లు వచ్చే రెండేళ్లలో పూర్తి కానున్నాయి. ఐసీసీ తన అధికారిక ప్రకటనను మార్చి 9న వెలువరించనుంది. ప్రస్తుత వర్ల్డ్ కప్‌లో సూపర్ 8 ఫిబ్రవరి 21 నుంచి ప్రారంభం కానుంది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# కేరళ స్టోరీ-2కు 'యూ/ఏ' సర్టిఫికెట్ జారీ






మనోజ్ బాజ్‌పేయి చిత్రం 'ఘూస్‌ఖోర్ పండత్' టైటిల్‌పై సుప్రీంకోర్టు ఆంక్షలు విధించిన తరుణంలో మరో వివాదాస్పద చిత్రం 'ది కేరళ స్టోరీ 2' విడుదలకు లైన్ క్లియర్ అయింది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు 'యూ/ఏ' సర్టిఫికెట్‌ను జారీ చేసింది. దీనివల్ల 14 ఏళ్లు పైబడిన వారు ఈ సినిమాను వీక్షించే అవకాశం లభించినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ నిర్ణయంపై చిత్ర నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా స్పందిస్తూ, సెన్సార్ బోర్డు తమ కథలోని నిజాయితీని నమ్మిందని, బోర్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. మత మార్పిడి వంటి సున్నితమైన అంశాలతో రూపొందిన ఈ చిత్రంపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఇప్పటికే తీవ్ర విమర్శలు చేశారు. ఇది రాష్ట్రాన్ని కించపరిచేలా ఉన్న 'విద్వేషపూరిత ప్రోపగాండా' అని ఆయన అభివర్ణించారు. కేరళలోని లౌకిక సంప్రదాయాన్ని దెబ్బతీసేందుకు ఇలాంటి సినిమాలు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. అయితే నిర్మాత విపుల్ షా మాత్రం, ఈ సినిమా యువతులకు మరియు కుటుంబాలకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించినదని అందుకే సెన్సార్ బోర్డు సానుకూలంగా స్పందించిందని అభిప్రాయపడ్డారు. కామఖ్య నారాయణ్ సింగ్ దర్శకత్వంలో ఉల్కా గుప్త, అదితి భాటియా మరియు ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాను విపుల్ షా నిర్మించాడు. ఈ చిత్రం ఫిబ్రవరి 27, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# లైంగికదాడి బాధితురాలి పాత్రలో నటించడం ఈజీ కాదు

తాప్సీ పన్నూ ప్రధాన పాత్రలో బాలీవుడ్ దర్శకుడు అనుభవ సిన్హా దర్శకత్వంలో తెరకెక్కిన 'అస్సి' చిత్రంలో అత్యాచార బాధితురాలిగా నటించిన మలయాళ నటి కని కుస్రుతి తన పాత్ర గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఫిబ్రవరి 20న ఈ చిత్రం విడుదల కాబోతుండగా.. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఆమె మాట్లాడుతూ.. తాను ఈ చిత్రంలో 'పరిమ' అనే వివాహిత పాత్రలో నటించబోతున్నట్లు తెలిపింది. అత్యాచారానికి గురైన ఒక మహిళ అనుభవించే మానసిక వేదనను వేరొకరు పూర్తిగా అర్థం చేసుకోవడం అనేది చాలా కష్టమైన విషయం. అలాంటి పాత్రలో తాను నటించడం చాలా సవాలుతో కూడుకున్నది. ఒక నటిగా ఆ వేదనకు సాధ్యమైనంత దగ్గరగా వెళ్లడానికి ప్రయత్నించానని, కొన్ని క్షణాల్లో అది నిజంగా తనకే జరుగుతోందా అనేంతగా లీనమయ్యానని కని తెలిపారు. అయితే ఆ ట్రామాలోకి పూర్తిగా వెళ్లడం వల్ల వ్యక్తిగతంగా తనపై ప్రభావం పడుతుందనే ఉద్దేశంతో కొంత దూరం పాటించానని ఆమె వివరించారు. భారతదేశంలో పెరుగుతున్న ఒక మహిళగా ఇలాంటి దాడులు లేదా వేదనల గురించి అవగాహన ఉండటం తనకు సహజమని తెలిపిన కని.. తన సన్నిహితులు కూడా ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవడం వల్ల ఇది మన చుట్టూ ఉండే చేదు వాస్తవమని కని పేర్కొన్నారు. ఈ సినిమా ద్వారా భారతీయ న్యాయ వ్యవస్థలోని క్లిష్టతలను కూడా తాను అర్థం చేసుకున్నానని, కోర్టు విచారణల సమయంలో బాధితులు పాత గాయాలను మళ్లీ తలుచుకుంటూ ఎంత నరకం అనుభవిస్తారో తనకు అర్థమైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో నివసించే పరిమ అనే మహిళ కిడ్నాప్‌కు గురై, సామూహిక అత్యాచారానికి గురైన తర్వాత ఆమె న్యాయం కోసం చేసే పోరాటం చుట్టూ ఈ చిత్ర కథ తిరుగుతుంది. ఈ చిత్రంలో తాప్సీ పన్నూ లాయర్‌గా నటించగా, మహమ్మద్ జీషన్ అయ్యూబ్, మనోజ్ పహ్వా, రేవతి తదితరులు కీలక పాత్రలు పోషించారు. దేశంలో రోజుకు సగటున నమోదవుతున్న 80 అత్యాచార కేసులను సూచిస్తూ ఈ చిత్రానికి 'అస్సి' (హిందీలో 80) అని పేరు పెట్టారు.



# విశ్వక్‌సేన్ డైరెక్షన్‌లో కల్ట్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మరోసారి మెగా ఫోన్ పట్టాడు. విశ్వక్ స్వీయ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'కల్ట్' . 'ఫలక్‌నుమా దాస్', 'దాస్ కా దమ్కీ' వంటి సినిమాల తర్వాత ఆయన దర్శకత్వం వహిస్తున్న చిత్రం కావడంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం ఎంతో ఉత్కంఠభరితంగా, సాహసోపేత మైన కథాంశంతో ఉండబోతుందని తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమా ద్వారా ఏకంగా 40 మంది కొత్త నటీనటులను వెండితెరకు పరిచయం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో గాయత్రి భరద్వాజ్ కథానాయికగా నటిస్తున్నట్లు సమాచారం. వియత్నాంలో జరిగిన నిజ జీవిత సంఘటనల ఆధారంగా, నేటి కాలపు యువతను ఆకట్టుకునేలా ఒక కొత్త తరహా కథను విశ్వక్ సేన్ స్వయంగా రాసి తెరకెక్కించినట్లు తెలుస్తుంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర పోస్టర్లు మరియు ప్రచార చిత్రాలు సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. అయితే తాజాగా ఈ సినిమా టీజర్‌ను ఫిబ్రవరి 21న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ చిత్రానికి 'కేజీఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తుండగా, ప్రముఖ దర్శకుడు తరుణ్ భాస్కర్ సంభాషణలు రాస్తుండటం విశేషం. సందీప్ కాకర్ల మరియు కరాటే రాజు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీ, ఇంగ్లీష్, జపనీస్ మరియు స్పానిష్ వంటి అంతర్జాతీయ భాషల్లో కూడా విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు.





# రామచరణ్ మేనేజర్ కొడుకు హీరోగా ఎంట్రీ

టాలీవుడ్ నుంచి హీరోల వారసులే కాకుండా, వారి వెన్నంటి ఉండే సన్నిహితుల కుటుంబాల నుంచి కూడా కొత్త టాలెంట్ వస్తుంటుంది. తాజాగా రామ్ చరణ్ డేట్స్, ఇతర సినిమా వ్యవహారాలను దశాబ్ద కాలంగా చూసుకుంటున్న ఆయన మేనేజర్ ప్రవీణ్ కుమారుడు దృషిక్ హీరోగా పరిచయం కాబోతున్నాడు. దృషిక్ చిన్నప్పటి నుంచే నటనపై ఆసక్తితో లండన్‌లోని ఒక ప్రముఖ యాక్టింగ్ స్కూల్‌లో శిక్షణ పొందినట్లు తెలుస్తుంది. శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత ఆయన ఇప్పుడు ఒక క్రేజీ ప్రాజెక్ట్ ద్వారా వెండితెరకు పరిచయం కాబోతున్నారు. బ్లాక్‌బస్టర్ హిట్ సిరీస్ అయిన 'మ్యాడ్' ఫ్రాంచైజీలో రాబోతున్న 'మ్యాడ్ 3' చిత్రంలో దృషిక్ ఒక హీరోగా ఎంపికైనట్లు తెలుస్తోంది. సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌లో దృషిక్‌కి అవకాశం రావడం విశేషం. రామ్ చరణ్‌కు అత్యంత సన్నిహితుడైన ప్రవీణ్ కుమారుడు కావడంతో, ఈ కుర్రాడికి మెగా ఫ్యామిలీ మద్దతు కూడా ఉండవచ్చని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. నటనతో పాటు డ్యాన్స్, ఫిట్‌నెస్‌లో కూడా దృషిక్ ఇప్పటికే మంచి పట్టు సాధించినట్లు సమాచారం.



# మిరాకిల్ షూట్‌లో ఎంటర్ కానున్న హెబ్బా పటేల్

టాలీవుడ్ హాట్ బ్యూటీ హెబ్బా పటేల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ 'మిరాకిల్'. 'సత్య గ్యాంగ్', 'రౌటర్ శివ' వంటి చిత్రాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ప్రభాస్ నిమ్మల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న ఈ సినిమా, మూడో షెడ్యూల్‌ను ఈనెల 24 నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రారంభించనుంది. ఈ షెడ్యూల్‌లో హెబ్బా పటేల్ షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. సైదా ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై రమేష్ ఎగ్గిడి, శ్రీకాంత్ మొగదాసు, చందర్ గౌడ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రణధీర్ భీసు హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో సీనియర్ హీరోలు శ్రీరామ్, సురేష్ కీలక పాత్రలు పోషించడం విశేషం. ఈ చిత్రం ద్వారా నాయుడు పెంద్ర విలన్‌గా పరిచయమవుతున్నారు. గ్లామర్, యాక్షన్ కలగలిసిన ఈ చిత్రంలో సీనియర్ జర్నలిస్ట్ ధీరజ అప్పాజీ ఫోరెన్సిక్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు. దర్శకుడు ప్రభాస్ నిమ్మల స్వయంగా కథ, మాటలు, స్క్రీన్ ప్లే అందించడమే కాకుండా సంగీతాన్ని కూడా సమకూర్చడం ఈ సినిమా ప్రత్యేకత. రవి బస్రూర్ వంటి దిగ్గజాల స్ఫూర్తితో రూపొందుతున్న యాక్షన్ బ్లాక్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని నిర్మాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆమని, ఝాన్సీ, విజయ్ సూర్య వంటి భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ 'మిరాకిల్' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి అద్భుతాలు సృష్టిస్తుందో చూడాలి.

CHIEF EDITOR BY KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY CHAITANYAVARADHI PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861